# பழமொழி நானூறு

(தெலுங்கு மொழிபெயர்ப்பு)

# ప్రాత సామెతలు నన్నూఱు


తమిళము

మున్ఱురై అరైయనార్

తెలుగు అనువాదము

విద్వాన్ పుల్లూరి మునిరత్నం

வித்வான் புல்லூரி முனிரத்னம்

వ్యాఖ్యానము

డా. పుల్లూరి ఉమ



INTERNATIONAL INSTITUTE OF TAMIL STUDIES

உலகத் தமிழாராய்ச்சி நிறுவனம்

சென்னை 600 113

# பழமொழி நானூறு

## ప్రాత సామెతలు నన్నూఱు


తమిళము : మున్ఱుఱై అఱైయనార్

తెలుగు అనువాదము : విద్వాన్ పుల్లూరి మునిరత్నం

వ్యాఖ్యానము : డా. పుల్లూరి ఉమ



అంతర్జాతీయ తమిళ అధ్యయన సంస్థ

సి.ఐ.టి. క్యాంపస్

చెన్నై - 600 113

2002

# BIBLIOGRAPHICAL DATA


| | | |
|---|---|---|
| Title of the Book | : | **Palamoli nānūru** |
| Translator | : | Vidwan Pulluri Munirathnam |
| Editor | : | Dr. P. Uma |
| Publisher & © | : | International Institute of Tamil Studies<br>C.I.T. Campus, Chennai - 600 113 |
| Publication No | : | 424 |
| Language | : | TELUGU |
| Edition | : | First |
| Date of Publication | : | 2001 |
| Paper Used | : | 18.6 Kg TNPL Maplitho |
| Size of the Book | : | 1/8 Demy |
| Printing type used | : | 14 Points |
| No. of Pages | : | xviii + 302 = 320 |
| No. of Copies | : | 1000 |
| Price | : | Rs. 70/- |
| Printing | : | Creative Enterprises<br># 203, Arcot Road,<br>Vadapalani, Chennai-26 |
| Subject | : | Telugu Translation of<br>**Palamoli nanuru** |

Published with the financial assistance given by the Directorate of Tamil Development, Government of Tamil Nadu under the scheme of "Grants for Good Translation Works".

**Dr. S. Krishnamoorthy**
**Director**
**International Institute of Tamil Studies**
**Tharamani, Chennai-600 113.**

# FOREWORD

In general proverbs of any language speak the hidden truth or facts of life. It reflects the social, cultural and religious heritage of the place and the people. Thus the nativity is the prime quality of the proverbs.

Proverbs found in one of the richest languages Tamil are of two catagories one as in prosaic and another as in poetic sayings. To raise the proverbs in comparison with the Dravidian languages, will exhibit the true products of the Dravidian people and their mind.

'Paḷamoḷi Nānūru' belongs to Padinen Kīḷkkanakku of the ancient Tamil literature. The author of the text is a Jain king of Munruṛai in the Pandyan kingdom. The four hundred proverbs used in this work are said to be ancient proverbs. It is a valuable record for the antiquary interested scholars to find out the ancient civilization of the Tamils.

The poetic form is of Naḷadi a four line stanza. The first three lines generally contain an ethical theme. The last line is a proverb, which suits to the theme. The analogy between the subject matter and the proverbs in many stanzas is remarkable.

The whole four hundred poems are classified into five heads. 1. Learning, 2. Nature of great men, 3. Perseverance, 4. Royalty and 5. Household life.

It is a great task to translate this ingenious work into Telugu, that too in poetic form. This credit goes to Vidwan Pulluri Muniratnam an erudite scholar of both Telugu and Tamil languages. By profession Vidwan late. P. Muniratnam was a Telugu pandit. He had taken four main principles in his translation method. 1. True translation 2. Free translation, 3. Idiomatic translation, 4. Commentary translation. After

going through the Telugu translated work entitled "PRĀTA SĀMETALU NANNŪṚU" any reader feels that this is an independent original work.

The other works of the author are:

1. Śri Jyōthi Rāmalingaswāmuluvāri jēēvitha caritra - 1947 (Telugu prose)

2. Pārtha Sārathi Śathakamu - 1962 (Poetry)

3. Nīthimārga prakāśika - Translation of Tamil - Nēēdi Neṛi vilakkam of Kumaraguru - Yet to be published.

4. Daivamānimāla - (Poetry) - Translation of few poems from Tiruvarutpa - 1947.

He renowned both as a poet and a scholar. It is known that some poems are kept unpublished in his personal file.

In addition to this a voluminous contribution was given by his daughter Dr. Pulluri Uma, in giving a transliterate text of this Tamil poem with meaning and prosaic content of the Telugu poem. Besides this a commentary on the translation was also added in the end of each poem. She is also having a qualified knowledge in Telugu as M.A., Ph.D. with a scholarly familiarity in Tamil Language as Tamil happens to be her Mother tongue. She is also a good writer and a translator. Her works are :-

1. Mallanā's Rājaśekhara caritra - A critical study (Telugu) - 1985.

2. Bhakta Manjari - (Included the translation of Tiruppāvai Pasurams in songs) - 1986.

3. Bālavyākaranamu dēēpikāvyākhya - Telugu grammar - 2000.

4. Dakshina Pāndya Simhamu - Novel - Translation of Ten Pandi Singam of Kalaignar Mu. Karunanidhi - 2000.

5. Āvula Koṭṭavam - Short story - Translation of Māṭṭu Thoḷu of Vindan - 2000.

Nearly forty five literary articles were published on her credit. I wish her a great success in her writings in future also.

It is a proud privilege for the Tamilians to introduce the text to Telugu people and to have a integrity with each other in thought and language. I encourage this sort of work should be increased in both the languages vice versa.

Our sincere thanks are due to the Hon'ble Minister for Education Dr. M. Thambidurai and to Thiru. P.A. Ramaiah, I.A.S., Secretary to Government, Tamil Development - Culture and Hindu Religious Endowments Department and Thiru. T. Chandra Sekaran, I.A.S., Additional Secretary to Government, Tamil Development-Culture Department. They have evinced perennial interest in the qualitative improvement of this Institute and have rendered help in all possible ways.

We are grateful to Dr. M. Rajendran, Director, Tamil Development for his kind gesture of granting financial contribution under the Tamil Nadu Government Scheme of Financial assistance for Translated works.

My sincere thanks to Creative Enterprises, Chennai for printing the book neatly.

**Director**

# ముందుమాట

**పుల్లూరి ఉమ**
అధ్యక్షులు
**విశ్రాంత కళాశాల, చెన్నై**

తమిళ సాహిత్య చరిత్రలో అతి ప్రాచీనమైనది సంఘ వాఙ్మయం. సుమారు 1-3 శతాబ్దాల కాలంలో ఎందరో ప్రాచీన కవుల పద్యాల సంపుటాలివి. వీటిలో ఎట్టుత్తొకై, పత్తు ప్పాట్టు, పదినెన్, కీళ్‌కణక్కు అనేవి ముఖ్యమైన సంపుటాలు.

ఎట్టుత్తొకై అంటే ఎనిమిది సంపుటాలు. పత్తుప్పాటు అంటే పది గీతాలు అని భావం. ఈ పదునెనిమిది గీతాల తరువాతనున్న సంపుటం పదినెన్ కీళ్ కణక్కు. ఇందులోనున్న పదునెనిమిది సంపుటాలలో పదునాల్గవ సంపుటమే 'పళమొళి నానూఱు'.

ఈ గ్రంథానికి కర్త ''మున్తుఱైయరై యనార్'' అనే జైనుడు. 'వెణ్బా' వృత్తంలో ప్రతి పద్యం చివర ఒక సామెతను సమన్వయ పరచి రచింపబడిన గ్రంథమే ''పళమొళి నానూఱు'.

మున్తుఱై - అరైయనార్ అని కృతికర్త నామాన్ని విభాగం చేయాలి. అరైయనార్ అంటే రాజవంశీయుడని భావం. మున్తుఱై అంటే రేవు, తీరము అని భావం. ప్రజలు స్నానం చేయటానికి, పడవ, తెప్ప వంటి సాధనాలతో ప్రయాణం చేయడానికి వీలుగనున్న రేవు ప్రదేశాలు.

ఈ పదమీ అర్థంలో సాహిత్యంలో పలుచోట్ల ప్రయోగంలో నున్నది. కాబట్టి కవి రేవు ప్రదేశంలో జన్మించిన వాడై యుండవచ్చు అని పీఠికకర్త అభిప్రాయం.*

వస్తువిషయాలు ప్రధానంగ ఐదు విభాగాలతో 399 పద్యాలు కలిగి వున్నది.

**I.** విద్య

**II.** ఆర్య పద్ధతి

**III.** యత్నము

---

* పళమొళి నానూఱు - మున్నురై - పువియూర్ క్కేశికన్ - పుట 4

IV     రాజకీయము

V     గార్హస్థ్యము

ప్రతి విభాగములోను అంతర్విభాగాలున్నాయి. దైవస్తుతిని కలుపుకున్నప్పుడివి 400 పద్యాలు. ఇందులో కూడ సమగ్రంగ సామెత వుండడం చేతనిది కూడా లెక్కింపటం జరిగింది. విషయాన్ని వివరించేటప్పుడు 'సముద్ర తీరాల కధిపతి యగు రాజా!', 'పర్వతభూముల కధిపతీ' అనే సంబోధనలు సామాన్యంగ కనిపిస్తున్నది. అక్కడక్కడ స్త్రీ సంబోధన కూడ ఉన్నది.

పళమొళి నానూఱు కేవలం విధి నిషేధాల నీతి ప్రబోధక విషయాలతో కూడింది మాత్రమే కాదు. వ్యక్తినిత్య జీవితంలో నాచరింపదగిన ప్రవర్తనా విషయాలు. సామూహిక ధర్మాలు, సామాజిక నియమాలు, రాజనీతి, ఆర్య పద్ధతి కర్తవ్య నిర్వహణ అని అనేక విషయాలిందు కనిపిస్తున్నాయి.

ఈ గ్రంథాన్ని అనువాదం చేయటమనేది అసిధారావ్రతమే. అనువాదకర్త కెదురయ్యే సమస్యలనేకాలు.

అత్యంత ప్రాచీన గ్రంథం కాబట్టి భాష సామాన్యులకందుబాటులో నుండదు. అట్టి భాషను సమగ్రంగ నర్థం చేసికోవాలి.

కావ్య వస్తువు సామాజిక వ్యవస్థలోని భిన్న వ్యక్తుల ప్రవర్తనా నిర్దేశకాలు. భావాన్ని సర్వంకషంగ గ్రహించాలి.

బోధనా పద్ధతిలో సమగ్రావబోధనకై సమన్వయించిన సామెతలను సుబోధకం చేసికొని, తెలుగులో, తమిళంలోనున్న సామెత వంటిదో, లేదా తత్సదృశ్యమైన సామెత వంటిదో, లేదా భావాన్ని స్ఫురింపజేసే క్రొత్త సామెతను కల్పించి భావాన్ని స్పష్టం చేయాలి.

తమిళంలో పద్యరూపంలో సాగింది కాబట్టి అనువాదంలోను ఛందస్సులోడి వృత్తాలు, గీతాలలో అనువాదం జరగాలి.

ఇన్ని యిక్కట్లను అవలీలగ నెదుర్కొని అనువాదమనే బృహత్కార్యాన్ని చేపట్టి తెలుగు కావ్యగ్రంథం వలె, అనువాద జాడలే మాత్రం తెలియని రీతిగ సహజ పాండిత్య గరిమతో, నైసర్గిక కవితాధారతో ''ప్రాత సామెతలు నన్నూఱు'' అనే తెలుగు సేతను సంతరించినవారు, విద్వాన్ పుల్లూరి మునిరత్నంగారు.

వీరు జయరామపిళ్ళై- కామాక్షీ దంపతులకు వకృత మహర్షి గోత్రోద్భవులుగ, కరుణీక వంశంలో 15-4-1891. చిత్తూరు జిల్లా పాల్నాట గరంలో జన్మించారు. మాతృభాష తమిళం. చిత్తూరు నివాసం కావడం చేత తెలుగుభాష వీరిని వరించింది. తెలుగు సాహిత్య సారాన్ని అందుకున్న పండిత శ్రేష్ఠులు. వృత్తిరీత్యా తెలుగు సాహిత్యాభినివేశమేర్పడింది. మాతృభాషాభిమానం కృషి చేయించింది. తత్ఫలితంగ తెలుగు తమిళ భాషలలో వీరు సవ్యసాచి యయ్యారు.

శ్రీ జ్యోతిరామలింగ స్వామి జీవిత చరిత్రను వచనంగ రచించారు. అక్కడక్కడ వారి ఉపదేశాలను పద్యరూపంగ తెనిగించారు. గ్రంథం ముద్రితమై, రెండవ ముద్రణకు కూడ నోచుకున్నది.

108 పద్యాలతో వెలసిన శ్రీ పార్థసారధి శతకం వీరి రెండవ కృతి. చక్కని భక్తి శృంగారాలు మేళవించిన పద్యరచన. అక్కడక్కడ శ్రీ ఆండాళ్ తిరుప్పావై పాశురాల కనువాదంగ ఒక పది పద్యాలున్నాయి.

తమిళంలో శ్రీ కుమర గురుపండితుని ''నీతి నెఱి విళక్కమ్'', ''నీతిమార్గ ప్రకాశిక''గ అనువదించారు. గ్రంథముముద్రితం.

'పళమొళి నానూరు' 'ప్రాత సామెతలు నన్నూటు' అనే పేరిట అనువదించారు. నేడు ప్రపంచ అంతర్జాతీయ తమిళ సంస్థ వారు ముద్రణావకాశాన్ని కలిగించారు.

ఈ గ్రంథంలో కనిపించే విషయౌన్నత్యానికి, తదనుగుణంగ కావించిన అనువాదౌచిత్యానికి కొన్ని ఉదాహరణలు.

'విద్య' విషయాన్ని తెలుపుతూ తమిళంలో ''కట్టార్ నలత్తై క్కట్టార్ ఉణర్తల్'' అని ''పండితులను పండితులే గుర్తింతురు'' అనే భావాన్ని వివరించారు. సజ్జనుల గుణాలను చక్కగ పరిశీలించుటకు మరికొందరు సజ్జనుల వలననే వీలవుతుంది. ఇనుమును చీల్చుటకు మరొక ఇనుమునే సాధనంగ గ్రహించాలి కదా అనే సామెతతో సమన్వయింపబడింది. [I - 8]

తెలుగు మూలభావానికే మాత్రం భంగం రాకుండ కవిపండితులైన మునిరత్నంగారి అనువాదపద్యం.

క. నేరిచిన నేర్పునెక్కుడు
నేరిచిన మహాత్ములెఱుగ నేరుతురి తరుల్
నేరరుసుంతయు, వజ్రము
వారక భేదింప వేఱు వజ్రమె వలయున్

విద్య నేర్చిన వారి గొప్పదనమును విద్యావంతులే గుర్తింతురు. వజ్రమును భేదించుటకు మరొక వజ్రమే కావలయును కదా అని భావం.

నేర్చుకున్న వారందరు సజ్జనులు. అనగ గ్రంథ పఠనమనేది పరిమితంగ చెప్పలేదు. కాబట్టి అర్థ సమన్వయమున్నది. మూలంలోనున్న ఉపమానం కాక లోకప్రసిద్ధమైన సామెత భావసామ్యంతో గ్రహింపబడింది. అనువాద కర్తకున్న సహజ కవితాశక్తి వలన పద్యభావం సుబోధకమైనది.

మరొక ఉదాహరణ

''పెరియారోడుం మారుం కొళ్ళల్'' అంటే 'పెద్దల వాక్యాలను సమ్మతించుట' అని భావం. ఈ విషయాన్ని వివరించేటప్పుడు తమిళంలో 'పెద్దల సమక్షంలో వారితో మేము కూడ సమానులే అనే భావం కలిగేటట్లు గర్వోక్తులు పలుకు మూర్ఖులకు కీడే కలుగుతుంది. వారనుసరించే ఆ మార్గం నాశ హేతువు. వారిని అది నాశనం చేయును'' **[I- 6]**

ఈ విషయం తెలుగులో

తే.గీ. వృద్ధవాక్యంబులను విని వెక్కిరించి
యవమతించి యిచ్ఛామార్గమరుగువాడు
రాచబాటలు వీడి దుర్మార్గమైన
ముండ్ల కంపల ద్రొక్కెడు మూర్ఖుడరయ

పెద్దవారితో మెలగే పద్ధతి గురించి యిందులో చెప్పబడింది. మూలంలో లేని ఒక చక్కని ఉపమానం తెలుగులో స్వీకరింపబడి భావాన్ని మరికొంత స్పష్టం చేసింది.

తమిళంలోని విషయ ప్రబోధానికి తెలుగు పద్యాలు కొన్ని అనేక ఉపమానాలతో వ్యాఖ్యానించినది. మరికొన్ని చోట్ల అందలి ప్రధాన భావాన్ని ఆకళించుకొని సారాన్ని మరికొంత స్పష్టంగ వివరించింది.

''కారియమ్ పట్రినట్పవర్'' అనగ 'స్వకార్యం మీదే కన్ను కలిగినవారు'' అని భావం. మిత్రుని వృత్తిని గురించి తెలుపుతూ, తమిళంలో ''ఆయుర్దా యమును లెక్కించి, అసువులను తీయుటకై వేచియుండి కాలము సమీపించినప్పుడు తన కర్తవ్యమును నెరవేర్చుటకు యముడు కాచుకొని వుండును. అట్లే కంటిపాప వలె ప్రేమతో స్నేహమును ప్రదర్శించుతు తమకు మంచి ఫలితము వచ్చిన తక్షణమే స్నేహితుని శత్రువుగ చూచుదురు. ఇట్టివారిని వదిలిపెట్టుటయే మంచిది.'' [2-7]

ఈ భావంలోని ప్రధానాంశాన్ని గ్రహించి తెలుగులో అనువదింపబడింది.

తే. గీ. స్వార్థమగు నంత వఱకు నేస్తంబు ౘూపి
పిదప వెతవెట్టి యలచు దుర్మదుని కన్న
కాలమునకు నిరీక్షించి కరుణతోడ
నసువులను మాత్రమే తీయు యముడు ఘనుడు.

స్వార్థబుద్ధితో తమ కార్యము నెరవేరునంతవరకు స్నేహముతో నుండి, పిదప బాధను కలిగించువాని కంటె, కాలము కొఱకు నిరీక్షించి దయతో ప్రాణములు మాత్రమే తీయు యముడే గొప్పవాడు.

ఈ విధంగ భావసారం గ్రహింపబడినది.

అనువాదంలో కనిపించే ప్రధానాంశాలు.

1. యథామాతృకాలు కొన్ని
2. కొన్నింటిలో స్వేచ్ఛానువాదం
3. మూలంలో ఒక్క పోలిక వుండగ నిక్కడ అనేక ఉపమానాలు గ్రహించి రచింపబడినవి కొన్ని.
4. భావాన్ని స్పష్టం చేయటానికి వ్యాఖ్యానాల వంటివి కొన్ని.
5. తెలుగు నుడికారంతో మూలభావాన్ని వివరించినవి కొన్ని.

మొత్తంమీద మూలానుసరణానువాదమే ప్రధానంగ గ్రహింపబడి యథామాతృకంగ అనువదింపబడినవే ఎక్కువ.

అనువాద కర్త సహజకవి. కవిత్వంలో ధారాశుద్ధి అన్వయ సౌలభ్యం కనిపిస్తున్నది.

తే. గీ. ఉత్తములు తప్పు సైరింతురొక్కసారి
యూరకే చేయుచుండిన నోర్వగలరె
అరటి చెట్టొకసారి కాయలను గాచు
గాని మాటిమాటికి గెలనీన గలదె. 63

తెలుగుభాషకే సహజమని అనిపించు పద్యాలనేకాలు, అనువాదమనిపించు కృతక రచన ఎక్కడా కనిపించదు.

జాతీయాలు, నుడికారాలు- వీటిని కవి విరివిగా సందర్భానుసారంగ ప్రయోగించటం చేత పద్యశైలికి మరికొంత సౌందర్యమేర్పడినది.

మచ్చుకు కొన్ని....

| | |
|---|---|
| తాతకు దగ్గు నేర్పుట | 21 |
| హనుమంతుని ముందర కుప్పిగంతులు | 21 |
| చేపపిల్ల కీతనేర్పగడంగు విధము | 55 |
| కొండనుగని కుక్కలు మొరిగినట్లు | 55 |
| కొరవి తోడను తల గోకుకున్నవాడు | 56 |
| మొత్తువానికే గద పిండు మోటుబర్రె | 118 |
| ఒంటికరమున ధ్వని సేయు నోపు నొక్కొ | 132 |
| ముంజేయాడిన మోచేయి యాడు | 140 |
| వెన్నకొని నేతికై యేడ్చు | 273 |
| కల్లనిద్రను మేల్కొల్ప కల్గు నెవడు | 333 |

ఇట్టివి కావ్యగ్రంథంలో అనేకాలు. తెలుగు నుడికారపు సొంపుకీ గ్రంథం పుట్టినిల్లు. తమిళంలోనున్నదాని కంటెను మరికొన్ని సాదృశ్య విషయాలను అర్థాంతర న్యాసంగ చెప్పినప్పుడే కవికి సంతృప్తి.

ఇవికాక అర్థగాంభీర్యం కలిగిన సూక్తులకీ కావ్యం పెన్నిధి.

వాక్శరమున గల్గు మానస వికారపు గాయము మాన్పశక్యమే 39

నోటికిన్ తలుపును ద్వారబంధనము ధాత్రిని
లేదుగదా సుహృత్తమా 42

శాంతమె పాపాబ్ధి తరింపజేయు ప్లవము 59

పంకజంబు బురదలో పుట్టినను తావి నెరపు కరణి. 83

అమృతంబు తేనె పోసి పెంచబడినట్టి వేము రుచించునొక్కొ.. 95

అహికి చలిని మాన్పహాని గాదె 117

పొట్టకు పట్టెడన్నమిల పుట్టిన యప్పుడె పుట్టి యుండదే 349

అని ఆలోచనామృతాలైన సూక్తి రత్నాకరాలు గ్రంథంలో చోటు చేసుకుని వున్నాయి.

అనువాదకర్త స్వచ్ఛమైన తెలుగు కవి. ఇందు వారుపయోగించిన కొన్ని పదాలే తార్కాణాలు.

కేవు, తగరు, తోరు, చెలవు, దెబె, కొట్టము వంటివి ఇంకా ఎన్నో.

సంస్కృత వృత్తాలైన చంపక, ఉత్పల, శార్దూల, మత్తేభాదులతో పాటు మత్తకోకిల వంటి విశేష వృత్తాలిందున్నాయి. సమగ్ర లక్షణోపేతమైన వృత్తాలు. కవికి యతిప్రాసలు, అనాయాస లభ్యాలు. దేశివృత్తాలలో కందపద్యంపై మక్కువ ఎక్కువ. తేటగీతి, ఆటవెలది పద్యాలకు విరివిగ ప్రయోగమున్నది.

సంస్కృత సమాసాల కొరకు కవి ఎక్కడ ప్రాకులాడినట్లు కనిపించటం లేదు. ప్రామాణిక కవిబ్రహ్మ శైలిని తలపింపచేసే సహజకవి శ్రీ పుల్లూరి మునిరత్నంగారు.

''పూర్వజన్మకాల పుణ్యంబు కాదొకొ
తనయనగుట జన్మధన్యమయ్యె''

అని ఆ భాగ్యాన్ని నోచుకోవటం వలనను, తెలుగులో నున్నత విద్యను నభ్యసించి కళాశాలలో ఉపన్యాసకురాలిగ వృత్తిని చేపట్టి గత మూడు దశాబ్దాలకు పైగా అందులోనే కాలాన్ని వ్యతీతం చేసిన కారణంగాను తెలుగులో అనువాదంగ వచ్చిన ''ప్రాత సామెతలు నన్నూలుు'' మా తండ్రిగారి రచనపై సమగ్ర వ్యాఖ్యను వ్రాయగలిగాను.

ఇందులో నా పని తమిళంలోనున్న పద్యాన్ని తెలుగు లిప్యంతరీకరణం చేసి, వ్యాఖ్యాన గ్రంథాల సహాయంతో ఆ పద్యానికి భావం వ్రాయటం, అదే

మార్గంలో మా నాన్నగారు అనువదించిన పద్యాన్ని వ్రాసి, దాని భావాన్ని వివరించటం, చివరగ సూచనాప్రాయంగా అనువాద వైఖరిని వివరించటం జరిగింది.

ఈ కావ్యగ్రంథాన్ని భిన్నకోణంలో నుంచి పరిశోధన చేయవచ్చు. అందులో ముఖ్యమైనవి. 1. అనువాదవైఖరి, 2. రెండు కావ్యాలలోను కనిపించే సామెతల సాదృశ్యం. 3. స్వేచ్ఛానువాదంలోని పద్య సౌందర్యం. ఈ అంశాలపై పరిశోధన చేసేవారికి రెండు భాషలలోను చక్కని ప్రవేశముండాలి. తెలుగులోని ప్రాత సామెతలు నన్నూళు అనే గ్రంథాన్ని మాత్రం పరిశోధనకు చేపట్టినట్లైతే సాహిత్యరంగంలోని అన్ని విభాగాలలో నుండి దర్శింపవచ్చు.

పండిత పామరులకందరికీ ఈ కావ్యం ఒక వరప్రసాదం.

తండ్రిగ, గురువుగ, దైవంగా సాక్షాత్కరించి అజస్రం ఆశీస్సుల నందిస్తున్న ఆ కవివరేణ్యుని పాదపంకజాలకు నా శత సహస్ర కోటి నమస్సులు.

అంతర్జాతీయ తమిళ అధ్యయన సంస్థ ముద్రణ కార్యభారాన్ని నిర్వహించినందుకు నా హృత్పూర్వక కృతజ్ఞతలు.

# విషయసూచిక


| పద్యముల సంఖ్య | | పుట |
|---|---|---|
| | **I** | |
| 1-10 | 1. విద్య | 1 |
| 11-16 | 2. నేర్వనివాడి జ్ఞానం | 9 |
| 17-25 | 3. సభ ఎఱుగుట | 14 |
| 26-33 | 4. శీలమహిమ | 21 |
| 34-42 | 5. సత్ప్రవర్తన | 28 |
| 43-50 | 6. చేయరానివి | 34 |
| 51-59 | 7. కోప నివారణము | 40 |
| 60-64 | 8. ఆర్యులను అవమానించుట | 46 |
| 65-68 | 9. చెనటి వేగిరపాటు | 50 |
| | **II** | |
| 69-80 | 1. ఆర్య పద్ధతి | 53 |
| 81-89 | 2. పెద్దల చేతలు | 63 |
| 90-106 | 3. అల్పుల స్వభావము | 71 |
| 107-123 | 4. నీచుల పనులు | 84 |
| 124-134 | 5. మైత్రి లక్షణము | 96 |
| 135-141 | 6. మిత్రుని వృత్తి | 105 |
| 142-148 | 7. పనులను బట్టి గుణాలను నిర్ణయించుట | 110 |
| | **III** | |
| 149-161 | 1. యత్నము | 114 |
| 162-176 | 2. కర్తవ్యపాలనము | 124 |

| | | |
|---|---|---|
| 177-182 | 3. రహస్య గోపనము | 136 |
| 183-195 | 4. స్వయంకృతాపరాధము | 140 |
| 196-204 | 5. సంపద బలము | 150 |
| 205-212 | 6. ధన రక్షణ | 157 |
| 213-226 | 7. అన్యాయార్జితము | 163 |
| 227-240 | 8. కృషి ; కర్మపద్ధతి | 173 |

## IV

| | | |
|---|---|---|
| 241-257 | 1. రాజకీయము | 182 |
| 258-265 | 2. మంత్రులు | 194 |
| 266-284 | 3. రాజాశ్రయము | 200 |
| 285-300 | 4. శత్రుప్రకరణము | 215 |
| 301-310 | 5. పగను సాధించు ఉపాయములు | 226 |
| 311-326 | 6. యుద్ధవీరుడు | 234 |

## V

| | | |
|---|---|---|
| 327-347 | 1. గార్హస్థ్యము | 246 |
| 348-356 | 2. బంధువులు | 262 |
| 357-371 | 3. ధర్మపద్ధతి | 269 |
| 372-386 | 4. ఈవి | 281 |
| 387-399 | 5. గృహస్థ ధర్మము | 292 |

| తమిళ లిప్యంతరీకరణం | |
|---|---|
| ன | న़ |
| ழ | ళ़ |

# దైవస్తుతి

కం. శ్రీ మహిమఁ గలది యనుచును
కామితముల నొసగు నట్టి కల్పకమనియున్
ధీమంతులు దెలుపఁగనీ
సామెతలు రచింతు బుధులు సైపుఁడు తప్పుల్

ఉ. సాములు పేరుగాంచి నవ పంకజ కాండములంచు నెంచిగా
రామునిఁ బట్టి యీడ్వ ఫణిరాజులు బుస్సన వహ్ని యూర్ధ్వమున్
బ్రామగఁ జందురుండమర వాహినిలో భయమంది డాగనెం
తోముద మంది తైతకిట ధోమని యాడుగజాస్యుఁ గొల్చెదన్

ఉ. గౌతమపత్ని శాపమును గ్రన్ననఁ దీర్చిన దేది ధర్మసం
పాతముగాక తమ్మునికి ఁబాదు కలిచ్చినదేది వాయుసం
జాతుని హస్త పద్మముల జానకి హృత్ప్రథమందు నిల్చి సం
ప్రీతిగ నేది యా చరణ రేణువు నా హృదిరాముఁడుంచుతన్

చ. జనకుని యింటఁ దొయ్యలులసంగతి డాఁగుడుమూఁతలాడుచోఁ
గనులు విశాలమైనయవి కావున మూయఁగ రాదు సామ్మనం
గనువిని డాఁగి కొందు ననగా ఁజెలికత్తెలు నీదు మేనుడాఁ
గినను శరీర కాంతులడఁగింపఁగ నోపవు సామ్ము సామ్మనం
జననికిఁ దెల్పిసంతస మొసంగెడు జానకి గొల్తు నెమ్మదిన్

మ. జనపాదంబులు భక్తిమై నెఱఁగి వ్రాసెన్ మున్ను తైతేఁడు నే
ర్చిన నీతుల్ మును ప్రాఁత సామెతలలో ఁజెన్నారఁ గాఁ జేర్చితీ
యని వాక్యంబుల ద్రావిడోక్తులను నేనవ్వాని నాంధ్రంబునం
దున వ్రాయందొర కొంటి రామకరుణోద్యోగంబు నన్ మిత్రమా

విద్వాన్ పుల్లూరి మునిరత్నం

# అరుగ దేవన్ వణక్కమ్

అరిదవిత్తు అచిన్హు ఉణర్ణ్దవన్ పాదమ్
వరికడల్ సూళ్లు వియన్ కణ్మాఞాలత్తు
ఉరియదన్ని కణ్డుణర్వ్వార్ ఒక్కవే పోల
ప్పెరి యదన్ ఆవి పెరిదు.

శరీరం ద్వారా చేసే సత్కార్యాలు, ప్రాణానికి కూడ ఉన్నతస్థానాన్ని కలిగిస్తుంది. ఇంద్రియ నిగ్రహమనేది ఒక మహత్కార్యం. అట్టి చర్యను చేసిన మహానుభావుని పాదాలకు నమస్కరింతుము గాక.

తే. గీ. మంచి కార్యంబు చేసెడి మనుజునకును
ప్రాణము సహితం బున్నతిన్ పడయుగలదు
ఇంద్రియ సుఖంబులెల్లను నెడయఁజేసె
పరమ పురుషుని పదముల ప్రణతు లివియె

మంచి కార్యాలు చేయటం వలన అతనిలోని ప్రాణం కూడ ఉన్నతస్థితిని పొందగలదు. ఇంద్రియ నిగ్రహం చేసిన మహానుభావుని పాద పంకజములకు ప్రణామములర్పింతుము గాక.

ఇది 'అరుగదేవన్ స్తుతి' అనగా జైన మహావీర తీర్థంకరుల గురించిన ప్రార్థన.

కాని ఈ దైవస్తుతి అనేక ప్రతులలో వ్యాఖ్యానరూపంగానే వున్నదట. ఇది పద్యరూపంలో దైవస్తుతికి లక్ష్యంగ ఉదాహరణలో 'నన్నూల్' వ్యాకరణ గ్రంథంలో నున్నదని, ఈ పద్యం ''పళమొళి నానూరు''లోని దైవస్తుతి యని మహామహోపాధ్యాయ శ్రీ ఉ.వె. సామినాదన్ గారు కనిపెట్టినట్లుగ 'సెన్తమిళ్' 14 తొగిది 11 పగుదిలో గుర్తించారట.*

---

* పళమొళి నానూరు – కడవుల్ వణక్కమ్
Edt - T. Chelvakesavaraya Mudaliar, 1917.

# I

# 1. కల్వి

ఇళమైయి ఱ్కాట్టల్
ఆట్ట మిళమైక్కణ్కాఱ్కా లాన్మూప్పిన్ కణ్
పోట్టు మెన వుమ్పుణరుమోః ఆట్ట
చ్చుర మేప్పెక్కిఉల్లు గొణ్డారిల్లైయే. ఇల్లై
మరమేప్పెక్కికూకాలి కొణ్డార్.

మార్గంలో చాలాదూరం పోనిచ్చి తరువాత ఆతని వెనుక పరుగెత్తి పన్ను వసూలు చేసే వారెవరు ఉండరు. రేవు చేరిన తరువాత ఓడప్రయాణీకుల నుండి ఓడకూలి (journey charges) తీసుకొనే వారుండరు అట్లే విద్య నేర్చుకొనే దానికి తగిన యౌవన కాలాన్ని వృధా చేసి ముదిమిలో విద్య నేర్చుకొనుట సరియైనది కాదు.

## I -1 విద్య

పసితనంలో విద్యను నేర్వాలి.

తే. గీ. పసితనంబునఁ జదువక ముసలితనము
నందుఁ జదువుదునని యెంచుటవ్యర్థమగునె?
హద్దుదాటి సుంకముఁ గొన్న యతడు లేఁడు
పడవ దిగి వెన్క కేవుగొన్వాఁడు లేఁడు.
(కేవు = ఓడ కిచ్చేటి కూలి.)

యౌవన కాలంలో విద్య నేర్చుకొనక కాలాన్ని వృధాచేసి ముదిమిలో చదువాలని యెంచుట తగునా? ఊరి సరిహద్దు దాటిన అనంతరం సుంకాన్ని తీసికొనేవారుండరు. పడవ దిగిన తరువాత కేవును వసూలు చేయరు. 'అట్లేశైశవే అభ్యస్తవిద్యానామ్' అని పసితనంలోనే విద్య నభ్యసించాలి.

యథా మాతృకం.

## 2. మెన్మైఱ్కాట్టల్

సొట్టైమేస్రుర్ప్వ పడుదలాల్స్రి ర్విత్తి
క్కట్టై ఉమ్కాల్లా దేనెస్తు వళి యిరంగి

ఉట్రైన్ట్టు సిందిత్తూళన్జైన్ ట్టి యుమేల్
కట్టె ఉం దాన్ కల్లాద వాలు.

గొప్పగా విద్యనేర్చిన వారి యెడ మాటాడేటప్పుడు మన విషయభావాలన్ని సడలిపోయినట్లుగ కన్పించవచ్చు. అంత మాత్రాన నీరసించిపోకూడదు. కొత్తగా ఒక విషయాన్ని నేర్చుకొనేటప్పుడు తన కేమి తెలియదనుకొని, దాన్ని తెలుసుకొనుటకు ప్రయత్నించి, ఏకాగ్రతతో, ఆలోచించి, పరిశ్రమచేసి తెలిసికోవాలి. ఇట్లు చేస్తే కొత్తకొత్త అంశాలను తెలుసుకోవచ్చు. అప్పటి వరకు మనకా విషయము లేవియు తెలియకపోయినవనే సత్యం తెలిసివస్తుంది.

ఎదిగే కొద్ది పైపైకి తెలిసికో(చదువు)

చ. ఎఱుఁగు కొలంది యున్మఱపు హెచ్చును గావునఁ జండి పోతుగా
కెఱుఁగు కొలంది నే నెఱుఁగనే యని యెంచి తదేక చిత్తుఁడై
యెఱుఁగు కొలంది నే మెఱుఁగనేనని చింతన సేయుచు దా
నెఱుఁగు కొలంది విద్యయని యేర్పడుమున్వినవే సుహృత్తమా!
(చండిపోతు = మూర్ఖమైన పట్టుదల గలవాడు)

విషయాన్ని తెలుసుకొనే కొలది మతిమరుపు కలుగుతూ ఉంటుంది. కాబట్టి మూర్ఖపు పట్టుదలను వదలిపెట్టి, ఏకాగ్ర చిత్తుడై తెలిసికొనేకొలది 'నేను తెలియని వాడన'ని చింతించుచు, ఎరిగిన కొద్ది విద్య లభిస్తుందని తెలుసుకొనును. ఇట్టి మనోభావముంటేనే మనకున్న విద్య వృద్ధి చెందుతుంది.

తమిళంలోని భావాలు తెలుగులో శబ్ద చమత్కారంతో విశదీకరింపబడ్డాయి.

## 3. జ్ఞాన నూల్కట్టల్

విళక్కు విలై కొడుత్తు కోడల్విళక్కు
త్తుళక్కు మిన్నైన్ఱత్తెత్తుమ్మూక్కి విళక్కు
మరుళ్ పడువ దాయిన్ మలైనాడ! ఎన్నొ
పొరుళ్ కొడుత్తు క్కొళ్ళారిరుళ్.

పర్వత ప్రదేశముల కధిపతి యగు ఓరాజా! విను,

దీపం వెలుగునిచ్చుట లేదని గుర్తించి దానికి నూనె పోసి ప్రకాశం చేసుకొంటారు. మసకగ వెలిగేదీపం వల్ల ప్రయోజనం ఏం ఉంటుంది? ఖర్చు

పెట్టి చీకటిని ఎవరు కొని తెచ్చుకోరు కదా! అట్లే ఉపయోగం లేని విద్యను నేర్చుకోవడం వల్ల ప్రయోజనం ఏముంటుంది.

## జ్ఞాన మొసగునదే విద్య

తే. గీ. తమము తొలగు పూర్తిగనంచుఁ దలచికాదె
దీపమును వెలిగింతురు. దివ్వె వలన
నిరులు మరులు కొనగనేచ నేమి ఫలము
పిచ్చి డబ్బిచ్చి కొను నవివేకి గలడె?

(లేదా)

చ. తమము తొలంగు నంచుఁ బ్రమిదంగొని వత్తియు నూనె యుంచి దీ
పము వెలిగింతు రందు నను పాయదు చీకటి యున్నచో వృథా
శ్రమమె కదా! శ్రమం పడియు జ్ఞాన మొసంగని విద్య భంగివి
త్తము నిడి వెఱ్ఱిగొను విధమ్మగుఁ గాదె తలంప మిత్రమా!

దీపము వెలిగించినంత మాత్రాన చీకటి పోదు. చీకటి పోకపోతే శ్రమ వృథా అవుతుంది. అట్లే శ్రమపడి నేర్చిన విద్య జ్ఞానాన్ని గలిగించకపోతే అవిద్యవర్థమే. డబ్బు చెల్లించి పిచ్చిని కొనునట్లు జ్ఞానాన్ని గలిగించని విద్య తలబరువు కాదా?

మూలంలోని భావాలు స్పష్టపరుపనెంచి అనువాదకవి రెండు పద్యాలు రచించినారు. రెండింటిలోను భావ సామ్యమున్నది. ఉపయోగమునకురాని విద్య కేవల ప్రలాపాలకు (పిచ్చి వాగుళ్ళకు) పనికి వస్తుంది. అనే భావం మూలభావానికి మెరుగులు దిద్దుతున్నది.

## 4. కల్వి యిన్బంఅప్పు

అట్టువుమ్కూట్టారణి వుడైయార్ అప్పాదుడైయార్
నాట్టిస్తయుమ్మోల్లాదనాడిల్లై అన్నాడు
వేట్టునాడాగా; దమవేయామాయినాల్
ఆట్టుణా వేణ్డువదిల్.

సకల విద్యలను నేర్చుకొన్న వారే విద్వాంసులు. వారి కీర్తి ప్రతిష్ఠలు దేశాంతరాలకు వ్యాపిస్తాయి. వారికే దేశాలు అన్యమైనవి కావు. వారికవి స్వదేశాలవంటివే. అట్టి వారు ప్రయాణంలో చలిది మూటలను తీసికొని పోనవసరం లేదు.

## విద్య మహిమ

తే. గీ. విరివిగ నేర్చు వారలు విజ్ఞవరులు
జ్ఞానుల వచస్సు చెల్లని స్థలమె లేదు
అన్ని దేశముల్ల మవిగా నగుచునుండుఁ
జలిది మూట వారికి మోచుశ్రమము లేదు.

సర్వంకషంగ విద్య నేర్చుకొన్న వారే విద్వాంసులు- అన్ని దేశాలకు వాళ్ళ జ్ఞానం వ్యాపిస్తుంది. విద్య కారణంగ అన్ని దేశాలు వారికి స్వదేశాలే అవుతాయి. చలిది మూటలను మోసేశ్రమ వారికుండదు. అవసరమైనప్పుడు నేర్చిన విద్య యుపయుక్తం అవుతుంది.

'విద్య నార్జించిన వానికి ఆకలిని తీర్చుకొనుటకై చలిది మూటను తీసికొను పోవలసిన అవసరం లేదు. అతని విద్యయే అన్ని సదుపాయాల్ని ఏదేశమందైనా చేస్తుంది? అనుట మూలమందలి భావం. 'విద్యా బంధు రసౌ విదేశ గమనే' అనుట ప్రసిద్ధం.

దార్లో ప్రయాణం చేసే వానికి చలిది మూట అవసరాన్ని బట్టి యుపయోగపడునట్లుగ నేర్చిన విద్యలు ప్రయోజనకారులవుతాయి. అనుట తెలుగులోని పద్య భావం.

మూలంలో కంటె వ్యతిరిక్తభావం తెలుగులో వున్నది.

## 5. కేళ్వి యిన్నిఅప్పు

ఉణఱ్కినియ ఇన్నీర్ పిఱితుళి ఇల్లెన్నుమ్
కిణఱ్ఱుగత్తు తేరైపోల్ ఆగార్. కణక్కినై
ముట్టు పగలు మ్మునియా తినితోది
క్కట్ట లిక్కోట్ట లేనన్లు

కప్ప తాను వసించే నీరే తీపిగా ఉన్నాయని తలంచుతూ అందే కొట్టుమిట్టాడు చుండును. బుద్ధిమంతుడు- కప్పవలెకాక- ఒక విషయాన్ని తెలిసి కోవాలనుకొంటే, దానికి సంబంధించిన గ్రంథాలను శ్రమ అనుకోకుండా, పగలంతయు చదివి, అందేర్పడు సందేహాలను పెద్దలను అడిగి తెలిసికొని ప్రయోజన పడుతాడు. శ్రుత పాండిత్యం అన్నిటికన్న గొప్పది.

## ప్రశ్న మహిమ

తే. గీ. మంచి నీరిది తక్క లేదంచుఁ దలచి
యఱచు కూపస్థ మండూక మట్లు వలదు
శ్రమల కోర్చి పగలు రేయి శాస్త్రమొండు
చదువు కంటెఁ బెక్కులు విను చదురుమేలు

తానున్న నీరు మంచినీరని తక్కినవి కావని తలచుకొను చుండునట బావిలోని కప్ప,రేపవలు శాస్త్రాలు చదువుట కంటె పలువురు చెప్పెడి మాటలు వినుటయే మంచిది.

పెక్కు గ్రంథాలు చదువుట కంటె పదుగురుతో కలసి తెలిసికొనుట మేల్తరమను భావం రెండింట సమానమే. 'బావిలో కప్పలాగా ఉండరాదు' అను విషయం తెలుగులో సమన్వయ బోధకంగ వున్నది.

## 6. కులవిత్తై కల్లామల్ వరుదల్

ఉరై ముడివు కాణా ణిళమై యెన్రెన్ర
నరై ముదు మక్కళు వప్ప-నరై ముడిత్తు
చ్చొల్లాల్ ముఱై సెయ్దాన్చోళ న్కులవిచ్చై
కల్లామల్ పాకమ్పడుమ్

వృద్ధులిద్దరు న్యాయనిర్ణయం చేయాలని కరి కాల్పెరు వళత్తు ను సమీపించారు. చిన్న వయస్సునుగుర్తించి 'అనుభవం లేని ఈ చిన్నవాడు న్యాయ నిర్ణయం ఏం చేయగలడు' అని సందేహిస్తూ ఉంటే, ఆ రాజు వారి సంశయాన్ని తెలిసికొన్నాడు. నారను నరసిన జుట్టు వలె తలకుచుట్టుకొని (ముసలివాడిలాగ) వారికి న్యాయం చెప్పినాడు. వ్యక్తికి కుల విద్య సహజంగానే వస్తుంది. నేర్చుకోవాల్సిన అవసరం లేదు.

## కులవిద్యను నేర్చుకోవాల్సింది లేదు

చ. విని గ్రహింప లేనిఁ గడు పిన్నయటంచు వచించుచుండు తె
ల్లని నరఁగల్గు వృద్ధులె బళాయని యచ్చెరు వొందగాసద
స్సునముది వేషమూని చని చోళుడు సూటిగఁ దీర్పుచెప్పడే
వినికని నేర్చు మున్నెకుల విద్య సగంబుపయిన్ వశంపడున్.

చెప్పిన వానిని కూడ సమగ్రంగా గ్రహించలేనంత చిన్నవాడు కదా యని ఒకని గూర్చి అనుకోవడానికి లేదు. తల నరసిన వృద్ధులే ఆశ్చర్యపడే విధంగా ఆనాడు చోళుడు(పిన్నవయస్సు వాడైనా ముసలి వేషం వేసుకొని) తీర్పునిచ్చాడు కదా! కాబట్టి విషయాన్ని విని చూచి చదివి నేర్చుకొనే దానికి ముందే కులవిద్య సహజంగా ప్రాప్తిస్తుంది.

''కులవిద్య సహజ ప్రాప్తి'' అనే ప్రధాన విషయం మూలంలో విస్తరింపబడి యుండగ తెలుగులో నిది సంగ్రహింపబడింది. రాజా పేరు ప్రత్యేకించి చెప్పక స్థూలంగా చోళుడు అని చెప్పబడింది.

## 7. కట్టోరరుమై కట్టోరతిదల్

పుల మిక్కవర్రై ప్పులమై తెరిదల్
పురమిక్క వర్కే పులనామ్-నలమిక్క
పూంబున లూర! పాదుమక్కట్కాగాదే.
పాంబరియు మ్పాంబిన్ కాల్.

సదుపయోగ వనరులు గల ప్రదేశాలకధిపతి యగు ఓ రాజా! విను, పాము కాళ్ళను పాములే గుర్తిస్తాయన్నట్లు విద్యావివేకాలను విద్యావివేకాలు గలవారే గుర్తిస్తారు. విద్యా గంధం లేని వారికి వాటి వాసన తెలియదు.

## మూర్ఖులు విద్వాంసులను తెలిసికోలేరు

కం. నేరిచిన వాని తీరున
నేరవని జడుండు తెలియ నేర్చునే, విద్దెల్
నేరిచిన జనుని విద్యా
పారీణత పాము కాళ్ల పాములె యెఱుగున్.

విద్వాంసుని విద్యా వివేకాల్ని జడుడు తెలిసికోలేడు. విద్వాంసుని మరొక పండితుడే గుర్తించగలడు, పాము కాళ్ళను పాములే గుర్తించగలవు. సజాతీయులను సజాతీయులే తెలిసికోగలరు.

యధా మాతృకం

## 8. కట్టార్పలత్తై క్కట్టారుణర్తల్

నల్లార్పలత్తై ఉణరినవరినుమ్
నల్లారుణర్పు;పిఱిరుణారార్.నల్ల
మయిలాడు మామలైవెఱ్ప! మట్టైన్తుమ్
అయిలాలే పోళ్వఅయిల్.

నెమళ్ళు పురివిప్పియాడే పర్వత ప్రదేశాలకు అధిపతి యగు ఓ రాజా! విను ఇనుమును చీల్చుటకు మరొక ఇనుమునే సాధనంగా గ్రహిస్తారు. అట్లే మంచివారి గుణాలను తెలిసికోవడం మంచివారికే సాధ్యమవుతుంది.

మంచి వారిని మంచి వారే
పండితులను పండితులే గుర్తించుతారు.

కం. నెరిచిన నేర్పు నెక్కుడు
నేరిచిన మహాత్ములెఱుగ నేరుతురితరుల్
నేరరు సుంతయు వజ్రము
వారక ఛేదింప వేఱు వజ్రము వలయున్.

విద్య చేర్చిన వారి గొప్పతనాన్ని ఆర్యులే గుర్తిస్తారు. ఇతరులు తెలిసికోలేరు. వజ్రమును ఛేదించుటకు మరొక వజ్రమే కదా కావాలి.

మూలంలోని ఉపమానాన్ని వదిలిపెట్టి లోక ప్రసిద్ధమైన జాతీయాన్ని నిదర్శనంగా చూపడం వల్ల భావం సులభంగా బోధపడింది.

## 9. కట్టారడక్కమ్

కట్టాఱిందార్కణ్ణ అడక్కమ్.అఱియాదార్
పొచ్చాందు తమ్మై మ్పుగళ్ద రైప్పర్ తెట్ట
అర్హైకలరులి అణిమలై నాడ!
నిఱైకుడ మ్నీర్తళుంబలిల్.

జలపాత ఝురులు శిలలపై పడుటచే నలువైపుల ప్రతి ధ్వనించు పర్వత ప్రదేశాలకధిపతి యగు ఓ రాజా! విను.పెక్కు గ్రంథాలు చదివి విద్యనార్జించుకొన్న బుద్ధిమంతుల వినయ విధేయతలు గొప్పవి. విద్యావిహీనులు ఆత్మ ప్రశంసలు చేసికొంటూ తమ బుద్ధి హీనతను చాటుకొంటారు. నిండుకుండ తొణకదు. సగం నిండిన కుండ ''తడుకు బుడుకు'' అంటుంది.

## విద్యావంతుల వినయ గరిమ

కం. నేరిచిన వారి నేరుపె
కారణమగు వారి వినయ గరిమకు మూర్ఖుల్
పేరెత్తి పొగడు కొందరు
నీరము తొణకునె రవంత నిండు ఘటమునన్.

విద్యావంతుల వినయ గరిమకు వారు నేర్చుకొన్న విద్యయే కారణం. మూర్ఖులు ఆడంబరంతో పలుకుతారు. నిండిన కుండలో నీరు తొణకదు కదా! యథా మాతృకం. తెలుగులో విషయ సంక్షిప్తత వున్నది.

## 10. కట్ట వర్పళి యాయ సెయ్దల్.

విదిప్పట్ట నూలుణర్న్ వేట్టు మై యిల్లార్
కదిప్పవర్ నూలిన్నైక్క్రయి కన్నారాగి
ప్పదిప్పడ వాళ్వార్ పళి యాయ సెయ్దల్
మదిప్పుఅత్తు ప్పట్టమఱు.

ఒక విద్యావంతుడు నేర్చిన విషయాలనే ఆచరిస్తూ ఉండినా అంతకంటే వేరు మార్గాలను బోధించే గ్రంథ విషయాలను లక్ష్యపెట్టనిచో అతడు నిందార్హుడే అవుతాడు. చంద్రునిలోని కళంకం వలె అతని కది హీనత్వాన్నే గలిగిస్తుంది.

## నేర్చిన వారి దొసగులు

కం. నేరిచిన వారు పొరపడి
యారయకొక కాని కారియము చేసినచో
వారికది చంద్రునకుఁ గల
సారంగాంకంబు వోలె జక్కన దోచున్.

నేర్చిన వారు పొరబడి ఒక కార్యం చేస్తే అది లెక్కలోనికి రాదు. కాంతి వంతమైన చంద్రుని లోని కళంకం గూడ అందంగానే వుంటుంది కదా!

ప్రసిద్ధంగా ఉండే కవి సమయం తెలుగులో గ్రహింపబడింది. 'పెక్కు మంచి గుణాల మధ్య ఒక్క చిన్న దోషమున్న అది లెక్కలోనికి రాదు ' అనుట లోక ప్రసిద్ధి.

''ఏకోహి దోషోగుణ సన్నిపాతా

నిమజ్జతేందుః కిరణేష్వి వాంకః''

అను కాళిదాసు సూక్తి గమనార్హం. ఇట్లు ప్రశస్త విషయాన్ని గ్రహించడం వల్ల మూలానికి వ్యతిరిక్తంగా అనువదించడం జరిగింది.

## 2. కల్లాదార్

### 11. కల్లాదాన్కణ్ణ మెయ్యూరుళ్

కట్టానుమ్మ్కట్టార్వాయ్ క్కేట్టానుమ్ ఇల్లాదార్
తెట్ట ఉణరార్ పొరుళ్ కళై-ఎట్టేల్
అరి విల్లాన్మెయ్యులై ప్పాడు పిరిదిల్లై
నావర్ కీళ్ప్పెట్టకణి..

గ్రంథాలను చదివి తెలిసికోకుండ, విద్వాంసులను పెద్దలను అడిగి తెలుసుకోకుండ యే వ్యక్తి విషయముల గూర్చిన సత్యాలను ఇతరులకు చెప్పలేడు. విషయ వివరణకు తెలిసికోవడం ముఖ్యం. జ్ఞాన శూన్యుడు సూక్ష్మ విషయాన్ని గ్రహించి చెప్పుట జరుగదు. నేరేడు చెట్టుక్రింద రాలిన పండును(దానికి మలినం అంటివుంటుంది) తీసికోవడం వంటిదే.

### I - 2. నేర్వని వాడి జ్ఞానం

కం. నేరువక నేర్చు వారలఁ
జేరి వినక యుండు జడులు చెప్పెడి యర్థం
బారయఁ గ్రిందవ్రాలిన
నేరెడు పండేఁజీ నట్టి వియతిం దనురున్.

విషయాన్ని తామై నేర్చుకోక, నేర్చిన వారి నుండి తెలిసికోక మూర్ఖులు కొందరు తమకు తోచిన రీతిగ అర్థాల్ని చెప్పుతారు. నేలపై రాలిన నేరేడు పండువలె నలిగి నాశనమై ఉంటుంది వారు చెప్పే వివరణ. అంటే సంపూర్ణం కాదు. నేలపై రాలిన పండు నలిగి దుమ్ము ధూళితో కలిసి అసహ్యమైన స్థితిలో ఉండేటట్లు నేర్వనివారి అర్థాలు ఉంటాయని భావం.

తెలుగులో సమన్వయ పూరకంగ విషయ వివరణ వున్నది.

## 12. కల్వి ముందురాద కళి నుట్పమ్ ఇల్లై

కల్లాదాన్ కణ్డకళి నుట్పపమ్మ్కట్టార్మున్
సొల్లంగాల్ సోర్వు పడుదలాల్-నల్లాయ్
విణాముమ్మరాద ఉరై యిల్లై ఇల్లై
కణాముమ్మరాద విన్నై

సద్గుణ సంపన్నా! విను మొదట''ప్రశ్న'' అనేదొకటి పుట్టకుంటే సమాధాన మనేది వచ్చి ఉండదు. మనసులో ఒక ఊహ పుట్టకపోతే దానికి సంబంధించిన పనులు జరుగుట లేదు. గ్రంథ పఠనం వల్ల గలిగే తెలివి లేని వాడు చెప్పే పలుకుల్లో విషయాలు నీరసించి ఉండడంవల్ల ఆతని వ్యాఖ్యానాలు గౌరవింపబడవు. సహజసిద్ధమైన పరిజ్ఞానమున్న విద్యాభ్యాసం వల్ల కలిగే వివేకానికే గౌరవం లభిస్తుంది.

### చదువక జ్ఞానము అబ్బదు

చ. చదువని యాతడారసిన జ్ఞానము నర్థము తారు మాఱుగుం
చదివిన వాని యెట్టెదుట సంతనగాఁగ్రియలేని వాక్యమున్
గుదరదుగా! యొకింత రహి గాంచదుగా లయలేని పాటయున్
చదువక జ్ఞానమబ్బుట యుసత్యముగా భువిలేదు లేదహూ.

జ్ఞాన సముపార్జన లేకుండ చేసే వ్యాఖ్యానాలు తారుమారువుతాయి. క్రియలేని వాక్యంవలె సమగ్రార్థమీయదు. శ్రుతిలయలు లేని పాటవలె రక్తిని కలిగించదు. అట్లే చదువకుండా జ్ఞానం అబ్బదు. ఇది సత్యమైన మాట.

తమిళంలో విశేషంగా చెప్పిన భావ సారానికి మాత్రమే తెలుగులో ప్రాధాన్య మీయబడింది. చక్కని ఉపమలు చేర్చబడిన తీరు ఇదొక స్వతంత్రానువాదమని నిరూపిస్తుంది.

## 13. కల్లాదాన్కణ్ణ కళి నుట్పత్తైకాట్టుదులరిదు.

కల్లా దాన్కణ్ణ కళి నుట్పమ్మాట్టరిదాల్
నల్లే మ్యామెన్నొరు వన్కంగు మదిత్త లెన్?
సొల్లాల్ వణక్కివెగుణ్ణడు కిర్పార్కుమ్
సొల్లాక్కాల్ సొల్లు వదిల్.

గ్రంథ పరిజ్ఞానం లేనివాడు తనకు తానై గ్రహించిన సూక్ష్మవిషయాల్ని ఇతరులకు వివరించి చెప్పుట మిక్కిలి అరుదు. మాట నేర్పరి తన మున్నదని తన్ను తానే గౌరవించుకొంటె ఏమి ప్రయోజనం.మాటల శక్తితో ఇతరుల్ని శపించగల మునులు తమ్ము తాము హీనపరుచుకొని యుండుట వల్ల ప్రయోజనం లేదు.

## చదువని వాని (ఎఱుక) జ్ఞానం

చ. చదువని వాడెఱింగినది చక్కన (జెప్పగలేక మేముకో
విదుల మటంచు గర్వపడు వేడబుచే ఫలమేమి గల్గెడిన్
పదరి శపించు నేర్పుగల ప్రాజ్ఞులు తాపస వర్యులైన (దా
మెద తలపోయు నర్థము రహింప వచింపక యున్న జెల్లునే.
(వేడబు = వంచకుడు)

చదువులేనివారు తాను తెలిసికొనిన విషయములను కూడ చక్కగ తెలియచేయలేక తాము పండితులని గర్వపడుచుందురు. అట్టివాని వలన ప్రయోజనమేమి. కాని పండితులు శాపానుగ్రహ సమర్థులై యుండియు తమ మనోగత భావములను ప్రకటింపక యున్న సరికాదు కదా!

నీతి శాస్త్రముగ చెప్పుటకు మారు. ఒక్క విషయానికి సుదీర్ఘ వ్యాఖ్యానం తమిళంలో ఉన్నది. విషయ సంగ్రహంతో శాస్త్రమును సూటిగ చెప్పుట తెలుగు పద్ధతికి కన్పిస్తున్నది. స్వతంత్ర భావంతో తగిన ఉపమల నన్వయ పరచి చెప్పుట ప్రశంసనీయం.

## 14. కల్లార్ముళ్ సొల్లియ కళినుట్పమ్.

కల్వియానాయ కళినుట్పమ్ కల్లార్మన
సొల్లియనల్లవుమ్తీయ వామ్-ఎల్లామ్
ఇవర్వరైనాడ! తమరై యిల్లార్క్క
నగరముమ్‌కాడు పొణ్ణాంగు.

పర్వత శ్రేణులకధిపతి యగు ఓ రాజా! విను. చుట్టాలు స్నేహితులు లేకపోతే ఒకనికి నగరవాసం కూడ అరణ్యవాస మవుతుంది. కారణం అతని మమకార వాత్సల్యాలను పంచుకొనే వారెవ్వరు లేరు. విద్య నేర్చిన వాడు అతని వివేకాన్ని, విద్యనేర్వని వాని వద్ద ఎంత తేటగ చెప్పిన అతడు వానిని అర్థం చేసుకోడు. పైగా అవి కీడు గలిగించే మాటలుగానే గ్రహిస్తాడు.

## చదువని వానికి చెప్పే మాటలు వ్యర్థం.

చ. చదువులు చాల నేర్చు నెఱజాణ యొకండు స్వకీయ చాతురిన్
ముదమున నీతి వాక్యముల మూర్ఖునికిం దెలుపంగ (గీడు లే
పొదలును చుట్టముల్ సఖులు పొందుగ నుండని గోచి జేనికిం
పొదవు పురంబు కారడవి యొప్పిదమై కనుపట్టు నెల్లెడన్.

విద్వాంసుడు అతని విద్వత్తు నొక మూర్ఖునికి తెలియ జేసిన కీడే సంభవిస్తుంది. బంధు మిత్రాదులు లేని ఒక గోచిపాత రాయుడికి నగరమైన అడవైనా ఒక్కటిగానే కన్పిస్తాయి. మంచి విషయాలు మూర్ఖుల కెక్కవు. రుచింపవు.

అరణ్యవాసం, నగరవాసం- ఈ రెండు సమానమైన వానికి ''నా'' అనేవారు ఎవరు ఉండరు. మమకారాదుల్ని పంచుకొనే వారుండరు. ఇట్టి వ్యక్తిని కవి ఒక మూర్ఖుడితో సరిగా చెప్పినాడు. తేటగా బోధించిన విద్యా వివేకాలు అతనికి కీడును శంకింపజేసేవిగనే తోస్తాయి. మొదటనే తెలివి లేనివాడు మూర్ఖుడు కాబట్టి ప్రబోధనలాతని యందు పని జేయవు. ఈ విస్తృత భావం తమిళంలో వ్యాఖ్యానం లాగ ఉన్నది. తెలుగులో మూలభావం యధాతథంగా విశదీకరించబడలేదు. అరణ్యవాసం నగరవాసం రెండూ సమానమైన వాడు గోచిపాతరాయుడుగ చెప్పబడింది. దేన్ని తెలుసుకోలేని వాడు వివేక శూన్యుడనే వ్యంగార్థం వచ్చేటట్టు ''గోచిజేడు '' అనే పదం ప్రయోగింపబడినదని చెప్పాలి.

## 15. కల్లా రిడమ్కట్టురైత్తల్ పొల్లాదామ్

కల్లా తవరిటైక్కట్టు రైయిన్ మిక్కదోర్
పొల్లాద దిల్లై ఒరువర్కు నల్లాయ్
ఇళక్కత్తిన్మిక్క ఇళివిల్లై, ఇల్లై
ఒళక్కత్తిన్ మిక్క ఉయర్వు.

సద్ప్రవర్తన గలిగిన వాడా! విను. మంచి నడవడికలు లేక హైన్యదశను పొందుట కంటే ఒక వ్యక్తికి నీచమైంది వేరొక్కటి లేదు. అట్లే మంచి నడత వల్ల గలిగే గొప్పతనం కంటె మించింది వేరొక్కటి ఉండబోదు. ఇట్లే విద్యా హీనుని దగ్గర విషయ సారములను గురించి చెప్పుట కంటె చెడ్డగైనది వేరేది యుండదు.

## చదువని వారికి బోధించుట చెడుగు.

చం. చదువని వారి యొద్ద తన చాతురి మీఱగఁ దెల్పు నర్థవ
త్పదమున కంటెఁ జెట్ట యొక పాటిగఁ గల్గదు ధారుణీ స్థలిన్
మృదుతకు మించి కల్గ నొక మేలిమి? శీర్షము మించి యాజ్ఞయున్
బొదలదు గోచి మించి జని పొందెడు నెగ్గడి లేదు మిత్రమా!

చదువు లేని వారికి విద్వత్తును తెలియ జేసే దానికంటె మరో చెడుగు ఉండదు. మృదుత్వం కంటె గొప్పదీలేదు. శిరస్సుకు మించిన ఆజ్ఞ మరొకటి లేదు. వస్త్ర హీనత కంటె మించిన దరిద్రం లేదు.

మూలంలో సత్ప్రవర్తన వల్ల గలిగే గొప్ప తనాన్ని అట్లుకాని నాడు గలిగే హైన్యాన్ని వివరించింది. ఇవి అన్ని వేళల యధార్థాలే. వీటి యందలి నిజంలాగే ''మూర్ఖునికి హితబోధ చేయడం చెడుగు '' అనేది కూడ నిజమే.

## అన్వయ క్రమం తెలుగులో వేరు విధంగా వున్నది.

మూర్ఖునికి హితోపదేశం చేయడం కీడును గల్గిస్తుందనే భావసారం మాత్రం తెలుగులో గ్రహింపబడింది. దీనికి వివరణ చెప్పదలచి కవి కొన్ని నిదర్శనలను సూచించారు. సత్ప్రవర్తన మొదలైన మూల విషయాలు వదలబడినాయి. స్వతంత్రాను వాదం.

## 16. కల్లార్ కట్టవరై కరుప్పిత్తల్

కట్టొట్టువారై క్కఉప్పిత్తు కల్లాదార్
చొట్టొట్టు కొణ్డు చునై త్తెళుదల్-ఎట్టునిన్
తాను నడవాన్మడవన్పిడి పూని
యానై యోటాడలురవు.

విద్వాంసులకు కోపాన్ని కలిగించే మాటలు పలికి మూర్ఖులు వాళ్ళను బాధించ దలచడం చేతికర్ర సాయంతో నడిచే అవిటివాడు, ఆ కర్రతో మదపుటేనుగును పట్టుకొన ప్రయత్నించడం వంటిదే అవుతుంది.

ఉ. నేరిచి నేర్పఁజాలు కడు నేర్పరులం గికురించి కోపమున్
గూరిచి కాలు ద్రువ్వియుసికొల్పి జయింపగ మూర్ఖ పూనుటల్
ఘోర మదేభముందరిసి కుంటి యొకానొక డూత కోలతోఁ
గోరిక మీఱ పట్టుకొనఁ గోరిన చందము గాదె మిత్రమా?

(కికురించు = వచించు)

నేర్పరులను వంచించి కోపం తెప్పించి కలహానికి కాలు ద్రువ్వి జయించాలని మూర్ఖులు ప్రయత్నించుట మదపుటేనుగును కుంటివాడు ఊనేకర్రతో పట్టుకొన ప్రయత్నించుటే అవుతుంది.

యథా మాతృకం.''కలహానికి కాలు ద్రువ్వు'' వంటి జాతీయ ప్రయోగాలు తెలుగు పద్య భావానికి వన్నె దీర్చుచున్నది.

## 3. అవైయఱిదల్

### 17. అవైయిన్ సెల్వియఱిదల్

కేట్పారై నాడిక్కి ళక్కప్పడుమ్ పొరుట్కాణ్
వేట్కై అఱిందురైప్పార్ ప్పార్విత్తగర్-వేట్కైయాల్
వండు వళి పడరుమ్ వాట్కణ్ణాయ్! తోర్పన
కొండుపుగా అరవై

ఓ పద్మనేత్రీ! విను, తాము చేసే వ్యాఖ్యానాల సారాన్ని గుర్తించి, వినగలిగేడి వారిని వెదికి, తమ భావాలతో వారికి గల అభిమతాన్ని తెలిసికొని ఆపిమ్మట తాము చెప్పదగిన విషయాల్ని చెప్పుతారు విద్వాంసులు. అపజయం గలిగే వాదాలను సభ యందు ప్రదర్శింపరాదు.

### I - 3. సభ ఎఱుగుట

చ. విను సభవారి యోగ్యతయు వేడుక వారల కెంధు ఁగల్గుటల్
తన తెలుపుం దొరకొను విధానము నర్థము ఁబోల ఁజూచినే
ర్పున వచియించు విద్వరుడు పొల్లుల తొస్సులనాడ ఁదోడడొ
ప్పిన యదనన్ సుబీజములు వేసిన క్షేత్రము పొల్లు పోవునే?

విద్వాంసుడైనవాడు సభ యోగ్యతను, సరసత్వాన్ని గుర్తించి, దానికి తగిన రీతి ప్రసంగిస్తాడు. కాని అర్థరహితమైన పొల్లు తొస్సు మాటలను పలుకడు. మంచి సమయంలో సారవంతమైన బీజాల్ని వేస్తే ఆ క్షేత్రం పొల్లుపోదుకదా!

మూలంలోని భావాన్ని వివరించుట మాత్రమే కాక ఒక ఉపమానంతో సాదృశ్యం కల్పించి వివరించుట రమ్యతరం. మాతృకను గుర్తింపలేని తెలుగు పదజాలాల ప్రయోగం కవి స్వతంత్ర్య శైలీ విధానానికి నిదర్శనం.

## 18. వాదక్రమమ్

ఒరువరురైప్ప ఉరైత్తాల్ అదుకోణ్
ఒరువరా వారు మెదిర్మ్కళి యఱ్పాలా
పెరువరై నాడ! చిఱుదేనుమిన్నా
దిరువరుడ నాడల్నాయ్.

పర్వత శ్రేణుల కధిపతి యగు ఓ రాజా! విను. వేటాడుట ఒక వినోదమే అయినప్పటికి ఒక కుక్కను ఇద్దరు వేటాడి హింసించడం మిక్కిలి బాధను గలిగిస్తుంది. అట్లే ఒకని అభిమతాన్ని విని దానికి విరుద్ధంగ ఒకే సమయంలో ఇరువురు ఖండించి పలుకడం యోగ్యం కాదు.

### వాదక్రమం

చ. ఒక విషయంబు గూర్చి తగవొందిన యిద్దఱు నొక్కడొక్కడే
ప్రకటిత రీతి భావముల బంధురభంగి వచింపఁగాదగున్
కకవిక గాగ నిద్దఱొక కాలమునన్ వదరంగ రాదువే
టకు నొక కుక్కనిద్ద ఱొకటంగొని యీడ్చిన నేమి పొగడున్.

వాద ప్రతివాదాలయందొక క్రమాన్ని పాటించాలి. ఒక విషయాన్ని గూర్చి వాదన చేసేటప్పుడు ఇరువురు ఒకరి తరువాతొకరుగా వారి వాదనలను స్పష్టం చేయాలి. అట్లు కాక ఒకే సమయంలో ఇద్దరూ మాటాడితే ఒక్క కుక్కను ఇద్దరు వేటగాండ్రు పట్టి ఈడ్చినట్లే అవుతుంది. గగ్గోలు తప్ప విషయం తేలదు.

మూలంలో ఉండే విషయం కొంచెం మార్చబడింది. 'ఒక విషయాన్ని గురించి ఇరువురు ఏకకాలంలో మాటాడుట సరికాదు' అని మూలంలోని ప్రధాన విషయం వివరింపబడింది.

## 19. వాశ్రైయిల్ విడైవళు

తున్ని ఇరువర్తొడంగియ మాట్టత్తిర్
పిన్నై ఉరైక్క పడఱ్పాలాన్- మున్ని
మొళిందాల్ మొళియరియామ్మారల్మ్మళందాళ్
కిళిందాన్నై మూక్కుపాదివు.

ప్రశ్నలు వేసేవాడు, సమాధానం ఇచ్చేవాడు ఇరువురు చేరి ఒక విషయాన్ని గూర్చి చర్చ చేసేటప్పుడు ప్రశ్నించేవాడు అడిగితేనే సమాధానం చెప్పేవాడు వివరించ ప్రయత్నించాలి. అట్లు కాక సమాధానం చెప్పేవాడే ముందుగనే చెప్పుట సరికాదు. మోకాటి దెబ్బకు ముక్కుకు కట్టు గట్టి మాన్పడం వంటి అవివేకమే అవుతుంది.

## వాద పద్ధతి

చ. అడిగిన దొక్కటై మరియు నర్థము సేయునదొక్కటై బదుల్
నుడువున దొక్కటై న సభలో మిగులన్ బరిహాస పాత్రమౌ
వడకుచు గాలి దెబ్బ కొక వైద్యుని యొద్దకు నేగిచూపనా
తడుగని కంటి కౌషదము తద్దయు నేసిన చందమౌ జుమీ!

ఒక ప్రశ్నకు మరొక సమాధానం చెప్తూ ఒక విషయానికి మరొక అర్థం చెప్పుతూ ఉండేవాడు సభలో పరిహాసానికి పాత్రుడౌతాడు. కాలి దెబ్బకు వెళ్ళితే వైద్యుడు కంటికి మందు వేసినట్లు అవుతుంది.

ఒకదానికి మరొక సమాధానం ఇచ్చేవాడు సభలో నవ్వుల పాలౌతాడు. అని మూలంలో ఉన్నది. దీని సార సంగ్రహమే తెలుగులో ఉన్నది. పైగా ఉపమానంలోను కొంచెం మార్పు ఉన్నది.

## 20. కట్టూరవైయిల్ కల్లార్సొల్లాడుదల్

కల్లాదు మ్కళాదుమ్కట్టూరవై నడువణ్
సొల్లాడు వారైయుమ్ అంజర్ పొట్టెల్లరువి
పొయ్యారై నాదపరిసళిందారోడు
దేవరు మాట్టలిలర్.

ఒక గ్రంథాన్ని చదివి దానిని గురించి తెలిసిన వారితో సమగ్రంగ చర్చించకుండ పండిత సభలో మూర్ఖంగ మాటాడే వారిని దేవతలు కూడ క్షమించరు.

## పండితుల సభలో మాటాడవలసిన విధానం.

తే. గీ. నేరువక యుండి విని యును నేర్వకుండి
చదురులున్నట్టి చదురున వదరఁబూను
వారితో వాదులాడరుప్రాజ్ఞవరులు
అల్పుతో నాడ లజ్జింతు రమరు లేని.

దేనిని చదువక, నేర్చుకొనక, వినక తమ మిడిమిడిజ్ఞానంతో వదరే వారితో మాటాడడానికి దేవతలైన సిగ్గు పడుతారు.

యధామాతృకం

## 21. కట్టోరవియిల్ కల్లార్ పున్సొల్ విళంబల్.

అగల ముడయ అరివుడయార్ నాప్పణ్
పుగలరియార్ పుక్కవర్ తామే ఇగలిన్నాల్
వీణ్సెర్ద్నపున్ సొల్ విళంబల్ అదువన్టో
పాణ్ సేర్ప్పట్కిళక్కుమాఱు

విద్యావంతుల మధ్య మూఢులు ప్రవేశించి, తమకు తామై ఏర్పరచుకొన్న పగకారణంగ, నీచంగ పలుకుట వారికే అవమానాన్ని గల్గిస్తుంది. గాయకుల సభలో పాడను తెలియనివాడు పల్లికిలించుచుపాడునట్లు నటించుట వంటిదే అవుతుంది.

## పండిత సభలో పామరుని విరుపు

చ. చదువరులున్న గొప్ప సభ సాహస వృత్తి వెడంగొకండు తా
వదర గడంగినం జెడును వాటిలు దాతకు దగ్గ నేర్పుటా?
మదకరి మూరు కొంటె? హనుమంతుని ముందర కుప్పిగంతులా?
పదటము గల్గు గాక! ఘనవైణిక వాటివి కూనురాగమా?

పండిత సభలో చదువు లేని వాడు మాటాడుటవల్ల కీడే జరుగుతుంది. పండితుల సహజ ప్రతిభ కొరవడదు. తాతకు దగ్గ నేర్పాల్సిన అవసరం లేదు. ఏనుగును ఎదిరించలేరు. హనుమంతునికి కుప్పి గంతులు సహజం. వైణిక మందిరమున కూనిరాగం వల్ల ఫలితమేమి?

మూలభావాన్ని స్పష్టపరచేందుకు కొన్ని ఉపమానాలు ఎక్కువగా చేర్చబడినాయి. తెలుగులో విస్తృతమైన భావ స్పష్టత వున్నది.

## 22. కట్టారవైయిల్ కల్లార్ జ్ఞాన మ్విణావియురైత్తల్

మాన ముమ్నా ణుమ్ అఱియార్ మది మయంగి
జ్ఞాన మఱివారిడై ప్పుక్కుత్తామిరుందు
జ్ఞాన మ్విణా అయురైత్తల్ నగై యాగుమ్
యానై ప్పల్ కాణ్బాన్ పగల్.

మానాభిమానాన్ని గురించి తెలియనివాడు, వివేకపండిత సభలోనికి వచ్చి తనకుకూడ మంచి జ్ఞానమున్నట్లు పండితులతో మాటాడ ప్రయత్నించుట నవ్వులాటే అవుతుంది. పట్టపగలు ఏనుగు దంతాల్ని పట్టిలాగుట వంటిదే అగును. నవ్వుల పాలైయే పని అని అర్థం.

### పామరుని తీరు

ఉ. పండితులున్నచోటికొక పామరుడేగి విశిష్ట విద్యలన్
నిండుగ నేర్తునేననుచు నీచపు ప్రశ్నలు వేసెనేనిమూ
ర్ఖుండని యెంచరే? తగరు కొండను ఢీకొని నట్లు మత్తవే
దండము కోఱలన్ బగట (దట్టి కనుంగొను భంగి మిత్రమా!
(తగరు = పొట్టేలు)

పామరుడు పండితులున్న చోటికి పోయి-తాను గొప్ప విద్యలను నేర్చిన వాడనని చెప్పుకొని-అనుచిత ప్రశ్నలడిగినచో సభలో అందరు అతడిని మూర్ఖుడంటారు. పొట్టేలు కొండను ఢీ కొన్నట్లు, మదించిన ఏనుగు దంతాల్ని పట్టి లాగినట్లు అవుతుంది.

మూలంలోని ఉపమానంతో బాటు అనువాదంలో విషయ స్పష్టతకై మరో ఉపమానం గ్రహింపబడింది.

## 23. కట్టారై క్కల్లార్ ఎల్లి కూరల్.

అల్లవై యుళ్ళోం ట్టి అలవలైత్తు వాళ్వవర్
నల్లవై యుళ్ పుక్కిరుందు నావడంగ క్కల్వి
అళవిందు మిక్కారఱి వెళ్ళి కూఱల్
మిళకుళా వుణ్బాన్ పుగల్.

మంచి వారితో మెలగక మానహీనులై బతికే వారు మంచివారి సభలో ప్రవేశించి, ఇతరులు నోరు మూయునట్లుగ తమకే అన్నీ తెలుసునని మాటాడుతూ, ఒకనిని జ్ఞాన శూన్యుడని చులకనక పలకడం మిరియం పురుగును మ్రింగుట వంటిదే అవుతుంది. (మిరియం పురుగును మ్రింగిన వాడు చనిపోవునని లోక నమ్మిక)

## పండితులను గూర్చి జ్ఞాన హీనులు

చ. సరస విహీన సంఘము విసర్జన చేసి మఱొండు సత్సభాం
తరమున సర్వ విద్యలను దాన యెఱింగిన యట్ల వాగ్ఝరిన్
వరలగ జేసి పండితుల వాక్కులణంపగ నెంచునట్టివా
డరుదగు పాలు వీడి సురయానెడు తుచ్ఛుడు గాడె మిత్రమా!

సార రహితమైన సభను వదలిపెట్టి ఒక పండిత సభను చేరి సకలాన్ని తానే ఎరిగినట్లు మాటాడుచు పండితుల వాక్కుల నడ్డుకొనేవాడు పాలును గాదని సారాయి త్రాగే నీచుడే కదా!

తెలుగులో గ్రహించిన ఉపమానం సరసంగ సుబోధకంగ వున్నది. కృత్రిమమగు జాతీయ పద బంధములకై కవి ప్రయత్నించలేదు.

## 24. పుల్లవై యుళ్కొల్లార్ పుగళ్న్దుకొళ్లల్.

నల్లవై కండక్కాల్ నాచ్చురుట్టి నన్తుణరా
ప్పుల్లవై యుళ్తమ్మై పుగళ్న్దురైత్తల్ పుల్లార్
పుడైత్తలు కణ్ అంజువాన్, ఇల్లుళ్విత్లేట్టి
ఇడైక్కాల త్తైయ్దువిడల్.

పామరులు పండితసభలో వాదాడుటకు భయపడి నాలుక ముడుచుకొని వుండి ముందు ప్రగల్భాలు పలుకుతూ వుంటారు. పగవారి శౌర్య ప్రతాపాలకు భయపడి ఇంటియందే విల్లు వంచి నారిని బిగించి ఎదురుగ నున్న కుండలపైన బాణాలను వేసి యుద్ధ నైపుణ్యాన్ని ప్రదర్శించుకొని తమకు తామే ఆనందిస్తారు.

## పామరుని ప్రగల్భాలు

చ. వరకవులున్న సత్సభను వాదము సేయ భయంబు సెంది పా
మరుల కడన్ బ్రగల్భములు మానము వీడి వచించు వాడు కే
సరిగని పాఱి కుందెటిని జంప కడంగెడు వేపి భంగి సం
గరమున కోడి మ్రుద్ఘటము గట్టిగ నింటను గొట్టు వాడగున్.

(వేపి = కుక్క)

పామరుడు గొప్ప కవులుండే సభలో వాదాడుటకు భయపడి పామరుల ముందు ఢంబాలు పలుకుతూ ప్రవర్తిస్తాడు. సింహాన్ని చూసి పారిపోతూ, కుందేలును చంపుటకు ప్రయత్నించే కుక్క వంటివాడే అతడు, యుద్ధం చేయడానికి భయపడి ఇంటి కుండలను పగల గొట్టేవాడే అతడు.

యథా మాతృకమే అయిన తెలుగులో ఉపమానాలు మరికొన్ని ఇవ్వబడినందున భావ స్పష్ట గలిగింది.

## 25. కల్లా రవయిలుఉుది యుఱైత్తల్

నరులై ఇలరాగి నన్నుణరా రాయ
ముడలై ముళ్ళు మక్కళ్ మెయ్క్కళవై యుళ్
ఉదలా ఒరువఱ్కురుది యుఱైత్తల్
కడలు ళాల్ మావడి తట్టు.

మంచి చెడ్డలను గురించి కలత చెందని వారై మంచిని గుర్తించని మూఢుల సభలో హితోపదేశాల్ని చేయడం వ్యర్థం. సముద్రంలో మామిడి రసం పోస్తే వ్యర్థమే కదా!

## పామరుని ప్రమాణం

ఉ. కోపమసూయ లోభముల (గూర్చి శరీరము (బెంచుకొన్న యా
కా పురుషాళి యున్న సభ కావ్య రసార్థము (దెల్ప వ్యర్థమౌ
నాపగ నింగు వన్గలిపి నట్టులరణ్య పు రోదనంబగున్
మోపికి నేలరా మొగలి పుష్పములంచును పల్కరే జనుల్.
(మోపి = విధవ)

కోపం, అసూయ, లోభం మున్నగు దుర్గుణాలు గలిగి శరీరం మాత్రమే పెంచుకొన్న దుష్టుడున్న సభ యందు కావ్య రసార్థం తెల్పుట వ్యర్థమే.సముద్రంలోఇంగువ కలుపుట,అడవిలో ఏడ్చుట,విధవకు మొగలి పూవులిచ్చుట వ్యర్థములే కదా!

తెలుగులో భావం విశదంగ, స్పష్టంగ వున్నది.ఇందు మూడంశాల మూలము కన్నను సాధుతరం'. శరీర దార్ఢ్యమున్న మూర్ఖునికి' అని తమిళంలోని

విషయాన్ని గ్రహించి ఒకనికి గల దుర్గుణాలను వివరిస్తూ కోపం, అసూయ, లోభము అను వానిచే శరీరమును పెంచిన వానికి అని ఉన్నది. అట్టి మూర్ఖునకు మంచి విషయాల్ని చెప్పుట అని తమిళంలో ఉండగ తెలుగులో కావ్యరసాన్ని విన్పించుట అని మార్చి చెప్పబడింది.

'సముద్రంలో మామిడి రసాన్ని కలుపుట' అనే మూల ఉపమానానికి బదులు'సముద్రమున ఇంగువ కలుపుట' అని మార్చి చెప్పబడింది. దీనితో బాటు అరణ్యరోదనం, వైధవ్యస్త్రీకి మొగలిపూలు ఇచ్చుట వంటి ఉపమానాలు చేర్చి చెప్పబడినాయి.

ఇవి కవి స్వేచ్ఛకు నిదర్శనాలు

# 4. అఱివుడైమై

## 26. అఱివిన్మైఇన్మై

అఱివినాల్మాట్చియొన్ఱిల్లా ఒరువన్
పిఱిదినాల్మాండ దేవన్మొన్ఱురియిన్
మణిపొన్మ్మమ్ శాంత ముమ్మాలై యుమ్ ఇన్న
అణియెల్లామాదై యిన్ఱిన్.

విజ్ఞానం చే వచ్చే గొప్పతనమే శ్రేష్టమైంది. ఒకవ్యక్తి, అటువంటి దేదియు లేక సంపదవల్ల గొప్పతనాన్ని సంపాదించుకొన ప్రయత్నిస్తాడు.బంగారు నగలు రత్నవైడూర్యాలు, చందనం,పూలమాలలు అన్నీ ధరించి వస్త్ర విహీనుడైతే అతనికి లోకంలో గౌరవముంటుందా?

## I - 4. శీల మహిమ

మ. కుల గోత్రంబులు నంద చందములు పెక్కుల్ భోగ భాగ్యములున్
గలవాడొక్క గుణంబు లేని యెడల న్వ్యర్థుండగున్ ధాత్రిలో
నలపాకంబులు చేసి యుప్పిడక యున్నన్ భోజ్యమౌనెట్లు,సొ
మ్ములు వేగల్గియు వస్త్ర హీనమయినన్ బూఁబోడి రాణించునే!

కులగోత్రాలు శ్రేష్టములై యుండి, అంద చందాలు కూడ గల్గి, భోగభాగ్యాలున్నవాడై యుండి ఒక్క శీలం లేకపోతే ఈ ప్రపంచంలో అతని

జీవితం వ్యర్థమే అవుతుంది. నలపాకం చేసినా అందు ఉప్పు వేయకపోతే అది తినడానికి తగదు. పలు విధాలైన ఆభరణాలు ధరించి గుడ్డలు వేసుకోకపోతే ఒక స్త్రీ రాణించదుకదా

చక్కని అనువాదం, తెలుగులో మరొక్క ఉపమానం చేర్చబడింది.

## 27. అతి వినర్మాణ్బు

ఆయిరవురానుమణి విలార్త్తొక్కక్కాల్
మాయిరు ఞాలత్తు మాణ్పొరు వన్పోల్కలార్
పాయిరుళ్నీక్కుమ్ మదియం పోల్ పన్మీనుమ్
కాయ్‌కలావాగునిలా.

ప్రకాశించే నక్షత్రాలెన్ని చేరినా చంద్రునితో సమానం కావు. విజ్ఞానం లేనిమూఢులు వేయిమంది చేరినా ఒక్క జ్ఞానివలె ప్రపంచానికి ఉపయోగపడరు.

## గుణవంతుడు

కం. గుణ హీనులు పెక్కండ్రొక
గుణవంతుని బోలఁగలరె కుంభిని దారా
గణములు వేనకు వేలుడు
గణపతి వలె విరులు బాపఁ గలవే ధాత్రిన్.

పెక్కుమంది గుణ హీనులున్నను ఒక్క గుణవంతునితో సరి పోలరు. పలు వేల నక్షత్రాలున్న ఒక్కచంద్రుని వలె చీకటిని పోగొట్టగలవా?

మూలంలో విద్యాజ్ఞానాలు ప్రధానంగ చెప్పబడినాయి. తెలుగున గుణానికి ప్రాముఖ్యమున్నది.

## 28. ఇయర్కై యటి విన్ని అప్పు

నట్కుఅటి విల్ల లార్రై నాట్టవు మాట్టాదే
సొఱ్కుఅటి కొండు తుడి పణ్ణుఱుత్తువ పోల్
వెట్పుట్రైమేల్ తాళు మిలంగరువి నణ్ణాడ
కట్టుఅటివు పోగా కడ్డై

పర్వత భూముల కధిపతి యగు ఓ రాజా! విను. చెప్పబోవు మాటలను శ్రద్ధగ గ్రహింపుము. రచన యందు లయ పాటింపవచ్చును. అట్లే మంచి ప్రజ్ఞా పాటవము సహజముగా లేనివారికి విద్య నేర్పించుట వలన వారిని విజ్ఞానవంతులుగ చేయజాలము. కావున మంచి గ్రంథములను చదువుట వలన లభ్యమగు జ్ఞానము మాత్రమే ప్రపంచమందంతట సంభావింపబడుట లేదనుట తెలిసికొనుము.

## సహజగుణం

తే. గీ. సహజ గుణము లేక చదువుటచే (గల్గు

గుణము వలన మేలు కుదర(గలదె

పుట్టు మచ్చయుండు గట్టిగా నెప్పుడు

పెట్టు మచ్చ తొలగి పేర్మి (జెఱుగు.

చదివి సంపాయించే గుణం సహజమైంది కాదు. అది కుదురుగ ఉండదు. పుట్టుమచ్చ శరీరం ఉండేంత వరకు ఉంటుంది. పెట్టుకొనే మచ్చ ఎప్పుడో తొలగిపోతుంది. దానివల్ల వచ్చిన గొప్పతనానికి చెరపు కలుగుతుంది.

దూరాన్వయంతో అస్పష్టంగా తమిళంలో చెప్పిన దాన్ని తెలుగులో స్పష్టంగా ఉపమానాలతో అన్వయించి చెప్పడం జరిగింది.

స్వతంత్రాను వాదం

## 29. అణివుడై యారిడమ్ అఱివుడయార్సేర్తల్

ఆణముడయ అఱివినార్తన్నల

మాణు మఱి వినవరై త్తలై ప్పడు త్తల్

మాణమర్క్కణ్ణాయ్! మరంగెళుమామన్నర్

యానైయాల్ యానైయా తట్టు.

ఓ కురంగ నయనా! విను! వీర పురుషులు ఒక్క ఏనుగు సహాయంతో ఏనుగుల గుంపును బంధించి వేస్తారు. అట్లే విద్యావివేకాలు గలవారు అట్టివారినేవారితో చేర్చుకొంటారు.

## పండితులతో పండితులు చేరుట

తే. గీ. పండిత ఘనాళి గర్జన ధ్వనులు వినిన
పండిత మయూరములు వశంపడు నిజంబు
భద్రకరులు ఘీంకార శబ్దంబు వినిన
వన గజంబులు తమ యంత వచ్చి చొఅవె.

మేఘ గర్జనల వంటి వాద ప్రతివాదాలను విన్నప్పుడు పండిత సమూహాము లనెడి నెమళ్ళు పురివిప్పి నాట్యమాడి గుంపు చేరతాయి. పారవశ్యం చెందుతాయి. ఏనుగు ఘీంకారాన్ని విని ఏనుగులు వచ్చి దానితో గుంపు చేర్తాయి కదా!

మూలంలోని స్థూలంగా చెప్పిన భావానికి చక్కని విశదీకరణం తెలుగులో వున్నది. వాడిన ఉపమానాల వల్ల కవికి గల ఆలంకారిక శైలి విస్పష్ట మగుతు వున్నది.

## 30. అఱివిలారి డమఱివుడై యార్పుగామై

తెవుడాయారోడు తెరిన్దుణర్దు నిన్టార్
పరియారిడైప్పుగార్ పణ్‌పరివార్న్ల.
విరియా ఇమిళ్డిరై వీంగు నీర్సేర్ప్ప
అరివారై క్కొట్టార్నరి.

సముద్రతీర భూముల కధిపతి యగు ఓరాజా! విను, చేను కోత కోసే వారికి ఆపని చెడిపోయేటట్టు ఎవరు నక్కలను చూపించరు. అన్ని చక్కగాతెలిసికొన్న వారు సూక్ష్మ పరిశీలన లేని వారి వద్దకు ఏనాటికి పోరు. పరిశీలనా దృష్టి గలిగిన బుద్ధి మంతులనే చేరి మంచి విషయాల్ని తెలుసుకోవడం లోనే వారు నిమగ్నులై వుంటారు.

## దుర్జనునితో చెలిమి కూడదు

తే. గీ. సజ్జనుని చేర్పరాదు దుర్జనుని పొంత
దాన సజ్జనునికి మాన హాని యగును
దున్ను వారికి నక్కల దోపఁజేయఁ
గార్యభంగంబు వాటిల్లు కరణి మిత్ర!

చెడ్డవాని దగ్గరకు మంచివాళ్లే పంపించరాదు. దాని వల్ల సజ్జనుడికే కీడు గలుగుతుంది. పనిలో లీనమై దున్నుతూ వుండే రైతుకు నక్కలను చూసే పని కల్పిస్తే కార్యభంగ మౌతుంది కదా!

తమిళంలో కార్య దీక్షను గురించి విశదంగ చెప్పినారు. బుద్ధిమంతుల పరిశీలనాదృష్టి వివరింపబడింది. తెలుగులో ఉపమానమును సమర్థించుట మాత్రమే జరిగింది.

## 31. అఱివుడైయోర్ తమ్ముణాగుణంగళై తామే అఱిదల్

పాఱ్ఱ్నివు మ్పొల్లా తనవుమ్పునై న్దిరుందార్
సొర్పొరుట్టుణర్ద దుదల్వేణ్డుమో? వీఱ్ఱ్కాళ్
అరిబాయ్పురణ్డ కణ్ణాయ్! అఱియుమ్
పెరిదాళ్పవనే పెరిదు.

విశాల నేత్రములు గలదానా! విను. మంచి చెడ్డల వివేకం తెలిసిన వారికి మరల బోధించాల్సిన అవసరం లేదు. గొప్పపేరు ప్రతిష్ఠలను పొందే పనులను చేసే వాడికే మహత్తర కార్యాల గొప్పతనం కూడ తెలిసి ఉంటుంది.

### వివేకి; మంచి చెడ్డలను తానే తెలిసికొంటాడు

తే. గీ. విద్య నేర్చి వివేకియై వెలసినట్టి
ఘనుని కిది చెడ్డ, యిది మంచి దనుచు నొకండు
హితము తెలుపంగ నెంచిన యేని చేప
పిల్లకీత నేర్ప గడంగు విధము కాదె.

విద్యావివేకాలను పొందిన వానికి మంచి చెడ్డలను ఇతరులు చెప్పవలసిన అగత్యం లేదు. చేప పిల్లకు ఈత నేర్పవలసిన అవసరమేముంది? అది జన్మతః వస్తుంది. అట్లే విద్యావంతుని వివేకం సహజంగనే లభిస్తుంది.

మూలంలోని మొదటి విషయానికి మాత్రమే తెలుగులో ప్రాధాన్యము ఈబడింది. ఈ భావ స్పష్టతకై చక్కని ఉపమానం చెప్పబడింది. రెండవ విషయం తెలుగులో చెప్పబడలేదు.

## 32. పరంద తిఱలారై కరందు మఱైక్క లాగాపై.

పరంద తిఱలారై ప్పా చిమేలిట్టు
క్కరందు మఱైక్కలుమ్ ఆమో? నిరందెళుందు
వెయిట్టరణ్ణ తోళ్ వేన్ఱ్కణ్ణాయ్! విణ్ణియంగుమ్.
ఞాయిట్రైకై మ్మఱై పారిల్.

శరీర దార్ఢ్యం, నిశిత నేత్రములు కలవాడా! ఓరాజా! విను. ఆకాశంలోని సూర్యుని చేతులకడ్డంపెట్టి కప్పి పెట్టువారులేరు. విస్తార ప్రవాహంవలె బాహాటమైన తెలివి తేటలు గలవార్ని పాచి వంటి కొన్ని కఠిన వాక్కులతో/ పనులతో కప్పిపుచ్చ వీలగునా? ఇది అసాధ్యం.

### విద్యావంతుని జ్ఞానాన్ని మూసిపెట్టలేము.

ఉ. శ్రీయును సార్వసంపదయు శిష్ట వదాన్యతయున్ గలట్టివి
ద్యాయుతు డిద్ధ కీర్తిని దిగంతములన్వెలయింప నీర్ష్యతో
మాయలు పన్ని వంచకుడు మాన్పఁగడంగుట భాను దోయిటన్
మూయుట బోలదే? పనస ముంతను దాచిన దావిడాగునే?

సంపద, శౌర్యము, దాన శీలత వంటి సద్గుణాలుగల విద్యావంతుని కీర్తి దిగంతాలకు వ్యాపించుటను చూసి, వంచకుడొకడు ఓర్వలేక మాయలు పన్ని వాటిని అడ్డుకొని మాన్పప్రయత్నించుటకు సాధ్యము కాదు. సూర్యుని రెండు చేతులడ్డం పెట్టి మూసిపెట్టలేము కదా! పనస పండును ముంతలో దాచినంత మాత్రాన వాసనను అణచిపెట్టగలమా?

మూలంలో ఉండే విషయమే అనువాదంలో గ్రహింపబడింది. అయినా తమిళంలో విద్యావంతుని కీర్తి అడ్డులేక ప్రవహించేసెలయేరు వంటిదని, పాచితోఆప్రవాహాన్ని కప్పి వేయడం సాధ్యకాదని చెప్పిఅట్లే దుష్టుల కఠిన వాక్కులు, కుత్సిత కృత్యాలు-వీనితో మంచి వారి కీర్తి ప్రతిష్ఠలను మరుగు పరచుట జరుగదని చెప్పి సమన్వయం చేశారు. తెలుగులో పనసపండును ముంతలో దాస్తే దాని వాసన ఆగదని దాగదని మరో ఉపమానం చెప్పి ఎంత ప్రయత్నించి ఆపిన మంచివారి కీర్తిప్రతిష్ఠలు వ్యాపించడాన్ని అడ్డుకోలేము అని వివరించబడింది. లోకప్రవృత్తి స్పష్టపరచబడింది.

## 33. అఱివు సెల్వ త్తిణమ్మిఅత్తల్.

అరువిలై మాణ్కలను మ్మాన్త పొరుళుమ్
తిరువుడ్డైయరాయిన్ తిరిందుమ్- వరుమాల్
పెరువరై నాడ! పిరివిన్తదనాల్
తిరువిను మ్తిట్పుమ్పెఱుమ్.

గొప్ప పర్వత భూములకధిపతి యగు ఓ రాజా! విను. పుణ్యపరిపాకాలవల్ల అయోగ్యుల దగ్గర విలువైన వస్తు సంపద చేరుతున్నది. వీరు అర్హులుకారని ఆసంపద వారిని విడిచి వైదొలగుట లేదు. ఇట్టి గుణాలుగల భాగ్యం కంటె స్థిరమైన జ్ఞానసంపద మేలు.

### జ్ఞానియే గొప్పవాడు

తే. గీ. భోగభాగ్యముల్కొన్నాళ్లు పొంది యుండు
తొలగి పోవును పుణ్యంబు తొలగుకొలది
జ్ఞాన సంపద నిలుచు శాశ్వతము గాఁగ
గాన భోగికంటెను జ్ఞాని ఘనత గాంచు.

ఒక వ్యక్తి చేసికొన్న పుణ్యపరిపాకం వల్ల భోగభాగ్యాలను అనుభవిస్తాడు. పుణ్యంవైదొలగిన కొలది ఆభాగ్యాలు దూరమౌతాయి. తానార్జించుకొన్న జ్ఞాన సంపద ఒక్కటే శాశ్వతం. కావున భోగి కంటె జ్ఞానియే మేలు.

తెలుగులో, సంపద యొక్క సంచలత్వం పుణ్యం తరిగిన కొలది భాగ్యాలు దూరమౌతాయి. అనే విషయం మూలంకంటె మెరుగుగ చెప్పబడింది.

# 5. ఒళుక్కమ్.

## 34. కుడిప్పిరం దోఱొళుక్కమ్.

విళుత్తొడైయరాగి విళంగిత్తో ల్వందార్
ఒళుక్కుడై యరాగి ఒళుగల్- పళత్తెంగు
సెయ్త్తల్ వీళుమ్ పునలూర! అప్పాత న్తో
నెయ్త్తలై ప్పాలుక్కు విడల్.

చక్కని నీటి పారుదల గల భూములకధిపతి యగు ఓరాజా! విను. మంచి స్నేహితులున్నవారైన, మంచి వంశములో పుట్టివుండిన, మంచి నడవడి గలిగిన వారైన వారి కీర్తి ప్రతిష్ఠలు మరికొంత వృద్ధి అవుతాయేకాని తగ్గవు. నేతిలో పాలు పోసితే వృద్ధియే కదా!

## I - 5. సత్ప్రవర్తన

తే. గీ. ధరణి సద్వంశ జాతుడే గురుతుగాంచు
శీల విద్యా వివేకముల్చేరి యున్న
నేతిలో పాలు చిందిన నియతి దనరు.
హేమ పుష్పంబువకు దావియొనసి నట్లు.

మంచి వంశంలో పుట్టిన వ్యక్తికి విద్యావివేక గుణాలు చేరితే అతనిని గురించిన ప్రశంసలు మరి కొంత ఎక్కువవుతాయి. నేతిలో పాలు చిందిన రీతిగ బంగారు పువ్వునకు వాసన అబ్బినట్లుగ ఉండును.

మూలములో నున్న ఉపమానంతో బాటు మరొక ప్రశస్తమైన ఉపమానం గ్రహింపబడింది. విషయ స్పష్టతకిది సహాయకారియైనది.

## 35. పిరరురై క్కొణ్ణు వల్లూరై యై ఇగలామై

కల్లి యగిలుమ్కరుంగాక్కై సొల్లుమ్పోల్
ఎళ్లర్కొయార్వాయిన్నల్లు రైయ్యై త్తళ్లితిన్
అర్కుమరువి మలైనాడ! నాయ్కొండాల్
పార్పారుమ్ తిణ్పారుడుంబు.

జలపాతాల శబ్దాలతో మారుమ్రోగు తీర ప్రదేశాలు గల ఓరాజా! విను. కుక్క తీసికొని వచ్చిన ఉడుములను బ్రాహ్మణులుసైతం తింటారు. జముడు చెట్టు అగరును తీసుకొంటారు. నల్లని కాకి కూతలు కూడ మంచిని గలిగిస్తాయని తలంచుతారు. కాబట్టి ఎటువంటి వారి నోటినుండి వచ్చిన మంచి విషయాలను త్రోసిపుచ్చుట తగదు. గ్రహించుటయే మంచిది. ఏ కారణంవల్లనైన వాటిని తక్కువ చేయరాదు.

## మంచిని గ్రహించాలి

తే.గీ. జముడునంబుట్టు నగరువు గ్రహించు గతి
భావి సూచితమగు కాకి పలుకులవలె
కుక్క కవ్విన యుడుము గ్రొగ్గొన ద్విజులు
మంచి వాక్కుల విన జాతి నెంచనేల?

జముడున పుట్టు అగరుము తీసికొనే రీతి, భవిష్యత్తును కాకి పలుకులు సూచిస్తాయని నమ్మినట్లు కుక్క కవ్విన ఉడుమును గ్రహించే బ్రాహ్మణుల వలె మంచి వాక్కులను ఎవరి వద్ద నుంచైన వినాలి. జాతిని విచారించవనిలేదు.

మూలంలో బ్రాహ్మణులంతటి వారుకుక్క ఎంగిలి చేసి తీసుకొని వచ్చిన ఉడుమును- అతినీచమైన తినరాని మాంసాన్ని- కూడ తినుటకు శంకింపరు అని విషయ వివరణ ఉన్నది. తెలుగులో ఈ విషయం వదలివేయబడింది.

## 36. తత్తమ్ ఇయల్పివ్వుడి ఒళుగుదల్

తన్నడై నోక్కార్ తమర్వ్వ వాట్టియార్
సెన్నడై సేరాచ్చిరి యార్ పోలాగాదు
నిన్నడై యానే నడలత్తా! నిన్నడై
నిన్నిన్నటి కిర్పారిల్.

ఓ తండ్రీ! నీ ప్రవర్తనను సంపూర్ణంగా తెలిసికొన గలుగు వారెవ్వరును లేరు. తమ ప్రవర్తనను తెలిసికోలేని వారు బంధు మిత్రుల నడవడికలను తెలుసుకోలేని వారే అవుతారు. మంచి ప్రవర్తన అంటే ఏమో తెలియని చిన్న వారివలె నీవు నడచుకోరాదు. నీ వెప్పుడు చలించక సత్ప్రవర్తన పరుడుగనే ఉండవలెను.

## ఆత్మ ప్రబోధం హితమైంది

తే.గీ. పెద్దల గుణంబు లెఱుగని బేలనగుదు
హితులు బంధువు లెవ్వారో యెఱుగజాల
మంచి మార్గంబటంచును మదికి దోప
నాత్మ బుద్ధి సుఖంబని యను సరింతు.

పెద్ద గుణాలను తెలిసికోలేని అమాయకుడనై; హితులెవరో బంధువులెవరో తెలిసికోలేక; ఏది మంచి అని నామనస్సుకు తోస్తుందో అదే సుఖ సంతోషాల నిస్తుందని అనుసరిస్తున్నాను.

మూలంలోని ప్రధాన భావాన్ని గ్రహించి వివరణాత్మకంగా అనువాదంలో చెప్పబడింది. స్వతంత్రానువాదం.

## 37. కుట్టమ్ పడామల్ ఒలుగుదల్

నీర్తన్ఱారువర్ నెరియన్ఱి క్కొండక్కాల్
పేర్తుత్తెరుట ల్పారియార్కు-మాగాదే
కూర్త నూణ్కోళ్వియరి వుద్దై యార్ క్కాయిణుమ్
ఒర్త దిసైక్కుంపళ్లై

గుణ హీనమైన భావాన్ని మనస్సులో ఉంచుకొని ఉన్నవారిని అట్టి తప్పిద భావాన్నుంచి మరల్చడానికి మహాత్ములకు కూడ సాధ్యంకాదు. అంతరంగాన్ని ప్రశ్నించుకొనే తీరు బుద్ధిమంతులకే వుంటుంది. వారు తలచిన విషయన్నే చెప్తారు.

### దోషమంటక నడచుకొనుట

చ. మదికుటిలాత్ముడంచు నొక మానవునెంచగ రాదు వానిలోఁ
గదిరిన దోషజాలమునుగాదు మునీంద్రులకైన దీర్పనీ
యెద కలుషంబె నీ యెదుట నెక్కువగాఁ బొడకట్టు గానునె
మ్మది గల దుర్వికారములు మాని చరించుట నీతి యెల్లెడన్.

ఒకానొక మనిషిలో దోషమును గుర్తుపెట్టలేము. మన హృదయగత కాలుష్యభావాలే ఎదుటి వారి యందు కన్పిస్తాయి. కాబట్టి మన దోషాలను విడిచి పెట్టుట మంచిది

మూలంలో అస్పష్టంగా ఉండే భావాన్ని తెలుగులో స్పష్టంగా వివరించారు.

## 38. తమ్ కుట్టమ్ నీక్కల్

తం కుట్టమ్ నీక్కల రాగి పిరర్కుట్టమ్
ఎంగేనుమ్తీర్తర్ కిటైప్పుగుదుల్-ఎంగుమ్
వియనులగిన్ వెల్లాడు తన్పళి తీరా
తయల్పళి తీర్తు విడల్.

తమ యందు దాగి యుండే దోషాలను తెలిసికొని పోగొట్టుకోలేని వారు పరుల తప్పిదాలను దిద్ద ప్రయత్నిస్తారు. ఇది లోక ప్రసిద్ధం. వాతరోగాన్ని తాను తీర్చుకోక ఇతరగొర్రెలకు తీర్చు తెల్ల గొర్రె ప్రవర్తన ఇటువంటిదే.

## తన దోషాన్ని మొదట తీర్చుకోవాలి.

కం. తన యందుండెడి దోషము
అను దెలియక పరుల నెరసులను దీర్పగమ్మే
కొనెనేని పరభృతమ్ము్మను
గని నలుపును దీర్పకాకి గడగుట గాదే?

తన యందున్న దోషాన్ని తెలిసికొన లేక ఇతరుల తప్పులను దిద్దుటకు పూనుకొనుట అనేది కోకిల నలుపును కాకి తీర్చగలనని అనుకోవడమే అవుతుంది.

మూలంలో సంప్రదాయ ప్రసిద్ధమగు రోగ నివారణ విషయాన్ని ప్రవేశపెట్టి భావం సమన్వయం చేయబడింది. తెలుగులో అర్థస్ఫురణ మాత్రమే ముఖ్యం కాబట్టి మూలానికి భిన్నంగా సరికొత్త ఉపమానం గ్రహింపబడింది.

## 39. వడువల్ల సెయ్దల్.

కెడువల్లైనప్పట్ట కణ్ణుమ్ తన క్కోర్
వడువల్ల సెయ్దలే వేణ్దుమ్-నెడువరై
ముట్టునీరాళి వరైయగ తీణ్డియ
కట్టేయుమ్, తేయాదు సొల్.

మహాచక్రవాళ పర్వత పరివేషితమైన మేరు పర్వతం కూడ ఒకానొక కాలం నాటికి అరిగి పోయిన పోవచ్చును. గాయ పరచెడి మాటలేనాటికి మరుగు పడవు. తనకెట్టి దుస్థితివచ్చిన మచ్చలేకుండ మెలగుట మంచిది.

## ఒరులకు హాని చేయుట

చ. ఒరులకు హాని జేయు పరుషోక్తులచే (దనకార్యమౌనుస
త్వరముగ నంచెఱింగినను దాని నొనర్పగరాదుగా భయం
కర శరఘాత తీవ్రతను గల్గిన గాయము మాన్పవచ్చువా
క్శరమున (గల్గు మానస వికారపు గాయము మాన్పశక్యమే.

పరులకు కీడు చేసెడి పరుషోక్తుల వల్ల తన కార్యము నెరవేరునని తెలిసినను అట్టి మాటలు పలుకరాదు. వాడి బాణం తగిలిన గాయాన్ని మాన్పవచ్చునుకాని పరుష వాక్కులనెడి బాణాలు తగిలి మనస్సు గాయపడినప్పుడు దానిని మాన్ప జాలము.

''వాక్పారుష్యమతి దారుణ మది విషము కంటె అనలము కంటె'' అనుట భారత సూక్తి.

మాతృక యందు చెప్పదలచిన భావాన్ని స్పష్ట పరచుటకై చక్కని ఉపమానమున్నది. తెలుగులో ప్రసిద్ధమైన సూక్తిని చెప్పి అన్వయించబడింది.

## 40. పళియ్యై ఒళుక్కత్తాల్పరిగరిత్తల్.

పొరుందాప్పళి యెన్నుమ్ పొల్లా ప్పిణికు్క
మరుందాగి నిర్పదామ్మాట్చి. మరుందిన్
తణియాదు విట్టక్కాల్, తణ్కడల్సేర్ప!
పిణియాడళిత్తు విడుమ్.

సముద్ర తీర భూములకధిపతి యగు ఓ రాజా! విను. మందులవల్ల బాగు చేసుకోలేకపోతే రోగం శరీరాన్ని నాశనం చేసి వేస్తుంది. తమ గౌరవానికి అపనిందలు హాని కలిగిస్తాయి. ఆ అపనిందలు అనే రోగాల్ని అత్యంత మహనీయమగు 'నడవడిక అనే మందువల్ల బాగుచేసుకోవాలి అనే విషయాన్ని మనం తెలుసుకోవాలి.

### నిందను తొలగించుకొనే మార్గం

తే. గీ. రోగమున దేహ బలము నిర్మూలమగును.
దాని ఁబడయంగ నగు ఔషధంబువలన
గౌరవము పోవు నపనింద కలిగెనేని
శీల సంస్కృతి యద్దాని జేర ఁదీయు.

రోగం వల్ల శరీరం నశిస్తుంది. కాని తగిన మందులు వాడితే మరల ఆరోగ్యం చేకూరుతుంది. గౌరవహానికరమైన అపనింద గలిగినప్పుడు శీలం మరల గౌరవాన్ని గలిగిస్తుంది.

తమిళంలో దూరాన్వయముగ రూపకం వాడి చెప్పిన విషయాన్ని తెలుగులో సమన్వయ పూరకంగ సుబోధకంగ చెప్పడం జరిగింది.

## 41. పళియ్యై అంజి పాదుకావాదవర్.

ఉరింజి నడప్పొరై ఉళ్లడినోవ
నెరుంజియు మ్సెయ్య దొ్రనిల్లై సెరుంది
ఇరుంగళి త్తాళు మెఱిగడల్తణ్సేర్ప
పెరుంపళి యుమ్పేణా దార్క్కిల్.

చల్లని సముద్ర తీర భూములకధిపతి యగు ఓరాజా! విను. ముండ్లకు భయపడక పాదాల్ని నొరసుకొంటూ నడచే వారికి ముండ్లు గ్రుచ్చుకొన్నను వారా బాధలను లెక్కచేయుట లేదు. అట్లే అపనిందలకు భయపడని పాపాత్మునకు అపనిందలవల్ల ఏ బాధలు లేవు.

## పాపభీతి లేనివారు

ఉ. పాప భయంబునన్ను జనపాళికి గల్గు ననేక కష్టముల్
పాప భయంబు లేమి బలు పాపముల(న)చియించి వేడ్కతో
బాపులు సౌఖ్యమొందుదురు పల్లెరు ముండ్ల పయిన్ తెగించి సం
తాపము లేక మోఅకులు ధైర్యముతో (బరువెత్తు చాడ్పునన్.

సజ్జనులకు పాపభీతివల్ల పలుకష్టాలు గలుగుతూ ఉంటాయి. కాని పాపాత్ములా భీతి లేక అనేక దుష్టకార్యాల్ని చేస్తూసుఖపడుతూ ఉంటారు. అది మొరటోళ్ళు పల్లేరుముండ్లపై పరువు లెత్తుట వంటిదే అవుతుంది.

మూలంలో పాపాత్ముల లక్షణం మాత్రమే చెప్పబడింది. అనువాదంలో పుణ్యాత్ములైన సజ్జనుల ప్రస్తావన కూడ చేయబడింది.

## 42. పళి ప్పవర్కు సొన్మట్టిల్లై

ఆవిఱ్కురుంబని తాంగి య మాలైయుమ్
కోవిఱ్కు కోవల నెన్ఱులగమ్ కూఱుమాల్
దేవర్కు మాక్కట్కేనల్వేణ్డా. తీంగురైక్కు
నావిఱ్కునల్ కురవిల్.

పశువుల మందకు మిక్కిలి బాధ గలిగితే గోవర్ధన గిరిని గొడుగుగా నెత్తిపట్టి కాపాడినాడు కృష్ణుడు. అతన్నే గొల్లవాడంటుంది లోకం. భగవంతునికే అంతటి తక్కువ తనం అంట కట్టిన వారు ఇక సామాన్యుల నెట్లా చెప్పరు? నాలుక నిందా వాక్యాలను పలు విధాలుగా పలుకుతుంది.

## లోకనిందను అడ్డుకోలేము

చ. చెలులను గోవులను మనుప శ్రీహరి తొల్లి నగంబు నెత్తలో
కులతని కిట్టి పేరిడుట కూడునొ కూడదొనాక కృష్ణునిన్
పిలిచిరి గొల్లవాడనుచు ప్రీతియొ కోపమొకాని నోటికిన్
తలుపును ద్వారబంధనము ధాత్రికి లేదు గదా సుహృత్తమా!

ఆనాడు గోవర్ధన గిరి నెత్తి మిత్రులను గోవులను శ్రీకృష్ణుడు రక్షించాడు. ఆతన్నే గొల్లవాడన్నారు లోకులు. ప్రేమచేత అట్లా పిలిచారో కోపం చేత అన్నారో తెలియదు. లోకుల నోటికి తలుపు లేదు. ఈ భూమికి ద్వార బంధాలు లేవు కదా!

లోకప్రసిద్ధమైన "నానుడులు" అనువాదంలో సమన్వయింపబడి యున్నాయి.

# 6. ఇన్నా సెయ్యామై

## 43. ఎలియార్కు ఇన్నా సెయ్యామై

పూవుట్కుమ్కణ్ణాయ్! పొరుప్పరెన్కరుది
యావర్కే యాయిను మిన్నా సెయల్వేణ్డా
దేవర్కు మైక్కూడా త్తిణ్ణ న్పినార్కేయుమ్
నోవచ్చె య్నోయి నైమ్రయిల్.

తామర పూవుల వంటి కన్నులు గలదానా! విను. మిక్కిలి ప్రేమాదరములు కలవారే మనోవ్యథతో సహనాన్ని కోల్పోయేటప్పుడు, తక్కిన వారి మాట, చెప్పనేల? కావున ఎట్టివారికి కీడు చేయరాదు.

## I - 6. చేయరానివి

తే. గీ. క్షమగలారని యవమతి సలుపరాదు
అమరులైనను తాళలేరప్రియములు
కఱ్ఱతో గొట్టి యూరక కష్టపెట్ట
గొఱ్ఱయైనను మేకొని క్రుమ్ముగాదె.

ఓర్పు గలిగిన వారు కదా యని అవమాన పరచరాదు. దేవతలైన అప్రియాల్ని ఓర్చుకోలేరు. కర్రతో కొట్టి కష్టపెట్టితే గొర్రె అయిన ఎదురు తిరిగి క్రుమ్ముతుంది.

మూలంలోని భావం సహేతుకంగా తెలుగులో చెప్పబడింది. చక్కని ఉపమానం వాడినందువల్ల భావం స్పష్టమైంది.

## 44. పిఱర్కు ఇన్నా సెయ్యామై

విన్నై ప్పయన్నొన్ఱిప్ వేట్టుమై కొణ్డు
నిన్నైత్తు పిఱర్పనిప్ప సెయ్యామై వేండుమ్
పున్నపాన విర్పు ణంగి ట్ పూంకొంబరన్నాయ్!
తన్నక్కిన్నా ఇన్నా పిఱర్కు.

బంగారు మేని రంగు గలదానా! విను. నీకేవిబాధను గలిగిస్తాయో ఇతరులకు కూడ అవే బాధలను గలిగిస్తాయి. కాబట్టి చేసే పనుల ఫలితాల నెంచి,పరుల మనస్సులోని భిన్నాభిప్రాయాలను గ్రహించి ఇతరులు బాధపడే పన్లు చేయరాదు.

### ఇతరులకు చెడు చేయకుండుట

కం. తన పని చెడెనని యితరుల
పనికిని విఘ్నంబు చేయ ఁబ్రాజ్ఞుండగునే?
తనకు ననిష్టంబితరుల
కుననిష్టంబనుచు ఁగీడు కోరకు మిత్రా!

తన పని చెడిపోయిందని ఇతరుల పనిని పాడుచేయడం మంచిది గాదు. తనకు చెడు జరిగింది కాబట్టి ఇతరులకు కూడ చెడే జరగాలి అని అనుకోకు.

మూలంలో పరుల మనస్సులోని అభిప్రాయాలను గ్రహించి వాటికనుగుణంగా ప్రవర్తించుటయే మంచిదని చెప్పడం మాత్రమే జరిగింది. తెలుగులో ఈ భావమే వ్యతిరిక్త విషయాన్ని ఆధారంగా చేసికొని చెప్పడం జరిగింది. ఫలితార్థం మాత్రమే చెప్పబడింది. కొంచెం మార్పు జరిగిందాన్ని గమనించాలి.

## 45. ఉఱవినరై ఇగళ్ళనిలయామై.

అట్టా రివర్కొట్ట్ డైంద తమరై యుమ్
తోట్టుత్తా మెల్లి నలియర్కు-పోట్టాన్
కట్టై యటెత్తు వైత్యపుడైత్త కాల్నాయుమ్
ఉట్టై యానై కవ్వివిడుమ్.

ఒక కుక్కను పెంచి దానిని ప్రేమతో చూడక దాని నోటికి ఉచ్చు బిగించి కొట్టినట్లయితే ఆకుక్క యజమానిని కరుస్తుంది. అట్లే పేదరికం చేత తమ్మాశ్రయించి వచ్చిన బంధువుల్ని ''వీళ్ళు మనలనేం చేస్తారులే'' అని తలచి అందరికి

తెలిసేటట్లు చులకనగ మాటాడి బాధించరాదు. నీవు చేసినట్లే ఇతరులుకూడ అతన్ని చేయడానికి నీవు కారణం కారాదు.

## ఆప్తుల్ని చులకన చేయరాదు

తే. గీ. ఆశ్రయించిన బంధులననదలనుచు
అవమతి యొనర్ప వారికే యాపదయగు
తాను పెంచిన శునకమే తరిమిగొట్ట
తిరుగఁబడి తన్నె కఱచి బాధించుగాదె

తమ్మాశ్రయించిన బంధువుల్ని అనాథవు, అల్పుడివి అని అవమాన పర్చరాదు. అట్లు అవమానం చేస్తే చేసినవారికే ఆపద వస్తుంది. తానుపెంచిన కుక్కయే అయినా తరిమిగొట్టితే తిరగబడి కరుస్తుంది కదా!

మూలంలో ఆశ్రయించిన వారు పేదవారు అని ఉన్నది. తెలుగులో అనదలని చెప్పబడింది. అనదలనగా అనాథలని (ఎవరు లేనివారని) అర్థం. మూలంలో విషయం విశదంగ చెప్పబడింది.

## 46. మునగల్ సెయ్యిట్ పిఱ్పగలైయుమ్

నెడియదు కాణ్గిలాయ్ నీ యెళియై; నెంజే!
కొడియదు కూరినాయ్; మన్న - అడియుళే
మున్నగల్కణ్ణాప్పిఱన్కేడు తన్కేడు
పిన్నగల్ కణ్డు విడుమ్.

ఓమనసా! దేవినైనా తీవ్రంగ పరిశీలించి నిజాన్ని తెలిసికోక నీకు నీవే దిగజారి పరులకు కీడు తలపెట్టెదవు. పరులకు చెడు చేయడం వల్ల నీకే కీడు జరుగుతుంది తెలిసికో!

## చెడపకురా చెడేవు

కం. పెఱవారి (జెఱుప దన పని
నెఱవేరు నటంచు మదికి నిశ్చయమైనన్
జెఱచుట హాని కరంబగు
చెఱపకురాచెడెదవనుచు (జెప్పరె పెద్దల్.

ఇతరుల పనిని చెడిపితే తన పని నెరవేరుతుందని ఇతరుల పనులకు హాని కలిగించుట మంచిది కాదు.చెడపకురా చెడెదవని పెద్దలు చెప్పియే ఉన్నారు కదా!

మూలంలో విస్తృతంగా చెప్పిన దానిని అనువాదంలో సూత్రప్రాయంగా చెప్పినారు.

## 47. నలియ పెట్ట ఎళియార్ అళుద కణ్ణీర్

తోట్టత్తాల్ పొల్లార్తుణై యిల్లార్నల్కూర్న్దార్
మాట్టత్తాల్ సెట్టర్ ఎన్నవలియారాట్టియక్కాల్
ఆట్రాతవరళుద కణ్ణీర్వై, అవర్కు
కూట్రట్టమా య్వాళ్ళ్న విడుమ్.

పుట్టిన కులం వల్ల తక్కువ తనం గలిగిన వారు, ఎట్టి సహాయకుల సహవాసం లేనివారు, మిక్కిలి పేదరికంతో బాధపడేవారు, పేదవాళ్లని వారినొక బలవంతుడు అల్లాడించిన ఆబాధలనువారు ఓర్చుకొనలేరు. బలహీనుల కన్నీరే ఏడిపించేవాళ్ళకు యముడై నాశనం చేస్తుంది.

### పేదవారిని బాధించరాదు

తే. గీ. బీదవారిని బాధింపరాదు వారి
బాష్ప కణములు శస్త్రాస్త్ర పాళి వోలె
బాధపెట్టిన వారినే భగ్న పరచు
నగ్ని గ్రుద్దిన చేతికే హాని గాదె.

పేదోళ్ళను బాధించకూడదు.వారు కన్నీళ్లు కార్చిన ఆ కన్నీరే శస్త్రాస్త్రుల వలె ఇతరులకు హాని గలిగిస్తాయి. అగ్నిని చేతితో గ్రుద్దితే గుద్దిన చేయేకాలిపోతుంది కాని అగ్నికెట్టి ప్రమాదం జరుగదు కదా!

తమిళంలో బాధితులైన వారనేకులు గూర్చి ఉన్నది.తెలుగులో ఒక్క పేదరికం మాత్రమే పేర్కొనబడింది.మూలంలోని విషయాలు కొన్ని వదలి పెట్టబడినాయి.తెలుగులో విషయ స్పష్టతకై చక్కని ఉపమానం సమన్వయించ బడింది. స్వతంత్రాను వాదం.

## 48. మదిప్పు మిక్కావర్రై అళిక్క ముయలుదల్

మిక్కుడయ రాగి మిగ మదిక్క పట్టారై
ఒక్క పడము యఱుమెన్నలిళుక్కాగుమ్
నక్కోళి తాగి విడినుమ్,నళిర్వారై మేల్
కళ్కోల్లి కై యుయిందారిల్.

మిక్కిలి చిన్నది,చూసేదానికి మెత్తగా ఉన్నదని కొండ మీది రాయిని గోకినట్లైన చేతికి నొప్పి పుట్టడం జరుగుతుంది. అట్లే ఆగర్భ శ్రీమంతునికి గౌరవం గల వారికి దారిద్ర్యం గలిగించాలని యెంచుట అవివేకం. అట్లు ఎంచిన వానికే కీడు జరుగుతుంది.

### గౌరవింప దగిన వారిని నాశనం చేయ దలంచుట

తే. గీ. ప్రథిత గుణ శీలునికి గల ప్రాభవంబు
గాంచి వెగటొంది వాని కష్టపెట్టఁ
దలచు నీచుండు కొండపై శిలను గోట
గిల్లి వేధింప నెంచు నికృష్టుడరయ.

గొప్ప శీలవంతునికి గల గౌరవాన్ని చూసి ఓర్వలేక ఆతనికి కష్టాలు గలిగించాలని ప్రయత్నించే నీచుడు కొండపై ఉండే రాయిని గోటితో గిల్లి తీసేయాలను కొనే నికృష్టుని వంటి వాడే అవుతాడు.

తమిళంలో ''ఆగర్భ శ్రీమంతుని దరిద్రుని చేయదలచుట కుదరదు'' అని ఉండగ తెలుగులో శీలవంతునికి కష్టాలు గలిగించడం సాధ్యంగాదని ఉన్నది. ఔచిత్య స్పురణకై ఇట్టి మార్పు గలిగించి యుండవచ్చును. స్వతంత్రానువాదం.

## 49. నలిన్దారై నలియామై

నీర్తగ విల్లార్నిరంబామై త్తన్నలియిన్
కూర్త వరైత్తానలిదల్ కోళన్గాల్ సాన్టవర్కు
ప్పార్తోడి సెన్ఱు కదంబట్టు నాయ్కువ్విన్
పేర్తునాయ్ కవ్వినారిల్.

కుక్క కోపంతో ఒక వ్యక్తిని కరిస్తే ఆ వ్యక్తి అదే కోపంతో కుక్కను కరువడు కదా? అట్లే మంచి గుణములు లేశమాత్రం లేనివారు అకారణంగా సజ్జనులను బాధపెట్టినప్పుడు సాధువులు తిరుగబడి వారిని బాధపెట్టకూడదు.

## తెలివి లేని వానికి కీడు చేయరాదు

తే. గీ. తెలివి లేనివాడు తెలియక యెగ్గు చే
సినను బదులు కీడు సేయరాదు
కుక్క కరిచె నేని వెక్కసంపడి దాని
వెనుక దఱిమి కఱచు వెఱ్ఱి కలఁడె.

తెలివి లేని వాడొకడు తెలియక మనకు కీడు చేస్తే దానికి బదులు మనం అతనికి కీడు చేయరాదు. కుక్క కరిచిందని వెంట తరిమి కరిచే వెర్రివాడు లేడు కదా!

యథా మాతృకం.

## 50. తీమైక్కు తీమై సెయ్యామై

కాళార మార్ప! కసడరక్కొ కావా
క్కీళా యోర్సెయ్ద పిళై ప్పొనై మేలాయొర్
ఉళ్లత్తు క్కొండు నేర్వ్సాక్కల్, కుఱున రిక్కు
నల్లనా రాయ్ంగొళల్.

ముత్యాల హారాన్ని ధరించిన ఓరాజా! విను. మంచితనాన్ని వదలి చెడు కార్యాలయందే నిమగ్నులై నీచులు చేసే చెడ్డపనులను గొప్పవారు లెక్కసెట్టరు. వారిని ఎదిరించనుకూడ ఎదిరించరు. కారణం చిన్న నక్కను చంపుటకు నారాయణాస్త్రాన్ని సంధించుటయే అవుతుంది.

## పిచ్చుకపై బ్రహ్మాస్త్రం

కం. మచ్చరమున నొక తుచ్ఛుడు
కుచ్చితములు సేయ బదులు కూడదుసేయన్
పిచ్చుక పై బ్రహ్మాస్త్రం
బచ్చలముగ నేయ (దగునె యవమతి గాదె?

నీచుడు కీడు చేసినా సజ్జనులు వాటిని లక్ష్యపెట్టరు. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేస్తే వాడికే అవమానం.

విషయ స్పష్టతకై కృతకముగ లేని జాతీయతను అనువదించుట కంటె భాషోచితంగ తెలుపుట సమంజస మని ''నక్కపై నారాయణాస్త్రం'' అనే మూలంలోని ఉపమానానికి బదులు 'పిచ్చుకపై బ్రహ్మాస్త్రం' అని మార్చబడింది.

# 7. వెగుళామై

## 51. ఇన్నా సెయిణుం వెగుళామై

ఇఱప్ప పిఱియవరిన్నా సెయినుమ్
పిఱప్పినాల్మాండార్ వెగుళార్- తిఱత్తుళ్లి
నల్ల విఱగిన డినుమ్మని వెన్నీర్
ఇల్ల ముఘడుక లావాఱు

మిక్కిలి చిన్నవాళ్లై తుంటరి పన్లు చేసినా పెద్దవాళ్లు వారినే మాత్రం కోపించుకోరు. మంచి కట్టెలను మండించి నీటిని కాస్తే ఆనీరు ఇంటిని కాల్చి బూడిద చెయ్యదు.

## I - 7. కోపనివారణం

### బాలురపై కోపం కూడదు.

ఉ. బాలురు చేరి పండితులపైఁబడి యాగ్రహమొంద జేయగాఁ
జాలుదు మంచు వారల నసహ్యపు వాక్కుల నొవ్వ నాడినన్
గేలి యొనర్చినన్, బుధుల్కిన్క వహింతురె ? బాల కాళిపైఁ
గాలునె వేడినీటఁ దృణ కల్పితగేహము లెన్న డేనియున్.

తెలివి లేని పిల్లలు పండితులకు కోపం తెప్పించాలని యెన్ని ప్రయత్నాలు చేసినా పండితులు వాళ్ళను కోపగించుకోరు. పూరిల్లు వేడినీటిచే కాలిపోతుందా?

వేడినీరు పూరిల్లును కాల్చదు. అని తెలుగులో చెప్పిన తీరు మూలానికి మెరుగులు దిద్దడమే అవుతుంది.

## 52. ఆఱాచ్చి నత్తనై అగన్ఱొఘదల్

ఆఱాచ్చి నత్తనఱి విలన్మట్టవన్నై
మాఱి యొళుగల్లలై యెన్నా- ఏఱి
వళియాల్తిరైయు లా మ్వాంగునీర్చ్చేర్పు।
తెళియానై తేఱలరిదు.

ఓరాజా! విను. ఎల్లప్పుడు తీరని కోపం గల ఒకనిని బుద్ధి లేని వానిగ యెంచి దూరంగా ఉంచాలి. మనస్సులో ఆలోచన లేని యొకడిని తెలివియున్నవాడితో సమానంగా భావించి మెలగుట మంచిది కాదు.

### కోపం గల వానిని బాగుచేయలేము.

ఆ.వె. క్రోధనుండు మిగుల గోడొందు గొందఱు
వాని బాగు సేయ వలయు నండ్రు
బొగ్గు పాల గడగ బోవునా మలినంబు
నీచు బాగు సేయ నేర్తు రెవరు.

కోపిష్టిని బాగు చేయాలని యెంచుట అవివేకం. బొగ్గును పాలతో కడిగినంత మాత్రాన దాని మాలిన్యం పోతుందా? నీచునెవ్వరు బాగుచేయలేరు.

తమిళంలోని భావాన్ని స్పష్టం చేయడానికి తెలుగులో చక్కని ఉపమానం చెప్పబడింది.

## 53. కోవత్తై అడక్కలాత్తిమ్మై తానేకెడుదల్

ఉట్టతల్కాల్లా మురం చెయ్య వేణ్డుమో?
కట్టుఱిందార్తమ్మై వెగుళామై కొప్పమైయుమ్
నెఱెయ్య పుట్టెయన్దాల్ పోల నెడుంప్మై
తఱ్సెయ్యత్తానే కెడుం.

భూమిలో మంచి పంటను పండించాలంటే అచ్చట ఉండిన ముల్లు గడ్డి మొదలగు వాటిని నాశనం చేసి భూమిని బాగుచేయాలి. ఆతరువాతే పంట. అట్లే ఒకడు గొప్ప వ్యక్తిగా తన్నుతాను తీర్చిదిద్దుకొన్నాడంటే అతనిలో ఉండిన చెడు గుణాలనన్నింటిని మాన్పు కొన్నాడనియే అర్థం.

## కోప నివారణం

తే. గీ. కలుపు తీయ వరి మడి వికాస మొందు
జపము సేయంగ పాపము సమయునట్లు
దుర్గుణము లొక్కటొక్కటే తొలగఁద్రోయు
నేల కోపోపశమనంటె చాలు మిత్ర.

కలుపు తీయుట వల్ల వరి పైరు పుంజు కొంటుంది. ఇంద్రియ నిగ్రహం చేస్తే పాపం తొలగుతుంది. అట్లే దుర్గుణాలను ఒక్కొక్కటిగ దూరం చేసుకోవడం కంటే కోపాన్ని నిగ్రహించుకోవడం ఒక్కటి చాలు.

యధామాతృకం.

## 54. అడాదు చొన్న వన్నై క్కోపియామై

ఎయ్దా నగైచ్చొలెడుత్తు రైక్కప్పట్టవర్
వైదారాక్కొండు విడువర్మన్. అఖ్దాల్
పునఱ్పుమ్మై ఊరు! విళక్కొలి కొండు
తనక్కు నోయ్ సెయ్దు విడల్

ఓ రాజా! విను. మనయందున్న దోషాల్ని పరిహాసానికై ఒక మహనీయుడు ఎత్తి చూపితే, బాధపడి అతనిని దూరం చేసికోరాదు. అది తీరని తప్పిదం. చిట్టెలుక దీపం పైకెక్కి కొంపకే నిప్పంటించడం వంటిది యది.

## తప్పు లెత్తిచూపే వారిని కోపించకుండుట

మ. తనయందుండెడి దోష జాలముల విద్వాంసుండెఱింగింపనా
తని నీచుండని తన్నుఁదిట్టెనని నిందా వాక్యముల్ పల్కుటే
ల్లను కీడే యగు ఁదన్నుఁగట్టుటకు ఁద్రాళ్ళన్నా నెతోడ్తెతచ్చురీ
తినిగానన్ సుజనోక్తులన్ మదిని హత్తింపన్ గడున్మేలగున్.

తనయందుండెడి తప్పుల్ని విషయం తెలిసిన వారు ఎత్తి చూపితే అతనిని కోపించరాదు. అతడు తనను తిట్టెనని నిందించరాదు. నిందించితే కీడు జరుగుతుంది. తన్ను కట్టి వేయడానికి త్రాళ్ళను తానే తెచ్చుకొనడం వంటి దౌతుంది. కాబట్టి మంచివాళ్ల మాటల్ని లెక్కించడం వల్ల తనకే మేలు జరుగుతుంది.

అనువాదంలో ఉపమానం తమిళంలో కంటె భిన్నమైనది. 'తన్ను కట్టుకొనే దానికి త్రాళ్లను తానే తెచ్చుకొనుట' అనేది తెలుగు జాతీయం. భావాని కనుగుణంగా వుండడంవల్ల ఈ ఉపమానమే రమ్య తరం.

## 55. మూడరుడైయ నిందయ్యై పొఱుత్తల్

తెరియాద వర్తమ్తైఅనిల్చొ ల్కేట్టాల్
పరియాదార్పోల ఇరుక్క, పరివిల్లా
వంపలర్వాయ్యై అవిప్పొన్పుగువారే
అంబల మ్మాళ్ కూట్టు వార్.

విచక్షణాజ్ఞానం లేక మాటాడేవారిని లక్ష్యపెట్టరాదు. వాటికై బాధపడరాదు. వారిని సమాధాన పరచాలనుకోవడం లోకం తలుపును మూసి గొళ్లెం పెట్టడంవంటిదే. అసాధ్యం. అట్లు తలంచుట అవివేకుల లక్షణం.

## నీచుని నిందలను భరించాలి

కం. ఘన గుణవంతుని గనియా
సున నీచుడు నిందవెట్టి చుల్కన జేయన్
ఘనుడెంచు గాదె కొండను
గని కుక్కలు మొరిగినట్లు గాదనీ మదిలోన్.

గొప్ప వారిని నీచుడు నిందించుట కొండనుచూచి కుక్క మొరగడం వంటిదే అవుతుంది.

మూలమున లోకుల మాటలను పోల్చుటలో తెలుగున గల ఉపమానం భావంలోని తీవ్రతను మరి కొంత సూటిగ చెప్పుతున్నది. ''లోకుల నోళ్ల మూకుడుతో మూయ తరమా'' అనుటయు తెలుగులో ఉండే ప్రసిద్ధమైన సామెత.

## 56. పొయ్యాగ అవదూఱు పేసినాలదై ప్పొఱుత్తల్

కైయార ఉండమ్మై యాల్ కాయ్ వార్పొరుట్టాగ
ప్పొయ్యాగ త్తమ్మైమ్మె పొరుళల్లా ర్యూఱు పవేల్
మైయార ఉండ కణ్మాణిళాయ్! ఎవ్వరివ?
సెయ్యాద ఎయ్దా వెనిన్.

చేయని దోషం ఏనాడు ఒకణ్ణి బాధపెట్టదు. పగవారిని చేరిన కొందరు ఏవో కోరికలను నెరవేర్చుకోవడానికి తమపై నిందారోపణలు చేసినా వాటిని గురించి పట్టించుకోవాల్సినదిలేదు.

## అపనిందలను సహించుకొనుట

తే. గీ. ఒక్కనింటను బాగుగ మెక్కివాని
పగతుకడ చేరి తామేలు వడయుకొఱకు
వారిపై కొండెములు చెప్పఁబూనువాడు
కొరవి తోడను తలగోకుకొన్నవాడె.

ఒకరింటిలో బాగా తిని పెరిగి అతని శత్రువులతో చేరి తన కోరికలీడేర్చుకొనడానికై పోషించిన వారిపై కొండెములు చెప్పితే అది కొరవితో తలఁ గోక్కువడమే కాని వేరుగాదు.

మూలంలో లేని నిదర్శనం తెలుగులో చెప్పడం వల్ల భావ స్పష్టత గలిగింది. కొరవితో తల గోక్కొంటే హాని ఎటువంటిదో తెలియజెప్పిన తీరు రమ్యతరం.

## 57. పుల్లు రైక్కు ఎదిర్ చొల్లామై

ఆయ్ంద అఱివిన రల్లా దార్పులురైక్కు
క్కాయ్ందెదిర్ సొల్లు పవో కట్టిటేందార్? - తీందేన్
ముచుకుత్తినక్కు మలైనాడ।తమ్మై
మ్మసుకుత్తి న్కుత్తు వారిల్.

తేనె గూడులలోని తియ్యని తేనెలను కోతులు తమవ్రేళ్ళతో తీసి నాకుతున్న దృశ్యసీమలు గల ఓ రాజా! విను. ఆవు తనను కుమ్మిందని తాను కూడ ఆవును క్రుమ్మేవాడుండడు. అట్లే నీచుల మాటలను పండితులు లెక్కచేయరు.

## బుద్ధి లేని వారి మాటలు లక్ష్యపెట్టరానివి

ఆ.వె. బుద్ధి లేని వాడు బూతులాడిన నేమి?
ప్రాజ్ఞ వరులు బదులు పలుక రెపుడు.
ఎద్దు క్రుమ్మె నంచు నెదురెక్కి క్రుమ్మెడు
బుద్ధి హీనుడున్నె భూతలమున.

బుద్ధి లేని వాడు బూతులు తిట్టినా సజ్జనుడు వాటికి సమాధాన మీయడు. ఎద్దు దాని మొద్దు స్వభావంతో(క్రుమ్మిందని ఎదిరించి (క్రుమ్మే బుద్ధిహీను లుంటారా?

యధామాతృకం.మూలంలో ఆవు అనువాదంలో ఎద్దుగా మారింది.

## 58. పొఱామై వ్యేవదిన్మైడుది.

నోవ ఉర్రై త్తారై తామ్బొఱుక్క- లాగాదార్

నావినొరువర్రై వైదాల్వ్యయవుర్రై

పూవిఱ్పొలింద కన కణ్ణాయ్। అదువన్నే.

తీయిల్లై ఊట్టుమ్మిఱమ్.

తామరలు వంటి కన్నులు గలదానా! విను.మనస్సు బాధపడేటట్లు నొప్పించే వారిని మనంకోపించుకోరాదు.అట్లు తాముకూడ వారిని నిందిస్తే మన ఇంటికి మనమే నిప్పుపెట్టుకోవడం వంటిది అవుతుంది.

### నిందించుట వల్ల హాని కలుగుతుంది

కం. తను దిట్టు వాని దిట్టిన

తన గౌరవమునకు ముప్పు తప్పక కల్గున్

తన యింటి చూరు తగిలిన

దన యింటికి నిప్పు పెట్టనాపద గాదె.

మనల నొకరు నిందిస్తున్నారే యని మనం గూడ వారిని నిందిస్తే మన గౌరవానికే హాని గలుగుతుంది.తన యింటి చూరు తగిలిందని తన యింటికే నిప్పుపెట్టితే నష్టం తనకేకదా!

యధా మాతృకం.

## 59. పొఱుత్తల్పుగళాదల్

కఱుత్తాట్టిత్తమ్మై కడియ సెన్దారై

ప్పొఱుత్తాట్టి సేఱల్పుగ ళాల్- ఒఱుత్తాట్టిన్

వానోంగు మాల్వారై వెఱ్ప। పయనిన్ఱో

తానో న్నిడవరుమ్మాల్పు.

ఓ రాజా! విను.కోపంతో తమకు చెడు గలిగించే వారిని సహించి వారికుపకారం చేయడంవల్ల తమకు ప్రతిష్ఠ కలుగుతుంది. అట్లుగాక మనంకూడ వారిపై కోపాన్ని చూపడం వల్ల లాభం లేదు.

## సహనం సర్వులకు మంచిది

కం. కోపంబున నొక నీచుడు
పాపపు నిందలను బదులాగ్రహమున్
జూపరు పెద్దలు శాంతమె
పాపాబ్ధి దరింప జేయు ప్లవ మంచునెదన్.

ఒకానొక నీచుడు కోపంతో నిందలు పలికిన సాధువులు శాంతంతో అన్నింటిని సహించుకొంటారు. పాప సముద్రాన్ని ఈదే ధానికి శాంతమే ఓడయని వారనుకొంటారు.

మూలంలోని భావాన్ని స్పష్టపరచుటకై తెలుగులో చక్కని నిదర్శనం ఉపమానంగ గ్రహించబడింది.

## 8. పెరియారై పిళ్ళైయామై

## 60. మంద్రాడలుత్త ప్పోగామై

అఱివన్ఱళగన్ అఱివదు ఉమన్ఱు
సిఱియ రెనప్పాడుమ్సెయ్యుమ్-ఎఱిదిరై
సెన్ఱులామ్సేర్ప! కుళవత్తార్మేయిరుంద
ఎన్ఱుడలుప్పినుమండ్రు

ఓ రాజా! విను. సూర్యుని చీల్చుకొని వెళ్ళినా వెళ్ళవచ్చునేమోకాని పండితులున్న సభకు వెళ్ళరాదు. వెళ్ళడం తెలివైన పనికాదు. కులానికి మించిన పేరు రాదు. నీతియు కాదు. వీరంతా తక్కువ వారనే పేరు మాత్రమే వచ్చును.

## I - 8. ఆర్యులను అవమానించుట

ఉ. నీతి విశారదల్బుధులు నిండినసత్సభసొచ్చి మూర్ఖసం
జాతుడు కూరుచుండి విరసంబున మధ్యను లేచి పోయినన్
ఖ్యాతియు గాదు నీతియును గాదు మహాధృతిగాదు గాని ఛీ
బ్రాతిగ కుక్కయున్ సభకు వచ్చెను పోయె నటంచు నెంచరే.

నీతికోవిదుల నిండిన సభకొక మూర్ఖుడు వచ్చి సభా మధ్యంలోలేచి పోయినచో అది మర్యాద కాజాలదు. అది ధైర్యము కాజాలదు. ఏదో ఒక కుక్క సభకు వచ్చి పోయిందని తలుస్తారు. కాని అంతకంటె వేరుకాదు.

మూలంలోని విషయాన్ని సమగ్రపరచి అందలి భావసారాన్ని ఒక ఉపమానాన్ని పేర్కొని వివరించుట వల్ల మూలంకన్న తెలుగులో భావ స్పష్టత వున్నది.

## 61. పెరియారోడు మాఱుకొళ్లల్

ఆమాలో ఎన్రు పెరియార్రై మున్నిన్రు
తామ్చ్చిఱి యార్తఱుకణ్మై సెయ్దొళుగ
పోమాఱ ఱియాపులన్మయంగి ఊర్పుక్కు
చ్చామా కణ్కాణాద వాఱు

పెద్దవారితో సమానంగ ఉండే అర్హత తమకు లేదని స్పష్టంగా తెలిసినా పెద్దవారి సమక్షంలో మూర్ఖులు గర్వోక్తులు పలుకుతారు. ఆమార్గం వారికి కీడును, బాధలను, నాశనాన్ని గలిగిస్తుంది.

### పెద్దల వాక్యాలను సమ్మతించుట

తే. గీ. వృద్ధ వాక్యంబులను విని వెక్కిరించి
అవమతించి యిచ్చా మార్గమరుగువాడు
రాచబాటలు వీడి దుర్మార్గమైన
ముండ్ల కంపల ద్రొక్కెడు మూర్ఖుడరయ.

పెద్దల మాటలను పెడ చెవిని బెట్టుట మాత్రమే కాక వాటిని గేలి చేస్తూ వారికి అవమానం గలిగించే వాడు రాచబాటను వదిలిపెట్టి ముండ్ల కంపల్లో దారి వెదుక్కునే మూర్ఖుడే కాని వేరుకాదు.

పండిత సభల్లో మెలగవలసిన తీరును గురించి యిందు చెప్పడం జరిగింది. మూలంకన్న తెలుగు నందొక చక్కని ఉపమానం చెప్పి భావం స్పష్టం చేయబడింది.

## 62. పెరియారైక్కాప్పిత్తల్

ఎల్లా త్తిఱత్తు మిఱప్ప పెరియారై
క్కల్లా త్తుణై యార్తా మైక్కప్పిత్తల్సొల్లిన్
నిల్లైందార్ వళైయి న్హాయ్! అప్దాల్ ఎరుక్కు
మఱైందిది యానై పాయ్చి విడల్.

అందమైన కంకణాలు ధరించిన యువతీ! విను. విషయ జ్ఞాన మున్న వారిని అది లేని మూర్ఖులు కొన్ని సమయాల్లో చికాకు పెట్తారు. జిల్లేడు పొదలో దాగి ఉండి, ఏనుగుకు మదం హెచ్చేటట్టుచేయడమే యిది. కాని వేరుకాదు.

### బుధులను జయింపనలవి కాదు

తే.గీ. బుధులను జయింతునని మూర్ఖబుద్ధితోడ
వారల మనంబు నొప్పింప వరలుగీడు
గొప్ప జిల్లేడు పొద నుండి కూయి వెట్టి
గంధ గజమును గెలువంగఁ గడగినట్లు.

మూర్ఖపు పట్టుదలతో పండితులను జయించాలని వాళ్ళను బాధిస్తే అలాచేసే వారికే కీడు గలుగుతుంది. జిల్లేడు పొదలో దాగుకొని అరచి ఏనుగును పట్టగలుగుదునని చెప్పుటయే అవుతుంది.

(కూయి; అరచి)

యధాతదంగ అనువాదం ముండి భావం సుకరంగా స్ఫురిస్తూ ఉన్నది.

## 63. సాన్దోర్ పొఱుసళవు

మున్నుమ్ మొరుకాల్పిళైప్పానై అట్టవుమ్
పిన్నుమ్ పిళైప్ప పొఱుప్పవో? - ఇన్ని సై
యాళిన్వణ్డార్కుమ్పునలూర్! ఈనుమో
వాళై యిరుకాల్కులై?

వీణానాదాన్ని పోలిన, తుమ్మెద ఝుంకారాలతో నిండిన నీటి ప్రవాహాలు గల భూమికధిపతి యైన ఓ రాజా! విను. అరటి చెట్టు ఎప్పుడైనా రెండు మార్లు గెలను వేస్తుందా? వేయదు. ఆవిధంగానే ముందొకసారి తప్పు చేసిన వాడే మరల తప్పు చేస్తే ఎవ్వరు సహించరు.

## ఉత్తముల సహనం

తే. గీ. ఉత్తములు తప్పు సైరింతు రొక్కసారి
యూరకే చేయుచుండిన నోర్వఁగలరె
అరటిచెట్టొకసారి కాయలనుఁ గాచు
గాని మాటి మాటికి గెల నీనఁగలదె.

పెద్దవారు ఎదుటివాళ్ళ తప్పు నొక్కసారి మాత్రమే సహించుకొంటారు. అరటిచెట్టు ఒక్కసారి మాత్రమే గెలను వేస్తుందికాని మాటిమాటికి కాదుకదా?

యధా మాతృకం.

## 64. పెరియార్వరుంద ఒళిగలి వ్వయన్

నెడుంగాల మ్వందార్నైజి యిన్నైకండు
నడుంగి ప్పెరుదుమ్నలి వార్పెరియార్
అడుంబారణి కాన ఱ్సెర్ప!కెడుమే
కొడుంబా డుడ్డై యాన్ కుడి.

నిరంతర మొక దుండగుడు చెడుకార్యాల్ని చేస్తూ ఉంటే పెద్దలాతని దుండగాల్ని చూసి బాధపడి లోకానికెట్టి ఆపద రానున్నదో అని శంకిస్తారు. అలా వారను కొంటేనే నీచులు నశిస్తారు.

## అనుచిత కార్యాల వల్ల ఆపద

తే. గీ. చెనటి యనుచిత కార్యము ల్సేయుచుండ
గాంచి యార్యులాపద లేవో కలుగునంచుఁ
గలత చెంది చింతింత్రు దక్కారణమునఁ
జెనటి కాపదలే కల్గు చెడు. నిజంబు.

దుష్టుడు చేయరాని అకార్యాల్ని చేయడం చూసి పెద్దలు ఆపదలేవో కలుగనున్నవని తలుస్తారు. చెడు కార్యాలు చేయడంవల్ల దుష్టులకే ఆపదలు సంభవిస్తాయనేది నిజం.

యధా మాతృకం.

## 9. పుగళ్దలిన్ కూఉుపాడు.

### 65. తమ్మైమ్మప్పు గళ్లత్త గుదియన్తు.

సెయ్దు కరుమ మ్పిఱుదాను మ్మైక్కూడా
మెయ్యాఉణరవున్ తాంపడారెయ్ద
నలత్తగ త్తమ్మైమ్మప్పుగళ్దల్ పులత్తగత్తు
ప్పుళ్లరై క్కాల్ విళ్ళెమెనల్.

చేసే దానికి వీలుగాని పనుల్ని నావల్ల అది చేయను వీలుకాదు. అని చెప్పక, ఆపని పూర్తి చేసిన వానివలె చూపుకొంటు పూర్తిచేయక అపజయాన్ని పొందినప్పటికిని, ఆపనిని పూర్తి చేసిన వారి వలె బాహాటంగ గొప్పలు చెప్పుకోరాదు. ఆకాశంలో స్వేచ్ఛగా విహరిస్తూ ఉన్న పక్షిని అరకాసుబంగారానికి అమ్మగలనని చెప్పుకొనుట వంటిదే ఇది. కాని వేరు కాదు.

## I - 9. చెనటి వేగిర పాటు

తే. గీ. చేయచేత గాని చెనటి యొక్కడు విఱ్ఱ
వీగి కూలి కొరకు వేగిరపడు
ఆకసమున నెగురు నండజం బైదణా
లనుచు బేరమాడు నల్పురీతి.

పనితనం లేని నీచుడు తానే గొప్ప వాడని విఱ్ఱవీగుతాడు. కూలికొరకు తొందరపడ్తాడు. ఆకాశంలో ఎగిరే పక్షిని ఐదణాలని బేరమాడడం అల్పత్వమే కాని వేరుకాదుకదా!

మూలంలో దూరాన్వయంగ చెప్పిన భావాన్ని తెలుగులో సూక్ష్మంగా చెప్పినారు. ఉపమానం రెండింట సమానమే కాని శ్రుతి సుభగమునకై తెలుగున ఐదణాలని వాడబడింది.

### 66. అమరాద పుగళై అగట్టల్

తమరేయుమ్మ మ్మైమ్మ పుగళ్దరైక్కు మ్మొళ్దిల్
అమరాద దన్నై అగట్టుతే వేణ్డుమ్
అమయారుమ్మ్వైల్పు! అణియారే తమ్మైమ్మ
త్తమ వేణు మ్మొళ్లాక్కలమ్.

వెదురు పొదలు దట్టముగ గల భూములకధిపతి యగు ఓ రాజా! విను. మిక్కిలి అప్తులైన వారు తమను గూర్చి పొగడ్తలు చెప్పుతూ ఉంటే ఆముఖస్తుతికి లొంగి పోకూడదు. అడ్డగించాలి. తమకు స్వంతములైన అనువు కాని ఆభరణాల్ని నెవరు ధరించరు కదా!

## అర్హత లేని గౌరవం కూడదు

తే. గీ. తగని తొడవులు సొంతమై తనరి యున్న
మంచి వైనను సాధ్వి ధరించనట్టు
లర్హత యెలేని గౌరవం బాప్తుడేని
పొగడఁగైకొన నేరడు పూజ్యగుణుడు.

మంచివయిన, తనవే అయిన, తనకుచితంగాని నగలను సాధ్వి వేసుకోదు. ఆప్తుని నుంచే అయిన అర్హత లేని గౌరవాన్ని పొందడానికి ఉత్తమ గుణశీలుడు అంగీకరింపడు.

యధామాతృకంగా అనువాదమున్నది. కాని మూలంలో 'తమకుచితంగాని నగలు తమసొంతమే అయిన నెవరును ధరింపరు కదా! అని ఉండగ తెలుగులో ఒక సాధ్వి ధరింపదు కదా! అని కొంచెం మార్చబడినది సముచితంగా వున్నది.

## 67. తమ్మైమ్రత్తామే పుగళ్ళోరై ప్పిరర్పుగళ్తల్

తాయాను మ్తందై యాలానుమ్ మిగవిప్తి
వాయిన్మిక్కుఱు మవర్గళై ఏత్తుదల్
నోయిన్ఱెనిను మడుప్పిన్ ముడంగుమ్
నాయై పులియా మెనల్.

తల్లి చేత గాని తండ్రిచేతగాని ఏదేని ఒక్క మంచిగుణం ఉన్నదని అనిపించుకోలేని వానిని తమకు,తామే గొప్పలు చెప్పుకొనే ఆత్మస్తుతి పరుల్ని మరొకరు గొప్పవారని చెప్పుట రోగమేమి లేక పోయిన పొయ్యిలో నిద్రించే కుక్కను చూచి సింహమని చెప్పుట వంటిదే యగును.

## కులహీనుని గుణం

కం. తల్లిదండ్రుల దయ (బొందని
కులహీనుడు తన్ను పొగడు కొనుటను గనిలో
కులు మెచ్చుట కుక్కను గని
కలభేంద్రారాతి యనెడి కరణిం దనరున్.

తల్లిదండ్రుల దయను పొందలేని కులహీనుడు తన్ను తాను పొగడుకొంటే లోకులు మెచ్చుకోవడం కుక్కను చూసి సింహమని చెప్పుట వంటిదే.

## లేక

ఉ. బాగుగ (దల్లిదండ్రులను భవ్యత (గూర్పగలేని నీచునిన్
త్యాగి యటంచు (బల్కి కొని యాడిన నవ్వదె లోక మెట్లనన్
రోగము లేక యుండియును (బొయ్యికడన్ చలిగాచుచున్నయా
జాగిలమున్ మృగేంద్రుని చాటిన యట్లుగ మిత్ర రత్నమా!

తల్లిదండ్రులకు గౌరవం తేలేని నీచుని త్యాగియని చెప్పితే లోకం నవ్వుతుంది. ఏరోగం లేకపోయిన పొయ్యికడ చలికాచుకొనే కుక్కను చూసి సింహమని చెప్పుట ఇట్టిదే.

(జాగిలం = వేటకుక్క)

యధామాతృకం. కంద పద్యములోని భావం కంటె ఉత్పలమాలలోని భావం సవిస్తరం.

## 68. పలర్నడువిల్ ఒరువన్నై, ప్పుగళుమాఱు

పల్కిళైయుళ్ళార్తు ఊనాగి ఒరువన్నై
నల్కుర వాన్వేఊగ నంగుణ రాన్నొల్లిన్
ఉఱైయుళ్ళళ వియ సొల్సొల్లా దదుపోల్
నిరై యుళ్లే ఇన్నావరైవు.

పలువురు బంధువుల మధ్య ఒక్కరిని గూర్చి మాత్రమే గొప్పగ చెప్పుట దారిద్రంలో ఉండేవాడు ఒక్కమంచిమాట చెప్పక యుండుట వంటిదే.

## పక్షపాత బుద్ధి కూడదు

కం. బంధులందరి చేమే
లొందిన నరుడొకని మాత్రమొప్పగ (బొగడన్
నిందింత్రు పక్షపాతపు
విందు నసహ్యించు కొనెడి విధమున లోకుల్.

బంధువులందరి చేత మేలును బొందిన ఒకవ్యక్తి వారిలో ఒక్కరిని గూర్చి మాత్రమే పొగడుట మంచిది కాదు. విందులో పక్షపాతం చూపిస్తే అసహ్యించు కొంటారు కదా!

తమిళంలో 'బంధువుల మధ్య ఒక్కరిని గురించి' అని చెప్పిన దాని కంటె తెలుగులో బంధువులందరి చేత మేలొందిన వారు అందరిలో ఒకరిని' అని చెప్పడం విందు ప్రస్తావన తెచ్చి చూపడం భావ స్పష్టతకు తోడ్పడినాయి.

# II

# సాన్ఱోరియల్బు

## 69. సాన్ఱోర్ పెరుమై

నీఱార్న్ద మొట్టానిగరిల్మణి యే పోల్
వేఱాగ తోన్ఱుమ్విళక్కమ్ ఉడైత్తాగి
త్తాఱాప్పడినుమ్ తలై మగన్ తన్నొళి
నూఱాయిర వ రక్కు నేర్.

తనకు సహజమైన కాంతి లేకవేరొక వస్తువు వలె గోచరించేది, నీటి ప్రవాహంలో ఎక్కడో దాగి ఉండేది అయిన మణి మిక్కిలి శ్రేష్ఠమైనదిగనే ఉంటుంది.

ఆ విధంగనే నాయకుని గొప్పగుణం వల్ల ఆతనిప్రకాశం తగ్గక ఒక నూఱు మందితో సమానంగ ఉంటుంది.

## II - 1. ఆర్యపద్ధతి

తే. గీ. నీచుతోడ (జేర నీచత్వమబ్బునే
ప్రాజ్ఞులకును యశము ప్రబలు గాని
నీట (దోగియున్న నీట నంటక మణుల్
మలిన మణచి కాంతి యొలయు కరణి.

నీచునితో చేరినంత మాత్రాన పండితులకు నీచత్వము రాదు. పైపెచ్చు కీర్తి ప్రబలుతుంది. నీటియందున్న మణులకే కారణం చేత మలిన మంటదు కదా!

మూలంలో దూరాన్వయంతో చెప్పిన దానిని తెలుగులో సమగ్రంగ, సూటిగ, స్పష్టంగా ఒక ఉపమాన మిచ్చి వివరించిన పద్ధతి మెచ్చుకోదగింది.

## 70. వఱుమై యుఱినుమ్నిన్ఱనిఱైయిల్వాళువామై

ఒఱ్ఱుందాముఱ్ఱ విడత్తు ముయర్ధవర్
నిఱ్ఱువే నిన్ఱ నిలైయిన్మేల్-వఱత్తాల్
తన్మేలియుమ్ పసిపెరి తాయినుమ్
పున్మేయాతాగుమ్పులి.

కరువు వల్ల తిండి లభించక అధికంగా బాధపడిన పులి కసువును తినదు. అట్లే ఎన్ని బాధలొచ్చిన మహనీయులు మాత్రం దిగజారక ఉన్న స్థితిలోనే ఉంటారు.

### పండితుడు పండితుడె

తే. గీ. పెక్కు బాములు వడినను చిక్కినవయుఁ
గాని యల్పంబు కోరడు ఘనుడు భువిని
ఆకట కృశించిన దనెడి యప్పుడైన
బూరి మేయునె పులి చెడిదోరుగాని

పలు కష్టాల్లో చిక్కుకొన్న గొప్పవాడు అల్ప విషయాలను కోరడు. ఆకలిచిచ్చుకు నకనకలాడే స్థితిలో కూడ పులి చచ్చిపోతుంది కాని కసువుమేయదు కదా!

యధా మాతృకం

## 71. పీడివాలిడత్తుమ్ పెరిన్ తగై మైయిల్ వళువామై

మాడమ్ అళిన్దకాల్మట్టుమ్ఎడుప్పత్తోర్
కూడమ్ మరత్తిఱ్కుత్తు ప్పాక్కుమ్, అప్పాదే పోల్
పీడిలాక్కణ్ణుమ్ పెరియార్ పెరున్ తగైయర్
ఈడిల్లదఱ్కల్లై ప్పాదు

ఒక ఇల్లు కాలవశంలో కూలిపోయిన ప్పటికి ఆ ఇంటికి ఆధారంగ వున్న దూలాలు, రాళ్ళు,మరల మరొక ఇల్లు కట్టుకోడానికి ఉపయోగ పడుతుంది. సజ్జనులు కూడ ఆవిధంగానే తమ పరిస్థితులు మారినా మరొక చోట ప్రయోజకు లౌతుంటారు. దుర్జనులు మట్టివలె కాలంలో కలిసి పోతుంటారు.

## పరిస్థితులు మారినా సజ్జనులు గుణాన్ని మార్చుకోరు.

ఉ. కాల వశంబునన్నవయ (గానిల మేడలు గూలు వానిలో
ఊలును దూలముల్ దృఢతరంబుగ నుండి మఱొండుగట్టగాఁ
జాలినయట్లు సర్వధన సంపద లేది కృశించునప్పుడున్
శీలము వీడ కెల్లరకు సేమము గూర్తురుమానవోత్తముల్

కాలవశంలో మేడలుకూలిపోయినప్పటికిని, అందలి దూలములు ఊళ్లు మరొక మేడ కట్టుకొనడానికి ఉపయోగపడినట్లు గానే మానవోత్తములు సర్వసంపదల్ని పోగొట్టుకున్నా పరులకు సహాయం చేస్తూ తమ శీల సంపదను కాపాడుకుంటారు.

మూలంలో సజ్జనుల విషయం స్థూలంగ చెప్పబడింది.తెలుగులో విస్తృతార్థంతో వ్యాఖ్యానింపబడింది.సజ్జనులుకాని వారి విషయం తెలుగులో ప్రస్తావింపబడలేదు.

## 72. ఇడరుట్ట విడత్తు మ్మదిప్పిళ్‌కు ట్టైయామై

ఇణరోంగి వందార్రై ఎణ్ణుట్టక్క్ణ్ణుమ్
ఉణర్ప్పవరప్షిదే! ఉణర్ప; - ఉణర్వ్వార్క్క
కణిమలై నాడ! అలఊడిక్క్ణ్ణుమ్
మణిమణి యాగి విడుమ్.

పర్వత శ్రేణులున్న భూప్రదేశాలకధిపతియగు ఓ రాజా! విను.

మణుల విలువ తెలిసిన వారికి అవి బురదలో ఉన్నా వాటి విలువ యే మాత్రం తగ్గదని తెలుసు. ఆ విధంగానే సత్కులసంజాతుడై ఉత్తముడైన వానికి ఎంతటి అధమస్థితి ప్రాప్తించినా వివేకులాతన్ని ఉన్నతుడని యే గౌరవిస్తారు.

## ఉత్తమత్వం

చ. బురదను బ్రుంగినట్టి మూల్య మెఱుంగరు మూర్ఖులెన్నడున్
మెరుగిడి రత్న శోధకులు మెచ్చి నుతింతురు గారవింతురా
సరణిని సజ్జనుల్విధి వశంబున నొచ్చిన వేళ నల్పులా
దరమును జూపరుత్తములు తాలిమి గూరిచి మెత్తురిమ్మహిన్.

మూర్ఖులు బురదయందున్న సంపదను తెలిసికొనలేరు. రత్నశోధకులు ఆ(సంపద) మణులకు మెరుగులు దిద్ది విలువ కట్టారు. ఆవిధంగానే మంచివారు విధికారణాల వల్ల బాధలను భవించినప్పుడు అల్పులు ఆదరాన్ని చూపరు. ఉత్తములు వారి సహనాన్ని మెచ్చుకొంటారు.

మూలంలో మణులని ఉన్నది. అర్థ విస్తృతిలో అనువాదంలో సంపద యని వున్నది.

ఉత్తముల గురించి వివరించుటలో మరి కొంత ఎక్కువ వివరణ తెలుగులో వున్నది.

## 73. కల్వియిల్లా విడత్తు మ్మాట్చిమై మిగుదల్

కట్టతొన్ ఱిన్టి విడినుమ్ కుడిప్పి అందార్
మట్ట్రోన్రటి వారిన్ మాణ్ మిగ నల్లరాల్
పొల్ప ఉరై ప్పొన్నుగ వేణ్డాప్పోరి
త్తు న్నూసి విఱ్పవరిల్.

తాము నేర్చుకొన్నది ఒక గ్రంథాన్ని గురించే అయినా ఏమిలేని కాలంలో గూడ మంచికులంలో పుట్టిన వాడు గౌరవాన్ని పొందుతాడు. మంచి చదువులు నేర్చినవాడు వీరి దగ్గర గౌరవ మర్యాదల్ని గురించి మాటాడడం కమ్మరి వీథిలో సూదికి వెలచెప్పుట వంటిదే.

## శీలవంతుడు

కం. ఇమ్మహి సుశీలకడశీ
లమ్మది యని యెఱుగ (బలుక లాభము గలదే
కుమ్మర వీథిని గూడల
నమ్మిన గొను వారు కలరె యతివలు నగరే

శీలవంతుని సమీపించి గుణశీలాలను గురించి ఆతని వద్ద మాటాడడం కుమ్మర వీధిలో వెదురుతో చేసిన గంపలను అమ్మడం వంటిదే అవుతుంది. స్త్రీలు సహితం నవ్వుదురుకదా!

మూలము కన్నను ఇందు భావంభిన్నం.

'కమ్మర వీధిలో సూదికి వెలచెప్పుట అవివేకం. అట్లే గౌరవాన్ని పొందిన వారి యెడ గౌరవమర్యాదలను గురించి మాటాడం అవివేకం.' అని మూలంలోని భావం. దీనిని కొంచెం మార్చి 'కుమ్మర వీధిలో గంపలను అమ్ముట అవివేకమని, శీలవంతునితో గుణశీలాలను ప్రస్తావించుట నిష్ప్రయోజనమని' తెలుగులో చెప్పబడింది.

## 74. అతిమడము మణియాదల్

ముల్లైక్కు తేరుమ్మయిలుక్కుప్పోర్వైయుమ్
తొల్లై యళిత్తారైక్కేట్టఱిదుమ్, -చొల్లిన్
నెఱిమడఱ్పాందార్షై వీడునీర్‌సేర్ప!
అఱిమడముమ్ సాన్ఱోర్క్కు అణి.

మొగలి పొదలు గల సముద్రతీరమునకధిపతి యగు ఓరాజా! విను. జాజి తీగకు తేరు, నెమలికి ఎర్రని పట్టును ఇచ్చిన పూర్వపురాజులను గురించి ప్రజలు చెప్పగా విని యున్నాము. దానం తీసికోవడానికి అవి అనర్హమైనవని తెలిసియువారు వాటికి దానం ఇచ్చారంటే వారి గుణం ఎంతగొప్పదో తెలుస్తుంది కదా!

### దానశీలము

చ. అరద మొసంగె (బారి వసుధాధిపుడొక్కడు జాజి తీవెకా
దరువుగ, పేక రాజతిముదంబున నాట్యము సేయు బర్హిగాం
చిరయము మీర శీతువున జిక్కెనటంచును గప్పెదుప్పటిన్.
ధర కరుణాకరత్వము వదాన్యుల కెన్నగ భూషణంబెకా

'పారి' అనే తమిళ దేశపు రాజు జాజి తీగ అల్లుకొని పైకి ప్రాకడానికి ఆతని రథాన్ని ఇచ్చాడు. పేకరాజు నాట్యం చేస్తూ ఉండిన నెమలికి చలికి వణుకుచున్నదని చెప్పి దుప్పటి కప్పాడు. దానశీలురకు కరుణతో చేసే ప్రతి పని అలంకారమై ఒప్పుతుంది.

సంగ వాఙ్మయంలో పారి అనే రాజు అడవిలో ప్రయాణం చేసేటప్పుడు ఆతని రథ చక్రాలకు జాజి తీగ చుట్టుకొన్నదట. ఆదరవు లేని ఆ తీగకు ఆతడు రథాన్ని పట్టుగొమ్మగా ఇచ్చి రాజ్యానికి వచ్చాడు. అట్లే పేక రాజు నాట్యం చేస్తూ ఉండిన నెమలికి చలితో అది బాధపడుతున్నదని తలచి ఆతని దుప్పటిని దానికి కప్పినాడు.

మూలంలో నామకావాస్తి చెప్పిన విషయాలను తెలుగులో సముచితంగా వివరించి చెప్పడం వల్ల పారి, పేకరాజుల వృత్తాంతాలు అందరికి తెలియడానికి అవకాశం గలిగింది.

## 75. ఎవర్రై యుమ్ పళియామై

పల్లారవై నడువ ణ్ణాఅప్పట్ట స్నా్న్ వర్
సొల్లా రొరువర్రై యుము ళ్ళన్నా్త్త-ప్పల్లా
నిర్రైప్పుఅం కాత్త నెడియోనే యాయినుమ్
ఉర్రైత్తాల్ ఉర్రై పెఱుదలుండు.

సజ్జన సభలో నీతి గౌరవ మర్యాదలు తెలిసిన వారు ఎవరిని పరుష వాక్యాలతో నిందించి మనోవ్యథను గలిగింపరు. ఆలమందను కాచే గొల్లవాడే అయినా మరొకడు అతన్ని తక్కువ చేసి మాటాడితే ఓర్చుకోలేడు.

### ఎవరును నిందార్హులు కారు

చ. ఘనమగు నిర్జనాటవిని గల్గెడు శబ్దమె మాఱుమ్రోగున
ట్లనఘులు పండితుల్గల సభాంతర మందున నేదినీవుప
ల్కిన నది మాఱుమ్రోగు నవలీలగ నిందొక యబ్రమున్నె? చ
య్యన మరియాద నిచ్చి మరియాదను పొందుటె యార్య ధర్మముల్.

ఎవరు లేని అడవిలో శబ్దాలు ప్రతి ధ్వనించే మాదిరి పండిత సభ యందు మనం పలుకు మాటలే మారుమ్రోగుతాయి. కావున గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకొనుట సజ్జన ధర్మం.

సమగ్రావ బోధనకై తమిళమున నున్న నిదర్శనం వదలిపెట్టబడింది. ఇందు సమన్వయోపమానం గ్రహింపబడింది.

## 76. మఱ్ఱై విలుమ్తివిన్నై సెయ్యామై

ఎన్నక్కు త్తగ వన్నాల్ ఎన్బదేనొక్కి

త్తనక్కు కరియావాన్ తానాయ్త్తవట్టై

నినైత్తు తన్కై కుఱ్ఱై త్తాన్ తెన్నవనుమ్ . కాణార్

ఎన్చెయ్యార్ మాణావినై.

ఇతరులు చూడలేధుకదా అని మహనీయులు ఏనాడు తప్పు చేయరు. పొర్కై పాండ్యుడు నాకిది అర్థమేనా? అని తీవ్రంగ ఆలోచించి తనకు తానే సాక్షిగా ఉండి తన తప్పి దాన్ని గుర్తించి తన చేతిని తానే నరుకుకొని మొండి వాడైయాడు. మహాత్ముల గుణ ప్రవర్తనలు చాలగొప్పవి. ఉదాత్తమైనవి.

## కీడు శంకింపకుండుట

చ. మునుపొక బ్రాహ్మణుండు తనముద్దుల భార్యను వీడి యాత్రకుం
జని తన యింటికిన్ మరిలి జాయను గూడి సుఖించుచుండగా
జనపతి సాధ్వి శీలమును సంశయ మొందుచుఁ దల్పుదట్టిపి
ల్చిన దురితంబు వోవఁదన చేతిని దాఁదెగఁగొట్టె గాదె స
జ్జనులు కృతాపరాధులయి సమ్మతి దామె గ్రహింత్రుదండనల్.

పూర్వమొక బ్రాహ్మణుడు భార్యను వదలి తీర్థయాత్రలకు వెళ్ళాడు. చెప్పిన గడువుకు ముందే ఇల్లు చేరి భార్యతో రాత్రి సుఖిస్తూ ఉండినాడు. ఈవిషయం తెలియని రాజు బ్రాహ్మణుని భార్య శీలాన్ని శంకించి ఆ యింటి తలుపు తట్టి నిజం తెలుసుకొన్నాడు. తన తప్పిదాన్ని తెలిసికొని ప్రాయశ్చిత్తం చేసికొనడానికై తలుపు తట్టి తప్పిదాన్ని చేసిన తన చేతిని తెగగొట్టుకొని శిక్షను అనుభవించాడు. మహనీయుల గుణాతిశయాలు మహనీయంగానే ఉంటాయి.

మూలంలో గల కథాసూచన తెలుగులో విస్తరింప బడి ఉన్నది. కథ సమగ్రంగ బోధ బడిన గాని విషయం స్పష్టంకాదు కాబట్టి విస్తృతి వల్ల వృత్తరచనలో నాలుగుపాదాలుండాల్సిన చోట ఐదు పాదాలున్నాయి. ఇది ఒక విశేషం.

## 77. తీయారై విట్టు నీంగుదల్

తీప్పాల్వినై యిన్నై. తీరవు మంజారాయ్
క్కాప్పారే పోన్ఱు రైత్త పొయ్యుక్కుళ్ళై- ఏయ్ ప్పార్ మున్
సాల్లో డొరు ప్పడార్ సోర్విన్రి మాఱు బషే
విల్లోడు కాక్కై యే పోన్ఱు.

చెడు పనులు చేయడంలో వెనుకంజ వేయని వార్ని, మిమ్ము తప్పక రక్షిస్తామని అబద్ధం చెప్పే వార్ని, ఎదురు పడిన వారితో మాటాడక, ఏకీభవించక, జంకు గొంకు లేక సఖ్యత వదులుకోవడం మంచిది. విల్లునందు చిక్కుకొన్న కాకివలె తప్పించుకోవాలి.

### కీడుకు దూరంగా ఉండుట

కం. దీపము చేతిని గాల్చిన
పాపలు మఱి దగ్గఱిలగ భయపడు భంగిన్
పాపాత్ములెగ్గు చేసిన
దాపున చేరకయ తామె తలగుట యొప్పున్.

దీపం వల్ల పసిపిల్లలొక్కసారి చేయి కాల్చుకొన్నారంటే మరల దాని దగ్గరకు సమీపించరు. అట్లే కీడు చేసే పాపాత్ముల దరి చేరక తప్పించుకోవడం మంచిది.

మూలంలోని ప్రధాన విషయం మాత్రమే సూత్ర ప్రాయంగ చెప్పబడింది. తమిళ సామెతకు యధాతథానువాదం చేస్తే అది కృతకంగా దూరాన్వయంగా ఉంటుందని తలచి కాబోలు ఆ భావానికి సన్నిహితమైన విషయాన్ని ఉపమానంగా తీసికొన్నారు. ఔచిత్య స్ఫోరకం.

## 78. వెహ్వామై

మడంగి ప్పసిప్పినుమ్ మాణ్బుడై యాళర్
తొడంగి ప్పిఱరుడై మై మేవార్కుడంబై
మడలొడు పుట్కులామ్ మాల్కడఱ్సేర్ప!
కడలోడు కాట్టొలిల్.

తాటాకుల గూళ్ళ యందు పక్షులు కడలి పావురాలు కోలాహలంగా కూస్తూ ఉండే విశాల సముద్రతీర భూముల కధిపతి యగు ఓ రాజా! విను.

సముద్రంతో ఏనాడు ఇనుప ముక్క చేరి యుండదు. అట్లే దేహం కృశించి పోయినా ఆకలి బాధలున్నా గౌరవం గలిగిన వారేనాడు పరులను యాచించరు.

## మహనీయులు యాచింపరు

తే. గీ. మాన్యులెంతటి యాకట-గ్రుగ్గుచున్న
నొరుల సొమ్ము తృణమ్మైన నొల్లరుకద
జలధి యెప్పుడు దరగ హస్తముల చేతఁ
దృణము పడిన దలగఁ ద్రోవఁదివురునట్లు.

సముద్రం దాని అలలనే చేతులతో గడ్డి పాసు పడిన తొలగ దోస్తుంది. అట్లే ఆత్మగౌరవం గలిగిన వారు ఆకలితో గ్రుగ్గుచుండినా పరుల సొమ్ము నుండి ఒక చిల్లి గవ్వను కూడ ముట్టుకోరు.

ఆత్మ గౌరవం కలిగిన వారెట్టి దుస్థితి యందును పరుల సొమ్మునకై యాచింపరనే భావం రెండింటను సమానమే. అట్టివారిని సముద్రంతో పోల్చడం కూడ మూలభావం నుండే గ్రహింపబడింది. కాని తమిళంలోసముద్రాన ఇనుప ముక్క చేరదు అని ఉండగా 'గడ్డిపోచను గూడ సముద్రం తన వద్ద ఉంచుకోదని మార్పు చేయబడింది. పైపెచ్చు తన అలలనే చేతులతో సముద్రం దానిలో పడిన ఏవస్తువునైనా తొలగద్రోయునని చెప్పిన తెలుగు పద్యభావం రమ్యతరం సుబోధకం.

## 79. ఉయర్న్దోరిడత్తు క్కుట్టమ్

నిఱై తొడితాంగియ నీడోళ్ మాణ్బోయుమ్
ఉఱై యొళియా వాగుమ్ ఉయర్న్దోర్కట్కుట్టమ్
మఱైయా కన్న్బ్బాట్టుమ్ మలైనాడ! మాయా
నఱైయాన్పుఱత్తిట్టసూడు.

హరిణాలకు తృణవిశేషాలను తినిపించే పర్వతభూములకధిపతి యగు ఓరాజా! విను. కేయూరాది ఆభరణాలంకృతుడై, ఆజానుబాహుడైన ఆవిష్ణుమూర్తియే తప్పుచేసినా దానివల్ల గలిగే నింద మాయంగాదు. మహనీయులు చేసే తప్పిదం కూడ 'తెల్లని ఎద్దు మూపున వేసిన వాత వలె' మరుగు పడదు. శాశ్వతంగా నిలిచిపోతుంది.

## నింద మాయదు

మ. అవతారంబుల నెత్తి లోకముల నాహ్లాదంబుతోఁ బ్రోచుమా
ధవుడే నేరము చేసిన న్గలుగు నిందన్బాపలేరెవ్వరున్
ధవళోక్షంబు శరీరమందిడిన వాతల్పోవునే కావునన్
భువిలో నుత్తముల ప్రమత్తులయి తప్పులు సేయరెప్పట్టునన్.

లోకరక్షణార్థమై అవతారాలెత్తిన విష్ణువే కూడ ఒక్క తప్పు చేస్తే దాని ఫలితాన్ని నిందను అనుభవించే తీరాలి. ఆనింద నెవ్వరు మాన్పలేరు. తెల్లని ఎద్దు శరీరంపై పెట్టిన వాతలు మాయవు కదా! లోకంలో ఉత్తములు అప్రమత్తతతో మెలగుచు ఏనాడును తప్పిదాలను చేయరు.

మూలాను సరణ రచన ఉన్నప్పటికి సార సంగ్రహంగ నీత్యుపదేశ వాక్య మొకటి చివర్లో చేర్చబడింది.

## 80. సిఱియార్పెరి యార్కుట్టంగళ్

కణ్ణి. ముదిర్న్ద కళి యప్పన్ న్శాళ్ళ్రయినుమ్
ఒన్ఱు. మ్శిఱియార్కణ్ణాను మ్-తోన్ఱాదామ్
ఒన్ఱాయ్యిడినుమ్ ఉయర్న్దార్ ప్పడుం కుట్టమ్
కున్ఱిన్ మేల్ ఇట్ట విళక్కు.

ఎన్నో చెడ్డ పనులు చేసే వారి విషయాన్ని ఎవరు పట్టించుకోవడం లేదు. అది ఆనీచుల సహజగుణంగా సజ్జనులు భావించి వైదొలగుతారు. కాని ఉత్తముల యందొక్క చెడు గుణమున్న నది: కొండ మీద పెట్టిన దీపం వలె అందరికి కన్పిస్తుంది. నిందా పాత్రమై పోతుంది.

## చిన్న/పెద్దవాళ్ళ దోషాలు.

ఆ.వె. చిన్న లెన్ని పనులు చేసిన నయ్యవి
కడవలోన దీప మిడిన యట్లు
గొప్పవారు పని యొకండు చేసిన చాలు
కొండపైన దివ్వెఁ గూర్చినట్లు.

చిన్నవాళ్లు ఎన్ని పనులు చేసినా అవి కుండలో పెట్టిన దీపం వలె ఎవరికి కనిపించవు. గొప్పవాళ్లు ఏదైనా ఒక పని చేస్తే అది కొండ మీది దీపంలాగా అందరికి తెలిసిపోతుంది.

మూలంలోని విషయానికిది స్వతంత్రానువాదం. 'చిన్నవారు మహనీయులు ఇరువురు చేసే పనులు ఒకే విధమైనవే అయినా వాటి ఫలితాలు వారివారి ఆవరణను బట్టి ఉంటాయి' అని చెప్పుటకే కవి బింబ ప్రతిబింబ భావమున సామ్యాన్ని సూచించి వివరించారు. 'ఏపని చేసినా' అనుట మూలం కంటె విస్తృతంగా అర్థం వచ్చేటట్లు చెప్పడానికే చెప్పినదౌతుంది. 'గొప్పవారు పని యొకొండు చేసిన చాలు' అనుటలో ఏదో ఎప్పుడో తెలియక చేసిన ఒక్క పనిచాలు వారికి నిందను నేర్పరచుటకు'' అని ''దుష్కార్యము'' అను అర్థాన్ని ధ్వనింపజేస్తూ ఉన్నది. కావున మూలంలోని భావము పరోక్షంగ పోషింపబడింది.

## 2. సాన్ఱోర్సెయ్మై

81. పొరుళ్ ఇన్ఱై నిను మొప్పురవు సెయ్దల్
ఊట్టియ ఒణ్పొరుళ్ ఇన్ఱెనినుమొప్పుర
వాట్టుమ్మనై ప్పిఱంద సాన్ఱవన్ - ఆట్టవుమ్
పోట్టు ప్పడా దాగిప్పుల్లిన్ఱి మేయినుమ్
ఏట్టుక్కన్ తేఱాయ్విడుమ్

మంచి జాతిగేదెకు పుట్టిన దూడైనట్లయితే సరైన సంరక్షణ లేక పెరిగిన దాని ఉత్తమజాతి లక్షణాలను అది వదిలిపెట్టదు. అట్లే మంచికులంలో పుట్టినవాడు సంపదలను లేనివాడైయున్న అతని కుల సహజగుణం చేత ఇతరులకుపకారిగానే ఉంటాడు.

## II - 2. పెద్దల చేతలు

ఉ. మానవ కోటికి న్పనికి మాలిన పొట్టు (దృణంబు( దౌడు చే
ధేనువు సంతసించి పరితృప్తిగ( దియ్యని పాలొసంగిస
న్మానము చేయు లోకులకు మాన్యులు నట్టులె స్వార్థదూరులై
పూని పరోపకారమతి పుణ్యమటంచు నొనర్తు రెమ్మెయిన్.

జనులకుపయోగ పడక బారవేసిన గడ్డి, వడ్లపొట్టు, తవుడు తినుచు ఆవులు తియ్యని పాలిస్తాయి. నిస్వార్థంగ పరులకుపయోగ పడ్తాయి. అట్లే గొప్పవారు స్వార్థం లేనివారై పరోపకార బుద్ధితో పుణ్యమని యెంచి ఇతరులకు మేలుచేస్తూ ఉంటారు.

మూలము కంటె భిన్నమైన అనువాదం ఉన్నా ధేనువు స్వార్థం లేకుండ జనులకుపయోగపడుతుంది. 'అట్లే మహనీయులు పరోపకారంచేస్తారు' అనే సారాంశం గ్రహింపబడింది. స్వతంత్రానువాదం.

## 82. కడన్పట్టు మొప్పురవు సెయ్దల్

అడర్న్ద నటీయరా యాట్టాద పోళ్దుమ్
ఇడంగణ్డాటీ వామెన్ ఱెణ్ణియిరా అర్
మడంకొణ్డ సాయల్ మయిల న్నాయ్! సాన్ఱోర్
కడం కొణ్డు మ్సెయ్ వార్ కడన్.

ఓ శీలవతీ! ఓ సౌందర్యవతీ. విను. మహనీయులు అప్పుచేసి అయిన వారు చేయాలనుకొన్న పనుల్ని చేస్తారు. సదా దారిద్ర్యాన్ని అనుభవిస్తూ ఉండిన, సమయ మనుకూలించినపుడే పనుల్ని చేద్దాంలే అని పరాకుపడి పనులను త్రోసి వేయరు. వారి ధర్మాన్ని సకాలంలో నెరవేర్చుటయే గొప్పవారి లక్షణం.

### ధార్మికుని స్వభావం

తే. గీ. ధార్మికుడు పేద వడియు వదాన్య పరత
పాటుపడి యైన బీదల బాధ మాన్పు
నెండకెండిన నదియు నహీనగతిని
చెలమ నీటను పాంథుల సేదఁదీర్చు.

దానగుణం ఉండేవారు పేదవాడైనప్పటికి శ్రమపడి అయిన పేదవాళ్ళకు సహాయం చేస్తాడు. చలమ (ఊటనీటిగుంట) ఎండకు ఎండుతూ (అందరితో బాటు) బాటసారుల దప్పికను తీర్చుతుంది కదా!

మూలంలో లేని చక్కని ఉపమానమిచ్చుట అన్వయింప బడింది. కవిత్వమందు రచనా స్వాతంత్ర్యం వున్నది.

## 83. నడువు నిలై మైయిల్నిన్ఱు మెయ్వేసుదల్

మొయ్‌కొణ్డెళుం న్ద అమరగత్తు మాట్టార్ వాయ్
ప్పొయ్ కొణ్డత్తై పోయ్త్తిరిబ వర్కా_న్కా_లో?
మైయుణ్డ్యసుర్న్ద కణ్మాణిళాయ్! సాన్ఱవర్
కై యుణ్డు మూ్కా_ఉువర్ మెయ్.

కాటుక దిద్దిన ఓ విశాల నేత్రీ! సకలాభరణాలను ధరించిన ఓ యువతీ! విను! పరస్పర కలహ సమయంలో పరుల అసత్యపు వచనాలను నమ్మి సత్యం తెలిసికొనక చరించుట మంచిదా? పరుల ద్రవ్యాన్ని లంచంగ గ్రహించినను బుద్ధిమంతులు సత్యాన్నే పలుకుతారు.

## బుద్ధిమంతులు సత్యాన్నే పలుకుతారు

ఉ. గాసికి నోర్చి న్యాయమును గన్గొన నిర్వురు కోరి పోరియా
యాసముఁ జెంది యొక్క వినయజ్ఞుని చేరిన నాతడెంతమేన్
మోసము లేని తీర్పొసగు ముద్దుగ నొక్కని మిత్రుడయ్యుదు
ర్వాసన వీచునె మలిన వారిని బుట్టిన వారిజంబిలన్.

ఇరువురు పరస్పరం కలహించుకొని న్యాయం తెలిసికోవడానికి పలు కష్టాలు పడి విద్యావివేకాలు తెలిసిన వాని వద్దకు న్యాయం చెప్పమనగ అతడు మోసం లేక తీర్పు చెప్తాడు. ఇరువురిలో ఒకడు అతనికి మిత్రుడైన ఆ మిత్రత్వం వల్ల ప్రభావితం కాదు. బురదలో పుట్టిన తామరకు దుర్వాసన అంటుకోదు కదా! అట్లే వివేక వంతుడు ఎవరివల్ల ప్రభావితుడు కాడు.

## (లేదా)

తే.గీ. న్యాయ మార్గప్రవర్తకులైన ఘనులు
నీచ వంశజులైనను నియతి విడరు.
బంధువులు మిత్రులని పక్షపాతమేది
పల్కుదురు న్యాయ పద్ధతి-పంకజంబు
బురదలోఁ బుట్టినను తావి నెరపు కరణి.

న్యాయానికి తలవంచే మహనీయులు తక్కువ కులంలో పుట్టినప్పటికి నియమాన్ని వదిలిపెట్టరు. బంధువులని స్నేహితులని చూడరు. పక్షపాతం లేక న్యాయాన్ని మాత్రం చెప్తారు. తామర పువ్వు బురదలో పుట్టినా దాని సువాసనను విడిచిపెట్టదు కదా!

మూలంలో సూత్రప్రాయంగా చెప్పిన విషయాన్ని తెలుగులో కవి వ్యాఖ్యానించి, స్పష్టత కొరకు ఉపమానం కల్పించి వివరించారు. రెండు అనువాద పద్యాలున్నాయి. తేటగీతిలో ఐదుపాదాలున్నాయి. విషయ వివరణలో మొదటి పద్యం భావ సారళ్యాన్ని గలిగి వున్నది.

## 84. కుట్టం సెయ్దనణ్బినరైత్తిరుత్తల్

అణ్ణీండెన వాన్హో వేణ్డా అడైందార్కై
మాణ్డిలార్ శ్లే మరైప్పక్కిడందదో?
పూణ్డాంగిళముళైప్పోట్టోడి! పూణ్డ
పత్తైయర్రై యారాయి నారిల్.

సౌందర్య కంకణాలను ధరించిన ఓ యువతీ! విను. ఈ లోకంలో శక్తి సామర్థ్యాలు లేనివారెవ్వరు లేరు. తమ పెత్తనంలో పని చేసే వారిని-వారేదో తప్పుచేసినట్లు - అటు ఇటుగ త్రిప్పించరాదు. తప్పు చేయని వారీలోకంలో ఎవరు లేరు.

### తప్పు చేసిన స్నేహితుణ్ణి సరిదిద్దాలి

ఉ. స్నేహ మొనర్చి వాని పయినేరములున్న వటంచు చిన్నసం
దేహము కల్గ తప్పులను దిద్దక వీడుట నీతిగాదు స
మ్మోహ నినాదము ప్పతిలు ముద్దుల వీణకు తంత్రిలేమి చే
సాహస మొప్ప దంత్రులను సంస్కృతి సేయక పాఱవైతురే?

ఒకనితో ఆత్మీయంగ స్నేహమొనర్చిన పిదప, ఆతనిలో దోషమున్నదని చిన్న సందేహం కలిగినప్పుడు ఆతప్పును దిద్దక వదిలిపెట్టుట నీతిగాదు. మనోహర నాదాన్ని గలిగించే వీణకు తంత్రులు సరిగా లేనప్పుడు ఆతంత్రులను బిగించి సరిచేసి కొనుటయే మంచిది. కాని వీణను పారవైచుట న్యాయం కాదు.

మూలంలో లేశ మాత్రంగ చెప్పిన విషయాన్ని విడమరచి తేటగ చక్కని ఉపమానాలు చేర్చి అనువదించుటలో కవి నిజ ప్రతిభ తెలుస్తున్నది.

## 85. నఱ్ఱుగుణ మిల్లాదనణ్బర్క్కుమ్నన్మై సెయల్.

పరియప్పడు బవర్ పణ్బిలారేనుమ్
తిరియప్పెఱుబవో సాన్హోర్విరిదిర్రై
ప్పారె జియుమ్ మున్నీర్తుర్త్తైవ! కడనన్హో
ఊరజియ నట్బార్క్కణా.

సముద్ర తీరభూములకధిపతి యగు ఓరాజా! మహనీయులు తాము ప్రియముతో నాదరించిన మిత్రునియందు లేశ మాత్రం దోషం వల్ల నీతి సంస్కార

దూరుడైనచో ఆకారణంచేత ఆతన్ని వదలి పెట్టజాలరు. అట్లు చేయుట వారి సహజ ప్రవృత్తి కానేరదు. లోకానికి తెలిసేటట్లు స్నేహవృద్ధి చేసుకొంటు నెప్పటివలె వారిని ఆదరించుట తమ కర్తవ్యంగా భావిస్తారు.

## అపకారికి నుపకారం

మ. అపకారం బొనరించు నీచునకు నత్యంతోపకారంబుని
ష్కపటత్వంబున సజ్జనుండు సలుపున్ కష్టంబులన్ సైచి పా
దపముతో భానుమయూఖ తప్త మయి సాంద్రచ్ఛాయలం గూడిస
త్కృపతోఁ బండ్ల నొసంగుఁబాంథులకు బాధింపంగ జాల్ ఉవ్వినన్.

ఉత్తముడు ఆతనికి అపకారం చేసే నీచునకు నత్యంత నిష్కపటత్వంతో ఉపకారాలే చేస్తూ ఉంటాడు. చెట్లు సూర్యకిరణాల వేడిమిని తామనుభవిస్తూ దయతో బాటసారులకు నీడలనిచ్చి సేద తీరుస్తాయి. చివరికా బాటసారులు రాళ్ళు రువ్వి బాధించిన తియ్యని పండ్ల నిచ్చి ఆదరిస్తున్నాయి కదా!

మూలంలోని విషయానికి చక్కని వ్యాఖ్యానమిది. స్వతంత్రానువాదం. కవి నిజ ప్రతిభ వ్యక్తమౌతూ ఉన్నది.

## 86. పగై వరిడత్తు మ్కణ్ణోడుదల్.

తెట్టప్పగై వరి డర్పాడు కణ్డక్కాల్
మట్టుంగణ్ణోడు వర్మేన్మక్కళ్- తెట్ట
న్నై క్కప్పడు ఌనైమ్మ త్తాయినుమ్ సాన్ఱోర్
అవైప్పడిన్ సావాదు పాంబు.

పాము విషపూరితమైంది. కాబట్టే చంప దగ్గప్రాణి. కాని గొప్పవాళ్ల గుంపులో అది దూరినట్లయితే దానిని వారు విడిచి పెట్టారు. అది కూడ తప్పించుకొంటుంది. తమ శత్రువుల నుండి తమకాపద నిశ్చయమని తెలిసిన మహనీయులు వారియందు దయ గలవారై సహాయపడుతారు.

## శత్రువునందు సహనం

తే. గీ. పదుగురకు మధ్య పడిన సర్పంబునైన
కాచి విడుతురు చంపరు ఘనులటువలె
మోసగించిన పగఅకే ముప్పుగలుగఁ
గాంచి సుజనుండు కాపాడఁ గడగుచుండు.

పదిమంది మధ్య చంపదగిన శత్రువు కనిపించినా గొప్పవారు దాన్ని కాపాడి విడిచి పెట్టారు. అట్లే మహనీయులు కూడ తమ్ము మోసగించిన శత్రువులకు కష్టాలు గలుగుటను చూచి వారిని రక్షించుటకు పూనుకొంటారు.

'మహనీయుల మధ్య చేరిన సర్పాన్ని కూడ వారు చంపక విడిచి పెట్టారు అనే మూలభావం తెలుగులో 'పది మంది మధ్య చేరిన పామును గొప్పవారు చంపరని' చెప్పబడింది.'సామాన్యులయందు న్నను విషజంతువునకైనా హానిచేయరు ఉత్తములు' అని అనువాదంలో చిఱు మార్పు కన్పిస్తున్నది. మూలంలో కంటె తెలుగులో మెరుగైన భావం వున్నది.

## 87. సిఱియారిడత్తు మ్సేర్ద్ను వాళ్ళల్

ఇఱప్ప ఎమక్కీ-తిళ్ వర వెన్తైణ్ణార్
పిఱప్పి ఱ్సిఱియార్రై చ్చెన్ఱు పిఱప్పినాల్
చాలవు మిక్క-వర్నార్ద్న డైందు వాళ్ వే
తాల వడైక్కలమే పోన్ఱు.

మంచి వంశంలో పుట్టిన వారికి వేరే కారణాల వల్ల దారిద్ర్యం ప్రాప్తిస్తే వారు తమకంటె తక్కువైన వారిని ఆశ్రయించుటకు సంశయింపరు. తమకట్టి దుస్థితి కలిగిన దని కలత చెందరు. వారి పరిస్థితి తాకట్టుపెట్టిన భూమివలె అనధికారంగ ప్రకాశ హీనమై యుంటుంది.

### చిన్నవారి నాశ్రయించైన బ్రతుకుట

కం. కుల హీనునితో గులజుడు
కలసి మెలసి ధర్మమరసి గారవమందున్
తొలినాడు హరిశ్చంద్రుడు
కులహీనుని గొలిచి సత్యగుణము నెఱపడే

మంచి కులంలో పుట్టినవాడు కులంలేని వారితో చేరినా ధర్మాన్ని గుర్తించి గౌరవాన్ని పొందుతాడు. అలనాడు హరిశ్చంద్రుడు కులహీనులనందరిని సేవించి తన సత్య సంధాన గుణమును ప్రదర్శించెను కదా!

మూలభావంలోని కొన్ని అంశాలిందు వదిలి పెట్టబడినాయి.'మంచి కులంలో పుట్టిన వానికి దారిద్ర్యం ప్రాప్తించినపుడు' అనుటలో 'దారిద్ర్యం

ప్రాప్తించుట' అనునది తెలుగులో లేదు. అట్లే మూలానికి భిన్నంగా హరిశ్చంద్రుని కథ జ్ఞాపకం చేయబడినది భావమునకు సమగ్రంగా నిదర్శమిందు అన్వయింపబడింది. మూలంలో చక్కని ఉపమాన మేదిలేదు.

## 88. సిఱియారిన మాయొళుగుదల్

పెరియకుడి ప్పిఱందారు మ్తమక్కు
చ్చిఱియారిన మాయొళ్ళుగుదల్-ఎఱియిలై
వేలోడు నేరోక్కుమ్ కణ్ణాయ్! అప్పూత్తన్ట్రో
పూవోడు నారియ్యైక్కు మాఱు.

జ్వాజ్వల్యమాన మైన శూలాగ్రాన్ని నేరుగ చూడగల తీక్ష్ణమగు చూపులు గలవాడా! విను. సద్వంశ సంజాతులతో సామాన్యులాచరించెడి యను గుణప్రవర్తన పూవుతో చేరి నార పరిమళించుట వంటిదే అవుతుంది.

### సజ్జన సాంగత్యం వల్ల లాభం

తే. గీ. సజ్జనుల గూడి క్రూరుండు సాధువగును
పరుసవేదిని లోహంబు బంగరమగును
సత్కవిని చేరి భాష సంస్కార మొందు
పూవులంగూడి నారనెత్తావిఁబడయు.

సత్పురుషుల సాంగత్యం వల్ల క్రూరుడు కూడ సాధువు అవుతాడు. ఎట్లనగ సామాన్య లోహం పరుస వేది యను రసము వల్ల బంగారమవుతున్నది. మంచి కవి వల్ల భాష సంస్కరింపబడుచున్నది. పూవుతో చేరడం వల్ల నార గొప్పగ వాసన పొందుతున్నది.

మూలంలో ఒక్కఉపమానం మాత్రమే యుండగ కవి మరి రెండింటిని చేర్చుకొన్నారు. స్వతంత్రానువాదం.

## 89. సిఱియార్సెల్వ ముమ్పెరి యార్వఱుమై యుమ్

సిఱియవరె య్దుదియ సెల్వత్తి న్మాణ
ప్పెరి యవర్నల్గురవు న్నన్టే. -తెరియిన్
మదుమయంగు పూంగోదై మాణిళాయ్-మోరిన్
ముదునెయ్ తీతాగలో విల్.

పూదేనెలు చిందు పూల హారాలను అలంకరించుకొను ఓ యువతీ! విను. పులిచిన మజ్జిగ ఉపయోగపడవు. నేయి పాతబడిన వాడుకోవచ్చు. అట్లే చిన్నవారు పొందే సంపద కంటె పెద్దవారి దారిద్ర్యమే మేల్తరము గనుండును.

## సంపద - దారిద్ర్యం

కం. అరసిక సంపద కంటెను
సరసుల దారిద్ర్యమె నిజంబుగ మేల్సా
గరమింకిన రత్నంబులు
దొరకు మురికి పొంగ దూప యడగునే.

రస హృదయము లేని వారి సంపద కంటె రసికుని దారిద్ర్యమే మంచిది. మురికి కాలువ పొంగితే అపాయం, ఒకవేళ సముద్రం ఇంకి పోతే కూడ ఇందులో రత్నాలు దొరుకుతాయి కాబట్టి లాభం.

అనువాదంలో మూలాతిరిక్తమైన సరిక్రొత్త ఉపమానాలున్నాయి. మూలమున 'మజ్జిగ పులిసి నిరుపయోగమై అనారోగ్యాన్ని గలిగించును. అట్లే చిన్న వారి యందు చేరిన సంపద వారి దుర్వ్యసనాలకు ఉపయోగపడుతుంది. నేయి పాత పడిన ఉపయోగపడుతుంది. హాని కలిగించదు. అట్లే పెద్దవారి యందు దారిద్ర్యమున్న అది ఎవరికి కీడును గలిగించడం లేదు. ఈ భావానికి తెలుగులో వేరొక ఉపమానం చెప్పబడింది. అరసికుల సంపదను మురికి కాలువతోను సరసుల దారిద్ర్యాన్ని నీరింకి పోయిన సముద్రంతోను పోల్చి చెప్పారు. పరిమితార్థం ఇచ్చే మూలభావం కన్న తెలుగు పద్యంలో విస్తృతార్థం ఇచ్చే ఉపమానం రమ్యతరం.

## 3. కీళ్ మక్కళ్ియల్బు

### 90. ఇణనల మ్పెట్ట్రా మ్మణనలమ్పొఱామై

మిక్కు ప్పెరుగి మిగుపున ల్పాయ్ దాలుమ్
ఉప్పాళి దల్పెల్లా ఒలికడల్ పోల్- మిక్క
ఇణనల మ్నుగ్గడైయ వాయిను మెన్టుమ్.
మన్నల మాగావామ్కీళ్.

నదులు పొంగి పారలి తియ్యని నీటితో పరువులెత్తి సముద్రంలో చేరిన అందులోని ఉప్పు తరుగుట లేదు. అట్లే మంచి వంశంలో పుట్టినవాడైనా నీచబుద్ధి ఉండే వాడు మంచివాడు కాజాలడు.

## II - 3. అల్పుల స్వభావము

ఉ. గొప్పకులాన బుట్టినను కోవిదులెందరు కూడి మేలునే
ర్పొప్పగ జేయు చుండినను నయోగ్యుని నీచగుణంబు మానునే
యెప్పటికైనా దివ్య నదులెన్ని సముద్రములోన గూడినన్
చెప్పగనేల క్షారము నశించునె త్రాగెడి నీటి నిచ్చునే.

ఒక అయోగ్యుడు మంచి వంశంలో పుట్టినవాడైనా బుద్ధిమంతులెన్ని సత్కార్యాల్ని అతని మేలుకై చేసినా అతడు తన నీచగుణాల్ని మానడు. దివ్య నదులెన్ని సముద్రంలో చేరినా ఆ సముద్రాని కుండె ఉప్పుగుణం నశించి అది త్రాగే నీటి నివ్వదు కదా!

అయోగ్యుడు మంచిగుణములున్నను అని మూలముననున్న విషయ మర్థ సిద్ధితో సమన్వయింప బడింది.

## 91. పెరియరోడు సేర్న్దాలుమ్ పెరియరాగామై

తక్కారోడు ఒన్నిత్తమరాయ్ ఒళుగినార్
మిక్కారాలెన్ను సిఱియార్రై తామ్తైఱార్
కొక్కార్వాళవయలూర! తినలామో
అక్కార మ్సేర్న్ద మణల్.

కొంగలు కోలాహలంగా తిరుగాడు చల్లని నీటి మడుగులు నిండిన పంట పొలాల నివసించువాడా! అర్హత గల వారితో చేరి, వారికి మిక్కిలి ఆప్తులుగ మెలగుతు ఉండే వారిని చూసి వీరుకూడ యోగ్యులని అనర్హులను బుద్ధిమంతులెవ్వరు తలంపరు.పంచదారలో కలిసి యున్న ఇసుకను చూసి పంచదార అనుకొని తినరు కదా!

### దుష్టుడు

తే. గీ. శిష్ట సాంగత్యమున నున్న దుష్టుఁగాంచి
సజ్జనుడటంచుఁ గైకొన ఁజనదు చనదు
పందారను గూడిన పలుగుఁ గని
తినునే పాఱవేయక యెట్టి దేబెయ్యైన.

శిష్టుల మధ్య తిరిగే ఒక దుష్టుని చూచి అతని సహవాసాన్ని బట్టి మంచివాడనుకోరాదు. పంచదారతో ఉండే స్పటికాన్ని చూచి తీసి పారవేస్తం కాని తినం కదా!

మూలంలో 'పంచదారతో కూడిన ఇసుక'నుగురించి చెప్పగ తెలుగులో స్ఫటిక యని చెప్పబడినది. పంచదారకు స్ఫటికానికి రూపసాదృశ్య ముండడం గమనించ దగింది.

## 92. పెరియార్సెయ్యున సిఱియార్సెయ్య లాగాప్పై

తన్దొళి లాట్టువ్వ్హై యార్సె య్యున
వెన్దొళిలారారయ వెగుళి కటుక్కు కూ్కాడుమో?
మై ప్లిత్తై కొండ మలై మార్బ! ఆగుమో!
నమ్మళ్ధద వెల్లామ్ కణక్కు.

దృఢమైన వక్షస్థలము గల వాడా! నత్తలు భూమి మీద ప్రాకుతూ గీచిన చారలన్నియు గణితపు సంజ్ఞలగునా? అట్లే తమ పనిని చేసి ముగించు పెద్దలను చూచి వాళ్ళలాగే చేయాలని వెర్రి పనులు చేసే పిచ్చి వాళ్ళ పనులు మంచి పనులౌతాయా? ఎప్పటికి కావు

### పెద్దలను పిన్నలు అనుసరింపలేరు

ఉ. ఉత్తములాచరించుపనులుర్విని మేలగు నంచునెంచినే
నత్తెఱగాచరింతునని యల్పుడు పూనిన నవ్వరెట్టులు
న్మత్త నిరక్షరాస్యులు మనంబున మెత్తురు గాని పండితుల్
మెత్తురొకో ఘుణాక్షరములే కడు మేలని యెంచి మిత్రమా!

ఓమిత్రమా! ఉత్తములు చేసే పనులన్ని బాగుగా ఉన్నాయని తలచి నేనూ అట్లే చేస్తానని అల్పుడు ప్రయత్నిస్తే పిచ్చివారు నిరక్ష్యరాస్యులు అతన్ని మెచ్చుకొంటారేమో కాని పండితులు మెచ్చుకోరు. చెట్టు బోదెపై నుసి పురుగు తొలువ నేర్పడిన అక్షరాల వంటి ఆకారాలే బాగున్నాయని అనుకొంటారు.

స్వతంత్రానువాదం. తెలుగు కవి పండితులకు పరిచితమైన ఘుణాక్షరాలను ఉపమానంగా గ్రహించుట సముచితం. సారవంతం.

## 93. ఉఱై త్తాలుముణర్వ తోఱ్ఱాప్పై

పూత్తాలుమ్ కాయా మరముళ, మూత్తాలుమ్
నంగంయార్ తాముమ్ ననియునర్, పొత్తి

విద్వైత్తాలుమ్ నారాద విత్తుళ, పేదైక్కు-
ఉర్వైత్తాలుమ్ తో(ణ్ణాదు ఉణర్వు

పూచినా కాయని చెట్లు భూమిలో ఉన్నాయి. అట్లే వయస్సు మళ్ళిన పెద్దలు కొందరు మంచి చెడ్డలను గ్రహింపలేని వారున్నారు. చక్కగ కలుపుతీసి, సాగుబడిచేసి, విత్తనాలు చల్లిన మొలవని విత్తనాలు కూడ కొన్ని ఉన్నాయి. అట్లే మందబుద్ధి కలవారికి మరల మరల ఎంతగా వివరించి చెప్పిన అంతలో స్పృహ కలుగుట లేదు.

## బుద్ధి నేర్పిన నేర్వని వారు

తే. గీ. అంధునకు నర్థము, నరణ్యమందు నేడ్పు
బధిర శంఖారంబును, భస్మహవ్య
ములు, కడలి యందు నింగువ కలుపునట్లు
లల్పునికి విద్య నేర్పుట వ్యర్థములగు.

గ్రుడ్డివానికి అర్థం, అడవిలో ఏడ్చుట, చెవిటివానికి శంఖం విన్పించుట, బూడిదలో యజ్ఞ ద్రవ్యాన్ని పోయడం, సముద్రంలో ఇంగువ కలుపుట- అనేవి అప్రయోజక కార్యాలు, అట్లే అల్పునికి విద్య నేర్పించుట వ్యర్థమే.

మూలంలో రెండు ఉపమానాలు మాత్రమే ఉన్నాయి. వానిని వదలి పెట్టి తెలుగున ఐదుపమానాలను నిదర్శనాలుగా గ్రహించారు. భావాన్ని సులభంగా తెలియజేయడానికి సుప్రసిద్ధాలైన ఉపమానాలు గ్రహించబడినాయి. మూలంలోని దూరాన్వయం తెలుగులో కనిపించడం లేదు.

## 94. కొండదు విడామై

ఓర్త కరుత్తు మణర్వుముణరాద
మూర్క్కర్కు యాదుమ్మొళియట్టగ- మూర్క్కన్దాన్
కొండదే కొండు విడానాగుమ్. ఆగాదే
ఉండదు నీలమ్పిఱిదు.

పరిశీలించి గ్రహించిన విషయాన్ని, సంఘసభ్యతల్ని, దేనిని కూడ మూర్ఖులకు నిర్ధారణతో చెప్పకుడు. వాడు గ్రహించిన విషయాన్నే గట్టిగ నమ్ముకొని ఉంటాడు. ఏవరేం చెప్పినా వినడు. ఒక వస్తువు నీలిరంగు అంటిందంటే వేరే రంగుదానికి అతకదు కదా!

## పట్టిన పట్టు వదలకుండుట

కం. ఎందఱు హితంబు సెప్పిన
మందుడు గుణ వంతు డగునె మానునె మౌర్ఖ్యం
బెందరిగిన తాఁబట్టిన
కుందేటికి కాళ్ళు మూడగునని వలుకడే?

ఎందరెన్ని మంచి మాటలు చెప్పినా మందబుద్ధి గలవాడు గుణవంతుడు కాజాలడు. అతని మూర్ఖత్వాన్ని వదలి పెట్టడు. వాడెప్పటికి బోయిన 'తాబట్టిన కుందేటికి మూడే కాళ్ళని వాదిస్తాడు కదా!

మూలంలోని నీలపు రంగు అనే దానికి బదులు తెలుగులో సుప్రసిద్ధమైన 'తాబట్టిన కుందేటికి మూడేకాళ్ళు' అనే జాతీయాన్ని ప్రయోగించుట జాతీయతా భావాన్ని సూచిస్తుంది.

## 95. ఇయత్తైక్క మాఱామై

తెట్ట ఒరువర్రై తీతురై కణ్ణక్కాల్
ఇట్టే అవర్రై త్తెళి యల్కా మట్టవర్
యావరే యాయినుమ్ నంగొళుగార్కై క్కుమే
దేవరే తిన్ని న్ఘమ్వేంబు

తాము ఉత్తముడని తలంచి స్నేహితునిగ భావించిన వ్యక్తిమరొకనిని గురించి తమ ముందు నిందించినచో ఇతడు మనలను గురించియు ఇట్లే వేరొకరితో చెప్పునుకదా! అని మనం ఆలోచించాలి. అతని స్నేహాన్ని వదిలి పెట్టాలి. దేవతలే తిన్నప్పటికి వేపచేదుగానే ఉంటుంది. అట్లే అల్పులెవరితో చేరిన మంచిగ మెలగలేరు.

## సహజగుణం మారదు

తే. గీ. సజ్జనుల తోడ నెయ్యంబు సలుపుచున్న
నీచుడవ గుణంబుల మాన నేరడు కద!
దేవతల చేత నమృతంబు తేనె పోసి
పంచఁబడి నట్టి వేము రుచించునొక్కొ.

మంచివాళ్ళతో స్నేహం పెంచుకొన్నంత మాత్రాన నీచుడాతని చెడుగుణాల్ని మానలేడు. అమృతము తేనె పోసి కలిపి పంచిన వేమును దేవతలుగూడ తినలేరు. వేపాకుతో దేన్ని కలిపినా చేదుపోదు.

మూలంలో విస్తృతంగా చెప్పబడిన అల్పుల సహజగుణం తెలుగులో విడిచిపెట్టబడింది. అమృతం పోసినా, తేనె కలిపిన వేముకు చేదు గుణం పోదు. అట్లే మంచి వారి సహవాసం ఉన్న నీచుల ప్రవర్తన మారదు. అని సమన్వయ పూర్వకంగా తెలుగులో వున్నది.

## 96. తీయొళుక్కమ్ తీర్గామై

కాడుల్లై వా.ళ్కై క్కురు విన్నై మాక్కళై
నాడుత్తైయ నల్గినమ్మం గొళ్ళుకార్-నాడొఱుమ్
కైయుళదాగి విడిన్నుమ్ముఱుంపూళ్కుక్క
సెయ్యుళ దాగు మనమ్.

అన్ని సంరక్షణలు చేసి కుక్క గొడుగులను పెంచినా వాని క్రింది భాగాల్లో చీలికలు తప్పనిసరిగా ఉంటాయి. అట్లే అడవియందుండు జనులకు ఎంతగా నగర వాసాన్ని గలిగించినా వారు వారి సహజగుణాన్ని (అనాగరికంగ బ్రతుకడం) వదులుకోలేరు.

### చెడు గుణాలు మారవు

తే. గీ. అల్పుడెంత విద్యాధికుడైన విత్త
వంతుడైనను దుర్బుద్ధి వదలఁ గలడె?
పుట్టినప్పుడు పుట్టిన బుద్ధి వల్ల
కాటిదాకను విడువని కరణి మిత్ర!

ఓమిత్రుడా! నీచుడెంతటి విద్యాధికుడైనా, సంపన్నుడైనా ఆతని నీచబుద్ధిని వదులుకోలేడు. పుట్టినప్పటి బుద్ధి పుడకదాక యుండుననుట ఇట్టిదే.

(పుడకల దాకా అంటే చనిపోయి కాటికి వెళ్ళేంత వరకు)

మూలంలోని ప్రధాన విషయం మాత్రమే తెలుగులో గ్రహింపబడి జాతీయతతో సమన్వయించబడింది.

## 97. పళియంజామై

కరుందొళి లరాయ కడై యాయార్తమ్మేల్
పెరుంపళి యేఱువ పేణారిరుం పున్నై
పుణ్ణుడలార్తీర్క్కు మ్తుత్తైవ। మట్టంజాదే
తిణ్బ దళు వదన్కణ్.

పొన్నచెట్టు తీరభూములు కలవాడా! ఓరాజా! విను. పెద్ద జంతువులు చిన్న జంతువులను పట్టి తింటున్నాయి. చిన్న జంతువు లెంతగానో బాధపడు తున్నాయి. అయినా పెద్ద జంతువు భయపడో జంకియో తినడం మానుకోవడం లేదు. అట్లే నిరంతరం ఏవో చెడు పనులు చేసే నీచులు నిందలకు జడుసుకోరు. ఆలోచింపరు. మరల మరల అట్టి పనులనే చేస్తారు.

### నిందలను లక్ష్యపెట్టకుండుట

కం. సుజనుల కష్టములను గని
కుజనుడు దయ దలప డేలకోయని శంకిం
పఁజనదు సూనరి యేడ్చెడు
నజముంగని జాలిఁ జెందునా యెందైనన్.

మంచి వారికి వచ్చే కష్టాలను చూచి నీచులే నాడును జాలి చెందరు. మేకలను చంపే వాడికి మేకల యేడ్పులెక్కలోనిది కాదుకదా! ఆమేకలు వాడిని చూచి యేడ్చుచున్నాయని తలంచడు. వాటిపై జాలిని చూపడు.

మాతృకంలోని భావాన్ని మరికొంత రసవత్తరంగ వివరించడం జరిగింది.

## 98. పళియిల్ మిక్కొళుదల్.

మిక్క పళి పెరిదుమ్సె య్దక్కాల్మిట్టదర్క్క
త్తక్కద అియార్ తలై సిరత్తల్ - ఎక్కర్
అడుంబు అలరు మ్సేర్ప్! అగలుణీ రాలే
తుడుంబ లెరిందు విడల్.

సముద్రతీర భూములుగల ఓరాజా! విను. ఒకడు చెడ్డపనుల్ని మరల మరల చేసినా వాటివల్ల వచ్చే నిందల్ని పోగొట్టుకొనే ఉపాయాలు తెలిసిన వాడై ఉండాలి. అట్లు తెలిసికోలేకపోతే వాడేనాటికి ఉన్నతస్థానాన్ని అందుకోలేడు. బురదతో కూడిన నీటితో స్నానం చేసి శుభ్రతను పొందగలిగిన వాడుండునా?

## నిందనుండి తప్పించుకోవడం

తే. గీ. తప్పు చేసిన ధూర్తుడా తప్పెఱింగి
పాచితంబున బాపంబుఁ బాపి కొనగఁ
దలచి యా తప్పునే చేసి కలతజెందు
మురికి తలవాడు బురదలో మునిగినట్లు.

ఒకానొక నీచుడు వాడు చేసే తప్పును తెలిసికొని ప్రాయశ్చిత్తం పొంది పాపాన్నిపోగొట్టుకోనెంచి మరల ఆతప్పునే చేసి కలత పొందుతాడు. అది మురికి తలవాడు బురదనీటితో తలకడుగుకొనడంవంటిదే.

'బురద నీటిలో స్నానం చేయుట' అనేది రెండింటను సమానం. కాని తెలుగులో తప్పు చేసి పాపాన్ని అనుభవించే వాడు దాని మాన్పుకోనెంచి మరల అట్టితప్పునే చేస్తాడు' అనే దాన్ని స్పష్టపరచుటకై ముఱికి తలవాడు అని సమన్వయార్థక ఉపమానం వాడబడింది. అది సమంజసం.

## 99. కళ్ళినై క్కాండు కళిత్తల్.

మాణాప్పగైవరై మాట్టా ఉక్కల్లాదార్
పేణాతురైక్కు మురై కేట్టు ఉవందదు పోల్
ఊణార్దు ఉదవువతొణ్డు ఇల్లై నిను మ్కళ్ళినై
క్కాణా కళిక్కు మ్కళి.

కొందరు వారి పగవాళ్లను ఎదిరించి నశింప జేసే దానికి ఒదులుగా పగవారి పగవారితో చేరి వారతన్ని గురించి పలికే హీనమైన పలుకుల్ని విని ఆనందిస్తారు. ఆహారం కాకపోయినా, యోగ్యమైంది కాకపోయినా తాగుబోతు మనస్సు కల్లును చూసిందే ఉవ్విళ్లూరుతుంది కదా. అది ఇది ఒకటే.

## కల్లును చూచి ఉవ్విళ్లూరుట

చ. పగతు జయించు నేరుపు నుపాయమొకింతయు లేదు గాని యా
పగతుని బల్వురుండెగడి పల్కగ నీచుడు సంతసించు లే
నగ వొలయించు దానివలన న్ఫలమేమియటంచు నెంచగాఁ
దగదు దురాత్ముడాసవము ద్రాగెడు వానిని గాంచి మెచ్చడే.

పగవానిని జయించే దానికి తగిన నేర్పరితనం ఉపాయం లేకపోయినా, ఆపగవానిని గురించి మరో పదిమంది నిందిస్తూ ఉంటే నీచుడు విని సంతోషిస్తాడు. దాని వల్ల ఫలమేమి అనుకోడు. కల్లు త్రాగే వానిని చూచి ఒక దుర్మాత్ముడు ఆనందిస్తాడు కదా!

ప్రధాన విషయంలో రెండింటికి సాదృశ్యం ఉంది.కాని పోల్చిన ఉపమానము నందు ఉపమాధర్మంలో కొంచెం భేదముంది.'తాగుబోతు కల్లును చూచి ఉవ్విళ్లూరు నట్లుగ నీచుడు తన పగవాడిని గురించిన నిందలను వినుటలో సంతోషాన్ని పొందుతాడు' అనేది మూల పద్య భావం. ఇచ్చట నీచుడు తాగుబోతుగ సమన్వయింపబడింది.

తెలుగులో 'ఒక దుష్టుడు తాగుబోతును మెచ్చుకొనే విధంగా పగవారిని సాధింపలేని అసమర్థుడు అతనిని గూర్చిన అపనిందలను పలువురు చెప్పుకోగా విని ఆనందిస్తాడు' అని ఉన్నది. ఇచ్చట

| | | |
|---|---|---|
| అసమర్థుడు | పగవానిపై నిందలు విని | ఆనందించును |
| దుష్టుడు | తాగుబోతును చూచి | సంతోషించును |

అనుట పోలిక. తాగుబోతు తాగుట యందు ఆనందాన్ని పొందును. అట్లే ఒకనిని నిందించడంలో కొందరు సంతోషిస్తారు. ఒక దుష్టుడు పగవానిని నిందించుటను వారించుటకు బదులు తానుకూడ సంతోషిస్తాడు. అట్లే నీచుడు తాగుబోతును తాగవద్దని వారించడానికి మారు అతని పిచ్చిని చూచి సంతోషిస్తాడు.

ఇట్లు సంపూర్ణంగ ఉపమాన ధర్మం తెలుగులో సమన్వయింపబడింది.

## 100. ఒఱుత్తాలుమ్ తీమై ఒళి యాదు సెయ్దల్

ఉళందదూఉమ్పోణా ఒఱుత్తమై కండుమ్
విళైందార్పోల్ తీయవై పిన్నరుమ్సెయ్దల్
తళంగణ్ముళ విరంగుమ్త ణ్కడప్సేర్ప
ముళంగుఱ్తై ప్పచ్చాణీళుమాఱు

సముద్రతీరభూముల కధిపతి యగు ఓరాజా! విను. తాము చేసే చెడు పనుల వల్ల ఇతరులెంతగా బాధ పడినారో కదా! అని యెంచక, ఆ పనులచే బాధింపబడినవారు తమ్మెట్లు నిందిస్తున్నారో అని ఆలోచింపక, తమను తాము

మార్చుకోలేనివారు, మరల తమ చేష్టలు ఇతరుల కిష్టమైన దని తలంచి చేయుట అనేది జానెడెక్కితే మూరెడు జారుట వంటిదే అవుతుంది.

## చెడు గుణాలు మారవు

తే. గీ. హితము సెప్పిన దండింప హీనజనుడు
మెండుగా తప్పులను చేయుచుండుగాదె
పామునకు బాలు వోసిన బాధపెట్టి
గ్రుచ్చినను మెండుగా విషమిచ్చునట్లు.

నీచుడికి మంచిమాటలు చెప్పినా వినడు. దండించినా ప్రయోజనం లేదు. మరల మరల తప్పులు చేస్తూనే ఉంటాడు. పాముకు పాలుపోసి పెంచినా, పుల్లతో గుచ్చిబాధ పెట్టినా - ఎటు చేసినా- విషాన్నే కక్కుతుంది.

మూలంలో ఉండే సామెత కంటె తెలుగులో ఉన్న ఉపమానం ప్రధానభావానికి సమన్వయ పూర్వకంగా వున్నది. మూలంలో దూరాన్వయంగ ఉండే భావాన్ని తెలుగులో సూటిగా చెప్పడం జరిగింది. స్వతంత్రానువాదం.

## 101. ఎక్కాలముమ్ పావమే సెయ్దల్.

అల్లవై సెయ్యబ అలప్పిన్ అలవాక్కాల్
సెల్వు దజీకల రాగిచ్చి దై త్తెళుబ;
కల్లాక్కయవర్ ఇయల్, పోల్ నరియి ఋ్కాణ్
నల్యాణ్డుమ్ తీయాణ్డుమిల్.

దరిద్రాన్ని అనుభవించేవారు చెడ్డపనులను చేస్తూంటారు. పైగా సంపద గలిగినవారు మంచి చేసే వారిని గుర్తింపరు. వారికి కీడుతెస్తుంటారు. నక్కకు మాంసం దొరికితే అది కాలాన్ని లక్ష్యపెట్టదు. విద్యావివేకాలు లేని వారి ప్రవర్తన లీలాగే ఉంటాయి.

## ఎల్లవేళల పాపమునే చేయుట

చ. కుమతి దరిద్ర దోషమున కొల్లలుగా నొనరించు పాపకృ
త్యములు ధనాఢ్యుడై ధనమదాంధత ధైర్యముతోడఁజేయుపా
పములను మంచి చెడ్డలని పల్కెడు కాలము లేదు వానికిన్
తమిగొని పీన్గులన్ దినెడు నక్కకు గల్గనే కాలభేదముల్.

దారిద్ర్యం వల్ల చెడు బుద్ధి గలిగిన వారు కొల్లలుగా పాపకార్యాలను చేస్తుంటారు. మరి సంపద గలవారన్నచో ధన మదాంధత వల్ల ధైర్యంతో పాపాలను చేస్తుంటారు. మంచి చెడ్డలను నిర్ణయించి చెప్పడానికి కాల ప్రమేయం లేదు. పీనుగులను పీకి తినే నక్కకు కాలభేదం లేదు కదా!

దారిద్ర్యంలో కూడ కుమతులే పాప కార్యాలను ఎక్కువగా చేస్తారు. సంపద గలిగిన వారిలో మదాంధులు మాత్రమే చెడ్డపనులను తలపెట్టారు అని మూలంలో. దరిద్రులందరు పాపాల్ని చేస్తారని; సంపదగలవారిలో కొందరు దుష్కార్యాలను చేస్తారనే భావంలోని ఔచిత్యాన్ని పాటించిన కవి అనువాదం సమర్థనీయం.

## 102. ఎల్లారాలుమ్ కీళ్ళోర్ అఱియప్పడుదల్

కూరఱివి నార్వాయ్గుణ ముడై చ్చొల్ కొళ్ళాదు
కారఱివు కండాక్కడియన సెయ్యారై
ప్పేరఱియా రాయిన పేదైకళ్యారుళరో?
ఊరఱియా మూరియొాళిల్.

బలిసి,కొమ్ములు తిరిగిన, ఎద్దును గురించి తెలియని వారుండరు.సూక్ష్మ బుద్ధి గలిగిన వారిని ఆశ్రయించి విషయాలను తెలిసికొనక తమకున్న స్వల్ప(తృణ) మాత్ర జ్ఞానమే జీవిత పరమావధి అని అనుకొని మూర్ఖులు ప్రవర్తిస్తారు.

### లోకానికి తెలిసినవారు

కం. మగవానికి సిగ్గేలా?
నగలును నాణ్యములు నంగనాచికినేలా?
దిగులేలా సత్యశీలికి
జగమెఱిగిన బ్రాహ్మణునికి జందెంబేలా?

మగవానికి సిగ్గుపడడం సహజగుణంకాదు.నగలు నాణ్యాల వల్ల నంగనాచికే ప్రయోజనం లేదు.సత్యం మాటాడేవారు, దిగులు పడి భయపడవలసింది లేదు. ప్రపంచానికే 'ఇతడు బ్రాహ్మణుడని' తెలిసిన తరువాత జందెం వేసుకొని చూపెట్టాల్సింది లేదు. మూలంలో మూఢులను లోకం బాగానే తెలుసు కొంటుంది. అని చెప్పడానికి ప్రత్యేకించి ఒక ఉపమానం సూచింపబడింది.

## 103. నీసరిల్ నల్లార్ ఇల్లామై

సిరందు వళివంద నీసరుళెల్లామ్
మరందొరువర్ నాడుంగాల్ పణ్బుడైయార్ తోణఉర్
మరంపయిల్ సోలై మలైనాడ! ఎణ్ణుం
కురంగినుళ్ నన్ముగత్తవిల్.

చెట్టుచేమలు దట్టంగా గల అరణ్యభూముల కధిపతి యగు ఓరాజా! విను. కోతులలో అందమైన ముఖం ఉన్నకోతి ఉండనట్లు, పాపకార్యాలను చేసే వారిలో ఎంత వెదికినా మంచివాడు కనిపించడు.

### నీచులలో సంస్కృతి గలవారుండరు.

తే.గీ. నీచకులజాలు దుష్టులు నిండినట్టి
సభను సుహృదయునొకని గాంచంగలేము
కపి కులము కూడినట్టి సంఘంబులోన
మంచి మొగముగ వానిని గాంచలేము.

విషయ గ్రహణంలో యధామాత్రుకం కాని మూలంలో 'అధములు నివసించే చోట సంస్కారమున్న వారిని చూడలేము' అని ఉన్నది. అనువాదంలో దీనిని మార్చి 'దుష్టులు కూడిన సభలో మంచి వానిని చూడలేము.' అని చెప్పారు. మూలభావానికి ఇది కొంత భిన్నంగా ఉన్నది.

## 104. తీయార్రై ప్పెరుక్కు దలిన్ తీమై

ఊళాయి నారై కళైందిట్టు తవాద
కీళాయినారై ప్పెరుక్కుదల్-యాళ్‌పోలుమ్
తీంచాల్ మళలైయామ్! తేనార్ పలాక్కుళైత్తు
కాంచిరై నట్టు విడల్.

వీణానినాదం వంటి నాదంతో పసిబిడ్డల తొత్తు పలుకుల వంటి ముద్దుమాటలు గలదానా! తమకు తెలిసిన వారితో, బంధుత్వమున్నవారితో చేరకుండా ఉపయోగం లేని జనంతో చేరడం వల్ల కీడు గలుగుతుంది. మధుర ఫలాల నిచ్చే పనసచెట్టు నరికి ఆ చోట్లో చేదునిచ్చే కరక్కాయ (ఎట్టిక్కాయ్) చెట్టును నాటడం ఎంతో పనికిమాలిన కార్యం కదా!

## అల్పులను చేరనిచ్చుటవల్ల హాని

తే. గీ. సజ్జనుల సత్యసంధుల నుజ్జగించి
యల్పులనుఁ జేర్పఁ బ్రజలెల్ల రపహసింత్రు.
తల శిరోరత్నమును దీసి తొలగబెట్టి
పాదుకలనిడినట్లగు గాదె మిత్ర.

మంచివాళ్ళను, సత్యాన్ని పలికేవాళ్ళను లెక్కచేయకుండ, నీచులను చేరనిస్తే లోకం నవ్వుతుంది. తలపై ఉంచుకొనే 'శిరోరత్నాన్ని తీసి దూరంగా బెట్టి, దూరంగా ఉంచాల్సిన చెప్పులను తలపై పెట్టుకొంటే నవ్వుతారు కదా!

మూలంలో కంటె భిన్నమైన భావం అనువాదంలో ఉంది. బంధువులను విడిచి పెట్టడమని తమిళంలో చెప్పారు. అనువాదంలో సజ్జనులని చెప్పడం జరిగింది. అట్లే ఉపయోగం లేనివారితో స్నేహం చేయడమనే మూలంలోని భావం తెలుగులో నీచులలో చెలిమి అని మార్చబడింది. మూలంలో చక్కని ఉపమానం ఉన్నది. తెలుగులో ఆ ఉపమానం పరిహరింపబడడమే కాక, సమగ్రంగా సమన్వయింపని మరో ఉపమానం గ్రహింపబడింది.

## 105. పెరియోర్ సిఱప్పుక్కు సిఱియోర్ అరుగరామై

పెరియార్క్కచ్చెయ్యుమ్ సిఱప్పినై స్పేణి
సిరియార్క్కచ్చెయ్దు విడుదల్-పాఱి వణ్దు
పూమేల్ ఇసై ముఱలుమ్ ఊర! అదువన్తే
నాయ్‌మేల్ తవిసిడు మాఱు.

తుమ్మెదల నినాదంతో గూడిన పూదోటలు కలవాడా! విను. పెద్దవాళ్ళకు చేసే పనుల్నే చిన్నవాళ్ళకు చేయడం సరియైంది కాదు. గుర్రం పై వేసే ఆసనాదులను కుక్కపై వేయడం వంటిదే అవుతుంది.

## పెద్దలకు చేసే పనులనే చిన్నవారికి చేయుట తగదు

కం. ఆర్యులొనర్చెడు కార్యము
నార్యులె సేయంగ వలయు నల్పుడు సేయన్
గార్యము చెడు పల్యాణము
శౌర్యాశ్వంబునకె గాని సరమకు దగునే?

పెద్దవాళ్ళొనర్చే పనులు పెద్దొళ్ళే చేయాలి.దాన్ని చిన్నవాళ్ళు చేస్తే చెడిపోతుంది. శౌర్యం గల గుర్రానికే జీను (పల్యాణం) కాని కుక్కకు అది పొసగదు కదా!

మూలాతిరిక్తమైన అనువాదమిది.

'పెద్దవాళ్ళకు చేసేటట్లు గౌరవ మర్యాదలను పిన్నవారికి చేయడం తగదని' తమిళం. దీనికి భిన్నంగా తెలుగులో పెద్దవాళ్ళు చేసేపనులు పెద్దవాళ్ళే చేయాలి. చిన్నవాళ్ళు చేస్తే అది హానిగా మారుతుంది. అని కొంత మార్చబడింది. మూలంలోని భావానికి ఉపమానం సమన్వయపూరకంగా ఉన్నది. తెలుగులో అలాలేదు.

## 106. కుడియాగామై

పేదుఅవు తీర ప్పెరుక్కత్తలై యళి
త్తాసఱు సెయ్యారాయ్ అట్ట ప్పెరుగినుమ్
మాసఱ మాణ్డా మన ముడైయ రాగాద
కుదట్టై కళాకార్ కుడి.

వదాన్యుడు, శ్రీమంతుడు అయినప్పటికి ఒక వ్యక్తి సత్ప్రవర్తన లేనివాడైతే వాడు మంచి కులంలో పుట్టినవాడు కానేరడు. చెడు పనులు చేయని, అమలినమైన మనస్సు కలవాడే శ్రేష్టుడు.

### మంచి కులంలో పుట్టనివాడు

కం. ధనమును విద్యయు వంశం
బును నీచునకున్నయంతఁ బూజ్యుడగునె? భూ
షణ రాజిచేత శునకము
ఘనత గనునె పోలగలదె గంధగజముతోన్.

మంచికులం, ధనం, విద్య వంటివి అన్నియు ఉన్నవాడైన ఒకవ్యక్తి నీచుడైతే లోకమతనిని గౌరవించదు. కుక్కను ఏనుగులాగా అలంకరించినా అది ఏనుగుతో సమానం అవుతుందా?

మూలములో లేని ఉపమానం తెలుగులో చేర్చబడింది. దీనివల్ల భావ తీవ్రత గలిగింది. మూలంలో కంటే తెలుగులో భావం సులభంగా తెలుస్తున్నది. అన్వయ సమన్వితం.

## 4. కీళ్మక్కళ్ సెయ్గై

### 107. పెరియోరై అడాద వార్తై సొల్లుదల్

నెఱియాలుణరాదు నీర్మైయు మిన్ఱి
చ్చఱియార్,ఎణియ రాలెన్ఱు-పెరియారై
త్తంగణేర్ వైత్తు త్తగ వల్ల కూఱుదల్
తింగళై నాయ్ కురైత్తఱ్ఱు.

చిన్నవాళ్ళు గొప్పవాళ్ళ గుణగణాలను లెక్కచేయరు. వారు కూడ తమ వంటి వాళ్ళే అని తక్కువ చేసి పలుకుతారు. అయినప్పటికి పెద్దవాళ్ళ గౌరవానికి ఏహానిరాదు. చంద్రుని చూచి కుక్కలు మొరిగితే చంద్రునికే నష్టం రాదు కదా!

## II - 4. నీచుల పనులు

### పెద్దవారిని అగౌరవపరచుట

చ. పలువలు చేరి సజ్జనుల పజ్జనుచాల నసహ్యావాక్యముల్
పలికిన నూర కుండుదురు ప్రాజ్ఞులు గౌరవమబ్బు దాననీ
చులకున గౌరవింబె కద చుక్కల రాయని గాంచి మొర్గుకు
క్కలకును గల్గునో శశికిఁ గల్గునో గౌరవ మెంచి చూడుమా.

నీచులందరు గుంపుజేరి మంచివారిని గురించి చెడుగా చెప్పుకొన్నప్పటికి, వాళ్ళెవ్వరు వాటిని పట్టించుకోరు.ఈ మాటలవల్ల గొప్పవారికి మరికొంత గౌరవం పెరుగుతుంది. నీచులకే అగౌరవం గలుగుతుంది. చంద్రుని చూచి కుక్కలు మొరిగినంత మాత్రాన చంద్రునికెట్టి కీడు గలుగదుగదా!

మూలములో వలె అనువాదం.

### 108. దుర్బోధనై సెయ్దల్

మఱుమైయాన్ ఉణ్డో మనప్పట్ట ఎల్లామ్.
పెఱుమాఱు సెయ్మనెన్ పారే-నఱునెయ్యుళ్
కట్టి యడ్డై యైక్కళై విత్తు కణ్పొరీఇ
ఇట్టిగై తీట్టు బవర్.

మనస్సుకు తోచిన వాటినన్నింటిని చేసి సంతృప్తిని పొందడమే జీవిత ధ్యేయమని నీచులు (కొందరు) చెప్పుతారు. ఇది రుచికరమైన మంచి నేతిఅట్టును పారేసి కళ్ళుమూసుకొని ఎవరైనా ఇటుకలను తినడం వంటిదే అవుతుంది.

## దుర్బోధల గావించుట

మ. తొలి జన్మంబును లేదు జన్మమిక ముందున్ లేదు కాబట్టిదు
ష్టుల కృత్యంబులు శిష్టకృత్యములటంచున్ జూడరాదంచునీ
చులు బోధింతురు గాని నమ్మఁదగునే-చోద్యంబు తాపిండివం
టల వీడ్కొల్పి యభోజ్యమౌ యిటికలన్ భక్షించువారుందురే.

ముందు, వెనుక జన్మలు లేవని, మంచి చెడ్డలు లేవని కొందరు బోధిస్తుంటారు. వాటిని నమ్మరాదు. మృదుమధురమైన పిండివంటలను కాలదన్ని ఇటుకల్ని తినేవారుంటారా?

రెండింటిలోను భావమొక్కటే. కాని మూలంలో తినే అట్టు(అడై) పేర్కొన బడింది. తెలుగువారి పెసరట్టు వంటిది 'అడై'కాకపోవడం చేత అనువాదంలో కవి దానిని వదలిపెట్టి పిండివంటలు అనే సామాన్యవిషయాన్ని చేర్చుకొని యుండవచ్చును. అనువాదం చిక్కులను గుర్తించి స్వతంత్రంగ కావించిన మార్పిది.

## 109. నన్మై సెయ్దువర్ ఇడరుఱుదల్

కణ్ణిల్ కయవర్ కరుత్తు ణర్న్దుకై మిగ
నణ్ణి యవర్కు నలన్ఱుడైయ సెయ్బువేల్
ఎణ్ణి ఇడర్ వరుమ్ ఎన్నార్ పులిముగ
తుణ్ణి పఱిత్తు విడల్.

నీచులతో దగ్గరగా మెలగి వాళ్ళకు మంచిని చేయాలనుకొన్నా మనకేకీడు గలుగుతుంది. పులిముఖంలో పేలును తీయడానికి ప్రయత్నిస్తే నష్టం ఎవరికి?

## నీచులకు మంచి చేయ దలంచుట

తే. గీ. నీచుని మనంబెఱింగి మేలాచరించు
సుజనునకు సేగియే సేయు కుజనుడెట్లు
నిప్పులోఁ బడ నుండెడు సప్పమునకు
మేలు సేసిన కఱవక మిన్న కున్నె.

(సేగి = నష్టం)

నీచుని మనస్సును తెలిసికొని మంచివాడతనికి మేలు జేసినా ఆనీచుడు తిరిగి మంచివానికి చెడే చేస్తాడు. నిప్పులో పడబోయే పామును కాపాడితే అది కరవక మానుతుందా?

మూలాతిరిక్తంగ ఉపమానం గ్రహింపబడింది. తెలుగులో నున్న ఉపమానం లోక ప్రసిద్ధం.

## 110. తమ్ పొరుట్టు వరుంది న్గార్క్కుమ్ వయప్పడామై

తిరుందాయ్ నీ ఆర్వత్తై తీమై యుడైయార్
వరుందినా రెన్ట్రే వయప్పడు వదుణ్డో?
అరిందరి కాల్ పెయ్దు మైయకన్నాటి యకణ్ణుమ్
పొరుందామణ్ణాగా సువర్.

ఓ మనసా! నీచులపై ఎన్నటికి విశ్వాసాన్నుంచబోకు. నిన్ను నీవే మార్చుకో. కట్టుతున్న గోడలోచీలిక లేర్పడితే పునాదిలో లోపమని అర్థం వేరే ఏ ప్రయత్నాల వల్ల ఆ చీలిక చేరదు. నీచుల మనఃప్రవృత్తి ఎప్పుడు మారదు. వారు మనకాశ్రయం ఇవ్వరు.

### నీచుల ప్రవృత్తి

చ. మనకయి జాలిజెందె జనమాన్యుడితండని నీచుడెంచునే
మనమున వానిపై కరుణ మానుము సాయము చేయఁబోకుమె
ట్లన ఘన వహ్నిలోఁ బడుట కాయతమైన భుజంగమంబుపైఁ
గనికర ముంచి ప్రాణములఁ గాచిన వారికి మేలు కల్గునే.

నీచుని నడవడి మిక్కిలి హేయమైంది. మంచి వాడు మన కొరకు జాలి బొంది ఆదరించాడుకదా అని వాడేనాడు ఆలోచింపడు. కాబట్టి నీచుని దయతో చూడకూడదు. నిప్పులోబడబోయే పాముని కాపాడిన మేలు కలుగదుకదా!

మూలము కంటెను భిన్నమగు స్వతంత్ర రచన. నీచుని వల్ల సజ్జనునకేనాడును మంచి జరుగదనుట సారాంశము. చీలిన గోడను అతకాలనుకోవడం దుర్లభమని మూలంలో ఉన్నది. ఈ ఉపమానం తెలుగులో పూర్తిగా వదిలిపెట్టబడింది. నీచునికి మంచి చేయబోతే కీడు కలుగుతుంది అని మార్చబడింది. 'పాముకు కాటు వేయడం సహజలక్షణమైనట్లే నీచుడు చెడు చేయడం సహజం.' అని సూచించడం జరిగింది.

## 111. విలక్కువార్ మేల్ వెగుణ్డై ళు దల్

కులత్తుచ్చిఱియార్ కలాన్దణిప్పాన్ పుక్కు
విలక్కువార్ మేలుమ్ ఎళు దల్- నిలత్తు
నిలైయెళు ంగ వేణ్డి పుడైత్తక్కాల్ వేణ్మా
త్తలై కీళా క్కాది విడల్.

అల్పులు వాళ్ల నీచగుణాలవల్ల తమకు మంచి చేయడానికి తలపెట్టిన ఉత్తములకు కూడ కీడు చేయ పూనుకొంటారు. వారితో విరోధం పూనుతారు. గుర్రం ఎక్కని వాడు గుర్రం ఎక్కితే ఆగుర్రాన్ని వాడు చావబాధడం అతనిని అది పడవేయడం సహజమేకదా!

## మంచివాళ్ళను ఎదిరించుట

చ. తన పగ దీర్చుకోదలచి దర్పమెలర్పగ నీచుడుత్తముం
గని బెదరించు, మంచి పనిగాదని వేడు హితంబు దెల్పువా
నిని దెగనాడి కూలు నిది నిశ్చయ మెట్లన స్వారి సేయనే
ర్వని ముదిరౌతు కళ్లెమును బట్ట నెరుంగక నేల కూలడే.

పగను సాధించాలనుకొని నీచుడు ఉత్తముని బెదిరించినా, సజ్జనుడు హితాన్నే తలపెట్టుతాడు. అయితే ఆ నీచుడు ఉత్తముని నిందించడానికి ఏమాత్రం వెనుదీయడు. గుర్రపు స్వారి చేయలేని బలహీనుడైన ముసలి రౌతు కళ్లెమును పట్టలేక బోర్లపడినట్లు నీచులు ఉత్తములను ఏమి చేయలేరు కదా!

తెలుగులో భావస్పష్టత ఉంది. మూలంలో గుర్రాన్ని ఎక్కలేని వాడని చెప్పారు. తెలుగులో ముసలి రౌతు అని మార్చిచెప్పారు.

## 112. కీళ్ మక్కళై ముని విత్తలాగాదు.

సొల్లై దిర్ద్ను తమ్మైమ్రవళి పట్టొళు గలరాయ్
క్కల్లైజిందాఱ్ పోలక్కలాన్ తలై క్కొళ్వారై
ఇల్లిరుం దాట్టు మునీ విత్తల్ ఉళ్లిరుం
దచ్చాణి తాంగళి క్కుమాఱు.

రథంలో కూర్చున్న వాడే ఆ రథ చక్రాన్నికున్న కడచీలను (అచ్చాణి) లాగి వేస్తే దాంతో బాటు అతడు కూడ కూలిపోతాడు. దుర్భాషలాడి పరులను కించపరచే నీచులను ఉత్తములు లెక్కచేయరు. నీచుల వల్ల తమకు లాభమున్నదని అనుకొన్నప్పుడు వారికి కోపాన్ని గలుగజేయరు కదా!

## నీచులను రంజింపజేయలేరు

చ. కలిమి గలాని యింటి కరుగన్ గృహమేధి సగౌరవంబుతో
బిలిచి సపర్య చేయుటయె ప్రీతికి సూచన యట్లు కానిచో
నిలిచిన గౌరవంబు చెడు నిక్కముగా నదియెట్లు బంతిలో
వలదన మంచి విస్తరిని వడ్డన చేయు మటన్న చందమౌ.

సంపద గలవాడింటికి పోతే అతిథిని సాదరంగా ఆహ్వానించి గౌరవం చేస్తాడు. అట్లుకాక వడ్డింటున్నప్పటికిని బంతిలో కూర్చొని మంచివిస్తరిలో వడ్డనచేయండని అడిగి అవమానపడడం అవుతుంది.

తమిళంలోని భావం తెలుగులో లేదు. నీచుల లక్షణం మూలంలో చెప్పబడింది. 'నీచులను సంతోషెట్టడం వల్లగాని పని' అని మూలభావం. తెలుగులో మంచివారి గుణాలు పేర్కొనబడినాయి. మూలాతిరిక్త అనువాదం.

## 113. కీళ్ మక్కళోడు ఉడనుఱైదలాగాదు.

నాణార్ పరియార్ నయన్రిల సెయ్‌దొళుగుమ్
పేణా అఱివిలా మాక్కళై ప్పేణి
ఒళుక్కి అవరోడుడన్ను ఱై సెయ్దల్
పుళు ప్పెయ్యు పుణ్పోదియు మాఱు.

పాపాత్ముల్ని, కనికరం లేని వాళ్లను, పరులకు కీడు తలపెట్టే వాళ్లను సజ్జనులే మాత్రం ఆదరించరు. ఇట్టి-వాళ్లతో చెలిమి చేయడం పుండులో పురుగును పెట్టి కట్టివేయడం వంటిదే అవుతుంది. క్షణక్షణానికి వేదనను పెంచుకోవడం అవుతుంది.

## నీచులతో చెలిమి చేయరాదు

ఉ. కన్నులు కానవు కండకావరమునన్ ఖండించిమాటాడునా
పన్నశ్రేణి, ఁగనుంగొనన్నదరు, సంభావింప డెవ్వారినేన్.
మిన్నును మన్నును గానరాడతనితో మిత్రత్వమూహింపగా
తన్నున్ గట్టగ ఁద్రాళ్ళు తెచ్చుట యగున్ దథ్యంబు మిత్రోత్తమా।

కన్ను మిన్ను తెలియకుండ ఎదిరించి అహంకారంతో ఎవ్వరిని లక్ష్యపెట్టని వాడితో; ఆపదలో ఆదుకొన్న వాళ్ళతో వ్యర్థప్రలాపాలు ప్రేలేవానితో, క్రిందపైన తెలియకుండ విర్రవీగే వానితో స్నేహంచేయరాదు. అట్లా చేయడం తనను కట్టివేయడానికి తానే త్రాళ్ళు తెచ్చుకోవడం అవుతుంది.

మూలంలో నీచులెవరెవరు అనేది చెప్పబడింది. ఇందు నీచులకున్న గుణాల ప్రస్తావన ఉన్నది. మూలంలో ఉన్న ఉపమాన భావానికి సమగ్ర సమన్వయాన్ని గలిగిస్తూ ఉన్నది. జాతీయాన్ని అనుసరించి తెలుగులో ఉపమానం గ్రహింపబడింది. కొత్తగా ఒకదాన్ని కల్పించి చెప్పడం కుదరదని కాబోలు మార్పు చేయబడింది.

## 114. తన్సొల్లాలే తన్నై త్తుయర్ ప్పడుత్తల్

సొల్లాద సొల్లి మఱైందొళుగుమ్ పేదైత్తన్.
సొల్లాలే తన్నైత్తుయర్ ప్పడుక్కుమ్-నల్లాయ్
మణలుళ్ ముళ్ళుగి మఱైందు కిడక్కుమ్
మణలుందన్ వాయాల్కెడుమ్.

ఇసుకదిబ్బల క్రింది దాగుండే కప్ప బెకబెకలాడి నాశనాన్ని తెచ్చుకొంటుంది. అట్లే పరుషవాక్కులతో ఇతరులను తూలనాడి నోటి దురుసువల్లే వాడి నాశనాన్ని కొని తెచ్చుకొంటాడు నీచుడు.

### తన మాటల వల్ల తానే దుఃఖాన్ని పొందును

ఇంపుగ పల్కువాని మహినెల్లరుమిక్కిలి గౌరవింత్రుకో
పంపు (గటూక్తులన్పులుకు పాపిని దూరుదు రందతేలకో?
ఇంపుగ (బల్కు కీరమున కిత్తురు పాలును పండ్లు శ్రోత్రముల్
పొంపిరి వోవ కూయు బలిభుక్కును లోకులుజాత(గొట్టరే.

ఇంపుగ మాటాడే వానిని లోకులు గౌరవిస్తారు. కఠినంగా మాటాడే వానిని తిట్టుతారు. తియ్యగా పలికే చిలుకకు పాలు పండ్లు పెట్టారు. గోల చేసే కాకిని రాయితో గొట్టి తరుముతారు. ఇది లోకం తీరు. మాతృకలోని భావాన్ని తెలుగులో రమ్యమైన ఉపమానంతో వివరించడ జరిగింది. స్వతంత్ర రచన.

## 115. పుఱంగూఱువార్తిరుందామై

తాక్కట్ట పోళ్దిల్ తమరేపోల్ నన్గురైత్తు
ప్పోక్కట్టు పోళ్దిఱ్ పుఱన్ళి ఇమేనైమ్మెక్కణ్
నోక్కట్ట వరై ప్పళిత్తలెన్? ఎన్నానుమ్
మూక్కట్ట దఱ్కాల్ పళి.

ముక్కు తెగ నరకడం వంటి శిక్ష లోకంలో మరొకటిలేదు. పరులు మనలను దూషిస్తూ ఉండేటప్పుడు పైకి అప్పుడులాగా మనల్ని పొగడుతూ మరుగున నిందించే నీచులు కొందరుంటారు. అట్టి వాళ్లను నిందించడం వల్ల లాభమేమి లేదు. వారి స్వభావమిది.

## నింద జేసే వారు మారరు

ఉ. చెంగట (జేరవందనము సేయును కన్మరుగైన దిట్టువా
నింగని యెంత జెప్పిన జనించునె మంచి గుణంబు ధాత్రిలో
నంగములో మొగంబునకు నందము గూర్చెడి ముక్కులేనివా
నింగని వెక్కిరించిన జనించునె వేరొక ముక్కు వానికిన్.

ఎదురుపడినప్పుడు వినయ విధేయతలు ప్రదర్శించి వందనాలాచరించి, మరుగున తిట్టే నీచులకెంత చెప్పినా ప్రయోజనం లేదు. ముక్కులేని వానిని చూచి వెక్కిరించినంత మాత్రాన వాడికి మరోముక్కుమొలుస్తుందా?

యథామాతృకం. కాని తమిళంలో 'ముక్కును కోయడం వంటి శిక్షమరొకటి లేదు.ఎదురుగ పొగడుతు మరుగున నిందించడం అనేది ముక్కుకోయడం వంటిదే అనే భావం ధ్వనింపజేయడం జరిగింది.తెలుగులో ఇలాకాక ఒక నిదర్శన రూపంలో చెప్పబడింది.

## 116. కీళ్ మక్కళై నావడక్కుదల్ ముడియామై

కోవాద సొల్లుమ్మ్గుణన్ఇలా మాక్కళై
నావాయడక్కల్ అరిదాగుమ్.-నావాయ్
కళికళ్పోల్ తూంగుమ్ కడఱ్చేర్ప్ప- వాంగి
వళి తోడ్క్కుదు వార్ ఇల్.

సముద్రతీర భూములకధిపతి యగువాడా! విను.గాలిని మూటగట్టి వీపున మోసేవారు ఎవ్వరు ఉండరు.అట్లే అసంబద్ధ ప్రలాపాలాడే వాని నోటిని మూయ తరంకాదు.

## నీచుల నోరు మూయలేము

తే.గీ. వాయువును మూటగట్టెడి వారు కలరు.
మంత్రమున మావి పండ్లను మహిని రాల్చు
వారు కలరూరకయ ప్రేలు వదరుబోతు
నోరు మూసెడి వారిల లేరు లేరు.

లోకంలో గాలిని మూట గట్టే వారుండవచ్చు. మంత్రాలతో మామిడి కాయలు రాల్చేవారును ఉండవచ్చు. కాని వదరు బోతు నోరు మూయ తరంగాదు.

మూలభావానికిది విపుల వ్యాఖ్యానం.గాలిని మూటగట్టడమనే దానితోబాటు మంత్రాలతో మామిడికాయలు రాల్చడమనే మరో జాతీయం తెలుగులో చేర్చబడింది. వదరుబోతునోటికి తాళం వేయలేము. అని తెలుగులో భావవ్యక్తీకరణంలో మార్పుచేయబడింది.

## 117. వెళ్ళరై కళ్లరాగ క్కాటుదల్

తెరియాదార్సొల్లుమ్ తిఅనినైమ్మైతీదా
ప్పరియార్ పయనినైమ్మ సెయ్దు పెరియార్సొల్
కొళ్లాదు. తాన్ తమ్మైమ్మ క్కావా తవర్ పిఅరై
క్కళ్లరాచ్చెయ్గుఙువార్.

మూఢుల వాక్యాలను నమ్మి మంచి చెడ్డలాలోచించక పనుల చేయజూచు వాళ్ళు నీచులు. మంచివాళ్ళమాటలను వీళ్ళు లెక్కపెట్టరు. దానివల్ల వాళ్ళ దక్షణను వాళ్ళేకోల్పోతారు. ఇట్టి వారు(గురుగింజవలె) తమ దోషాలను తాము లెక్కించకుండ ఇతరుల లోపాలను చెప్పి చూపిస్తూ నిందిస్తుంటారు.

## మంచివారిని నిందించుట

తే. గీ. మంచివాని హితము మాని యల్లుల యాజ్ఞ
సేయువానికి తప్పు సెప్పరాదు
పూని చెప్పువాడు హాని తప్పక పొందు
నహికి ఁజ లిని మాన్పహాని గాదె.

సజ్జనుడు పలుకే హితోక్తుల వినకుండ అల్పుల ఆజ్ఞను నెరవేర్చ వాడికి మంచి మాటలు చెప్పకూడదు. ఒకవేళ చెప్పినట్లైతే కీడు మాత్రమే సంభవిస్తుంది. పాముకు చలిని మాన్పించే ప్రయత్నం వల్ల మనకే హాని కలుగుతుంది.

మూలంలో లేని ఉపమానంతో ఇచ్చుట అన్వయముండడం వల్ల భావం సుబోధకం.

## 118. నియాయ సబయిలన్టి ఉణ్మైయురైయామై

సెయ్ద కొడుమై యుడైయాన్ అదన్ బయమ్
ఎయ్ద ఉరైయాన్ ఇడరినాల్-ఎయ్ది
మరిజాదియాయిరుంద మన్నంజు వాఙ్క
ప్పరి గారమ్ యాదొన్నుమిల్.

ఇతరులు తమకు చేసిన కీడును కనీసం ఆప్తులకు చెప్పడానికి కూడ కొందరు వెనుకాడతారు. ఆవిధంగా చెప్పుకోవడం వల్ల తమకు దుఃఖం అధికమౌతుందని అనుకొంటారు. పలువురు కూడిన న్యాయస్థలంలో కూడ కొరతలను చెప్పుకోవడానికి భయపడే వీళ్ళకు మరే విధంగాను విమోచనం లేదు.

## న్యాయ సభల యందు నిజం చెప్పుట

తే. గీ. న్యాయ సభను విధించు దండనకు వెఱచి
యచట నిజమాడుదురు వేరె యెచటనైన
నిజము పలుకరదేలకో నీచమతులు
మొత్తు వానికే గద పిండు మోటుబఱ్ఱె.

న్యాయసభలో తమకెట్టి శిక్షపడుతుందో అని భయపడి అక్కడ మాత్రం నీచులు సత్యాన్నే పలుకుతారు. వేరెక్కడ నిజాన్ని చెప్పరు. మొరటు బఱ్ఱె మొత్తే వానికి పాలు పిండుతుంది. ఇది లోక సహజం.

ఇది భావ స్వాతంత్ర్యంతో చేసిన అనువాదం. మూలంలో న్యాయ సభలో నిజంపలుకని నీచునకు మార్గాంతరం లేదని ఉంది. ఆ భావానికి భిన్నంగా తెలుగులో శిక్షకు భయపడి నీచుడు న్యాయసభలో మాత్రం న్యాయం పలుకుతాడు' అని మార్చబడింది. పైగా భావస్పష్టం చేయడానికి మొత్తె వానికే పాలు పిండుతుంది మొరటు బఱ్ఱె అనే ఉపమాన మొకటి అన్వయించబడింది.

## 119. కీళ్ మక్కళాళ్ళు క్క త్తై ప్పలరు మంజుదల్

ముదు మక్క ళన్ని మున్ని తక్కారాయ
పాదు మక్కళ్ పొల్లా వొళ్ళుక్కమ్ అదుమన్నుమ్
కున్నత్తు పీళుమ్ కొడియరు విన్నాడ
మన్నత్తు మైయల్ సేర్దనట్టు.

సభా ముఖంలో వివేకహీనుల అజ్ఞాన వచనాలు పిచ్చివాడి ప్రలాపాలుగానే ఉంటాయి. పిచ్చివానిని చూచి పండితులు పారిపోవడం సహజమేకదా!

## నీచుల ప్రవర్తనలకు పలువురు జంకుతారు

కం. శీలమెఱుంగని కడుదు
శ్శీలుండగు వాని చెంత (జేరరు గద లో
కులు భయమున నున్మత్తుని
బాలురు గని చేర (జెనకి పరువిడు భంగిన్.

శీలం లేని వాడితో చేరడానికి లోకులు భయపడుతారు. బాలురు పిచ్చివాని జూచి పరుగెత్తే విధంగా దుశ్శీలునిని ఎవ్వరు దరికి చేరనియ్యరు.

ఇదియు భావ స్వాతంత్రమున్న అనువాదం. మూలంలో పండితులు మూఢుల మాటల్ని పిచ్చివాని మాటలుగా భావిస్తారని మాత్రమే వున్నది. అనువాదంలో మూలభావానికి మరికొంత వ్యాఖ్యానం చేయడం జరిగింది.

## 120. కీళ్ మక్కళిల్ విలక్కతక్కవర్

తరుక్కి యొళుగిత్తగ వల్ల సెయ్యుమ్
పెరుక్క మదిత్త ప్పిన్ పేణాద సెయ్యుమ్
కరప్పుడై యుళ్ళుంగ నట్టు బవరే
సెరుప్పడైప్పట్ట పాల్.

ఎన్నో చెడ్డ పనులు చేసి ఇతరులకు బాధలను గలిగించే నీచుల చెలిమి చెప్పులోని రాయి వలె సదా బాధిస్తుంది.

### నీచులను దూరంగా ఉంచాలి

ఉ. న్యాయము గాని కార్యములనక్కఅతో నొనరించు నాగమా
మ్నాయములన్ హసించు గుణమాన్యు డటంచునుతించు మిత్రులన్
హేయము గాగ (జూచు మతి హీనుల చేరగ రాదు చెప్పులో
రాయియు (గాలి ముల్లును నిరంతర దుఃఖము నిచ్చునట్లగున్.

మూర్ఖులు అన్యాయ పనులను చేస్తుంటారు.వేద ఉపనిషత్తులను పరిహసిస్తుంటారు.ముఖ స్తుతి మాటలు పలుకుతూ మిత్రులను నీచంగా చూస్తుంటారు.అట్టివారి స్నేహం చెప్పులో దూరిన రాయిలాగా కాలిలో గ్రుచ్చుకొన్న ముల్లులాగ నిరంతరం బాధను గలిగిస్తుంది.

మూలానికిది సమగ్ర వ్యాఖ్యానం వంటిది. నీచుల ప్రవర్త సమగ్రంగా వివరింప బడింది. 'కాలిముల్లు' అనే మరో ఉపమానం చేర్చబడినందువల్ల భావ స్పష్టత గలిగింది. తెలుగు జాతీయత లోని సొంపు విశద మౌతున్నది. కవిపై ప్రజాకవి వేమన ప్రభావం స్పష్టమౌతున్నది.

## 121. కారియ మ్జెయ్బు వరై క్కారణ మిన్ఱి త్తవిర్తల్

ఉఱుమక్కళాగ ఒరువరై నాట్టి
ప్పెఱు మాట్ట మిన్ఱి ప్పెయర్తే యొఴిదల్
చిఱుమైక్క మైం దోర్ సెయ్గై. అదువే
కుఱుమక్కళ్ కావు నడల్.

కార్య నిర్వహణానికొక్కనిని బాధ్యుడుగ నియమించిన తరువాత అతని మీద నమ్మకం లేక ఎట్టి విచారణలు చేయకుండ అతనిని పని నుండి తొలగించడం చాల నీచమైంది. పసి పిల్లలు పందిరి కట్టడానికి చెట్టుకొమ్మలను నాటడం వంటిదే అవుతుంది. ఏదీ స్థిరంగ నిలువ జాలదనేది తాత్పర్యం.

### కార్య భార నిర్వహణము

ఉ. పూనిన కార్య భారమును పూర్తిగ నారసి మంచి చెడ్డలన్
వేనిని ఁజేయగా వలయు వేనిని ఁజేయగరాదటంచునే
ర్పాని యొనర్ప గావలయు, నూరక చేసిన తప్పుగాదెయె
ద్దీనెన టన్న ఁగొట్టమున నింపుగ ఁగట్టుమటన్న చందమౌ.

బాధ్యత నెత్తిన పెట్టుకొన్నవాడు వివేచనా జ్ఞానంతో కార్యా కార్యములలో శ్రద్ధ వహించాలి. అలాకాకుండ మూఢుడుగా ప్రవర్తించడం ''ఎద్దు ఈనింది'' అని ఒకడు అంటే ''కొట్టములో కట్టు'' అన్నట్లే అవుతుంది.

భావ స్వాతంత్రం ఉన్న రచన ఇది. మూలానికెట్టి సంబంధం లేదు. బాధ్యత నిచ్చి విచారణ లేక సంశయించి అతనిని తొలిగించడం స్థిరచిత్తం వివేకం లేని మూర్ఖుల చెయ్దములని మూలంలో వున్నది. కార్యభారాన్ని వహించడం సులభం గాదు. దానికెంతో వివేక జ్ఞానం అవసరం అని తెలుగు అనువాదం. మూలానికి విశదీకరణం అనువాదంలో వున్నది.

## 122. పెరియోర్ ఒడుంగిచ్చి ఆియోర్ ఓంగుదల్ అనియాయమ్

ఉరై సాన్ఱ. సాన్ఱోర్ ఒడుంగియుళ్ళైయ,
నిరైయుళ్ళ రల్లార్ నిమిర్న్దు పెరుగల్
వరైతాళ్ ఇలంగరువి వెళ్ళ! అదువే
సురై యాళ్ అమ్మి మిదప్పు.

పర్వత భూములకధిపతి యగువాడా! విను.ప్రశస్తిపొందిన సాధువులు దరిద్ర్యంలోను సత్ప్రవర్తనను విడువరు. అల్పులు సకల సంపదలు గలిగినప్పటికిని గర్వంతో విర్రవీగుతారేకాని మంచి పనులు చేయరు.రాయి నీటిలో తేలడం బెండు(సుర్రై) మునుగడం జరుగదు కదా!

## పెద్దల సద్గుణాలు- అల్పుల దుర్గుణాలు

తే. గీ. ఎన్నిహిత బోధనలు విన్న హీనుడు చెడు
గుణము విడువని యట్లు సద్గుణుడు చెడ్డ
మాటలను విని సుగుణంబు మానడు దధి
గుండు తేలుట బెండుమును గుటయు ఁగలదె.

చెడ్డవానికెన్ని హితబోధనలు చేసినా వాని దుర్గుణాలను వాడు విడువడు.మంచి వానికెన్ని చెడుమాటలు చెప్పినా ఆతని మంచి గుణాలను వీడడు.సముద్రంలో గుండు తేలడం బెండు మునగడం జరుగదు కదా!

యధా మాతృకం. మూలము కంటె తెలుగు అనువాదం సుబోధకం.

## 123. పావిగళ్ ఒళ్ళిదలిన్ అవసియమ్

తేర్ద్ను కణ్ణోడాదు తీవిన్నైయుమ్ అంజలరాయ్
సేర్దారై యెల్లామ్ సిఱిదురైత్తు తీర్ద్ను
విరకర్ఱ్కట్కెల్లామ్ వెఱుప్పనవే సెయ్యుమ్
నరకర్ఱ్కట్ కిల్లై యో నంజు.

పాప పుణ్యాలను గుర్తించకుండ, స్నేహితులతో చేరనివాళ్లు ఎంతటి దుష్కార్యాలను చేయడానికి వెనుకంజ వేయరు. ఆప్తుల్ని కూడ హీనంగా పలుకుతారు. బంధు జనాల్ని విసుగిస్తారు. ఈ పాపాత్ములకు విషం కూడ దొరకడం లేదు కదా!

## పాపాత్ములు నశించడం మంచిది

చ. తనకుపకారముల్ సలుపు ధార్మికునిన్ గికురించి వానిపైఁ
గినుక వహించి మేల్మఱచి కీడొనరింపగ నెంచి నట్టి య
ల్పుని దురితంబు మాన్పుటకు ఁబూనిన వ్యర్థము కాదె గడ్డపా
ఱను దిగమ్రింగు బాధను మరల్పగ సొంటి కషాయ మోపునే?

తనకెల్ల వేళల ఉపకారం చేసే ధర్మాత్ముని లక్ష్యపెట్టకుండ, కోపంతో అతడు చేసే మేలును మరచి, అతనికే కీడును తలపెట్టే అల్పుని దుష్ట స్వభావాన్ని మాన్పించడం వీలుగాని పని. గడ్డపారను మ్రింగిన వానికి సొంటి కషాయం ఇవ్వడం వల్ల లాభమేమి?

పాపాత్ములు బ్రతకడం కంటే చావడమే మేలు. అనే తమిళంలోని భావం అనువాదంలో మార్పు చేయబడింది. అట్టి అల్పుల దురాగతాలను మాన్పించడం దుస్సాధ్యమని చెప్పడం మాత్రమేకాక 'అధిక పాపానికి అత్యల్పమైన పరిహారాన్ని వెదకడం' వంటిదది యని తెలుగు సామెత ఆధారంగా చెప్పడం జరిగింది. ఇది భావ సారళ్యమున్న రచన.

# 5. నట్పిన్ ఇయల్బు

## 124. నట్పిన్ఱై నల్లార్ ఉడలాగ క్కొళ్ళల్

ఒట్టి యకాదల్ ఉమైయాళ్ ఒరుపాలా
క్కట్టంగమ్ వెల్కొడి కొణ్డానుమ్ కొణ్డానే
విట్టాంగ గలాముళు మెయ్యుమ్ కొళ్బవే
నట్టారై ఒట్టియుళి.

నిరంతరం ప్రణయభావాన్ని ప్రదర్శించిన ఉమాదేవికి మహేశుడు అర్ధశరీరాన్ని దవళ ఛత్రపునీడను ప్రసాదించాడు. మైత్రి అంటే తమ్ము తామే సమర్పించుకోవడమే. ఇది ఉత్తమ మైత్రికి నిదర్శనం.

## II - 5. మైత్రి లక్షణం

### మిత్రుని తన శరీరము నందొక భాగంగ తలంచుట

చ. శరణని నమ్మినట్టి నగజాతకునర్ధ శరీరమిచ్చెశం
కరుడదిగాక, పూలు తము గట్టిన నారకు నిచ్చెతావిస
చ్చరితులు తమ్మెయిత్తురు నిజంబుగ గోరినయర్థికోటికిం
బరుసము సోకి లోహమల బంగరమై ప్రభలీనుటబ్రమే.

పార్వతి శంకరుని శరణు వేడడం వల్ల శివుడామెకు అర్ధ శరీరాన్నిచ్చాడు. పువ్వులు తమ్ము గట్టిన నారకు సువాసన నిస్తున్నాయి. తమ్ము ఆశ్రయించిన

శరణార్థులకు సజ్జనులు తమ్మే సమర్పించుకొంటారు. పరుస వేదివల్ల సామాన్యలోహం బంగారుగమారి ప్రకాశించడంలో ఆశ్చర్యమేమున్నది.

భావ స్వాతంత్రమున్న చక్కని అనువాదమిది. భావస్పష్టతకై మరి రెండు నిదర్శనాలు, ఉపమానాలు గ్రహింపబడ్డాయి. కవి ప్రతిభకిట్టి రచనలు తార్కాణాలు.

## 125. నట్పిన రిడమ్ ఉరైయుమ్ పొరుళుమ్ ఒత్తల్

పురై యిన్ఱి. నట్టార్కు నట్టార్ ఉరైత్త
ఉరైయుమ్ పొరుణ్మడివుమ్ ఒన్ఱాల్. ఉరై పిఱిదు
కొణ్డెడుత్తు కూఱు అల్, కొడుంగళి త్తణ్ సేర్ప
ఒణ్డేట్టి వెణ్బడైక్కో ళాన్ఱు

సముద్ర తీర భూములకధిపతి యగువాడా! విను. కల్మషం లేకుండా ప్రవర్తించే స్నేహితుల మాటలు, పనులు ఒక విధంగా ఉంటాయి. చెప్పిన మాటలకు చేసే పనులకు వ్యత్యాసమున్నట్లయితే ఒకని బొమ్మను వేరొకనికి ఇచ్చి వేయడం వంటిదే అవుతుంది.

### మిత్రుని మాటలు-నడవడిక; సమన్వయం

ఆ.వె. గోముఖ వ్యాఘ్రమైనట్టి కుత్సితునకుఁ
దనువు హృద్భాష లొక్కటై తనరియున్నె
కీడు సేయ మేల్ సెప్పు నంగిటను బెల్ల
మాత్మలో విషమున్న దురాత్ముడతడు.

దుష్ట స్వభామున్న వ్యక్తి గోముఖంతో పులి స్వభావం గలిగియుంటాడు. తియ్యని మాటలు పలుకుతాడు కాని కీడునే చేస్తుంటాడు. నోటిలో బెల్లాన్నుంచుకొని ఆత్మలో విషాన్ని కలిగినవాడై వుంటాడు. ఇట్టి వాడు నిజమైన స్నేహితుడు కాడు.

స్నేహితుని ఆర్జవ భావము. త్రికరణ శుద్ధిగల స్వభావము మొదలగు విషయాలను ప్రధానంగా చెప్పడం మాతృక ఉద్దేశం. తెలుగులో తద్భిన్నంగా స్నేహితుని మంచి గుణాలను చెప్పుటకంటెను దుష్టుని స్వభావాన్ని విశద పరచుటయే ప్రధానంగా చెప్పబడింది. విషయ స్పష్టతకై లోక ప్రసిద్ధమైన లోకోక్తులు చేర్చబడినాయి. ఇది మూలాతిరిక్తమైన అనువాదం.

## 126. నట్పినరై ప్పిరిదల్ ఒల్లామై

విలంగేయుమ్ తమ్మోడుడను ట్రైదల్ మేవుమ్
కలందారై కైక్ఱ్ విడుదల్ ఒల్లా. ఇలంగరువి
తా అయిళి యు మలైనాడ! ఇన్నాదే
పే ఎ యో డానుమ్ పిరివు.

పర్వత భూములకధిపతి యగువాడా! విను. జంతువైనా తమతో స్నేహంగ మెలిగేటప్పుడు దానిని వదలి పెట్టుట తగదు. పిశాచంతోనైనా స్నేహమయిన తరువాత దాన్ని వదలిపెట్టడానికి దుఃఖమే గలుగుతుంది.

### స్నేహితుల వీడలేము

చ. హ్రదము ఖగాళికిన్ జలచరంబుల కబ్జలతాళి కెల్లనా
స్పదమగు వర్షవేళ జలపక్షులు పాటు యధేచ్ఛ వేసవిన్.
వదలవు నీటి జంతువులు వారిజముల్పడి మ్రగ్గగాకయా
పద లొానరన్ సిరులు గలుగఁ బాయరు వీడరు నెయ్యముత్తముల్.

నీటి మడుగులు పక్షుల కాశ్రయాలు. తామరలు నీటి తీగలు వర్షా కాలములో చక్కగా పెరుగుతాయి. జలచరాలు యదేచ్ఛగా విహరిస్తాయి. నీట వసించే జంతువులు వేసవి కాలంలో కూడ తామరలతోపాటు నీటి మడుగుల్ని వదిలి పెట్టడం లేదు. అట్లే ఉత్తములు ఆపదలలోకాని, సంపద యందుగాని తమ వారిని వదిలిపెట్టరు.

ఇది సర్వ స్వాతంత్రమున్న రచనా వైఖరి.

మూలంలో వున్న భావావేశానికి సమగ్ర వ్యాఖ్యానం. కవితా ప్రతిభకిట్టివి సాక్ష్యాలు. అనువాదంలో భావ విస్తృతిని గణించడం కంటె రచనా కౌశలం ప్రశంసనీయం.

## 127. తున్బుట్ర నట్పినర్కు ప్పొరుళుదవి పురిదల్

ఇనియార్రై యుట్ర ఇడర్దీర్ ఉపాయమ్.
మునియార్రై సెయినుమ్ మొళియాల్ ముడియా
తునియాల్ తిరైయులామ్ తుంగునీర్ సేర్ప!
పనియాల్ కుళ నిఱై దలిల్.

సముద్ర తీర భూములకధిపతి యగు వాడా! విను. వాన వల్లకాకుండ మంచువల్ల మడుగులు నిండవు. అట్లే ఉపాయాలతో మిత్రుల బాధలను పోగొట్టాలి కాని ఉత్తమాటలతో ప్రయోజనం లేదు.

## ఆపదల యందు స్నేహితుని ఆదుకొనుట

తే. గీ. ఆకట గ్రమ్గి బీదలల్లాడు చుండ
నుత్త మాటలచే వారినూరడింపఁ
గడుపు నిండునే? యన్నో దకములు లేక
మంచుచే నిండ నేరని మడుగు కరణి.

బీదల ఆకలిని ఉత్తమాటలు పలికి పోగొట్టజాలము. అన్నాహారాల నియ్యకుండ ఊరడింపు మాటల వల్ల కడుపు నిండదు కదా! మంచువల్లి మడుగు నిండునా? మూలంలో స్నేహితుని ఆపదమలలో ఆదుకొని సహాయపడాలని వున్నది. ఈ విషయం తెలుగులో అతి వ్యాప్తిగ విస్తరింపబడింది. ఆకటితో నున్న జనులకన్నాహారాలనిచ్చి కాపాడాలనే సహజ ధర్మం చెప్పబడి తదనుగుణంగ మూలంలో వున్న ఉపమానం సమన్వయింప బడింది. కవి సమకాలీన సమాజం ఇందు వ్యక్త మౌతున్నది.

## 128. నట్టుఱ్కుత్తక్కార్ తగార్ ఎన్నదిల్లై

తానట్టొళుగు దఱ్కుత్తక్కార్ ఎనవ్వేణ్డా
యార్నట్పే యాయినుమ్ నట్పుక్కొళ్ళవేణ్డుమ్
కానట్టు నానుమ్ కదుప్పినాయ్! తీట్టుదో
నాయ్నట్టాల్ నల్లము యల్.

సుగంధ కేశములు గల ఓ వనితా! విను. స్నేహం చేయడం వలనే కుక్క కుందేలును పట్టి యజమాని కిస్తున్నది. అర్హులైన వాళ్ళను వెదికి స్నేహం చేయాల్సింది లేదు. ఎవరితోనైనా స్నేహం చేయవచ్చును. అది ఎప్పటికి నిలిచేదిగ ఉండాలి.

## స్నేహానికి అర్హానర్హములు లేవు

క. ఎల్లిదులని యెంచరు మదిఁ
బల్లియు నొక్కపుడు పల్లు పొడవగనగునం
చెల్లర చెలిమి యొనర్తురు
కల్ల కపట మెఱుగనట్టి కారుణ్యనిధుల్.

కల్లా కపటం లేని వాళ్లు ఏ ఒక్కరిని తక్కువగా అనుకోరు.'పూచిక పుల్ల కూడ పల్లు గుచ్చుకోడానికి పనికి వస్తుందిలే' అని అనుకొంటారు. కాబట్టి అందరితోను స్నేహంగా ఉంటారు.

ఇది స్వతంత్ర రచన. మూల విషయాన్నే గ్రహించినప్పటికి భావ వ్యక్తీకరణంలో కవికి గల కవితాశక్తి తెలుగు జాతీయాభిమమానం తేట తెల్ల మౌతున్నాయి. తెలుగున గ్రహించిన ఉపమానం సుబోధకం.

## 129. అన్పిలార్ నట్పిన్ పళమై పట్టిప్పుడు నట్పై నీక్కామై

తీర్ద్నే మెనక్కురుదితేట్టా తొళుకిత్తామ్
ఊర్ద్న పరివుమ్ ఇలరాగిచ్చేర్ద్నార్
పళమైకం దాగప్పరియార్ పుదుమై
ముళనట్పిఙ్ పాణుడ్కు నన్ఱు.

విశ్వాసం లేని పాత స్నేహితుని కంటె విశ్వాస యోగ్యత గల కొత్త స్నేహితుడే మేలు.పాతస్నేహం మిక్కిలి మంచిదై ఉంటుందని కాని కొత్త వారితో చెలిమి చెడుదై ఉంటుందని కాని తలంచరాదు.

## పాత చెలిమి వల్ల కొత్త చెలిమిని వీడరాదు

తే. గీ. హితము కోరని పాత స్నేహితుని కంటె
శీలుడగు క్రొత్త శత్రువే మేలు దలప
పాత విశ్వాస రహిత యా భార్య కన్న
కొత్త పై శాచమే మేలు గూర్చుగాదె.

మన శ్రేయస్సును తలంపని పాత స్నేహితుని కంటె శీలవంతుడైన కొత్త శత్రువే మేలు. విశ్వాసం లేని భార్య కంటె కొత్త పిశాచం మేలు.

మూలభావం ఇంచుక మార్పుతో తెలుగులో వున్నది. పాత మిత్రుని కంటె కొత్త మిత్రుడు మేలు అని తమిళం. శీలవంతుడగు శత్రువే మేలని తెలుగులో మార్చబడింది. దానిని మరికొంత విశదపరచడానికై నిదర్శనమొకటి సూచింప బడింది. భావ స్వాతంత్ర్యమున్న రచన ఇది.

## 130. నట్పినర్ పళియై త్తూర్రామై

కొళిత్తుక్కొళ్ ప్పట్టనణ్బిన వరై
ప్పళిత్తు ప్పలర్ నడువణ్ సొల్లాడార్ ఎన్కొల్?
విళి త్తలరుమ్ నెయ్దట్టులైవా! ఉరైయార్.
ఇళిత్తక్క కాణిన్ కన్నా

సముద్ర తీర భూములకధిపతి యగు వాడా! విను. ఒక స్నేహితుడు సరిగా నాలోచించి తన స్నేహితుని దోషాలను గుర్తించినప్పటికి వాటిని బహిరంగంగ పలువురి ఎదుట పలుక నేరడు. తనకు చెడును గలిగించే చెడు కలను గురించి ఏ వ్యక్తి అందరికి చెప్పడుగదా!

### స్నేహితుని దోషాలను పలుకలేక పోవుట

తే. గీ. ప్రాణమిత్రుని యెడను నేరంబులున్న
వెల్వరింపడు వాని వివేకధనుడు.
సిగ్గు చేటు నసహ్యమౌ చెడు కలగని
చెప్పుకొని గౌరవము వీడు చెనటి కలడె.

వివేకవంతుడైన చెలికాడు తన మిత్రునిలో నేరాలున్నప్పటికి వాటిని బాహాటంగా పదుగురి ఎదుట చెప్పజాలదు. సిగ్గు, అసహ్యం గలిగించే ఒక చెడు కలను గురించి పది మందికి తెలియజేసే మూర్ఖుడుండడు కదా!

యధా మాతృకం. తెలుగున భావ స్పష్టత సమగ్రం.

## 131. నణ్బిన రిడమ్ కుట్టం గణ్డు కోబియామై

నణ్బొట్టి త్తమ్మాలే నాట్టప్పట్టార్ గళై
క్కణ్కొట్టి కుట్టమ్ ఉళవెనినుమ్ కాయ్వ్యార్
పణ్కొణ్డ తీం చొల్ పణై త్తోళాయ్! యారుళరో
తుంగన్ను చొక్కఅప్పార్.

వాక్చాతుర్యమున్న ఓ సుభాషిణీ! వెదురు బొంగ వంటి శరీర వయ్యారం గలదానా! విను. తనకు దూడ కీడు చేసిందని దానికి పాలు లేకుండా పిండి వేసి ఆ దూడను చంపే వారెవరు ఉండరు. తన వలన స్థిరపడిన ప్రాణ స్నేహితుని గూర్చి పలు నిందారోపణలను విన్నా, అతడు తనకే కీడును తలపెట్టుతున్నాడని పలువురు చెప్పవచ్చినా స్నేహితునిపై కోపగించి అతనిని దూరం చేసుకోరాదు.

## స్నేహితుని దోషాలను లక్ష్యపెట్టరాదు

కం. చెడ్డ దొసగొక్కటి గని
దొడ్డ సఖుని కెగ్గు సేయ దోషము సుమ్మీ.
బిడ్డడు విష్ఠింపగ నొర
గొడ్డెము లాడుచును తొడను గోయందగునే.

స్నేహితునిలో నొకానొక దోషాన్ని చూచి వెంటనే అతనికి కీడు చేయడం మంచిది కాదు. తన బిడ్డ తన ఒడిలో మలమూత్రాలు విడిచినందుకు నిందించి తొడకోసే వారుంటారా!

స్వతంత్రించి సరికొత్త ఉపమానం చేర్చబడింది.

## 132. నట్పిఱ్ పిళై పొఱుత్తల్.

తంతీమై యిల్లాదార్ నట్టవర్ తీమై య్యైయుమ్.
ఎంతీమైయెన్ట్రే ఉణర్పదామ్- అందణ్
పొరుతిరై వందులామ్ పొంగునీర్ చ్చేర్ప
ఒరువర్ పోఱ్ఱైయిరువర్ నట్పు.

మంచివాడు తన స్నేహితునికే వేళలోను కీడు తలపెట్టడు. ఒకవేళ స్నేహితుడే తనకు కీడు చేయాలనుకొన్నట్లయితే తన కారణంగానే అతడలా చేయడానికి పూనుకొన్నాడనుకొంటాడు.

## స్నేహితుని దోషాన్ని సహించుకొనుట

తే. గీ. కయ్యమగు నిర్వురును పూని కాలు ద్రవ్వ
నొకడు శాంతింప గలుగదు యుద్ధ మెప్పుడు
ధ్వని గలుగు గాదె రెండు హస్తములు గొట్ట
నొంటి కరమున ధ్వని సేయనోపు నొక్కొ

ఇరువురి మధ్య పొరపొచ్చాలు గలిగినపుడు ఒకడూరకుండిపోతే వారి మధ్య తగాదాలురావు. రెండు చేతులు తట్టితేనే శబ్దము. ఒంటి చేతిని ఊపి శబ్దం చేయలేము కదా!

మూలభావ సారాన్ని మాత్రంగ్రహించి స్వతంత్రించి చేసిన అనువాదమిది. సుబోధకమైన ఉపమానం అన్వయించబడింది.

## 133. తీర్కాతక్కావండమ్ ఉట్టకుట్రై ఉరైత్తల్

తెట్టప్పరిందారువర్ తీర్పరెన ప్పట్టార్
కుట్ర్కట్ట కుట్రైయై ఉరై ప్పదామ్-తెట్ట
అట్రైయార్ అణివళై యామ్। తీర్తలుఱువార్
మఱై యార్ మరుత్త వర్క్కా నోయ్.

సంకు పూలను కంకణాలుగా ధరించిన ఓ వనితా! దాపరికం లేకుండా అన్ని మర్మాలు చెప్పితేనే వైద్యుడు రోగాన్ని కుదుర్చగలడు. ఆవిధంగానే తమనాదు కోగలడనిపించే వ్యక్తి దగ్గర తమ లోటుపాట్లను చెప్పి లాభం పొందవచ్చును.

### లోటును తీర్పగల వారిని ఆశ్రయించుట

ఉ. ఘోర దరిద్ర కూపముః గ్రుంగి విపద్దశ నొందు వాడనా
చార నృపాలుతోడ దన సంగతి (జెప్పగరాదు గాని య
క్రూర వదాన్యు చేరి తన కోరిక (దెల్ప శుభంబు గాదె, సం
సారము (గుట్టుగానిడి, రుజన్ వడి రట్టొనరింపరే బుధుల్.

పేదరికంతో బాధపడేవాడు ఆచార దూరుడైన రాజునాశ్రయించి అతని బాధలను చెప్పుకోరాదు. దయాశీలుడు దాన సంపన్నుడైన వానిని చేరి అతనికోరికలను తెల్పడం వలన మేలే గలుగుతుంది. సంసారపు బాధల్ని గుట్టుగా ఉంచుకొని రోగాన్ని బాహాటంగా చెప్పుకోవడం వలన పరిహారం గలుగుతుంది.

మూలంలోని భావానికి విస్తృత్త వ్యాఖ్యానమీ అనువాదం. తెలుగు జాతీయత సమగ్రంగ అన్వయింపబడింది.

## 134. కేట్టార్కు నట్టార్ ఇల్లామై

ముట్టిన్ఱొరువర్ ఉడైయ పొళుదిన్ కణ్
అట్టిట్టు త్తిన్బవర్ అయిరవర్ ఆబవే
కట్టలర్దార్ మూర్ప! కళియూళి క్కాలత్తు
క్కెట్టార్కు నట్టారో ఇల్.

పూలహారాన్ని ధరించిన వాడా! ప్రతిఫలం ఎదురుచూడకుండ సహాయం చేసేవాడి ఇంట వేయిమంది భోజనం చేస్తారు. కాని అతనికి నిక్కృష్టదశ వచ్చి కష్టాలనుభవించే టప్పుడు ఏ ఒక్క స్నేహితుడు సహాయానికి రాడు.

# మంచివారికి స్నేహితుల సహాయ ముండదు

ఉ. సంపద గల్గ నెల్లరును శాశ్వత బంధులయట్లు తాదలల్
వంపక పెంపుతోఁ గదియ వత్తురు నాలుకత్రుప్పుడుల్లగాఁ
గొంపమునుంగ మెక్కి సిరిక్రుంగిన జూడరు పల్కరేలకో
పొంపిరి వోవ దర్దుర సమూహము గూయునె చెర్వు లింకినన్.

ఐశ్వర్యం చేరినప్పుడు బంధువులధికారంతో దగ్గర చేర్తారు. వాళ్ళ నోటి త్రుప్పు ఊడేటట్లు తిని ఇల్లు గుల్ల చేస్తారు. అదే మనకు సిరిలేకపోయి దరిద్రదశ వస్తే ఏ ఒక్కరు తిరిగిచూడరు. చెరవు ఎండిన పిదప కప్పల బెకబెకలు వినిపించవు కదా!

ప్రధాన భావం ఉపమానంతో స్పష్టం జేయబడింది. ఈ క్రింది సుమతీ శతక పద్యం జ్ఞాపకం చేయబడింది.

ఎప్పుడు సంపద కలిగిన
అప్పుడు బంధువులొత్తురది యెట్లన్నన్
దెప్పరముగ చెరువు నిండిన
కప్పలు పదివేలు చేరు కదరా సుమతీ.

## 6. నట్పిల్ విలక్కు

## 135. కారియం మట్రి నట్పవర్.

కణ్ణుళ్ మణియే పోల్ కాదలాల్ నట్టారుమ్
ఎణ్ణున్ తుణైయిఱ్ పిఱరాగి నిఱ్పరాల్
ఎణ్ణే ఉయిర్ కొళ్వాన్ త్తిరియినుమ్
ఉణ్ణాన్ తుణైక్కొఱుక్కుమ్ కూట్టు.

ఆయుస్సును లెక్కించి కాలం సమీపించినప్పుడు తన పనిని నెరవేర్చే దానికి అంటే ప్రాణాలను తీసేదానికి యముడు కాచుకొని ఉంటాడు. అట్లే కొందరు కంటి పాపలాగ మనలను కాపాడుతు మంచి ఫలితాలను పొంది తక్షణమే అవన్నీ మరిచిపోయి స్నేహితుని శత్రువుగా చూస్తారు. ఇట్టి వారిని వదలి పెట్టుటయే మంచిది.

## II - 6. మిత్రుని వృత్తి

### తమ పనిపై కన్ను గల మిత్రులు

తే. గీ. స్వార్థమగు నంతవఱకు నేస్తంబు జూపి
పిదప వెతవెట్టె యలచు దుర్మదుని కన్న
కాలమునకు నిరీక్షించి కరుణతోడ
నసువులను మాత్రమే తీయు యముడు ఘనుడు.

స్వార్థంతో తమకార్యాన్ని నెరవేర్చుకొని ఆతరువాత నొప్పించే వానికంటె కాలం వచ్చేవరకు కాచుకు కూర్చొని దయతో ప్రాణాలు తీసే యముడే మంచివాడు.

తెలుగులో భావస్పష్టత వుంది. 'స్వార్థ పరుడైన స్నేహితుని కంటె ప్రాణాలు తీసే యముడే మేలు' అని సుబోధక మైన భావ వ్యక్తీకరణం జరిగింది.

### 136. ఉట్టుళి ఉదవామై

ఎయ్యుళి వైప్పామ్ ఎనప్పోట్టప్పట్టవర్
ఉట్టుళి ఒన్ట్రు క్కుదవలార్ పై త్తొడి ఇ!
అచ్చిడై యిట్టు త్తరియిన్ అదువన్టే.
మచ్చేట్టి ఏణి తుళైవు.

ఆభరణాలన్ని ధరించిన దానా! విను. ఆపదకాలంలో మనలనాదుకో గలడను కొనే మిత్రుడు ఏదో ఒక సాకుతో తప్పించుకొనడం 'మంచె మీద నెక్క నిచ్చి నిచ్చెన లాగివేయడం' వంటిదే అవుతుంది.

### సమయము జూచి జారుకోవడం

ఉ. నిక్కము నీకు దోడ్పడుదు నెవ్వగ మానుము ధైర్య మూను మం
చక్కన జేర్చి యెంతో వినయంబున బల్కుచు కార్య సిద్ధికై
అక్కఱ గల్గి పిల్చినపుడా గ్రహమొందెడి వాడు మంచె పై
నెక్కట గాంచి నిచ్చెన హరించె డి దుర్మతి కాడెయారయన్.

'సత్యంగా నేను నీకు తోడ్పడుతాను. ఎట్టి చింత లేకుండ ధైర్యంగా ఉండు' అని మచ్చికపు మాటలను జెప్పి అక్కరవచ్చి పిలిచినపుడు కోపమునటించి తప్పించు కొనే స్నేహితుడు మంచెపై నెక్క నిచ్చి నిచ్చెన లాగి వేసే వాని వంటివాడే. యధా మాతృకం. తెలుగు కవితలో చక్కని ధారాశుద్ధి వుంది.

## 137. ఇఱుదియిల్ ఉదవామల్ ఇరందపిన్ తవం జెయ్దల్.

పాప్పుక్కొడి యాఱ్కు ప్పొన్మ్మిని యాన్ఫ్రెల
త్తాక్కి యమరుళ్ తల్లై ప్పెయ్యార్-పోక్కి
వళియరాయ్ నట్టార్కు మాతవం సెయ్యారే.
కళి విళాత్తో ళేట్టువార్.

సర్ప కేతనం గలిగిన కురుశ్రేష్టుడయిన దుర్యోధనునికి స్నేహితుడుగా వుండి కూడ బలరాముడు అతనికి తగిన రీతిలో సహాయపడలేదు. మంచి గలగాలనే మనసు వుండినంత మాత్రాన అది గలుగదు. తపస్సు ఊరేగింపులు చేయడం వల్ల ప్రయోజనం లేదు. సహాయపడడమే మేలు.

స్నేహితున్ని కష్టాల్లో ఆదుకోక అతడు చనిపోయిన పిదప అతనికై మౌనం వహించడం, తపస్సు చేయడం, ఊరేగింపులు చేయడం, ఆ ఉత్సవాలను చూచేదానికి చూపించే దానికి పిల్లలను భుజాలపై నెక్కించుకొని తిరగడం వల్ల ఎట్టి లాభం లేదు.

### ఉన్నప్పుడు సహాయపడక ఊడినప్పుడు తహతహలాడడం

మ. తల్లిదండ్రుల్ తినఁగూడు లేక వెతఁగుందన్ జూచి కాపాడక
వ్వల వారీల్గుడు నోచనైతి ఁగద సేవల్జేయను ఁగానంచును
త్తల పాటొందఁ బ్రయోజనంబు గలదే? ధన్యత్వ మెట్లబ్బుదొం
గలు చొత్తెంచిన కొన్ని నాళ్ళురుగ కుక్కల్ కూసిన ట్లొప్పదే.

కన్నవారు కూడు లేక అలమటించేటప్పుడు వాళ్ళను కాపాడలేనివాడు, వాళ్ళు మరణించిన తరువాత అయ్యో! వాళ్ళకు సేవలు సేయ నోచుకోకపోతినే? అనడంలో ప్రయోజమేముంది. ఇది దొంగలు దూరిన ఆరునెలలకు కుక్కలు మొరగడం వంటిదే అవుతుంది.

మూలంలో ఉండే ప్రధాన భావాన్ని గ్రహించి కవి తెలుగులో స్వతంత్ర రచన చేసారు. మూలాని కన్నఅనువాద పద్యభావం సారస్యముగను, సరళంగాను వుంది. ఇందలి భావం ఆదరణీయం.

## 138. పేదయార్ నట్పు

ఇడై యీా డుడైయార్ ఇవరవరో డెన్ష్టు
తలైయాయార్ ఆరాయ్న్దుమ్ కాణార్-కడై యాయార్
మున్నిన్హు కూఱుమ్ కుఱళై తెరిదలాల్
పిన్నిన్హు పేదయార్ నట్పు.

తన స్నేహితునిపై కొండెము పలికే వారి మాటలను ఉత్తముడు నమ్మడు. వారికి తమ మిత్రునిపై విరోధమున్నదని అనుకొంటాడు. ఎదుటి వారు చెప్పే మాటలను నమ్మి నీచులు మాత్రమే మిత్రులను దూరం చేసుకొంటారు. ఇట్టి వారి స్నేహం చివరికి దుఃఖాన్నే కలిగిస్తుంది.

## అధములతో చెలిమి

తే. గీ. చాడి మాటలు సుజనుండు సరకుగొనడు
చాడి విని చెల్మి వీడు దుర్జనుడు నిజము
మురికి నీటిని లోఁగొని మురియు కడలి
కూపమున చేర ఁజెడు కంపు గొట్టుగాదె.

మంచివాడు ఇతరులు చెప్పే నిందావాక్యాలను సరకు చేయడు. చెడ్డవాడు ఆమాటలను విని మంచి స్నేహాన్ని చెడగొట్టుకొంటాడు. సముద్రం మురికి నీటిని తీసికొన్నా కలుషితం కాదు. కాని బావిలో మురికి నీళ్ళు కలిస్తే కంపుగొట్టుతుంది.

కొత్త నిదర్శనాలతో భావాన్వయం చేసినందున ప్రధాన విషయం స్పష్టంగా తెలిసింది.

## 139. నన్ఱాళుగా నణ్బిన రాల్ నన్మై యిన్మై

తామగత్తాల్ నట్టుత్తమరె న్ఱాళు గియక్కాల్
నాణగత్తు తామిన్ఱి నన్ఱాళుగా రాయినేన్
మన్నామనుమ్ కణ్ణాయ్। మఅన్నుమ్ పరియరాల్
కానగత్తు క్క్వనిలా.

ఓ జింక కన్నులవంటి కన్నులు గలదానా! విను. మనసార ఒకనిని స్నేహితునిగ తలచి మెలిగేటప్పుడు అతడు మాత్రము దానికి విరుద్ధంగా నడుచుకొంటె అది అడవిలో కాచిన వెన్నెల వలె నిష్ప్రయోజనము.

## నమ్మిన వారితో విశ్వాసంగా ఉండకపోవుట

ఉ. ఏనొక చుట్టమంచొకని యింటికి నేగినవాడు లోభియై
కానని యట్లులుండినను కర్జము గాదటు నిల్వ వానితోఁ
బూనిన మైత్రియు న్వెసగ ఁబోలదు సేయగ వ్యర్థమౌ జూమీ
కానన మందు వెన్నెలలు గాయు విధంబగు మిత్ర రత్నమా!

ఓ మిత్రుడా! 'అతనికి నేను దగ్గరి చుట్టము' అని ఒకరి ఇంటికి వెళ్ళినపుడు అతడు అనాదరము చేసినట్లయితే తిరిగి వచ్చి వేయడమే మంచిది. అట్టి వారితో స్నేహం చేయడం అడివిని కాచిన వెన్నెల వలె అవుతుంది. యథా మాతృకం. తెలుగు పద్యంలో అన్వయ సౌలభ్యం గల ధారాశుద్ధి కన్పిస్తుంది.

## 140. నట్పినైమ్మై సెయ్యారిడమ్ తాము మదుసెయ్దల్

కణ్డరి వార్ పోలార్ కెళీ ఇయినైమ్మై సెయ్వారై
పుణ్డ ఱివార్ పోలాదు తాము మవరే పోల్
విణ్డారీ ఇమాట్టి విడుదల్ అదువన్టే
విణ్డఱుక్కు విణ్డల్ మరున్ను.

స్నేహితుని గురించి చక్కగా తెలిసిన వాడై ఉండికూడ ఆపత్కాలంలో చేరదీయక తెలియని వానివలె నటించే వ్యక్తితో మనము కూడ అట్లే నడుచుకోవాలి. అట్టి వారిని ఆ క్షణమే వదులుకోవడం మంచిది.

### స్నేహం తెలియని వానితో మనం కూడ అట్లే నడుచుకోవాలి

కం. కీడు తలంపక నీతో
గూడిన నెచ్చెలికి మేలు గూర్చిన మేలే
వాడును చేయును ముంజే
యాడిన మోచేయి యాడునని బుధులనరే.

స్నేహితునికే నాడును చెడుచేయక మేలు చేసినచో అది మిక్కిలి గొప్ప. అప్పుడే వాడును మంచి చేయును. ముంజేయి ఆడితే మోచేయి ఆడక పోతుందా?

భావ స్వాతంత్ర్యమున్న రచన యిది. స్నేహం విలువ తెలియక ఆపత్సమయంలో ఆదరించక పోయే స్నేహితునితో నీవును అట్లే ప్రవర్తించుటలో ఏ తప్పులేదు' అనేది మూలంలోని భావం. తెలుగులో అది మార్చబడింది. స్నేహితునికి మేలు చేస్తే సమయానికతడు కూడ మంచినే చేస్తాడు అని తెలుగులో మార్చబడింది. దీనిని సహేతుకంగా సమన్వించడానికి 'ముంజేయాడిన మోచేయాడక పోవునే' అనే నానుడి ప్రయోగింపబడింది.

భావ స్వాతంత్ర్యమున్న రచన యిది.

## 141. విసువాస పొదగర్

పెరియ నట్పార్క్కుమ్ పైై వర్క్కుమ్ సెన్ఱు
తిరివిన్ఱి తీర్ద్వార్ పోల్ సొల్లి అవరుళ్
ఒరువరో డొన్ఱి ఒరుప్పడా దారే
ఇరుకలై క్కొళ్ళి యెన్ పార్

ఏ పక్షం వారితోను మనస్సు విప్పి మాటాడక ఇరువైపుల మంచివాడి వలె ప్రవర్తించేవాడు- ఇద్దరి జుట్లు ముడివేసే వాడు-నీచుడు.రెండువైపుల మండే కొఱివి కట్టె వంటివాడు.

### విశ్వాస ఘాతకులు

మ. ఒకరిని గూడి మైత్రి ముద మొప్పగ (జేయుచు వాని దాయయొ
ద్దకు (జని నేర్పు మాటలు హితంబుగ (బల్కి కడింది శాత్ర వా
గ్నికి నెయి బోయు దుర్జనుడు కీడె యొనర్చును రెండు తట్లమం
డు కొఱివి కట్టె గా (దెలిసి నోరు మెదల్పరు వానితో బుధుల్.

ఒకనితో ఇచ్చకాలు పలికి, అక్షణమే ఆతని శత్రువుతో చమత్కారాలు పలికి, ఇద్దరి మధ్య రగిలే శత్రుత్వమనే అగ్నిలో నెయ్యి పోసి ప్రజ్వలింప జేసేవాడు నీచుడు. వీడెల్ల వేళల చెడునే తలపెట్టును. రెండువైపుల మండే కొరివి వంటివాడు. యధా మాతృకం. తెలుగులో కవిత్వాంశములున్నాయి. భావ స్పష్టత వుంది.

## 7. పిఱరియల్పై కుఱిప్పాలఱిదల్

## 142. గుణంగళై చ్చెయ్గైయాల్ అఱిదల్

పెరుమై యుళ్ పెయ్ద అరిసియై వెందమై
ఒరుమ్మాణై యాలే ఉణర్దాం గియార్క్కణ్ణుమ్
కణ్డదన్నాల్ కాణ్డలే వేణ్డుమామ్ యార్క్కణ్ణుమ్
కణ్డదు కారణమామాఱు.

ఒక వ్యక్తి చేసే పనుల్ని బట్టి ఆతని గుణగణాలను చెప్పవచ్చు. ఒక్క మెతుకును బట్టి చూస్తేనే అన్నం ఉడికిందా లేదా అని తెలుస్తుంది కదా!

## II - 7. పనులను బట్టి గుణాలను నిర్ణయించుట

చ. పుడమిని మానవుండొకడు పూత చరిత్రుడొ నీచుడో యటం
చెడదను సందియంబు జనియించిన వాని చరిత్ర లోన నొ
క్కడుకనుగొన్న నేర్పడును గాదొకొ యన్నము వంట చేయగా
నుడికిన దెంచెఱుంగ మెతుకొక్కటియే కద పట్టి చూచుటల్.

ఒక వ్యక్తి మంచివాడా? చెడ్డవాడా? అని నిర్ణయించడానికి అతని జీవితంలో జరిగిన యే ఒక్క విషయాన్నయినా పరిశీలించి చూస్తే చాలు. అన్నం ఉడికిందా లేదా అని తెలుసుకోవడానికి ఒక్క మెతుకు పట్టి చూస్తే చాలు కదా!

యథామాతృకం. 'స్థాలీపులాక న్యాయం' అనేది ఇది.

## 143. కణ్ణో న్ఞ్కూర్మై

యాన్డియ సెయ్దు మఱై మఱైత్త తెన్నైణ్ణై
తాన్డియార్ తన్దిమై తేట్టారాల్. అంబల్
మణవిల్ కమళుమ్ మలి తిరై చ్చేర్పు!
కణ్ణై యిలుం కూరియవామ్ కణ్

సముద్ర తీర భూములకధిపతి యగు రాజా! విను. 'పర్వత శ్రేణులు అడ్డున్నాయిలే మనం చేసే నీచకార్యాలు ఇతరులకు తెలియవులే' అని నీచులు తలంతురు. అయితే వారి పాపకార్యాల ఫలితాలు వాళ్ళను వదిలి పెట్టవు. అనుభవించే తీరుతారు. బాణం కంటె వాడిగా కంటిచూపు ప్రవేశిస్తుందని వారు తెలిసికోరు.

### చూపు వాడిమి

ఆ.వె. కాని పనులు చేసి కానలే దొరులని
విఱ్ఱవీగుటెల్ల వెఱ్ఱి తనము
వింటి శరము తప్పి వీటఁబోయిన బోవు
కంటి చూపు దప్పఁగలదె మేర.

చెడుపనులను చేసి ఎవరు చూడలేదని విర్రవీగుట వెర్రితనమే. ఎక్కుపెట్టిన బాణం తప్పిపోతుందేమో కాని కంటి చూపును ఏ ఒక్కడు తప్పించుకోలేడు.

విపులంగా ఉండే మూలంలోని భావం ఇందు కుదించబడింది. మూలంలో భావ స్పష్టత ఉన్నది.

## 144. కఌత్తై ముగమ్ అఱివిత్తల్.

వెళ్ళమ్మ్వ రుంగాలై ఈరంబట్టప్పాదేపోల్
కళ్ళ ముడయార్రై క్కణ్ణే అఱియలామ్.
ఒళ్ళ మర్క్కణ్ణాయ్! ఒళప్పేను ముళ్ళమ్
పడర్ణ్ణే కూఱుమ్ముగమ్.

వాడి చూపులు గలదానా! మనసులో ఉండే కపట ప్రవృత్తి ముఖంలో కనిపిస్తుంది. తేమ రానున్న ప్రవాహాన్ని సూచిస్తుంది కదా.

### మనోభావాల్ని ముఖం పట్టిస్తుంది

తే. గీ. వఱద రాకను తెల్పు స్రవంతి తేమ
గజము రాకను తెల్పు గంట మ్రోత
అవల వస్తువులను జూపు నద్దమట్లు
డెందపు రహస్యమును వెల్లడించుమోము.

ఏట్లో వరద వచ్చే తీవ్రతను తేమ సూచిస్తుంది. ఏనుగు మెడలో గట్టబడిన గంట మ్రోగడం వల్ల ఏనుగు వస్తుందని తెలుస్తుంది. ఎదుటి వస్తువులను అద్దం చూపిస్తుంది. అట్లే అంతరంగానికి ముఖం భావ సూచి అవుతుంది.

మూలంలో లేని కొన్ని ఉపమానాలను కొత్తగా సూచించడం వలన అనువాదంలో భావ స్పష్టం రమ్యంగా వున్నది.

## 145. ముగత్తై యఱివార్ కరుత్తై యఱిదల్

నోక్కి అఱికల్లాత్తమ్మొఱుప్పు కణ్ణాడి
నోక్కి అఱిబ అదువే పోల్నోక్కి
ముగనఱివార్ మున్న మఱిబ అదువే
ముగన ఱివుతంధైయఱివు.

మన కంటితో చూడలేని మన శరీరావయవాలను అద్దంలో చూచి తెలిసి కొంటాము. అట్లే ఒకని ముఖం చూచి వాని మనోగత భావాలను గణించి అతడు చెప్పబోయే విషయాలను గ్రహిస్తాము. కుమారుని తెలివి తేటలను బట్టి తండ్రి తెలివి తెలిసివస్తుంది కదా!

## ముఖ భావాలనుబట్టి మనోగత భావాలను గుర్తించుట

తే. గీ. తన మొగంబు సొగసు దర్పణమెఱిగించు
నెడద భంగి ముఖము యెఱుక పఱుచు
కొడుకు నడత తండ్రి గుణముల (దెలియును.
తల్లి చాలు బొల్లి పిల్ల యగును.

ముఖం అందాన్ని అద్దం తెలుపుతుంది. మనసులో ఉండే భావాలు ముఖంలో తెలుస్తాయి. కొడుకు ప్రవర్తనమ బట్టి తండ్రి గుణాలు తెలుస్తాయి. తల్లి వర్తననుసరించె చిన్ని కూతురుండును గదా!

మూలంలోని భావం అనువాదంలో తేటగ తెలుస్తున్నది. 'చూపు కందని శరీరావయవాలను అద్దంలోచూచేవిధంగా' అనే భావాన్ననుసరించి 'ముఖమందం అద్దంలో చూచేవిధంగా' అని అనువాదంలో చెప్పడం ఔచిత్యం స్ఫోరకం. ఉపమానాలను కూర్చేటప్పుడు 'తల్లి చాలు బొల్లి పిల్ల' అని మరియొక సాదృశ్యాన్ని చేర్చి చెప్పడం చక్కగ నున్నది. బొల్లి పిల్ల అంటే చిన్నపిల్ల అని మాండలికం.

## 146. కులత్తాల్ గుణత్తై అఱిదల్

ఒరు మొరువర్ ఒరువర్తముళ్లత్తై
త్తేరుమ్తిఱమరిదాల్ తేమొళి! యారుమ్
కులక్కుల వణ్ణత్త రాగుబ; ఆంగే
పులప్పుల వణ్ణత్తపుళ్.

ఓ మంజుభాషిణీ! విను. ఒకరి గుణగణాలను తెలిసికోవడమంత సులభం కాదు. పక్షులు కూడ పరిసరాలననుసరించే జీవిస్తాయి. వారి జాతి కులాలను బట్టియే ఒక వ్యక్తి యొక్క ప్రవర్తనలుండు ననుటలో సందియంలేదు.

### కులాన్ని బట్టి గుణం

తే. గీ. నరుని బుద్ధి యాచారములరయునపుడు
జాతి కులముల నరసిన జాలు గాదె
అందఱందురు భువి జాతి యంత బుద్ధి
యమరు కులమంత యాచార మనుచుమిత్ర!

ఓ మిత్రుడా! ఒక వ్యక్తి బుద్ధి విశేషాల్ని, ఆచార వ్యవహారాల్ని తెలిసికోవాలంటే అతని జాతి కులాల్ని తెలుసుకొంటె చాలు. జాతి అంత బుద్ధి కులమంత ఆచారమనుట లోక ప్రసిద్ధం.

మూలంలోని 'పక్షులు పరిసరాలననుసరించి జీవించునట్లుగ' అనే నిదర్శనం అనువాదంలో వదిలిపెట్టబడింది. మూలంలో గుణవిశేషాలు ప్రవర్తనలు ప్రస్తావన ఉండగ తెలుగులో బుద్ధి ఆచారవ్యవహారాలు చెప్పబడ్డాయి. జాతీయాన్ని అనుసరించి చేసిన స్వతంత్ర్యానువాదమని చెప్పవచ్చు.

## 147. గుణత్తాల్ కులత్తై అఱిదల్

కాప్పాన్ మడమగళ్ కాప్పాన్ కై ప్పట్టి రుందుమీ
మెయ్ ప్పట్ట తెన్ఱు ణ్ణా ళాయినాళ్.- తీప్పుగై పోల్
మంజాడు వెఱ్పు! మత్తై ప్పినుమ్ ఆగాదే
తంజాది మిక్కు విడుమ్.

నిప్పు పొగవలె మేఘాలు క్రమ్ముకొనిన పర్వత ప్రదేశముల నేలే వాడా! విను. గొల్ల పిల్ల రాణి అయినా ఆమె గుణాలు మారవు. పాలు త్రాగుట కిస్తే అది ఆవు పాలు గావని మేక పాలని త్రాగదు. తమ కులము వలన వచ్చిన గుణాలనెంతగా మార్చుకో ప్రయత్నించినా అవి మారవు. కుల గుణాలే ముందుగ నిలుస్తాయి.

### గుణము వలన కులం ఎరుగుట

ఉ. గొల్లవి పుత్రికన్ నృపతి కోరి నిజాంగనగా గ్రహించి యా
పల్లవ పాణి గ్రోలుటకు పాలనొసంగిన బాగు లేదునే
నొల్లను మేక మేయునపుడొయ్యన బిండిన దంచుఁ దెల్పదే
పల్లకి నెక్కి నన్ దెలియ ఁబల్కును పల్కులు వంశ వైఖరిన్.

గొల్లపిల్లను రాజు కోరి పట్టమహిషిగ చేసుకొన్నా 'ఆవు పాలుత్రాగనిస్తే అవి మేక మేసేటప్పుడు పిండిన వని' చెప్పిందట. ఏ చోటికి చేరిన పుట్టింటి వాసన పోదు.

యధా మాతృకం.

## 148. ఇనత్తాల్ ఇయల్బై అఱిదల్.

ముయలవో వేణ్డా మునివరై యానుమ్
ఇయల్పినర్ ఎన్ప తినత్తాల్ అఱిగ
కయలి యలు మ్కణ్ణాయ్! కరియరో వేణ్డా
అయలఱియా అట్టూ ణో ఇల్.

మీనాక్షి ప్రక్కింటికి తెలియకుండ వంటచేసి భుజించడం అసాధ్యం. అడవి యందుండే మునుల గుణాలను తెలిసికోవాలంటే వారితో కూడి ఉండే ప్రజల గురించి తెలిసి కొంటే చాలు. వారికంటె మించిన సాక్ష్యం వేరొకటి లేదు.

## సహవాసాన్ని బట్టి గుణం తెలిసికోవడం

ఆ.వె. ఒకరి తోడ మైత్రి యొనరింప దలచిన
వాని నడత నడుగ వలదు వలదు
వాని మిత్రులిట్టి వారని యెఱిగిన
జాలు నర్థ మె కద సంఘ మరయ.

ఒకరితో స్నేహం చేయాలంటే అతని ప్రవర్తనను అడిగి తెలుసుకోవాల్సింది లేదు. అతని మిత్రులను గూర్చి తెలిసికొంటే చాలు. ప్రతివ్యక్తికి సంఘం అద్దం వంటిది కదా!

మూలంలోని 'పక్కయింటికి తెలియకుండ వంట చేసుకోవడం సాధ్య పడదనే' భావం తెలుగులో విడువబడింది. అందులేని 'సంఘం ప్రతివ్యక్తికి అద్దం వంటి' దనే భావం చేర్చబడింది. భావ స్వాతంత్ర్యమున్న రచన.

## III . ముయఱ్చి

## 149. తామ్మనైమ్మ యడైదఱ్కుత్తామే కారణమ్.

ఎమక్కు తుణై యావార్ వేణ్డు మేన్ ఱెణ్ణి
త్తమక్కు తుణై యావార్ త్తాన్ తెరిదల్ వేణ్డా
పిఱర్కు ప్పిఱర్ సెయ్వతుణ్డో! మట్టిల్లై.
తమక్కు మరుత్తు వర్తామ్.

స్వకార్య సాధనకు ఎవరైనా సాయపడతారేమో అని చూచేది మంచిది కాదు. తమ పనులను ఇతరులేనాడు చేసి పెట్టరు. వాళ్ళ వాళ్ళ రోగాలను వాళ్ళే పోగొట్టుకోవాలి. దీన్ని అందరు తెలిసికోవాలి.

## III - 1. యత్నము

## తమ హితాన్ని తామే కోరాలి

చ. తమకు పకారముల్పలుప తక్కొరు గోరుట పాడిగాదుని
క్కముగను వేరొకండు తమ కష్టము దీర్పను వీలుగాదు ధ
ర్మమిది స్వయం సహాయము నిరంతరమున్సుఖ మిచ్చునెట్లనన్
తమ తొడ దీట తామెరిగి తామెకదా వడి గీరు కోవలెన్.

తమకు మేలు చేయండని ఇతరులను కోరుట న్యాయము కాదు. తమ కష్టాలను వేరొకరు తీర్చరు. స్వయం సహాయమే అన్ని సమయాల్లోను సంతోషమిస్తుంది. తన తొడ దురదను తానే కదా సరిగా గీరుకోగలడు.

ప్రధాన భావాన్ని వివరించడానికై తెలుగులో సరసమైన ఉపమానం గ్రహించబడింది. స్వతంత్రించి చేసిన అనువాదమిది.

## 150. కట్టదిన్నియుమ్ కరుమ ముడిప్పవన్.

కట్ట తొన్నిన్ని విడినుమ్ కరుమత్తై
అట్ట ముడి ప్పాన్ అఱివుడై యాన్.- ఉట్టియంబుమ్
నీత్త నీర్చేర్ప్ప! ఇళై యానేయా యినుమ్-
ముత్తానే యాడు మగన్.

సముద్ర తీర భూములకధిపతి యగువాడా! విను. చదువుకోకపోయినా తలపెట్టిన పనిని ఏ అడ్డులేకుండ చేసిన వాడే బుద్ధిమంతుడు. అతడు వయస్సులో చిన్నవాడైనా తెలివితేటలలో గొప్పవాడే.

## చదువని వాడైనా కార్యసాధకుడే బుద్ధిమంతుడు

చ. చదివిన వాడు శాస్త్రములు చక్కనెఱింగిన వాడు కార్యమున్
మదిని దలంచి పూనుకొని మానినచో నతడే కనిష్ఠుడౌ
చదువక యత్న కార్యములు చక్కగ జేసిన వాడె శ్రేష్ఠుడౌ
చదివిన వాని కన్న నిల చాకలి మేలని చెప్పరే బుధుల్.

శాస్త్ర జ్ఞానంతో ఒకడొక పనిని పూనుకొని కొంత చేసి ఏవో ఆటంకాలొచ్చాయని ఆపనిని మానుకొంటే అతడు నీచుడు. ఎట్టి చదువు సంధ్యలు లేకపోయినా చేపట్టిన కార్యాన్ని సాధించే వాడే గొప్పవాడు. 'చదివిన వాడి కన్న చాకలి మేల' నే సామెత తెలుసు కదా!

చదువు లేనివాడు తెలివి తేటలతో కార్యసాధకుడగుటను గురించి మాత్రమే మూలం చెప్పింది. తెలుగున చదువుకొని శాస్త్ర పాండిత్యమున్నా కార్యసాధనలో వెనుకంజ వేసేవాడు మూర్ఖుడని ఒక తులనాత్మక విషయం చెప్పబడి ప్రసిద్ధమైన సామెతతో అన్వయించి చెప్పబడింది. తెలిసిన విషయాన్నే మరికొంత విప్పి చెప్పేదానికి అనువాదం ప్రయత్నించింది. భావ స్పష్టతకై కవి గావించిన స్వతంత్ర అనువాదం ఇది.

## 151. వరుందార్ వాళ్కై తిరుందామై

వేళాణ్మై సెయ్దు విరుందోంబి వెంజమత్తు
వాళాణ్మై యాలుమ్ వలియరాయ్త్తాళాణ్మై
తాళ్క్కమడి కోళిలాయ్ వరుందా దార్
వాళ్కై తిరుందుదలిన్రు.

పరోపకారం, అతిథి సత్కారం, పౌరుషం, చలాకితనం అనేవి ఒకవ్యక్తి జీవితాన్ని బాగుపరుస్తాయి. సోమరిపోతు జీవితం వ్యర్థం. ఏనాటికీ బాగుపడదు.

### శ్రమపడని వాని జీవితం బాగుపడదు

చ. ఇచ్చఁ బరోపకార మొనరించుట చుట్టములాప్తులింటికిన్
వచ్చి నాదరించుట రణంబున బాహుబలంబు చూపుటల్
నిచ్చలు నిర్జరత్వము వినీతి నెఱుంగని వాని జీవితం
బచ్చపు చీకటే యగుసుధాంశుడు వెల్గని రాత్రి కైవడిన్.

పరోపకారం చేయడం, అతిథుల నాదరించడం, రణరంగంలో భుజ బలాన్ని చూపడం, తన్ను లోబరచుకొన్న సోమరితనాన్ని గుర్తించి పోగొట్టు కోవడానికి ప్రయత్నించడం మొదలగు వానిని చేయనివాని జీవితం వెన్నెలలేని రాత్రి వంటిది.

యధా మాతృకం.

## 152. ఒరువర్గై పాలుమ్ ముయలాదవర్ ఒరునాలు మ్యాళార్

ఒన్గాల్చిఱి దాలుదవు ద్రొన్గిల్లై యాల్
ఎన్హాంగిరుప్పిన్ ఇళక్క మ్మోరి దాగుమ్.
అన్హొ ప్పగ లేయుమ్యాళ్కలార్ నిన్హదు
సెన్హదు పేదాదవర్.

ఉండే దొక్కటే కదా! అదీ స్వల్పమే కదా! తనకు సహాయపడేదేదీ లేదే? అని చెప్పుకొని ఎట్టి ప్రయత్నాలు లేకుండ ఉండే సోమరి అందరికి చులకన అవుతాడు. ఖర్చుపెట్టిన డబ్బును మరల సంపాదించాలని ప్రయత్నం చేయనివాడు ఏనాటికి అభివృద్ధి చెందలేడు.

## ప్రయత్నంచేయని వానికి వృద్ధి లేదు

ఉ. చేత ధనంబు లేదొకటి చేయుద మన్నను తోడురారుచే
యూత యొసంగ నెవ్వరు మహోన్నత కీర్తియు రాదటంచును
ఊట్టూ తలనూగు సోమరికి నొక్కపుడైన సుఖంబు గల్గునే
శీతువు చేత (జిక్కి వెత (జెందెడు కుక్కకు వస్త్రమబ్బునే?

ఏ కార్యాన్ని చేసే దానికి కావల్సిన డబ్బు లేదు. సహాయం చేయడానికి ఎవరు లేరు. సమయానికి ఆదుకోవడానికి నిస్వార్థంతో వచ్చేవారు లేరు అని ఊరకవాపోయే వాడు సోమరి. అతనికి యే వేళలోను సుఖం గలుగదు. చలికి బాధ పడే కుక్కకు కప్పుకోవడానికి ఊరకే వస్త్ర మొస్తుందా?

యథా తథముగా మూలభావం గ్రహింప బడుటయే కాక భావస్పష్టతకై నిదర్శనం ఒకటి ఉపమానంగా గ్రహింపబడింది. మూలాతిరిక్త విషయమిది. ప్రయత్నాలు లేని మానవుడు చలికి గజగజలాడు కుక్కవలె బాధలను భవించవలసిందే అని సారాంశం.

### 153. వెఱుదు ముయల్బవర్ విరుంబియ తడైవర్.

ఇనియారు మిల్లాదార్ ఎమ్మిఱప్పిఱర్యార్
తని యేమ్యాయ్ ఎన్ఱారువర్ తామడియల్ వేణ్డా:
ముని విలరాగిముయుల్గి. ముని విల్లార్
మున్నియ తెయ్దామైయిల్.

జీవితంలో దుఃఖమావేశించినపుడు 'నాకెవరూ లేరు.నా కంటె దుఃఖమనుభవించే వాళ్ళెవరు ఉండరు' అని బాధపడి నీరసించి విసిగిపోరాదు. ధైర్యంగా ఆత్మ విశ్వాసంతో ప్రయత్నాలు చేస్తూనే ఉండాలి. ఆవిధంగా చేస్తే అనుకున్నది సాధించి తీరతాడు.

## ప్రయత్నాలే ఫలితాన్నిస్తాయి

తే. గీ. తనకు మించిన వారు లేరనుచు విర్ర
వీగి యత్నకార్యములందు విసుగు(జెందు
వాడు జీవితమున వాడి వత్తలగును
మదము విసుగును వదలిన నొదవు ముదము.

తన కంటె మించిన వాడెవడు లేడు అని చేసే కార్యాలలో తగిన ప్రయత్నాలు లేక విసుగు చెందిన వాడు జీవితంలో పలు బాధలను అనుభవిస్తాడు. మదాన్ని విసుగును వదులుకొన్న వాడే సుఖపడుతాడు.

మూలం కంటె వేరే భావం గల అనువాదమిది. ఒకవ్యక్తి దుఃఖంలో నైరాశ్యం పొందడానికి గల కారణాలను తెలుగు అనువాద పద్యం చెప్పింది. ఇది మూలంలో లేదు. నిరాశచెందక ఆత్మ విశ్వాసంతో తగిన ప్రయత్నాలు చేసి ఫలాన్ని సాధించాలనే భావం తెలుగు పద్యంలో లేదు. మదము విసుగుదల ఈ రెండే దుఃఖహేతువులని చెప్పబడింది.

మిక్కిలి స్వతంత్రంతో రచించిన పద్యమిది.

## 154. కారియ సిత్తి అడైయుమ్వళి.

తట్టాక్కి తన్నుడై యున్నాక్కి ప్పయన్నాక్కి
మట్టవై కొళ్వ మది వల్లార్. అట్ట న్ఱి
యాదాను మొన్ఱు కొణ్డే యాదాను మ్సెయ్దక్కాల్
యాదాను మాగి విడుమ్.

ఒక కార్యం చేయబూనేటప్పుడు తన ఆత్మ బలాన్ని, అందుతనకు సాయపడవచ్చే మిత్రుల బలాన్ని సమగ్రంగ పరిశీలించి చేయడం మంచిది. ఏదో ఒకదానియందు విశ్వాసముంచి కార్యరంగంలో దూకడం వలన ఆ పని అస్తవ్యస్తంగా ముగుస్తుందేకాని సంపూర్ణ సంతృప్తి నీయదు.

### కార్య సిద్ధికి మార్గం

మ. హితముల్వల్కొడి యాత్మమిత్రుల బలం బెట్లున్నదో చూచి సం
తత మాత్మీయ బలం బెఱింగి నిజయత్నం బర్థి నూహించి కా
ర్య తతిన్జేసిన మేలు గల్గు సుఖముబ్రాప్తించు లేకున్న ప
ర్వతము బ్రవ్వి వెడంగు చిట్టెలుక సంపాదించి నట్లొప్పదే.

ఒక పని చేయ సంకల్పించినపుడు ఆత్మశక్తిని మిత్రుల సహాయం సంపత్తులను చక్కగా తెలిసికొని ప్రయత్నం చేస్తే మనకు సుఖం గలుగుతుంది. అట్లు కానిచో పిచ్చివాడు కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు వ్యర్థమై పోతుంది.

యధా మాతృకం. తెలుగు సామెతను వాడడం వల్ల భావ తీవ్రత గలిగింది.

## 155. ముడియుమ్తిఅతాల్మ్మయలుదల్

వీంగు దోట్సెంబియస్సీట్టమ్ విఱల్ విసుంబిల్
తూంగు మెయిలు మ్త్తెత్తలాలాంగు
ముడియుంతిఅత్తాల్మ్మయల్గ తామ్కూరమ్
ముడియిళ్ ప్పిన్ ఇల్లై యరణ్.

విశాల బాహువులు గల సెంబియన్ పరాక్రమం. ఆకాశ మార్గాన చలిస్తూ గమిస్తూ ఉండిన అసుర దుర్గాలను నాశనం చేసింది. కావున పని జరిగే మార్గాలను వెదకి ఆ విధంగా ప్రయత్నం చేయాలి. వింటినారిని లాగి సంధించి చాల వేగంగా వదిలినపుడు ఆబాణాన్ని అడ్డగించి ఆపగలిగిందేది లేదు.

### ఫలాన్ని ఉద్దేశించి ప్రయత్నించుట

తే. గీ. తెగువ, వెరవు పట్టుదలయు ధృతియు కలుగ
తలచు కార్యంబు నెఱవేఱు తద్విధమున
గోరి తెచ్చెను గంగ భగీరథుండు
నదియె బుధులు భగీరథ యత్నమంద్రు.

సాహసం, ఉపాయం, పట్టుదల, ధైర్యం కలిగి ఉంటే అనుకొన్న పని జరుగుతుంది. గంగను భగీరథుడాశించి తెచ్చాడు. ఇట్టి సాహస ప్రయత్నాన్నే పండితులు భగీరథ యత్న మంటారు.

మూలాతిరిక్తమగు అనువాదం. కార్యసాధనానికెట్టి విశిష్ట గుణాలుండాలో అవి తెలుగులో చెప్పబడినాయి. తమిళంలో ఈ భావాలు లేవు. బాణప్రయోగం వలె కార్య సాధన ప్రయత్నముండాలనే మూలభావం తెలుగులో వదిలిపెట్టబడింది.

ఇది స్వతంత్ర రచన.

## 156. పెఱలాగుమ్పొ రుమ్మైయ్మై ముయన్ఱు పెఱుదల్

ఎంగణోన్నిల్లై ఎమరిల్లై ఎన్ఱారువర్
తంగణ్ళి వుదామ్సె య్యాఱ్ఱ- ఎంగాన్మమ్
నంగు తిరణ్డు పెరియా వామాట్టవుమ్
మున్నై నెడియార్క్కుత్తోళ్.

'నా దగ్గర డబ్బు లేదు. నాకు సహాయపడే ఆప్తమిత్రులు లేరు? అనే దిగులుతో క్రుంగి పోరాదు. ధైర్యంతో ఉండే వాడే సుఖాలను అనుభవిస్తాడు. నిడుదైన ముంజేయి గలిగిన వాళ్ళకు చక్కని భుజములును ఉండును కదా!

## ప్రయత్నించి పని సాధించుట

చ. గడనయులేదు చేత నొకకాసును లేదు వచింప జుట్టమొ
క్కడు నిలలేడు కావున నగౌరవ మౌనని యెంచి రాదు గా
కడక యొకండు గల్గినను గౌరవ మబ్బును దాన నమ్మయే
నడుగక బువ్వ పెట్టదని యార్యులు చెప్పరె మిత్ర సత్తమా!

నాకు సంపాదన లేదు. నిల్వ నొక కాసులేదు. ఆదరించే చుట్టం లేదు. అని బాధపడరాదు. వెదికితే ఎవరో ఒక్కరి సాయంతో గౌరవాన్ని సంపాదించుకోవచ్చు. అడగనిదే అమ్మ అయినా అన్నం పెట్టదు కదా! ప్రయత్నిస్తే గౌరవంతో పని సాధించగల మనేది సారాంశం.

సహజ కవితాధార గలిగిన అనువాదమిది. తెలుగు జాతీయాన్ని సమన్వయించి రచించడంలో కవికి గల కవితా స్వాతంత్ర్యం, భాషాభిమానం తెలుస్తున్నాయి.

## 157. తొళ్ళినుమ్మయుర్చి యిల్లిలై యాదవర్కనైమ్మె పెఱూర్

నిలత్తిన్ మిగయామ్పెరుం సెల్వమ్వేణ్ణి
నలత్తుగు వేందరు ళ్ళాల్లారై పొర్రుం
నిలత్తు నిలైకొళ్ళాక్కాలరే కాణిన్
ఉలక్కైమేల్ కాక్కై యెన్ పార్.

ఈ లోకంలో కొందరు వారి కుండే సంపదను ఇంకా ఎక్కువ చేసికోవడానికి రాజులను ధనవంతులను ఆశ్రయిస్తారు. అయితే ఎప్పుడు వారినాశ్రయించుకొని ఉండక అటు ఇటుగ తిరిగి నష్టపోతారు. వీరి బతుకు 'రోకటి మీది కాకి' వంటిదే. (వడ్లు దంచేటప్పుడు రోకలి నిలకడగ ఉండదు. కాబట్టి కాకి కూర్చోడానికి వీలుండదు. రోటిలోని నూకలను తినేదానికి సాధ్యం కాదు.)

## నిలకడ లేక సుఖం లేదు

చ. ధనము గడింప (గోరిన నుదార మనస్కు వదాన్యు నాశ్రయిం
చిన ధనవంతుడౌను ఫలసిద్ధియు గాంచును గాని లుబ్ధు నీ
చుని కడ చేరిన న్యశము శూన్యము కష్టము లబ్బ మ్రొక్కబో
యిన గుడి మీద (గూలినటు లెద్దడిబాధలు గల్గు మిత్రమా!

ధనం సంపాదించాలంటే ఉదార స్వభావం గలవాడిని, దానశీలుని ఆశ్రయిస్తే తగిన ఫలం లభించి ధనవంతుడుగావచ్చు. అట్లు గాక లోభిని, నీచుని, ఆశ్రయిస్తే కీర్తి కాదు కదా బాధలు మిగులుతాయి. దేవుని మొక్కడానికి గుడికి పోతే ఆ గుడియే మీద పడి ప్రాణాలు తీసినట్లువుతుంది.

మూలానికంటె భిన్నమైన అనువాదమిది. ధనవంతుని ఆశ్రయించినా నిలకడగా లేకపోవడం వల్ల నాశనమవుతాడని మూలం. ఇది అనువాదంలో లేదు. దానశీలుడు లోభి వీరి తారతమ్యం తెలుగులో చెప్పబడింది., మూలంలో విది లేదు.

నూతనమైన ఉపమానంతో విషయ సమన్వయం చేసిన పద్ధతి రమ్యం.

## 158. తం కరుమత్తై త్తామే కడైప్పిడిత్తల్

తలై క్కొణ్డ తంకరుమమ్తామడి కొణ్డు
కడైప్పిడి యిల్లాదార్ పాల్వైత్తు క్కడైప్పిడి
మిక్కోడి విట్టుత్తిరియన్, అదుపెరి
త్తుక్కోడి క్కాట్టి విడుమ్.

సోమరియై తన పనిని మరొకరికప్పజెప్పివారా పనిని చేసి పెట్టుతారనుకొని, అట్లు కాకపోతే తత్తర పడడం వలన ప్రయోజనం లేదు. కార్యం నెరవేరదు.

## తమ పనిని తామే చేయాలి

చ. తన పని తాన చేసికొని ధన్యత నొందుట మేలుగాని యొ
క్కని కధికార మిచ్చి తన కార్యము వానికి నంట గట్టినన్
ఘనతయు (గూలు కార్యము వికారము చెందును పాచకుండు కో
తిని గని తెచ్చి వంట పని దీర్ప నమజ్ఞ యొసంగు కై వడిన్.

తన పనిని తానే చేసుకోవడం మేలు. ఆపనిని ఇతరులకప్పజెప్పితే- అదివాడు చేయకపోతే- పోయేది మన గౌరవమే. వంటవాడు కోతిని పురమాయించి వంట చేయించడం వంటిదే అవుతుంది.

మూలమున నిదర్శనం కంటె అనువాదంలో చెప్పబడిన ఉపమానం వలన భావ స్పష్టత ఉంది. కవి స్వతంత్ర్యాను వాదానికిది చక్కని తార్కాణం.

## 159. తమ్మాల్మడి వద్దై తామే సెయ్దల్.

తమ్మా ల్మడి వదనై త్తా మాట్ట్రి చ్చెయ్కాల్లార్
పిన్నైమ్ ఒరువరాల్సె య్యిత్తు మెన్ట్రిరుత్తల్
సెన్నైమ్ రరువి మలైనాడ! పాయ్ప్పవో
వెన్నీరు మాడాదార్తీ.

జలపాతాలు గల పర్వత భూములకధిపతి యగువాడా! విను. మనవలన అయ్యేపనులను చేయమని ఇతరుల కిచ్చి వారు చేసేదాకా కాచుకోనుండడం వేడి నీటితో స్నానం చేయలేని వారిని నిప్పులో దూకమనడమే అవుతుంది.

### తమ వలన అయ్యే పనిని తామే చేసుకోవాలి

చ. మగటిమి మీఱ కార్యమును మాన్యత ఁజేసెద నంచు నెల్లరున్
బొగడ(బగల్భ)ముల్పలికి పోయి పనిన్ బొనరింపలేకనె
వ్వగగొని బంటులన్పను పవర్తిలనేరదు తాను బోయిమ
జ్జిగ లభియింప మిన్ బెరుగు చిక్కునె చీటి లిఖించి పంపినన్.

మిక్కిలి పౌరుషంతో పనులు సాధిస్తానని అందరి ముందు ప్రగల్భాలు పలికి చివరికా పనిని చేయలేక సేవకుని నియోగిస్తే ఆ కార్యం పూర్తి అవుతుందా? తానై పోయి అడిగినపుడు మజ్జిగ దొరకకపోతే పెరుగు పంపించండని పరుల వద్ద చీటి పంపిస్తే లభిస్తుందా?

మూలానికంటె కొంచెము భావవైశద్యమున్న అనువాదమిది. తెలుగు నుడికారపు సొంపు ఇందు విన్పిస్తుంది. రాయలసీమ జాతీయ ప్రయోగం గమనార్హం.

## 160. అల్లలై ము యర్చియాల్ నీక్కల్

ముళుదుడన్ముమ్నే వగుత్తవ నెన్ట్రు
తొళు తిరందక్కణ్ణే ఒళియుమో అల్లల్?
ఇళు గిన్నానా గాప్పతిల్లైయే మున్నమ్
ఎళు దినాన్ ఓల్లై పళుదు.

పుట్టక పూర్వమే మన రాత వ్రాయబడిందని తలచి దేవుని ప్రార్థించుట వలన మాత్రమే దుఃఖం దూరమవుతుందా? కాచుటను వదిలిపెట్టిం తరువాత కాపరి పశువులను పట్టించుకోడు. తాటాకులో తప్పులు వ్రాసినవాడు మరల దానిని సరిదిద్దగలడా?

## ప్రయత్నము వలన పని సాధింపవచ్చు

చ. ఎవడు జగంబులన్ని సృజియించును బ్రోచు హరించువాడె మా
నవునకు ( గల్గు నా పదలణంచును గావున యత్న కార్య భా
రవహము మేలు కాదని తిరస్కృతి సేయగరాదు గిన్నెలో
వివిధ పదార్థముల్గలుగ వే తినకుండిన పొట్ట నిండునే?

సృష్టి స్థితిలయాలకు కారణకర్తయైన భగవంతుడు అన్ని ఆపదను పోగొట్టును అని అనుకొని మానవ ప్రయత్నాలేవి చేయక ఉండరాదు. గిన్నెలో అన్నీ ఉన్నా తింటేనే కదా ఆకలి తీరుతుంది. గిన్నెలో నుండి తీసి తినే ప్రయత్నముండాలి కదా అని సారాంశం.

యథా మాతృకం. మూలభావం అనువాదంలో గల ఉపమాన సమన్వయం వలన స్పష్టమైంది.

## 161. పాదు

ముడిందదఱ్కోల్లై ముయఱ్చి, ముడియా
తొడిందదఱ్కోల్లై పెరుక్కమ్, వడిందఱ
వల్లదఱ్కోల్లై వరుత్తమ్. ఉలగినుళ్
ఇల్లదఱ్కోల్లై పెయర్.

ఒకనిచే కార్య సిద్ధి అయిన తరువాత ప్రయత్నం అవసరం లేదు. ప్రారంభించి చెదిరిన పనులను సాధించడానికి ప్రయత్నమవసరం లేదు. దోషం లేకుండా పని పూర్తి అయినందువలన చింతపడవలదు. ప్రపంచమున ఉనికి లేని దానికి పేరు లేదు కదా!

## సామాన్య విషయం

తే. గీ. అయిన పనికి లేదు ప్రయత్న బాధ.
పనియుగాకున్న చింతించి ఫలము లేదు.
కార్య సిద్ధిని తెలియదుకష్ట మరయ
లేని వస్తువుకు పేరు లేదు భువిని.

పని జరిగిపోయిన తరువాత ప్రయత్న బాధ వుండదు. జరగని పనికై చింతించిన ఫలితముండదు. కార్య పూర్తితో కష్టం తెలియదు. ప్రపంచంలో (ఉనికి = presence) లేని వస్తువుకు పేరెలా ఉంటుంది.

యథా మాతృకం.

## 2. కరుమమ్ముడిత్తల్

### 162. ఎట్ట పెట్టి ఒళుక్కి కరుమమ్ముడిత్తల్

సెప్పిరార్ప్పోత్త సిదైయమది ప్పార్క్కుమ్
పాయ్స్నిరార్ పోన్షు. పొరుళై ముడిప్పార్ క్కుమ్
అన్ని రవరవర్క్కుత్తక్కాం గొళుగుపవే
వెన్నిరిట్టణ్ణీ రైళిత్తు.

కార్య హాని తలపెట్టే శత్రువుతో మంచి వానివలె నటించి వానిని దూరం చేయాలి. కార్యసిద్ధికి ప్రయత్నించే వారితో మనకాపనిలో ఎట్టి ఆసక్తి లేనట్లు ప్రవర్తించి ఆపని సాధించుటకు త్వరపెట్టాలి. ఎప్పటికప్పుడు సమయానుకూలంగా మెలగు వాడే బుద్ధిమంతుడు. వేన్నీళ్ళకు తగినట్లు చన్నీళ్ళు కలపడమంటే ఇదే.

## III - 2. కర్తవ్య పాలనము

ఉ. మేటి సహాయ మున్నెరపు మిత్రుని కిష్టము లేని మాటలా
రాటము వెట్టు శత్రుని రంజిలు మాటలు వల్కి కార్యమున్
సూటిగ దీర్ప సద్రుశము చొప్పడునుష్ణ జలంబు నార్చిచ
న్నీటిని గాచి యుర్వ్రజలు నెమ్మది స్నానము చేయుకైవడిన్.

సహాయం చేస్తున్న స్నేహితునికి అయిష్టమైన మాటలు ఆవేదనను గలిగిస్తాయి. కాని శత్రువునకవి ప్రీతిపాత్రములవుతాయి. ఇట్టి ప్రవర్తన వలన కార్యాన్ని సాధించుకోవచ్చు. వేడినీటిని చల్లగా చన్నీటిని వేడిగా సందర్భానుకూలంగా చేసికొని స్నానం చేస్తారు కదా!

భావమున కొంచెం భేదమున్న అనువాదమిది. శత్రువులను దూరంగా ఉంచి, సహాయకుల సద్వినియోగ పరచుకొని కార్య సాధన చేసికోవడం కర్తవ్య మని మూలభావం. వేడి నీటికి చన్నీళ్ళుతోడగునని అన్వయించబడింది.

అనువాదంలో అట్లుగాక సమయానుకూలంగా స్నేహితులకయిష్టాలను గలిగించి శత్రువుల నిచ్చకమును పొంది కార్యాన్ని సాధించుకోవచ్చు. సందర్భాన్ని బట్టి (వేసవి, శీతాకాలం) వేడినీటిని చల్లగ, చన్నీటిని వేడిగా చేసికోవడం సహజమని అన్వయించబడింది.

భావ స్వాతంత్ర్యంతో చేసిన రచన యిది.

## 163. ఆదరవాన వర్రై విరోదిత్తలాల్విళై యుమ్మోడుది

తామాట్ట కిల్లాదార్తాం జారప్పట్టార్రై
త్తీమాట్ట త్తా తీషైప్పడుత్తిట్టేమాప్ప
మున్నేట్టు కొణ్డు మురణంజిప్పోవారే
ఉణ్ణోట్ట గలుడ్డై ప్పార్.

తనకసాధ్యమైన పనులను చేయుటకై సహాయానికి వచ్చిన ఆప్తులతో విరోధం చేసికొని అందుకై భయపడి పారిపోయేవాడు ఉంటే అది తాను భుజించే పాత్రను తానే పగుల గొట్టు కొనుట వంటిది' అవుతుంది.

### సహాయపడే వారితో విరోధం చేసికోవడం వలన కీడు గలుగుతుంది.

తే. గీ. ప్రాపుప్రోపు నొసంగిన ప్రాణమిత్రు
తోడ బగబూని భయపడి తొలగిపోవు
దేబె యెందుకు కొఱగాడు తినెడికూటి
యందు మట్టిని వేసికొన్నట్టి వాడే.

ఆదరించి ఆశ్రయమిచ్చిన ప్రాణస్నేహితునితో పగబట్టి ఆపై భయపడి పారిపోయేవాడు మూర్ఖుడు.వాడెందుకు పనికిరాడు. తినే కూటిలో మట్టి బోసుకొనేవాడి వంటివాడే అవుతాడు.

ఇందులో భావసాదృశ్యముంది. ఉపమాన విషయంలో రెంటికి భేదముంది.' ఆప్తుల విరోధించుకొని భయపడి పారిపోవడం తినే పళ్లెమును పగులగొట్టుకోవడం వంటి' దని మూలం. అంటే ఇరువరికి సఖ్యత యేర్పడదనుట సారం.

తెలుగులో అట్లుగాక తినెడి అన్నమందు మట్టిని పోసుకొనుట అని గలదు. మట్టిని తీసివేసినట్లుగా విరోధాన్ని తొలగించుకొంటే మరల ఆప్తులు సన్నిహితు లౌతారను భావం ఉన్నది. అనువాదమున ఉన్న భావం ఆదర్శనీయం. ఆదరణీయం.

## 164. ముదఆామల్నల్లవార్రైయాల్ కరుమమ్ కొళ్ళల్

పుర్రై యక్కలందవర్ కణ్ణుమ్కరుమమ్
ఉర్రై యిన్వ్వాళువాతువప్పవే కొళ్గ
వర్రై యగనాడ! విర్రై యిఱ్కరుమమ్
సిద్రైయుమ్: ఇడా య్వ్విడుమ్.

కొండలోయల కధిపతి యగువాడా! విను. మంచివాడైన ఒక మిత్రునికి ఒక పనిని అప్పగించినా చాల జాగరూకతతో మచ్చిక మాటలు జెప్పి ఆకార్యాన్ని సాధించుకోవాలి. మన మిత్రుడే కదా! అని చులకనగ చూస్తే కార్యం చెడిపోతుంది.

### మంచి మాటలతో పని చేయించుకోవాలి

చ. కలిమి బలంబు గల్గు తన గాదిలి మిత్రుని తోడనైన శీ
తల మధురోక్తులంబలుక దథ్యము కార్యము సిద్ధి యౌ కటూ
క్తుల నలయింప కార్య మనుకూలత గాంచునె వృక్ష జాలముల్
సలసలకాగు నీరిడిన చచ్చును గాక ఫలంబు లిచ్చునే.

సంపద శక్తి సామర్థ్యాలు కలిగిన స్నేహితుడైన ఆతనితోను మంచి మాటలు పలికి యే కార్యాన్ని సాధించుకోవాలి. పరుషంగా మాటాడుట వలన పని జరుగదు. చెట్లకు సలసలకాగే వేడినీళ్లను పోస్తే అవి చచ్చిపోతాయి. ఫలాలనియ్యవు.

భావం యధాతధంగా గ్రహించబడింది. మూలంలో లేని చక్కని ఉపమానం చేర్చబడి భావం స్పష్టం గావించబడింది.

(లేదా)

ఉ. మిత్రుని తోడనైన కడుమేల్మి ప్రియోక్తుల గౌరవంబు తో
శాత్రవ మేది పల్కగొన సాగును కార్యము దంభ వృత్తినే
మాత్రము పల్కిన న్గడుసు మాటలు కార్యము కాదు ధాత్రిలో
నాత్రము తోడ (జేయు పనులన్నియు నాశనమే కదా సఖా!

మిత్రుడైనా సరే మంచి మాటలతో గౌరవంగ నడుచుకొంటేనే కార్యం సాగుతుంది. దంభోక్తులు పలికి గడుసుదనం చూపిస్తేఏపనీ జరుగదు. ఆత్రంతో ఏ పని చేసినా నాశనమే అవుతుంది.

మొదటి పద్యంలో ఉపమానమున్నది. రెండవది యధా మాతృకం.

## 165. ఉళ్లైయ ఉర్రైయాదు ఉఱుది కొళ్ళల్

నిలై ఇయ పణ్పిలార్నేర్గల్ల రెన్రో
న్ముళ్లైయ ఉర్రైయా తుఱుదియే కొళ్గ
వళై యొలి ఇంబాలాయ్! వాంగి యిరుందు
తొళై పెణ్ణా రప్పుంది న్నార్.

నిడుదైన కురుల్ని ఐదు విభాగాలుగా చుట్టి అలంకరించిన నీలవేణీ! విను. తినడానికి గారెలిస్తే అందులో ఎన్ని రంధ్రాలున్నాయని ఎంచకూడదు. నీతినియమాలు లేని వారి యందెట్టి మంచిగుణాలు లేవనుకొని వారిని నిందించరాదు. వారియందుకూడ గమనించి చూస్తే కొన్ని మంచి గుణాలుంటాయి.

### నిశ్చయ బుద్ధితో న్యాయాన్ని తెలిసికొనుట

తే. గీ. న్యాయపతి చెంత (జేరిన న్యాయంబుగోర
వలయు నేగాని వలదు తప్పులను బట్ట
తినుట కొసగిన వడలను దినక రంధ్ర
మేల పెద్దది యంచేడ్చు బేల(గలడె.

న్యాయాధిపతి దగ్గర చేరినపుడు న్యాయం జేస్తున్నాడా అని చూడాలికాని తప్పులు పట్టుటకై వెదుకరాదు. తినడానికిచ్చిన వడలో రంధ్ర మెందుకింత పెద్దదిగా ఉన్నది అని విచారించడం తెలివి తక్కువతనం. ఏది ముఖ్యమో దానినే చూడాలి కాని ఇతరములైన వానిని పట్టించుకోరాదని సారాంశం.

యధా మాతృకం. తెలుగులోఉపమానం సమగ్రంగ సమన్వయింప బడింది. కాబట్టి ప్రధాన భావం చక్కగా అర్థమౌతున్నది.

## 166. పిఱరిడ మ్పొఱలాన న్నైమ్మ యై సమయ మఱిందు పెఱుదల్

అన్బిన్నెగిళ వళి పట్టు క్కొళ్వాదు
నిన్రు పొళుదు దిన్మ్మ డి విత్తు క్కొళ్వదు
కన్రు విట్టాక్క ఱక్కుమ్ పోళ్లి ల్కఅవానాయ్
అంబు విట్టాక్క ఱక్కు మాఱు.

ప్రేమతో నాదరించి, అనుగుణంగా నడుచుకొని పనులు చేయించుకోవాలి. అట్లుకాక కూర్చున్న చోటి నుండి కదలక పరుషంగ పలికుతూ పనులను పురమాయిస్తే కార్యం చెడిపోతుంది. దూడను దగ్గర పెట్టుకొని అనునయిస్తేనే అవు పాలిస్తుంది కాని బాణాలతో కొట్టి హింసిస్తే పాలివ్వదు సరికదా చచ్చిపోతుంది.

## సమయానుకూలంగా పనులు చేయించుకోవాలి

చ. అడకువ గల్గి శాంతి సమయంబు నెఱింగి వదాన్యుతో భయం
పడక యభీప్సితంబు దెలుపన్గన కోర్కె ఫలించుకాని ప్రము
క్కడి వలె వేళ లేక యడుగన్ వెతగల్గును గాదె వత్స ముం
గుడుపక చన్ను చేపొదవ గొట్టిన లాభ ముండునే?

దాన శీలుని దగ్గరికి పోయినపుడు సమయం గుర్తించి అణకువగా భయం లేకుండా కోరికలను తెలిపితే కార్యం ఫలిస్తుంది. అట్లు కాక సమయ సందర్భాలు కని పెట్టక అడిగితే బాధే మిగులుతుంది. కార్యం ఫలించదు. దూడ కుడిస్తే ఆవు పాలను చేపనిస్తుంది కాని కొట్టితే కాదుకదా!

యధా మాతృకం. అయితే భావవ్యక్తీకరణంలో కొంత భేదముంది. తెలుగులో 'దాన శీలుని చేరిన ' అనియు 'అవునుకొట్టిన' అనియు వున్నది. మూలంలో 'ఒకరిని సమీపించిన' అనియు 'గోవును చంపిన' అనియు వున్నది. తెలుగున మార్పులో ఔచిత్యం భావ సారళ్యం వుంది.

## 167. సోంబనై ఏలియ కారియమ్ముడివు పెఱాదు.

ముడియ్యై విపం గొళ్ళిన్ మట్ట్రో కరుమమ్
ముడియాద వాఱేముయలుమ్-కొడియన్నాయ్!
పారిత్తవనై నళిందు తొళిల్కోడల్
మూరి ఉళుదు విడల్.

లతాంగీ! విను. సోమరి పోతుకు ఒక పని చెప్పితే ఆపనిని ముగించడానికి వీలు లేని ప్రయత్నాన్నే అతడుచేస్తాడు. మాటి మాటికి అతనిని పురికొల్పడం కష్టం. ముసలి యెద్దును కట్టి చక్కగ దున్న గలమా?

## సోమరుల వలన పనులు జరుగవు.

ఉ. వెంగలిం గొని కార్యము న్నెఱ వేర్ప బూనిన సాగునే.
పంగు వెక్కఁగ నేర్చునే ఘన పర్వతంబవలీలగా
కొంగ కన్నులు మూసికొన్నను గోపతిం బొడగాంచునే
దొంగ యెద్దును కాడిఁ గట్టిన దున్ననే యది చక్కఁగా?

మూఢుని చేత పనులను చేయించగలమా? కుంటివాడు పర్వతాన్నెక్క గలడా? కొంగ జపం చేసినా ఈశుని తెలిసికోగలడా? దొంగ యెద్దును కాడిగట్టినా అది చక్కగా దున్నగలదా? చేయలేనివారి చేత పనులు చేయించలేము అనేది సారం.

మూలభావానికి స్వతంత్రంగా కొన్ని నిదర్శనాలను చేర్చి కవి తెలుగున పద్యం రచించారు. మూలంలోని 'సోమరివాని చేత పనులు చేయించలేము' అనే విషయం తెలుగులో లేదు. అయినా భావ స్వాతంత్ర్య ప్రకటించిన రచన యిది.

## 168. కాణి కొడామల్కారి యమ్మిడి యాపై

అణియాక్కొణ్ణ కరుమమ్పది ట్టాణ్ణుమ్
పాణిత్తె సెయ్ప వియంగొళ్ళిన్ - కాణి
పయవా మల్సెయ్వారార్? తంజాగాదేన్నుమ్
ఉయవా మల్సేఅలో విల్.

తమ బండే అయినా కష్టపడందే పోదు. అట్లే తామే ఇరుసుగ (ముఖ్యంగ) ఉండి చేయదగిన పనులను ఇతరులకప్పజెప్పితే ఆ పని పది సంవత్సరాలకు కూడ పూర్తిగాదు. చిన్న పని యైనా తమకు లాభం లేనిదే ఎవరు చేయరు కదా!

## సొంత లాభం లేనిదే ఎవ్వరు ఏ పనీ చేయరు

ఉ. నింద్యమైన తృష్ణయను నీరు గలట్టి జగత్సరోవరం
బందు మనుష్య మీనముల నర్థపుఁ గాలము చేతఁ బట్ట బెం
పొందును సర్వ కార్యములు నూరక యుండిన గావు కార్యముల్
కందెన లేని బండి కిఱుకఱ్ఱని కూయును గాక పాఱునే?

నిందింప దగ్గ కోరికలనే నీరు గల ఈ ప్రపంచ సరోవరమందు, కోరికలనే గాలాలకు మానవులనే చేపలు పట్టుబడడం వలన అన్నికార్యాలు జరుగుతున్నాయి. ప్రయత్నాలే లేకపోతే ఏ ఫలితాలు నెరవేరవు. కందెన వేయని బండి 'కిఱ్ఱు కఱ్ఱు' అంటుందికాని సజావుగ నడునదు కదా!

స్వతంత్ర భావం గల రచన. అనువాదకుడు కవి పండితుడనుటకిది చక్కని నిదర్శనం. మూలంలో లేని రూపకాలంకారము అనువాదంలో వాడబడింది.

## 169. కారియమ్సెయ్యువనై ఎచ్చరిత్తల్

విట్టు కరుమయ్సె యవైత్త పిన్నరుమ్
ముట్టాతవరై వియంగోళ ల్వేణ్డు మాల్
తొట్ట క్కాల్మాళ్‌గుమ్ తళిర్ మేలేనిఱ్పినుమ్
తట్టామల్సెల్లాతుళి.

పలుచటి మెత్తని చిగురాకుపై కూడ ఉలిని అదిమితే కాని లోనికి దిగదు. అట్లే కార్య నిర్వహణ సామర్థ్యం గలవానికి పనిని అప్పగించినా ఆ కార్యాన్ని ప్రోత్సహించడానికి మరొకనిని నియమించక తప్పదు.

### కార్య నిర్వహణకు పురికొల్పుట

కం. పని సేయనొకని బనిచిన
వెనుకను పురికొల్ప వలయు వేఱొక్కనిచే
ఘన దీపము వెలిగించిన
వెనుకన యెగ ద్రోయవు వేసెడు భంగిన్.

ఒక పనిని చేసే దానికి ఒకనిని నియమిస్తే ఆతనిని పురికొల్పే దానికి మరొకనిని నియమించాలి. దీపాన్ని వెలిగించినా ఎగద్రోయు పుల్ల అవసరం కదా!

ప్రధాన విషయంలో సాదృశ్యముంది. కాని ఉపమానం గ్రహించడంలో రెంటికి భేదము వుంది. తెలుగున చెప్పింది రమ్యతరమై భావ స్పష్టత గలిగించింది.

## 170. కయవర్మేల్ కారియమ్వైత్తవర్ నన్మై యడై యార్

కాట్టిక్కారు మమ్కాయవర్మేల్ వైత్తవర్
ఆక్కువ రాట్టు ఎమక్కొన్తే అమర్ద్నిరుత్తల్
మాప్పురై నోక్కిన్ మయి లన్నాయ్! పూసయ్యై
క్కాపిడు దల్ పున్ మీన్తలై

ఓ కురంగ నయనా! నెమలి వంటి వర్ణములు కలదానా! విను. వంచకునిని పనిజేయ నియమించి ఫలితాన్నికై కాచుకొని ఉండడం పిచ్చిపని. ఎండిన చేపకు పిల్లిని కాపలాపెట్టడం వంటిదే యది. వంచకుడే లాభాన్ని అనుభవిస్తాడు కాని స్వామికి అందజేయడు.

## నీచునికి పనులప్పగించేవారు ఫలితాన్ని పొందరు

కం. పాలసునొక పనికనిచిన
నేలికగు ముప్పు కార్య మెంతేని చెడున్
మేలు కలుగంగ నేరదు
పాలకడ పిల్లినునుప భద్రంబగునే?

మూర్ఖుని ఒక పనికి పంపితే యజమానికే ముప్పు. కార్యం చెడిపోతుంది. మేలు కలుగదు. పాల దగ్గర పిల్లిని కాపలాపెట్టితే భద్రంగా ఉంటాయా?

భావము నందు సాదృశ్యమున్నది. అయితే ఉపమానాలను గ్రహించడంలో కొంచెం భేదము కలదు. ఆయా భాషలయందలి జాతీయాలననుసరించి ఉపమానాలు గ్రహింపబడ్డాయి.

## 171. కరుమమ్జెయ్య అరివుళ్ళారై నియమిత్తల్.

తెట్ట అఱివుడైయార్ క్కల్లాల్తిఱ నిలా
ముట్ట లై నాడి క్కరుమమ్జెయు వైయార్
కట్టా న్టిందు కసడట్ట కాలైయుమ్
ముట్ట దన్ పొట్టే మ్బల్ నన్ను.

వివేకం లేని వాళ్ల నెవరు పనులు చేయడానికి నియమించరు. విద్య గడించి తెలివి తేటలను అభివృద్ధి చేసికోదలచి దానికై శ్రమించేవాడే ఉన్నత స్థితికి రాగలడు. విద్య నేర్చిన వాడైనా విచక్షణాజ్ఞానం లేనివాడు పనులను చేయలేడు.

## బుద్ధి మంతుని పనులు చేయడానికి నియమించుట

తే. గీ. విద్య గలిగి వివేకంబు వెలయకున్న
నతనితో చెప్పరాదు కార్యంబు తెఱగు
విద్య లేక వివేకియై వెలయ (జాలు
తావి లేని కడానియై తనరు గాదె.

విద్యావంతుడైనా వివేకం తెలియని వానికి కార్యభారాన్ని అప్పజెప్పరాదు. విద్య రాని వాడైనా వివేకవంతుడికి పనులప్పజెప్పవచ్చు. వాసన లేకపోయినా అపరంజి శ్రేష్ఠమైందే కదా!

మూలంలో ఉపమానం లేదు. తెలుగులో ఉపమానం వాడినందున భావ స్పష్టత గలిగింది.

## 172. కట్ట్ర వన్ముక్కు కొడుత్త పొరుళ్

ఉట్టాన్ ఉట్టా అన్ ఎన్నల్వేణ్డా- ఒణ్ పొరుళై
కట్టానై నోక్కియేకై విడుక్క- కట్టాన్
కిళ వన్మరై కేట్కుమ్ కేళానైనినుమ్
ఇళ వన్మైరు తుణ్డ ఉప్పు.

ఎద్దులకు ఉలవలు మొదలగు వాటిలో ఉప్పు కలిపి మేపితే వాటికి రోగాలు రావు. అవి యజమానికి తల ఆడించి పనుల్ని చేస్తాయి. ఒకడు నేర్పరి అయితే మనకు బంధువా కాదా? అని ఆలోచించవలసిన పని లేదు. మూల ధనానికి ముప్పు రాకుండ నేర్పరి యజమానికి పనులు చేసిపెట్తాడు.

### నేర్పరికి పనులప్పగించుట

కం. సుగుణుడు వివేకి చదువరి
యగు తగవరి పనికి (బూననతనికి నర్థం
బొగి నిచ్చుట యన రొట్టె వి
ఱిగి నేతను బడిన గతి యదృష్టముగాదే.

మంచివాడు, వివేకి, విద్యావంతుడైన వానికి పనులప్పజెప్పి సంపదల నొసగినచో తప్పక వృద్ధి అవుతుంది. రొట్టె విరిగి నేతిలో పడితే మంచిదేకదా!

నేర్పరికి పనులప్పజెప్పిన మంచి ఫలితం కలుగుతుందనేది సారాంశం. మూలంలో ఒక విధంగా అనువాదంలో మరో విధంగా ఈ విషయం చెప్పబడింది. మూలంలోని ఉపమానానికి అన్వయ క్లిష్టత ఉంది. అనువాదంలో సమన్వయ పూరకమైన చక్కని ఉపమానముండుట వలన భావ సారళ్యము వుంది.

## 173. కరుమమ్మెయ్య అయోగ్గియరై వైయామై

కట్టు డై త్తాక్క కరుమమ్మె య్యవైప్పిన్
పట్టుణ్డా ంగ్ాడు మ్పరియార్ రై వైయఱ్క
తొట్టారై ఒట్టా ప్పొరుళిల్లై; ఇల్లై యే
అట్టారై ఒట్టాక్కలమ్.

చేతితో తాకిన వారిని అంటుకోకుండా ఈ ప్రపంచంలో ఏ వస్తువు ఉండదు. వంట చేసేవాడు పాత్రలను అంటుకొనే చేయాలి కదా! అట్లే ఒక పనిని ఒక వ్యక్తికి అప్పజెప్పినపుడు ఆ పని వలన వచ్చే లాభాన్ని కొంత అతడు పొందుతాడు. ఫలితం మాత్రం అనుభవించి పారిపోయే మనుషులకు బాధ్యతల నీయకూడదు.

### యోగ్యులనే పనులు చేయడానికి నియమించాలి

తే. గీ. కార్య ఫలిత మనుభవింప ఁగాచి యున్న
వాని కా పని నియమింప హాని గలుగు
నతడు నేకార్థ సమవేతు డగుట వలన
యాచకోయాచక శ్శత్రువనరె బుధులు.

ఒక పనిలో ఫలితాన్ననుభవించడానికే కాచుకొని ఉండే మనిషికా పనిని అప్పగించరాదు. అందువలన నష్టమే గలుగుతుంది. పని చేసే వ్యక్తి సొంత లాభాన్ని చూసుకొంటాడు. భిక్షగాడికి భిక్షగాడు శత్రువని పెద్దలు చెప్పి ఉన్నారు కదా!

తెలుగులో ఉండే స్పష్టత తమిళంలో లేదు. సంస్కృత సూక్తిని చేర్చినందున భావం మరికొంత స్పష్ట పడింది. కవి పాండిత్య ప్రతిభ ద్యోతక మౌతున్నది.

## 174. నన్మై యిల్లాద వనై క్కారి యత్తి నిన్ఱు కళై యుమాఱు

నాట్టి క్కొళ ప్పటార్నన్మై ఇలరాయిన్
కాట్టి క్కళైదు మెన వేణ్డా- ఒట్టి
ఇడమ్పట్ట కణ్ణాయ్! ఇఱుక్కమై యాట్టై
ఉడమ్బుడుత్తు వెళవుణ్డారిల్.

తాము పెంచిన గొర్రె పోతు తమకక్కరకు రానప్పుడు, దానిని చంపుటకు ముందే దాని రక్తాన్ని యాగంలో వేల్చుట లేదు. తాము చేర దీసిన వాడసమర్థుడని తెలిసినపుడు, అతని లోటుపాట్లను పదిమందికి తెలియజెప్పుట కంటె రహస్యంగా ఆతనిని పని నుండి తప్పించడం మంచిది.

## ఉపయోగం లేని వారిని పనులనుండి తొలగించాలి

చ. కృషి యొనరించి కార్యము నొకింతయు ఁజేయక కీడు సేయువి
ద్విషుడు నిజాశ్రయుండయిన వేగ వెలార్చుట యొప్పు వానిపై
మిషగొని నల్వురున్న యెడ మేలము చేయుట నీతి బాహ్యమా
విష కుజమైన దాఁబెనుచు వృక్షము నుందెగవ్రేయ వచ్చునే.

కష్టపడి పని చేయలేక నష్టాన్ని గలిగించే వానిని వెంటనే ఆపని నుండి తొలగించాలి. నలుగురి ఎదుట ఆతని లోపాలనెత్తి చెప్పినవ్వులపాలు చేయడం నీతిగాదు. తాను పెంచినది విష వృక్షమైనా నరికి వేయడం ధర్మమా?

మూలాను సరణమైన అనువాదం. ఉపమానం గ్రహింపచడంలో మూలాతిరిక్తం వున్నది. సంస్కృత సూక్తికి తెలుగు అనువాదం మిది. తెలుగు రచనలో భావ స్పష్టత వున్నది.

## 175. వంజగర్ దూరత్తిలేవప్పట్ట కరుమ ముడిత్తదు త్తిరుంబార్

అగం తూయ్మై యిల్లారై అట్టప్పెరుక్కి
ఇగం తూళి విట్టి రుప్పిన్ అప్పాదాల్- ఇగందు
నన్నైందు తెరియా నా య్నాళ్గయత్తూళ్ యామై
న్నైందువా ఎన్ట్టు విడల్.

గొప్ప వారిని పొగడుతూ కపటులను దూరంగ ఉంచితే ఏ కార్యానికి భంగం గలుగదు. తాబేలును దూరంగా ఉండే మడుగులో చేర్చడం మంచిదే.కదా!

## వంచకుని దూరంగా ఉంచి కార్యం సాధించాలి

చ. కపటపు మైత్రిఁ జూపి కడు గౌరవ మొప్పగ వచ్చి నీకునే
నుపకృతి సేయు వాడనని యుబ్బి ముఖస్తుతి సేయునట్టి యా
కృపణుని కర్థమిచ్చి పనికేగుమ యంచన రాదు నక్కక
చ్ఛపమును స్నానమాడి తన చక్కికి రమ్మని పంపినట్లగున్.

మోసంతో స్నేహం చేసి సహాయం చేస్తానని ముఖస్తుతి మాటలు పలికే వంచకునకు సంపద నిచ్చి పనికి పంపరాదు. నక్క తాబేలును స్నానం చేసి తన దగ్గరికి రమ్మని పిలుచుట వంటిదే యిది.

మోసగానిని దూరంగా ఉంచాలి అనేది ప్రధాన విషయం. మూలంలోని భావం అట్లే గ్రహించబడినప్పటికి ఉపమానంలో మార్పు వున్నది. తాబేలు నీటిని కలియబెట్టి నిర్మలత్వాన్ని పాడుచేయునట్లే వంచకుడు కార్యాన్ని చెడిపి వేస్తాడు. తెలుగులో సమన్వయం కుదరని ఉపమాన మున్నది.

## 176. నుణ్ణ అఱివుడై యానుక్కు ఉక్కురు మంకెడుదల్

ఉళై యిరుందు నుణ్ణియ కూఱిక్కఱుమమ్
పురై యిరుంధు వాట్టియాన్ పుక్కాన్ విళిదల్
నిరైయిరుందు మాణ్డ అరంగినుళ్ వట్ట
క్కఱై యిరుందు తార్క్కోళియ పోర్.

ఒక పనిని చేసేటప్పుడు పక్కన నుండే వాళ్ళు "దీనిని సులభంగా ఇట్లా చెయ్" అని హెచ్చరిస్తారు. కొన్ని సూక్ష్మ విషయాలను కూడ ఎత్తి చెప్తారు. తప్పులను సరిచేసుకోవాలి లేదా పనిచేసేవాడు వీటినన్నింటిని సహించాలి.

### సూక్ష్మం తెలియకపోతే పని చెడిపోతుంది.

ఉ. చెప్పువారలనేకులుందురు చేయువాడొక్కడైనలే
డెప్పుడైన నొకండు చేసిన నేవగింతురు గానినే
ర్పొప్ప గాంచరు తప్పులెన్నుచు నుందు రల్పులసూయతో
దప్పు లెన్నెడు వానిలో గల తప్పులుండుట గాంచునే

ఒక పని ఇట్లా చేయి అట్లా చేయి అని చెప్పేవారు పలువురుంటారు. చేసేదానికి ఒక్కరు ఉండరు. చేపట్టి చేసే పనిని అసహ్యించుకొంటారు. అసూయ పడ్తారు. తప్పులెన్నుతారు. నేర్పరి తనాన్ని కొంచెం కూడ గుర్తించరు. తప్పులు ఎన్నేవాడిలోను తప్పులున్నాయని తెలిసికోడు.

మూలంలో ముఖ్యంగా రెండు విషయాలున్నాయి. పని చేసే వాడిలో సులభంగా తప్పులెంచుతారు కొందరు. తప్పులు సరి చేసుకోకపోతే పని కుంటుపడుతుంది. పని చేసే వాడు రెండింట జాగ్రత్తగా ఉండి సహనంతో ఉండాలి అనుట సారాంశం.

అనువాదంలో మొదటి విషయానికి మాత్రమే ముఖ్యత్వమీయబడిం. రెండవ విషయం వదిలిపెట్టబడింది.

## 3. మఱ్ఱై పిఱరఱియామై

### 177. మఱ్ఱైవాన. కారియత్తి లెవర్తైయుమ్మ్నంబుదలాగాదు.

చుట్టత్తార్నట్టార్ ఎన్నచ్చెన్నా రువర్రై
అట్ట త్తాంల్తేఱార్ అఱివుడైయార్-కొట్టప్పుళ్
ఊర్ద్ను లగమ్ తావిన అణ్ణలే యాయినుమ్
సీర్ద్నదు సెయ్యాదారిల్.

గరుడ వాహనుడు, విశ్వస్వరూపుడైన విష్ణుమూర్తి కూడ అతనికి లభించే బహుమానాలకాశపడి పని చేయక మానడు. రహస్యంగా చేసే కార్యాన్ని గురించి ఆప్తమిత్రుడు బంధువైనా అతనికి చెప్పరాదు. బుద్ధిమంతుడైతే రహస్యాన్ని ఎప్పుడు రహస్యంగానే వుంచుతాడు.

## III - 3. రహస్యగోపనము

### రహస్యంగా చేసే పనులలో ఎవరిని నమ్మరాదు

చ. నిరుపమకీర్తి దంబగు పనిన్నొనరింపగ నెంచి యున్నచో
వెరవరి కార్యవేది గుణ వృద్ధుడితండని నమ్మి కార్యమె
వ్వరికిని తెల్పరాదు. తెలుపన్న కెగ్గగు కార్యభంగమౌ
మురియుచు నింటి దీపమని ముద్దిడు కొన్నను మూతి కాలదే?

కీర్తి కారణమైన ఒక మంచి పని చేయదలిచినపుడు ఎవరిని నమ్మి దానిని గురించి చెప్పరాదు. బుద్ధిమంతుడు, పని తెలిసిన వాడు అని ఎంచి ఆపని రహస్యాన్ని ఎవరికి చెప్పరాదు. అట్లు చేస్తే తనకే హాని కార్యభంగం గలుగుతుంది. ఇంటి దీపమే కదా అని ముద్దు పెట్టుకొంటె మూతి కాలకపోతుందా?

గోప్యంగా చేయవలసిన పనులలో ఎవ్వరిని నమ్మకూడదనుట సారాంశం. మూలంలో నిదర్శనంగా చెప్పిన ఉపమానంలో అన్వయ క్లిష్టత వున్నది. తెలుగులో జాతీయముట్టిపడే సామెతను చేర్చినందువల్ల భావస్పష్టత గలిగింది. అనువాదకుడు స్వయంగ కవి పండితుడనుట కిదొక నిదర్శనం.

## 178. మఱైవాన్ సూళ్చియిల్ మాణ్బిలార్ై పీక్కుగ

వెళ్లమాణ్బెల్లా ముడైయ తమరిరుప్ప
ఉళ్లమాణ్బెల్లా ఒరువరై- త్తెళ్ళి
మఱైక్కణ్పిరిత్తవరై మాట్టా తొళిదల్
పఱైక్కణ్ణ డిప్పదు మాఱు.

ఆప్తబంధువర్గంలో అన్యుడొక్కడుండినట్లయితే సామర్థ్యంగా అతనిని దూరంగా పంపించి ఆపై కార్య రహస్యాలను మాటాడాలి. అట్లుకాక, అతడున్నప్పుడే మాటాడితే విషయాన్ని 'దండోరా' వేసినట్లు అవుతుంది.

### ఆప్తులు కాని వారిని తంత్రంగా పంపించుట

తే. గీ. ఆప్తమిత్రునితో రహస్యంబు వెల్ల
డింప నగు నీచుతోఁ జెప్ప గొంపమునుగు
నెఱచి గోప్యంబుగాఁ దిని యెముక మెడను
గూర్చి వేసి కొన్నను నిందె గుడుపకున్నె.

ఆప్తమిత్రుడితో ఎట్టి రహస్యమైన చెప్పవచ్చు. నీచునితో చెప్తే సర్వ నాశనం అవుతుంది. మాంసాన్ని రహస్యంగా తిని ఎముకలన్ని మెడలో తగిలించుకొంటె నిందకాక మరేమి గలుగుతుంది.

అప్తుడు కాని వారితో రహస్యం చెప్పరాదనుట రెండింటను సమానం. కాని మూలంలో సమాజంలోని సామాన్య విషయాన్నెట్లు తంత్రంగ చేపట్టాలో వివరింపబడింది.

తెలుగులో నీచుని చేర దీయరాదని, ఆతనికి రహస్యాన్ని చెప్పరాదని సూటిగ చెప్పారు. చివరిలో చెప్పిన ఉపమానం వలన మూలభావం పరోక్షంగా సూచితమైంది.

గోప్యంగా ఉండవలసిన విషయం బయట తెలిస్తే నింద పడాలి అనేది ఉపమానమందలి భావం.

## 179. అన్బఱియమున్ మఱైయై వెళియిడలాగాదు.

అన్బఱింద పిన్నల్లాల్యార్యార్క్కు మ్తమ్మఱైయే.
మున్బు అఱ్కోడి మొళియఱ్క - తిన్కుఱు వాన్
కొల్వాంగు క్కొత్త పిన్నల్ల తుయక్కోణ్డు
పుల్వాయ్ వళిప్పడు వారిల్.

జింక పారిపోయిన తరువాత దాని మాంసం తినాలనుకొని, ఆ ఆశను నెరవేర్చుకోగలవాడు ఈ ప్రపంచంలో లేడు. అట్లే ఒకవ్యక్తి మనస్సులోని భావాల్ని తెలిసికోక పూర్వమే అతనితో రహస్యాల్ని చెప్పరాదు.

## పరులను గురించి తెలిసికోక ముందె రహస్యాలను తెలుపరాదు

తే. గీ. తన రహస్యంబు లొకనికి వినుచునపుడు
మొదట వాని యోగ్యత శీలముల నెఱింగి
తెలుప ౘగు ౘెల్పరాదని తెలియ టొప్పు
దిగకమునుపె గదా లోతు తెలియవలయు.

ఒకడితో రహస్యాలు చెప్పుటకు ముందేవాని యోగ్యత శీలాలను తెలుసుకోవాలి. నీటిలో దిగే దానికి పూర్వమే లోతు తెలిసికోవడం మంచిది.

ఎదుటి వారి మనస్తత్వాల్ని తెలిసికోక ముందు రహస్యాలు చెప్పకూడ దనుట నీతి.

ఈ విషయాన్ని స్పష్టం చేయడానికి తమిళంలోను తెలుగులోను వేరువేరు ఉపమానాలున్నాయి. తెలుగు నందలి ఉపమానం లోక ప్రసిద్ధం. సులభ గ్రాహ్యం.

## 180. కయువర్కు మఱ్ఱై యుఱై యామై

నయవర నట్టోళుగు వారుమ్మాత్మేట్ట
తుయవాతొళి వారొరు వరు మిల్లై
పుయలైమ్మె కూంద ఱ్పోలం దొడి! సాన్టోర్
కయవర్కు కుఱై యార్ మఱ్ఱై

నీలమేఘాల వంటి కురులు గలిగి, కంకణాలు ధరించిన ఓ యువతీ! విను. స్నేహితులైనా రహస్యం చెప్పితే వారు దానిని పలు రీతిగ పరిశీలించి పలువురికి తెలియజేస్తారు. నీచులకు చెప్పితే బహుళ ప్రచారం చేస్తారు. కావున బుద్ధిమంతు లెవ్వరు అల్పులను చేర్చరు.

## అల్పులకు రహస్యాలు చెప్పరాదు

తే. గీ. సఖుడెఱింగినచో రహస్యంబు దాని
నిజ మెఱుగ కార్యమును గజిబిజి యొనర్చు
నింక నల్పునితో ౘెప్ప నెట్టులగు నా
కరుణ తోడేలు గొఱ్ఱెల కాచురీతి.

స్నేహితుడే అయినా సరే మన రహస్యాలను తెలిసి కొన్నప్పుడే అందరి నిజాలను తారుమారు చేసి కలత కలిగిస్తారు. ఇక అల్పునితో చెప్పితే ఫలితం ఊహించలేం. తోడేలు గొఱ్ఱెలను కాపాడుట అంటే ఇదే.

చక్కగ ఆలోచించి రహస్యాలను స్నేహితునికైనా తెలుపాలనేది ప్రధాన విషయం. తమిళంలో లేని ఉపమానం తెలుగులో చెప్పబడింది.

## 181. సిఱియా రఱింద మఱై వెళిప్పడుమ్

పెరుమలై నాడా! పిఱరఱియలాగా
అరుమఱైయై ఆన్ఱారే కాప్పార్- అరుమఱైయై
నెంజిఱ్సిఱియార్కురైత్తల్, పనైయిన్ మేల్
పంజివైత్తె ఫ్తీ విట్టట్టు.

పర్వత భూముకధిపతియైన ఓ రాజా! విను. రహస్యాల్ని బుద్ధిమంతులు జాగ్రత్తగా కాపాడతారు. అల్పులందరికి తెలియజేస్తారు. తాటి చెట్టుపై నెక్కి దూది వెదజల్లినట్లవుతుందది.

### రహస్యం అల్పులయందు దాగదు

తే. గీ. ఘనుని హృదయంబున రహస్యమునుప నినుప
పెట్టెలో నుంచి తాళంబు వెట్టినట్లు
నీచుకడ మర్మమూరెల్ల నెగడుగాదె
నీటిపై (దైల బిందువు నిలుచు కరణి.

తాళం పెట్టిన ఇనుప పెట్టెలోని వస్తువు వలె గొప్ప వాళ్ళ హృదయంలో రహస్యం దాగుతుంది. అల్పులతో చెప్తే నీటిపై నూనె బిందువు వలె అది అంతట వ్యాపిస్తుంది.

భావ ప్రాధాన్యమున్నది. సాదృశ్యముల చెప్పుటలో మూలముకన్నను భిన్నమగు విషయం వున్నది. మూలంలో నీచులకు మాత్రమే పోలిక చెప్పబడింది. తెలుగులో రెండింటికి పోలిక కలదు.

## 182. పిఱరై నంబి మఱైయై వెళియిట్టవన్ కెడుదల్

విళిందారే పోల ప్పిఱరాగి నిఱ్కుమ్
ముళిందారై తంజమ్ మొళి యలో వేణ్డా
అళిందార్ కణాయినుం మారాయానాగి
త్తెళిందాన్ విళిందు విడుమ్.

స్నేహితుని మనస్తత్వము బాగా తెలిసికొన్నా మనుకొని వారికొక రహస్యం చెప్పినా అది చెడిపోతుందనగా నల్పుల విషయం వేరే చెప్పడం ఎందుకు? ఎవరిని నమ్మరాదు.

### ఇతరులను నమ్మి రహస్యాలు చెప్పడం నాశకారణం.

ఆ.వె. ఎట్టి వానితోడ నేకాంత మాడిన
నెగ్గు కలుగు గాని అగ్గు గలదె
నాల్క దాటనేని నాకలోకము సేరు
ననెడి సూక్తి యెఱిగి మనుట యొప్పు.

ఎంతటి స్నేహితుడైనా అతనికి మన ఏకాంత రహస్యం చెప్పుటవలన మేలు గలుగదు. నోరుజారిన మాట దేవలోకం దాకా చేరుతుందని చెప్తారు. ఇది తెలిసికొని జీవించడం మేలు.

యధా మాతృకం. తమిళంలోలేని సూక్తిని తెలుగు చేర్చి భావాన్వయం చేయుటవలన అనువాదంలో స్పష్టమైన బోధన వున్నది.

## 4. వెరిందు సెయ్దల్

### 183. అవరవర్తు న్బత్తుక్కు అవరవరే కారణమ్

ఆ అమెనక్కొళి తెన్నులగ మాణ్డవన్
మే ఎన్తుణై యఱియాన్ మిక్కునీర్పెయ్ దిళందాన్
నోఒ ముడైయ నొడంగురార్క్కెల్లైయే
తా అమ్తా వారానోయ్.

ఒక్క గొడుగు క్రింద రాజ్యాధికారం చేయాలనుకొన్న బలిచక్రవర్తి కూడ అతనికి రాబోయిన ఆపదను పసికట్ట లేక పోయాడు. అహంభావంతో గురువును కూడ ధిక్కరించాడు. వామనునికి అన్ని సమర్పించి సర్వ నాశనమయ్యాడు. తనకు తానే చేసుకొన్న నపరాధమది.

## III - 4. స్వయంకృతాపరాధము

### తమ దుఃఖానికి తామే కారణం

ఉ. నెమ్మిన భార్గ వుండసుర నేతకు నీతులు సెప్పి
నమ్మకు మంచనన్ దనుజనాథుడెఱింగి యుదాన మిచ్చి స

ర్వమ్మును వమ్మొనర్చుకొనె వానిని బోలి స్వయంకృతాపరా

ధమ్ముగఁ గొంద ఱుర్వినురి త్రాటిని తామె గ్రహింతురక్కటా!

శుక్రాచార్యుడు బలిచక్రవర్తికెన్నో నీతులు చెప్పాడు. వచ్చిన వటువును నమ్మరాదని పలు హెచ్చరిక కూడ చేశాడు. అయినా బలి చక్రవర్తి గురువు మాటలు వినక సర్వస్వాన్ని వామనునికి దానంచేసి పాతాళానికణగద్రొక్క బడినాడు. ఇది అతని చేచేతుల చేసికొన్నదే. ఇట్లే లోకంలో కొందరు తమకు తామే మెడ నురి త్రాటిని తగిలించుకొంటారు.

యథా మాతృకయే అయినా చివర్లో ఒక అర్థాంత వ్యాసాన్ని ప్రయోగించడం వలన మూలంలో కంటె తెలుగులో భావం మెరుగుపడింది.

## 184. పాత్ పారామై యిఖ్వరుమై

నఱ్పాల కట్టారుమ్నాడాదు పొల్లువర్

ఇఱ్పాల రల్లా రియల్బినై మ్ నోవదెన్?

కఱ్పాలింగరువి న్ాడ! మట్టి యా రానుమ్

చాత్ చోరా దారో ఇలర్.

విద్యావంతుడు కూడ కొన్ని సమయాలలో పరుషంగా మాటాడుతాడంటే అల్పుల విషయం చెప్పవలెనా? మాట జారని వారెవరూ ఉండరు.

### మాటలు జారకుండుట అరుదు

తే. గీ. ఇలనుపన్యాస వేదిక నెక్కి గొప్ప

పండితులొకంత పొరపాటు పలికి రేని

వారినపహాస్య మాడంగ వలదు మత్త

సామజంబున కైన కాల్జాఱుకాదె.

ఉపన్యాస వేదిక లెక్కి మాటాడేటప్పుడు గొప్పపండితులు కూడ తప్పులు పలుకుతారు. అంతమాత్రాన వారిని చూచి నవ్వరాదు. మదపుటేనుగకు కూడ కాలు జారుట సహజం కదా!

మూలంలో భావం యథా తథంగా అనువాదంలో చెప్పబడింది. అయినా 'పండితులేనోరు జారేటప్పుడు అల్పుల విషయం చెప్పాలా' అనే భావం తెలుగులో లేదు. పండితుల తప్పిదాలను ఒక సూక్తితో దాన్ని బలపరచారు. భావ స్వాతంత్ర్యంతో చేసిన రచన యిది.

## 185. కణ్ణదైయు మెణ్ణే చ్చొలల్.

ఫూందణ్ణున ఉ్పుకార్ ప్పామిగు ఒకొణ్ణుఝ్కు
వేందన్ విన్ాయిన్ాన్ మాందరై- చ్చొన్తవన్
కొణ్ణదనై నాణి మఱైత్తలాల్ తన్కణ్ణేచ్
కణ్ణదువు మెణ్ణే చ్చొలల్.

చల్లని సెలయేరు పారే పుగార్‌దేశాన భూముల నందరికి పంచిపెట్టి, వారి అనుభవాల్ని చూచి సంతోషించేరాజు ఒకనాడు ప్రజలను సమావేశపరచి ఈ విషయంగాప్రస్తావించాడు. అప్పుడొక విద్వాంసుడు సారవంతమైన ఆతని భూమిని బలవంతుడాక్రమించి అనుభవించే విషయాన్ని రాజుకు తెలుపకుండా ఉండినాడట. సాక్షాత్తు అనుభవం లోనిదే అయినా రాబోవు విపత్తులను శంకించి మౌనంగా ఉండడం మంచిది.

### సాక్షాత్తు అనుభవమే అయినా ఆలోచించి మరొకరికి చెప్పాలి.

ఆ.వె. ఇంపుఁ గలుగునని యనృత మాడగారాదు
హాని గలుగు సత్య మాడరాదు.
ఇంపు గూర్చు సత్య మెల్లరు మెత్తురు
ఇక్షు ఫలము లిచ్చగింపరెవరు?

ఇతరులను సంతోషపెట్టడానికి అసత్యాలు చెప్పకూడదు. ఇతరులకు బాధ గలిగించే పక్షంలో సత్యమైనా చెప్పకూడదు. సంతోషం గలిగించే సత్యాన్నే చెప్పాలి. చెరుకునిస్తే వద్దనే వారుంటారా?

మూలంలోని భావమేగ్రహింపబడింది. సారాంశాన్ని అర్థాంతర న్యాసంలో సమన్వయించి నందువలన తెలుగులో భావం బాగ బోధపడింది నీతి ఉపదేశకం.

## 186. సొల్‌కేళాదవనై త్తిరుత్తప్పు గలాగాదు.

ఒరువనుణరా తున్నైళున్ద పొరుళ్
ఇరువరిడై నట్పానప్ప క్కాల్- పెరియ
వెఱుప్పినాల్ పేర్తు చ్చెఱుప్పేన్, తలైయుళ్
కుఱుక్కణ్ణే యాగి విడుమ్.

ఇద్దరిమధ్య గల విరోధాన్ని సంధిగావిస్తే దానివలన మంచియే జరుగుతుంది. సంధి చేయ ప్రయత్నించిన వాని మాటలు ఇరుపక్షాలవాళ్ళు వినక మరల విరోధాన్ని పెంచుకొంటె దౌత్యం చేసిన వానికే ముప్పు.

## మాట వినని వానిని దిద్దుట సాధ్యం కాదు.

తే. గీ. జగడమాడ నిర్వురికిని సంధి గూర్ప
దలచి హితము బోధింపనద్దాని వినని
వాని బాగు చేసెడినట్టి వాడులేడు.
కుక్కతోక వంకర (దీర్ప (గూడని గతి.

జగడమాడే ఇరువురికి సంధి చేయబూనడం మంచిదే. వింటే. వినకపోతే వారినే నాటికి బాగు చేయలేము. కుక్క తోక వంకర నెవరు సరిచేయ సమర్థులు.

యథా మాతృకం. ఉపమానంతో చెప్పుట వలన తెలుగులో భావం సుబోధకం. పైగా సమగ్రం. సూక్తుల సమన్వయపరచుటలో కవికి గల ప్రత్యేక శ్రద్ధ గమనించదగింది.

## 187. అణ్మైయి అల్లిళ్ళమ్మనైమ్మైయై నాడల్

ఎనైప్పలవే యా యిన్నమ్ సెయ్దాల్పాలిన్
తినై త్తుణై యే యానుమ్ అణిక్కొడల్నన్దే
ఇనక్కలై తేన్కిళికుక్క మేగలూసిళ్ వేల్ప!
పనై ప్పదిత్తు ణ్ణార్పళమ్.

తేనె పట్టులు నిండిన పర్వత ప్రదేశాలకధిపతి యగువాడా! విను.

ఎప్పుడో గొప్పగా ఫలితము వస్తుందని కాచుకోనుండడం కంటె అప్పటి కప్పుడే వచ్చే స్వల్ప ఫలితం మేలు. తాటి ముంజెను నాటి ఫలాన్ననుభవించే వాడీ లోకంలో లేడు.

## అప్పటికప్పుడు లభించే ఫలితమే కోరాలి

చ. ఘన ఫలితం బొసంగు గురుకార్యము రే పొనరింతుగాని యీ
దినమున గాసి (జెంది పరితృప్తి యొసంగని యల్పలాభముం
గొననని దర్పముల్ వలుక (గూడదు. రేపటి పాయసంబు కం
టెను కడు రుచ్య మౌను గద నేడు లభించెడు గంజి మిత్రమా?

'గొప్ప ఫలితానిచ్చే పెద్దకార్యాన్ని రేపు చేస్తాను. ఈ రోజు గలిగే అల్ప లాభం నాకు వద్దు' అని దంబాలు పలకరాదు. రేపటి పాయసం కంటె నేటి ఆకలి తీర్చే గంజి మేలు కదా!

మూలభావంతో సాదృశ్యముండే రచన యిది. పోలిక చెప్పుటలో తమిళంలో ఉన్న ఉపమానం విజ్ఞానాత్మకంగా వున్నది. తెలుగులో చెప్పింది సర్వ జనాదరణీయం. సుబోధక విషయం.

## 188. సన్నంగళ్ ఉమదన సెయ్దల్.

మనం కొణ్డక్కణ్ణు మ్మరు విల సెయ్యార్
కనం కొణ్డు రైత్తవైకాక్కవేణ్డుమ్
సన్నంగళ్ ఉవప్పన సెయ్యావు మ్మెయ్యు
ఇనంగళు వేట్టినారిల్.

ఒక పని చేయాలనుకొన్నప్పుడు సమయమనుకూలించకపోతే బుద్ధిమంతులు దానిని చేయరు. వివేకులు చెప్పిన మాటలు నమ్మి ఆవిధంగా నడుచుకొంటారు. ప్రజలు కావాలనుకొంటే ఏ పనైనా చేసే తీరాలి. తన ఇష్టానికి రాజ్యాన్ని పాలించిన వాడెవడు లేడు.

### ప్రజల ఇష్ట ప్రకారం పనులు చేయాలి

చ. ఫలితము శూన్య మై వెతలు వాటిల్లు కార్యము పెద్దలెల్లరున్
వలదని తెల్పు కార్యమును, పౌరులకిష్టములేని కార్యముల్
సలుపగ రాదు పౌరులకు సమ్మతి కల్గిన కార్యమూరితో
కలిసి యొనర్పగా వలయు ంగల్గును దానన మేయ సౌఖ్యముల్.

ఫలితం ఈయనివానిని, కష్టాన్ని మాత్రమే గలిగించే పనుల్ని, పెద్దలు వద్దన్న వానిని, పౌరులకిష్టం లేనివానిని, చేయరాదు. ఊరి వారితో కలిసి బ్రతికే దానివలన సుఖం పొందవచ్చు.

మూలమున కిది వ్యాఖ్యానం వంటిది చేయరాని పనుల లెక్క తెలుగులో ఉంది. అందువల్ల విస్తృతార్థం గలిగింది.

## 189. తున్బం పడ వరువన సెయ్యామై

కడు ప్పత్తలై క్కీఱి క్కాలు మిళందు
నడై త్తారా ఎన్బదువుమ్పట్టు- ముడత్తోడు
పేర్పిఱి దాగప్పెలు దలాల్ పోగారే
నీర్కుఱి దాగప్పుగల్.

నీళ్ళులేని బావిలో దూకేదానికెవడు సాహసించడు. కారణం ఒకవేళ ప్రాణం పోకపోతే తల పగుల్తుంది. కాలు చేతులు విరుగుతాయి. అంగ విహీనుడై అవిటివాడుగ తిరుగవలసివస్తుందేమో అనేదే. తమకు తామే నాశనాన్ని కోరి తెచ్చుకొనే మూర్ఖులుండరు కదా!

## దుఃఖ కారణాలైన పనులు చేయకూడదు

ఉ. ఎన్నఁ బ్రమాద కార్యముల హీన గతిన్బొనరించి గర్వసం
ఛన్నతఁ గొంద అంగ ముల సహ్యాకంబుగఁ జేసి కొన్నగ్రు
డ్డన్నకురూపి యన్న యును నాఖ్యలఁబేర్మి నశించు వారికిన్
కన్నులు పోవకాటుకను గైకొన నేర్తురె మూర్ఖులేని యున్.

చాల ప్రమాదమైన పనుల్ని లెక్కకుమించి చేసి గర్వాతిశయంతో కొందరు అంగవైకల్యం పొందుతారు. గుడ్డివాళ్ళుగ కురూపులుగా మారి నవ్వులపాలౌతారు. కన్నులు పోయేటట్టు కాటుక పెట్టుకోవడం మూర్ఖత్వం.

భావ సాదృశ్యమున్నా ఉపమానాల్లో భేదం వున్నది. తమిళంలోని సూక్తి ప్రధానభావంతో అన్వయం పొంది ఉపమానంవలె తోచడం లేదు. తెలుగులో అర్థాంతరన్యాసంగా ఉపమానం గ్రహించబడింది.

## 190. ఇరుక్క ఇడమ్ పెఱ్ఱాల్ పడుక్క ఇడం పెఱువార్

సిఱిరాయ సూళ్ళిట్టు చ్చెల్వరై చ్చేర్ధార్
పెరిదాయసూళ్ మ్పెఱువర్- అరిదామ్
ఇడత్తు ళోరువన్ ఇరుప్పుళి- ప్పెట్ఱాల్
కిడప్పుళి యు మ్పెట్టు విడుమ్.

తానుండుటకు మాత్రమే చోటును కోరినవాడు కొలదికాలంలోనే పడుకొనేంత స్థలాన్ని సంపాదించగలడు. అట్లే మొదట స్వల్ప జీతానికి చేరినవాడు క్రమంగా గొప్ప జీతాన్ని పొందగలుగుతాడు.

## ఉండుటకు స్థలం సంపాదించగలిగినవాడు పడుకొనుటకు స్థలాన్ని సంపాదించగలడు.

ఉ. చాలును చాలునంచు సరసంబున నడ్గులు మూడు వేడి ప
ద్మాలుగు లోకముల్గొలిచె నాడు త్రివిక్రముడట్లే యుర్వి భూ
పాలుని జేరి కొందఱు నెపంబిడి సర్వము దోచు రెట్లనన్.
వ్రేలి డ చోటొసంగి నను వెంగలి యైనను మేను దూర్చడే.

చాలుచాలులే అని సరసంగ ఆనాడు వామనుడు మూడే అడుగులని వేడినా ఆసాకుతో పదునాలుగు లోకాల్ని కొలిచాడు. అట్లే రాజుల నాశ్రయించి కొందరన్నీ దోచుకొంటారు. వేలుపెట్టే చోటిస్తే వెళ్లివాడైనా శరీరమంతా దూర్చేదానికి వెనుదీయడు కదా!

భావ విపర్యయం ఉండే అనువాదం. ప్రారంభదశలోని అల్పావకాశాలు భవిష్యత్తులో గొప్ప పదవులకు కారణాలను మూలభావం తెలుగులో ఎంతో మార్పును పొందింది. అవకాశం ఇచ్చే దానివలన పొందబోయే పరిణామం అనూహ్యమని సూచింపబడింది.

## 191. ఇన్ సొలిడర్ ప్పడు క్కాన్మై

పున్ సొల్లునన్సొల్లు మ్బొయ్యిన్నుణర్కిల్బ్బార్
వన్ సొల్వ్ళి యరామ్బొళ్దలు ముణ్డామో?
పున్ సొలిడర్ ప్పడు ప్పతల్లా లొరువన్నై
ఇన్ సొలిడర్ ప్పడు ప్పదిల్.

పరుష వాక్కులు పలికి ఇతరులను బాధ పెట్టుటకంటె ఇంపైన మాటల్తో సంతోష పెట్టవచ్చు. కఠినంగా పలికినా మంచిని గలిగించేవే శ్రేయస్కరమైనవి. ఇట్టి యథార్థములు పలుకు వారీ లోకములో ఉంటారా?

### మంచి మాటలు బాధను గలిగించవు

చ. సహనము గల్గ కార్యములు సొంతముగానెరవేరు నుర్విలో
సహనము లేక యున్న కొనసాగునొకో యవలీలకార్యమేన్
మహితుహినాద్రి కంటె మహిమంబున గొప్పది వార్ధియంద్రు
న్మహిమము కంటె శాంతమె ఘనంబని చెప్పరె నీతికోవిదుల్.

సహనం వలన అన్ని పనులు పూర్తిగా జరుగుతాయి. అట్లు కానిచో పనులు జరుగుట లేదు. హిమవంతుని కంటె సముద్రం గొప్పది. ఆ మహిమల కంటె శాంతం ఇంకా గొప్పదని పెద్దలు చెప్పియున్నారు.

భావ స్వాతంత్ర్యముతో రచింపబడిన అనువాదమిది. కఠినోక్తులైన మంచిని గలిగించేవి చేయాలనేది మూలంలోని భావం. తెలుగులో అట్టి ప్రస్తావన లేదు. సహనం శాంతి- వీనిలో ఉత్తరోత్తరం బలీయమైనవని సూచింపబడింది. స్పష్టతకై అర్థాంతర న్యాసం వాడబడింది.

## 192. తమ్మ్ తమ్మ్ యరాయొళుగుదల్

మెయ్‌న్నీర రాగి విరయప్పుగు వార్కుమ్
పొయ్‌న్నీర రాగి ప్పొరుళై ముడిప్పార్కుమ్
ఎన్నీర రాయినుమ్ మాగ అవరవర్
తన్నీర రాదల్ తలై

ఉత్తమగుణాలు గల్గి తమకున్న సహజగౌరవంతో పనులు చేసేవారు కొందరు. నీచగుణాల్తో పైపై ఆడంబరాలతో పనుల నెరవేర్చుకొనేవారు కొందరు. ఇట్లా పనులు జరిగిపోయినా వాళ్ళువాళ్ల గుణాలు లోకానికి తెలుస్తూనే ఉంటాయి.

### వారివారి స్వభావాలను బట్టి కార్య సఫలత

చం. అమితముల్తైన కోరికల నాత్మఁ దలంచి యధర్మకార్యముల్
సముచిత మంచుఁ జేయనగచాట్లగు హాస్యమొనర్తు రెల్లరున్
క్రమముగ నర్హ కార్యముల గౌరవ పద్ధతిఁ జేయనొప్పుబా
దములకుఁ దగ్గ పాదుకలు దాల్చిననే కద గౌరవంబగున్.

మనస్సులో లెక్కలేనన్ని కోరికలు గలిగి, వానిని తీర్చుకోడానికి అధర్మమార్గాలకు పోయి అవే ఉచితమైనవని చెప్పుకోవడం వలన అందరు నవ్వుతారు. నిందలు చేస్తారు. యోగ్యమైన పనుల్ని గౌరవ మార్గంలో చేయడమే మంచిది. కాళ్ళకు తగిన చెప్పులు వేస్తేనే గౌరవం పైగా సుఖం కూడ.

ప్రధాన భావమందు సాదృశ్యమున్నను భావ ప్రకటనలో అనువాదం ఒక స్వతంత్ర్య రచనగ రూపొందింది. సామాన్య సూక్తులను వాడుకొని అర్థాన్వయం గలిగించుటలో కవి నేర్పరియని తోస్తున్నది.

## 193. తమ్మ్ ఇయుట్టవనై ప్పొఱుత్తల్

యావరే యానుమ్ ఇళంద పొరుళుడైయార్
తేవరే యా యినుమ్ తీం గోర్పార్-పాపై
పడత్తొన్ను నల్లాయ్! నెడువేల్ కెడు త్తాన్.
కుడత్తుళునాడి విడుమ్.

ఓ సౌందర్యవతీ! విను. పొడవైన శూలాన్ని పోగొట్టుకొన్నవాడు, ఆశూలం పట్టలేని కుండయందు కూడ- ఒకవేళ ఉన్నదేమో అని- దానికై వెదకును. తమ

వస్తువొకటి దారపోయినదంటే దగ్గరున్నవారిని దానిని తీసికొనిపోవుటకు అర్హత లేని వారిని కూడ సందేహిస్తాము. దేవతలైన అట్లే చేస్తారు. తమకు హాని గలిగించే వారని తలుస్తారు.

## దగ్గరకొచ్చిన వాళ్ళను సందేహిస్తారు

చ. శ్రమపడి కూడఁ బెట్టిన ప్రశస్త ధనంబును గోలు పోయి దుః
ఖమున మునింగి మానస వికారముఁ బొందిన యట్టి వాడు పా
ర్శ్వమున సురేంద్రుడుండ గని సంశయమందడె చోరుడంచొగిన్
భ్రమసిన వానికంటికి ప్రపంచము భూతము వోలెఁ దోపదే.

కష్టార్జితాన్ని పోగొట్టుకొన్నవాడు దుఃఖపడుతూ తన ప్రక్కన దేవేంద్రుడుండినా, అతడే దొంగని సందేహిస్తాడు. మతి భ్రమ గలిగిన వాళ్ళకు ప్రపంచమంతా భూతము లాగా కనిపిస్తుంది కదా!

ఏ పద్యాన్ని కాపద్యం చక్కని భావప్రకటనంతో వున్నది. తమిళంలో కంటె తెలుగులో భావం సూటిగ స్పష్టంగా చెప్పబడింది.

## 194. మయిల్ పోలుమ్ కళ్వర్

తుయిలు మ్మొళుత్త తుడైవూణ్ మేట్కొణ్జు
వెయిల్ విరి పోళ్దిన్ వెళిప్పట్టా రాగి
అయిల్వోలుం కణ్ణాయ్! అడైందార్ పోల్కాట్టి.
మయిల్ పోలుం కళ్వరుడైత్తు.

తీక్ష్ణమైన చూపులు గల ఓ యువతీ! విను. రాత్రి దొంగిలించి పగలు గౌరవంగా బ్రతికేవారు పామును మ్రింగి సాధువు వలె నడయాడు నెమలిని పోలినవారు.

## చోరులు నెమలి వంటివారు

చ. తరణి యొకింత గ్రుంకుడు ముదంబున తస్కర వృత్తిఁ జేసి దు
స్తర దురితంపు జీవనము సల్పెడు నీచుడు ప్రాగ్దిశన్‌దివా
కరుడు దయింప నందఱకు గౌరవ పద్ధతితో మెలంగడే
యురగము బట్టిమ్రింగిన మయూరమమాయక మైన యట్లుగాన్.

'పొద్దు పోయినదే తడవుగా దొంగతనంతో సంపాదించి జీవనం గడిపె ంల్పుడు పొద్దు పొడిచిందే అందరిలాగే గౌరవస్థుడుగా మారిపోతున్నాడు. పామును మింగి అమాయకంగా నర్తన మాడే నెమలి లాగ.

యథా మాతృకం. మూలభావం గ్రహించబడింది.

## 195. పొదు

సెల్లఱ్కు సేర్న్దార్ పులంపుఅచ్చెల్లాదు
నిల్లఱ్కు నీత్తార్ నెఱియోరిప్పల్గాలుమ్
నాడుగ తాన్కణ్ణ నుట్పత్తైల్ కౌళాదే
ఓడగ ఊరోడు మాఱు.

తమ ప్రాపుకు వచ్చిన వాళ్ళను వెతపెట్టరాదు.పెద్దల మాటల నేనాడు జవదాటరాదు. వారి సలహాలను అనుసరించాలి. చక్కగ ఆలోచించి ఒక విషయాన్ని చేయాలి. తన పూరిజనుల మార్గం సరియైనదాకాదా అని తర్కించక పదిమందితోబాటు తానూ నడవాలి. ఇవి ఉన్నతమైన మార్గాలు.

### అందరికి సమానమైనవి

తే. గీ. ఆశ్రితుల నాదరించుట యార్య నీతి
పథము దప్పకుండుట సదభ్యాసములను
వదల కుండుట, తన యూరి వారితోడఁ
గలిసి బ్రదుకుట ప్రాజ్ఞ లక్షణములండ్రు.

ఆశ్రయించిన వాళ్ళనాదరించుట, గొప్పవారి నీతిమార్గాలను అనుసరించుట, మంచి నడవడిని వదలకుండుట, ఊరివారితో కలసి బ్రతుకుట అనేవి వివేక వంతుల లక్షణాలు.

యథా మాతృకం. మూలములో చేయరానివి, కూడనివి అని నిషేధార్థమున భావం చెప్పబడింది. ఇందట్లుకాక ఆదేశార్థమున అనుసరింప దగిన విషయాలు వర్ణింప బడ్డాయి.

## 5. పొరుల్

## 196. పొరుళిన్. వలిమై

తెరుళా తొళుగుమ్ తిఱనిలా తార్కై
ప్పొరుళాలఱుత్తల్పొరుళే పొరుళ్కొడు ప్పిన్
పాణిత్తుని ఱ్కుఱ్పార్ యారుళరో? వేఱ్కుత్తిన్
కాణియిన్ కుత్తేవలిదు.

డబ్బుకు వశం కాని వారెవ్వరుండరు. శూలంతో గుచ్చే దాని కంటె ఒక్క కాసుతో పగవాళ్ల నెదిరించి జయించవచ్చును. తమ తెలివి తేటలను గుర్తింపక పరుల అసమర్థతను డబ్బు సహాయంతో జయింపవచ్చు.

## III - 5. సంపద బలము

చ. అడకువ నేర్పినన్ నయభయంబుల సూపిన ఖడ్గధారచే
నడచి యదల్చినన్ ధరణి నక్కఱతో (బని సేయ రెవ్వరున్
సడలక విత్తమెత్త వెద జల్లిన, నంద ఱొనర్తు రేలకో
యడిదము చొచ్చు చాచువఱ కర్థము సర్వ దిశల్ చొఱుంగదా!

అణకువగ నేర్పించినా, నయభయాల్ని చూపినా, కత్తి చేత బట్టి అదిలించినా లోకంలో నెవ్వరు పనిచేయరు. డబ్బు వెదజల్లినచో పనులు చేస్తారు. కత్తి దూర్చిన అది చూచునంత వరకే లోపల ప్రవేశిస్తుంది. డబ్బు అన్ని వైపులకు వ్యాపిస్తుంది.

డబ్బు కెంత బలమున్నదో నొక్కి చెప్పబడింది. మూలంలో కంటె తెలుగులో భావ స్పష్టత వున్నది. ధారాశుద్ధి గల రచన యిది.

## 197. పొరుళుడైయార్ కారియమ్ నన్గు ముడితల్

ఒల్లాద విన్టి ఉడైయార్క్కారుమంగళ్
నల్ల వాయ్నాడి నడక్కుమామ్- ఇల్లార్
కిడ రావియలుమ్, ఇలంగు నీర్ చ్చేర్ప!
కడలుళ్ళు మ్మాణ్బవే నన్గు

సముద్ర తీర భూముల కధిపతి యగు ఓరాజా! విను. సంపన్నుడు చేపట్టిన పనులు ఏ ఆటంకాలు లేకుండ జరిగిపోతాయి. మంచి ఫలితాలతో దరిద్రుడే కార్యాన్ని అడ్డు లేకుండ చేయలేడు. ధనికులు సముద్ర మధ్యం లోనికి పోయినా వారి డబ్బుతో వసతులేర్పరచుకోగలరు. సుఖపడగలరు.

### ధనికుని పనులు చక్కగా ముగియును

చ. ధనికుడు కీడు చేసినను తప్పక వానికి మేలుకల్గునె
ట్లన బలికెగ్గు చేసి దనుజారి యశంబును బొందె మున్నుని
ర్ధనికుడు మేలొనర్చినను తథ్యము కీడగుమున్ వృకుండునా
జను విబుధారి కీశ్వరుండొసంగి వరంబున హాని చెందడే.

పరులకు కీడు చేసిన సంపద గలవానికి మేలే జరుగుతుంది. బలి చక్రవర్తికి

మహావిష్ణువు కీడు చేసికూడ కీర్తిని పొందినాడు కదా! దరిద్రుడు మేలు చేసిన కీడే గలుగుతుంది. వృకాసురునికి (భస్మాసురుడు) వర మిచ్చినందున ఈశ్వరునికే ముప్పు గలిగింది.

డబ్బు గలవాడికి ఏ కార్యమైన తేలికగా లభిస్తుంది. పేదవాడికట్లా కాదు అనేది మాత్రమే తమిళంలో భావం. సముద్ర మధ్యం లోకూడ ధనికుడు సుఖంగా ఉండగలడనే భావాన్ని చిక్కులు లేకుండా తేటగ చెప్పబడింది.

తెలుగులో ఈ భావమునే మరికొంత లోతుగ ఆలోచించి 'ధనికుడు కీడు చేసినా మేలే జరుగుతుంది. పేదవాడు మంచి చేసినా కీడే జరుగుతుంది' అని పురాణకథలు తార్కాణాలుగ సూచింపబడినాయి. మహావిష్ణువు ధనికుడు. ఈశుడు పేదవాడు అనుటను చక్కగా సూచింపబడింది. కవి ప్రతిభ పురాణేతిహాసాలలో గల అభిరుచి తెలిసివస్తున్నాయి.

## 198. పొరుళుడై యారిడమ్మరుమ ముళ్లవర్ తేడివరువర్

అరుమ్మై యుడైయ పొరుళుడై యార్ తంగణ్
కరుమ ముడైయారై నాడార్, ఎరుమ్మై మేల్
నారై తుయిల్వదియు మూర! కుళం దొట్టు
త్తేరై వళి చ్చెన్రా రిల్.

నీటి వనరులు గల ప్రదేశాలకధిపతియగు రాజా! విను. కొలను త్రవ్విన వారు అందు వసింపజేయడానికి కప్పలను వెదకుకొని వెళ్ళుట లేదు. అట్లేవారి వారి జీవనాలకై సంపన్నుని వద్దకు ప్రజలేవెతుక్కొంటూ వచ్చి చేర్తారు.

### ధనికుని నొద్దకు పలువురు వస్తారు

తే. గీ. ధనము సేరంగ నందఱు (దమకు (దామె
వచ్చి చొత్తురు పిలువంగ వలదు సుమ్మి
గుంట త్రవ్విన పిదప (బేరంట మిచ్చి
కప్పలను బిల్చు వారు లోకమున గలరె.

ఒకనికి ధనము వచ్చినదే తడవుగా పలువురు వాళ్ళంతట వాళ్ళే వచ్చి చేర్తారు. పిలువ వలసిన పని లేదు. గుంట త్రవ్విన కప్పలను పేరంటమిచ్చి పిల్చుకొని వచ్చే వారున్నారా?

యథా మాతృకం. అనువాదంలో మూలంలో కంటె భావ ప్రకటనంలో వ్యంగ్య హాస్యమున్నది.

## 199. పొరుళుడై యారై ఎల్లారు మ్పుగళ్ దల్

అరుళుడై యారు పట్టల్లాందవరుమ్
పొరుళుడై యారై పుగళా దారిల్లై
పొరుపడైక్కణ్ణా యదువే తిరువుడైయార్
పణ్డామ్ ఇరువర్ కొళల్.

వాడి చూపులు గలదానా! విను. బుద్ధిమంతులైన ఉత్తములు, బుద్ధిలేని అధములు-ఎవరైన సరే - సంపద గల వానిని ఆశ్రయిస్తారు. పొగడుతారు. పుణ్యాత్ములమ్మోడి వస్తువులకై ఎగబాకుతారు కదా!

### సంపన్నుని అందరు పొగడుతారు

తే. గీ. ధనము గలవాని చెంత నుత్తములు దొట్టి
మధ్య మాధముల్మండాడి మలయుటేల?
కడలి రత్నాకరంబని గాదె గంగ
మొదలు మఱికి కాల్వవఱకు మొనసికవియు.

ఉత్తములు, మధ్యములు, అధములు - అందరూ - సంపన్నుని చుట్టు ముట్టుతారు. దీనికి కారణం సంపద. గంగానది మొదలు మురికి కాల్వదాకా సముద్రంలో కలియడానికి కారణం అది రత్నాకరం అవడమే కదా!

మూలంలో కన్న తెలుగు మిక్కిలి సుకరంగ, అర్థాంతర న్యాసాలంకారంతో రమ్యంగా ఒప్పింది. భావ స్పష్టత ప్రశంసార్హం.

## 200. పొరుళుమ్ ఉడైయానుమ్

ఉడై యదనై క్కాప్పాన్ ఉడయాన్, అదువే
ఉడై యానై క్కాప్పదు ఉమాగుమ్. -అడైయిన్
పురదుక్కుప్పులియుమ్ వలియే; పులిక్కు
ప్పుదలుమ్ వలియాయ్ విడుమ్.

పొదరిండ్లలో దాగుట వలన పులికి రక్షణ. అట్లే పులి వలన పొదరింటికి జాగ్రత్త గలుగుతుంది. పులి పొదరిల్లు పరస్పరం రక్షకులగుచున్నారు. రక్షింపబడుతూనూ ఉన్నారు. అట్లే ఒక వస్తువును దాచడం వలన వ్యక్తికి, వ్యక్తి వలన ఆ వస్తువుకు జాగ్రత్త యేర్పడుతుంది.

## వస్తువు సంరక్షకుడు

కం. కలిమి గుణవంతు (జేరిన
కలిమికి గౌరవము గల్గు (గలిమి నతనికిన్
గలుగును యశంబు 'మణి నా
వలయం వలయే మణి' ప్రవర్తిలు భంగిన్.

సంపద వలన గుణవంతునికి, గుణవంతునివలన సంపదకు కీర్తి పెరుగుతుంది. మణి వలన కంకణానికి కంకణం వలన మణికి శోభ కూడినట్లు.

రెండింటిలోను మూలభావం సమానం. ఉపమానములలో భేదంవున్నది. తెలుగులో ప్రసిద్ధమైన సంస్కృత సూక్తి చెప్పబడినందున భావం సామాన్యులకు సహితం బోధ పడుతుంది. కవికి గల సంస్కృతాభినివేశం ఇందువలన తెలుస్తున్నది.

## 201. సిఱిదుసిఱిదాయ్చ్చేర్న్దు పెరుంచెల్వమాదల్

వరువా య్సిఱుదెన్నున్ మైప్పొగలు మీణ్డాన్
పెరువాయ్త్తాయ్ నిఱ్కుమ్ పెరిదుమ్- ఒరువా
ఱొళి యీ ణ్డినిన్దాల్ ఉలగమ్ విళక్కుమ్
తుళి యీణ్డిల్వెళ్ళం తరుమ్.

సంపాదించేది కొంచెమే అయినా రోజూ వచ్చే ఆదాయం క్రమంగ చేరి పెద్ద సంపద నిలుస్తుంది. నీటి తుంపరలేకదా వరదలౌతున్నాయి. అట్లే సంపద కూడ.

## కొద్దికొద్దిగా చేరితేనే సంపద అవుతుంది

తే. గీ. కొంచెమే యర్థమని మది నెంచరాదు
కొంచెమును కొంచెమును చేర్ప(గొండగాదె
నీటి బిందువులే కదా నీరధి యగు
ననుచు విత్తము నార్జించి మనుటనీతి.

'మన సంపద కొంచెమేకదా అనుకోరాదు. కొంచెము కొంచెముగా చేరిస్తే అదేకొండ అవుతుంది. నీటి బిందువులొక్కొక్కటి చేరే కదా సముద్ర మవుతున్నది' అనే విషయాన్ని గుర్తించి డబ్బును కూడబెట్టుటయే నీతి.

యథా మాతృకం. మూలంలో రెండుపమానాలున్నాయి. తెలుగులో మూలంకన్న భిన్నంగా ఒక్క ఉపమానం మాత్రమే చెప్పబడింది. మూలంలో భావ స్పష్టత వున్నది.

## 202. సిఱియ ముద ఱ్పొరుళాల్ పెరియ దనిగ నాదల్

ఉళ్పూరవ రాలుణర్ణ్దా ముదలెనినుమ్
ఎళ్ళామై వేణ్డుమ్. ఇలంగి ళాయ్! తళ్ళా
తళ్ఞంగల్పుదుపతి అంగాడి మేయుమ్
పళ్ఞం కన్టే ఊాదలుముణ్డు.

ఒకని పని చాల స్వల్పమైందని వూరివారందరు నవ్వినా, ఆతడా పనిని జాగ్రత్తగా చేస్తే, అందులోనే గొప్పవాడౌతాడు. వీధుల వెంట అటు ఇటు తిరుగాడు దూడయే పెరిగి ఎద్దు అవుతుంది. మంచి ఆభరణాలు ధరించిన వాడా! దీనిని తెలిసికో.

### స్వల్పంగా ఉండేదే కాలక్రమేణ పెద్దదౌతుంది

తే. గీ. గ్రామమందు దరిద్రుడై కష్ట పడెడు
వానినప హాస్య మాడంగ వలదతండె
క్రమముగా రేపె ధనికుడై క్రాలగలడు
దూడయే పెద్దదై మడి దున్నగాదె.

గ్రామంలో ఉండే పేదవానిని చూచి నవ్వరాదు. అతడే భవిష్యత్తులోగొప్ప సంపన్నుడుకాగలడు. దూడయే కదా పెద్దదై మడి దున్నుతుంది.

మూలంలో కంటె అనువాదంలో కొంచెం భేదమున్నది. స్వల్పంగా ఉండే దానిని జాగ్రత్తగ కాపాడే దానివలన లాభం చేకూరుతుందని ప్రధానంగా చెప్పబడింది. తెలుగులోఅట్లుకాక పేద వాడి కష్టాలు చూచి నవ్వకండి అతడే రేపే ధనవంతుడవుతాడు. అని లోకానికొక హెచ్చరిక చేయబడింది. రెండింట సమన్వయ పూరకంగా గ్రహించిన ఉపమానం సమానమే.

## 203. వట్టాదసెల్వమ్

కళమర్ పలారానుమ్ కళ్ళుమ్పుజీనుమ్
వళమిక్కార్ సెల్వమ్మ రుందా, - విళైనెల్
అరినీర్ అణ్రైతిఅక్క మూరా! అఱుమో
నరి నక్కి ట్టె ఱు కడల్.

ఓరాజా! నక్క నాకినంత మాత్రాన సముద్రంలోని నీరు ఇంకిపోవుట లేదు. ముష్కరులు నీచులు సంపన్నుని దోచుకొన్నప్పటికీ అతని ధనం నశించుట లేదు.

### ద్రవ్యానికి నాశనం లేదు

తే. గీ. ఇలవదాన్యుడౌ ధనికుని యింట నొకడు
మస్కరితనంబునను జేరి తస్కరింప
దాతయైశ్వర్య మెంతేని తక్కువగునె
కుక్క నాకిన సంద్ర మింకుటయు ఁగలదె

దానశీలుడైన ధనికుని ఇంట్లో నొకడు సాధువు వలె ప్రవేశించి దొంగిలించినా దాతకెట్టి లోటురాదు. కుక్కనాకినంత మాత్రాన సముద్రంలో నీరు ఇంకిపోవుట లేదు కదా!

మూలంలో సంపదగల వాడని ఉన్నది. తెలుగున 'దానశీలుడైన ధనవంతుని' అని దానశీలమున్నవానికెట్టి దారిద్ర్యము రాదని చెప్పబడింది. భావౌన్నత్యం ఉన్న రచన. అట్లే నక్క నీటిని నాకుట అనుట కంటె కుక్క నీటిని నాకుట అనునది లోకవిదితం. కావున తమిళంలోకంటె అనువాదం సమగ్ర సుందరమై వున్నది.

## 204. పెరుంజెల్వర్ దరిదిర పట్టాలు మ్తాలార్

నాడఱియ ప్పట్ట పెరుంజెల్వర్న ల్కూర్జ్ఞ
వాడియ కాలత్తు మ్వట్కుబవో? - వాడి
వలిత్తు త్తిరంగి క్కిడందే విడినుమ్
పులిత్తలై యై నాయ్ మోత్తవిల్.

భాగ్యశాలి ఎడు కాలాంతరంలో దరిద్రుడైనా పరులకు తలయొగ్గి యాచించడు. ముసలితనం చేత క్రుంగి సత్తువ లేని స్థితిలోను పులి కుక్క శిరస్సును వాసన చూడదు కదా!

## భాగ్యవంతులు దరిద్రులైన తల ఒగ్గరు

చ. విరివిగ దాన ధర్మములు వేసట లేక యొనర్చి కీర్తివి
స్ఫురణ చే ధానాఢ్యుడును పూర్ణ దరిద్రుడె యైననేమి భూ
వరుడగు లోభికన్న జనవంద్యుడు గాదొకో యెంచి చూడగు
జరము పరుండి నప్పుడును సైంధవ మెత్తును గల్గియుండదే?

భాగ్యవంతుడు దాన ధర్మాలు చేసి దరిద్రుడైనా పెద్దగ నష్టపోడు. గొప్ప ప్రభువై యుండి లోభిగ ఉండేవాని కంటె ఇతడు మహనీయుడే అగును. ఏనుగు పండుకొన్న గుర్ర మెత్తుంటుంది కదా!

'సంపన్నుని ఆత్మగౌరవం, నిజగాంభీర్యం ఏనాటికి నశించవు? అనుట ప్రధాన భావం. తమిళంలో ఈవిషయానికి మాత్రమే ప్రాధాన్యమీయబడి అర్థాంతర న్యాస ఉపమానంతో సమన్వయింప బడింది. తెలుగులో అట్లుకాక శ్రీమంతుడు దరిద్రుడగుటకు అతని దాన గుణమే కారణంగ చెప్పబడింది. ప్రభువే అయిన అట్టి దానగుణం లేకపోతే ప్రయోజనం లేదు. మహోన్నత గుణముగల శ్రీమంతుడు దానగుణంచే దరిద్రుడౌటను ఏనుగునేల మీద పరుండుట అని ఉపమింపబడింది. అట్టి శ్రీమంతుడు దరిద్రుడైన లోభిగ నున్న ప్రభువు కంటె గొప్పవాడే అవుతాడు. అమటను పరుండిన ఏనుగు నిలబడిన గుర్రం కంటె ఎత్తుగానే ఉంటుందని పోల్చబడింది. శ్రీమంతునికి గల మహోన్నత గుణం ఔదార్యం వలననే గలుగుననుట సూచింపబడింది.

## 6. పొరులై పోట్రుదల్

### 205. వేణ్డు మళవాగ ప్పొరుళ్పొ యిద్దు పాదుక్కాత్తల్

తందమ్పొరుళుమ్ తమర్కాణ్వాళమైయుమ్
ముందుఱ నాడిప్పుఅందరలోంబుగ
అందణరువి మలైనాడ! సేనొక్కి
నందునీర్కొణ్డదేపోన్ట్రు.

ఓరాజా! రాబోయే కాలాన్ని గుర్తుంచుకొని నత్త నీటిని తనలో దాచి పెట్టుకుంటుంది. అట్లే బుద్ధిమంతుడు చుట్టరికాల్ని తెలుసుకొని భార్యాబిడ్డలను పోషించేదానికి భవిష్యత్తుకు తగిన సంపదను దాచిపెట్టుకొంటాడు. ఈ విషయాన్ని తెలుసుకోవాలి.

# III - 6. ధన రక్షణ

## అవసరమైన ధనాన్ని సంపాదించి సంరక్షించుకోవాలి

ఉ. నీకు లభించు కాలమును నిశ్చల బుద్ధి నెఱింగి నత్తయ
నీ్నిరము (జేర్చి యుంచుకొన నేర్చిన రీతి వివేక మానవుల్
దార సుతాదులన్ మనుప (దగ్గ ధనార్జన చేసి సౌఖ్య సం
సారము చేయుచుందురు విచార మొకింత యులేక నెమ్మదిన్.

నత్త నీరు లభించు సమయం చూచి ఆ నీటిని తన యందు దాచి పెట్టుకొంటుంది. బుద్ధిమంతులు కూడ భార్యాబిడ్డల్ని పోషించడానికి కావలసిన డబ్బును సకాలంలో కూడబెట్టుకొని విచారం లేక సుఖంగా జీవిస్తారు.

యథా మాతృకం.

## 206. తమ్మ్బొరుళై త్తామే పోట్రల్.

మఱందాన్మ్ తాముడై యతామ్ పోట్రి నల్లాల్
చిఱందార్తమరె.న్టు తేట్టార్క్కె వైయార్
కఱంగు నీర్క్కాల లైక్కు మ్మా ణలంచేర్ప!
ఇఱందరు పేర్తఱి వారిల్.

ఓ రాజా! మనం పోగొట్టుకొన్న వస్తువులను మరల తీసికొని వచ్చి ఇచ్చే వారెవరులేరు. కాబట్టి మన వస్తువులను మనమే తగురీతిగా జాగ్రత్తచేసుకోవాలి. ఎవ్వరిని నమ్మి వారి యందు బాధ్యతల నుంచరాదు. రక్షణ సామర్థ్యం గలవారు ఇతరులను నమ్మరు.

## తమ వస్తువులను తామే రక్షించుకొనుట

ఆ.వె. తన ధనంబు (దానె దాచుట మేల్చు ట్ట
ములను నమ్మి మునుగు (గొంప
తల్లి యొద్ద దాచు ధనము కంటెను తానె
యుంచుకొన్న తవుడె యుపకరించు.

తన సంపదను తానె దాచుకోవడం మంచిది. చుట్టాలను నమ్మితే కొంప మునిగి పోతుంది. సర్వాన్ని అపహరిస్తారు. కన్నతల్లి యొద్ద దాచుకొన్న ధనం కూడ తగిన సమయానికి అక్కరకు రాక పోవచ్చు. కాబట్టి మనయొద్ద ఉన్నది. తవుడే అయిన సమయానికి పనికొస్తుంది.

తన సంపదను తానే రక్షించుకోవాలనుట ముఖ్యం.

తమిళంలో సూటిగ చెప్పిన విషయం తెలుగులో ఉదాహరణంతో నున్నది.

## 207. అరియపొరుళై అరణాన ఇడత్తిన్ వైత్తుక్కాత్తల్.

అమైయా ఇడత్తోర్ అరుంపొరుళ్ వైత్తాల్
ఇమైయాదుకాప్పినుమ్ ఆగా- తిమై యోరుమ్
అక్కాల త్తోంబి అమిళ్తు కోట్పట్టమై యాల్
నక్కాప్పిన్ తీచ్చి ఱైయే నన్ఱు.

దేవతలు ఆకాలమందే అమృతాన్ని కాపాడుటకై తగు జాగ్రత్తగ ఉండినా, తల్లి దాస్యాన్ని పోగొట్టడానికి గరుత్మంతుడు అమృతాన్ని దొంగిలించాడు. రెప్పపాటు కాలంకూడ ఏమరక కాపాడినా అమూల్యమైన వస్తువు లెట్లో చేయి జారి పోతూఉంటాయి. కాపాడే వారి కంటె వస్తువే ముఖ్యమైంది.

### అమూల్య వస్తువులను రహస్యంగా దాచాలి

చ. సురల మృతంబు రక్షణకు శూరుల ( బెక్కుర నుంచి యుండియున్
గరుడు హరించె దానిని జగద్విదితంబుగ నింక నల్పునా
క్కరుని ధనంబు చెంత సరిగాపుగ ( బెట్టిన జెప్పనేలకుం
జరమునకున్ భయంపడి శశంబును కావలిబెట్టు చందమౌ.

దేవతులు అమృతాన్ని కాపాడడానికి వీరుల నెందరినో కాపలా పెట్టినా, గరుత్మంతుడు దానిని దొంగిలించగలిగాడు. ధనానికి అల్పుని కాపలా పెట్టుట వలన ప్రయోజనం లేదు. ఏనుగుకు భయపడి కుందేలును కాపలా పెట్టుట వంటిదే అవుతుంది.

''అమూల్యమగు వస్తువును దాచుట కష్టసాధ్యం'' అనేది ముఖ్య విషయం. అనువాదమందును మూలంలోని విషయం ఉన్నది. సమన్వయ పూరకంగ ఒక నిదర్శన పూర్వకోపమానం సూచింపబడింది. అయితే అన్వయ క్లిష్టత ఉన్నది.

## 208. కీళ్ మక్కళిడమ్ వైత్త పొరుల్ తిరుంబాదు

ఊక్కి ఉళుందొరువరీట్టియ ఒణ్ పొరుళై
నోక్కుమినెన్ఱి కళందు నొవ్వియార్కై విడుదల్
పోక్కి నీర్యూ ఉమ్బొరు కళిత్త ణ్సోర్ప
కాక్కయ్యై క్కాప్పిట్ట పోలు.

ఓరాజా! తాము కష్టపడి సంపాదించిన సొమ్మును నీచుల కాపాడ ఇవ్వరాదు. కాకులకు పెట్టిన అన్నం వలె అది ఆ గుంపుకే ఉపయోగపడుతుంది.

## నీచుల రక్షణకై ఇచ్చిన ధనము వెనుకకురాదు

కం. పలు విధముల నార్జించిన
కలిమిని కాపాడ లేక కాపురుషులచే
తులనిడుట యీనగాచి యుఁ
బొలమును నక్కలకుఁ బెట్టు పోలిక గాదే.

ఎంతో కష్టపడి చేర్చిన సంపద కుత్సితుల కప్ప జెప్పుట బాగా పండిన పొలాన్ని నక్కలకు పెట్టుట వంటిదే అగును.

### లేదా

కం. పెక్కు విధంబులఁ జేర్చిన
యక్కలిమిని గృపణు చేతి కర్పించినచో
నిక్కముగ నీన గాచి యు
నక్కల పాల్చేసినట్లు నాశము గాదె.

సంపాదించి లోభి చేత బెట్టుట అనుట మాత్రమే రెండవ అనువాద పద్యంలోని మార్పు.

మూలంలో చెప్పిన ఉపమానం అన్ని విధాల లౌకికం.ఈ భావం అనువాదంలో లేదు. తెలుగున కన్న తమిళంలో ఉన్న భావం ప్రసిద్ధం. సర్వజనాంగీకారమైంది.

## 209. కీళ్మక్కళిడ మ్మైత్త పొరుళ్త మక్కు పయన్ పడాదు

తొడి మున్నై నల్లాయ్! అత్కొక్క పొరుళై
క్కుడి మగనల్లాన్నై వైత్తల్ - కడి నెయ్దల్
వేరి కమళుమ్ విరి తిరై త్తణ్సేర్ప!
మూరియై తీట్టియ పుల్.

ఓరాజా! ముసలియెద్దు పెట్టిన గడ్డి తినక నెమరు వేసి కొనేటట్లు నీచుల కిచ్చిన సంపద వ్యర్థమౌతుంది.

## నీచులకిచ్చిన సంపద వ్యర్థం

తే.గీ. కృపణునికి ధనము లభింప నేమి ఫలము
తాను దిన కొరులకు (బెట్ట లేని కతన్
వాని యర్థము వ్యర్థమై వాసి చెడదె.
గాటిలో కుక్క కూర్చున్న కరణి మిత్ర!

లోభికి సంపద గల్గినంత మాత్రాన ప్రయోజనం లేదు. అతడు తినడు. ఇతరులకు ఈయడు. అందుచే ఆ సంపద వ్యర్థమే. ఎద్దును కొట్టంలో గాటి యందు కట్టి వేయుదురు. ఎద్దుకు గడ్డి వేసే చోటునే''గాటి'' అంటారు. అందులో కుక్క పడుకొంటే ఆ గడ్డిని ఆకుక్క తినదు. ఎద్దును తిననీయడు.

యథా మాతృకం. నిదర్శనములందు కొంత భేదముంది. 'ముసలి ఎద్దుకు నోటిలో పళ్ళు అసత్తుగా ఉంటాయి. కాబట్టి అది నమలి నెమరవేసుకొంటూ అటు ఇటు జార విడుస్తూ ఉంటుంది. దాని వల్ల ప్రయోజన ముండదు'. అని మూలంలో ఉండగ తెలుగులో గాట్లోకుక్క పడుకొన్నట్లు అని మార్పు చేయబడింది. తెలుగులో భావ సౌలభ్యం ఉన్నది.

## 210. కై విట్ట పొరుళై త్తేడి క్కొళ్ళు దల్మడి యాదు.

ముసైమ్మ యుచ్చై యదు కావా తిగందిరుందు
పిసైమ్మ పస్పా తారా య్మ్ను కొళ్ళ్గఉదల్-ఇన్నియల్
మైత్తడంగ ణ్మాదరాయ్! అప్పాదాదల్ వెణ్ణెయ్మల్
వైత్తు మయి ల్క్కొళ్ళు మాఱు.

సంపదను గట్టిగ రక్షించుకోవాలి. చేజారిన పిదప దానికై వెదికి ప్రయోజనం లేదు. నెమలి నెత్తిపై వెన్నను బెట్టి- అది కరిగి దాని కంటికి చేరినా- తిరిగి పట్టుకొనుటకు వీలుగాదు కదా!

## చేజారినది మరల చేతికి రాదు

చ. కక వికలై ధనంబు సెడి కష్టము గల్గక మున్నె మంచినే
ర్పు గలిగి యుండిన న్కలుగు (బూజ్యత విత్తము పోయి పిమ్మటన్
తికమక లాడి యోచనకు తేకువ చెందుట వ్యర్థ మౌ కదా.
ఒకము శిరాన వెన్నయిడి పట్టదలంచినవాని చాడ్పునన్.

కూడబెట్టిన సంపద చెల్లాచెదరగుటకు ముందే దానిని జాగ్రత్త చేసుకోవాలి. చేజారిన పిమ్మట దానికై వగచి లాభం లేదు. కొంగనెత్తిపై వెన్న బెట్టి దానిని మరల పట్టుకోగలమా?

మూలంలోని భావం యధా తథంగా గ్రహింపబడింది.'నెమలి శిరస్సుకు' మారు 'కొంగ నెత్తి' అని మార్చబడింది.

## 211. కడన్ కొడామై

కై విట్ట ఒణ్ పొరుళ్ కైవర విల్లెన్బార్
మెయ్ ప్పట్ట వాజే ఉణర్ద్నారాల్ - మెయ్యా
మడప్పట్ట మాన్నోక్కిన్ మామయిలన్నాయ్!
కడమ్పెట్టాన్ పెట్టాన్ కుడమ్.

కురంగనయనా! నెమలి ఛాయ గలిగిన యువతీ! అప్పు తీసికొన్న వ్యక్తి మరల దానిని తీర్చుట అనేది చాల అరుదైనది. అట్టి వారికి అప్పు ఈరాదు. అప్పుతీసికొని ఏమార్చే అల్పులు ఏ పనైనను చేయడానికి సాహసిస్తారు. పాముున్న కుండలో కూడ చేయి దూర్చి సత్యం చేయడానికి వారు వెనుకాడరు. (ఆ కాలంలో సత్యం చేసే పద్ధతులలో ఇది ఒకటి.)

### అప్పు ఈయకుండుట

కం. అప్పు గొన నప్పొసంగిన
ముప్పగు నుభయులకు దాన మోసము కలుగున్
నిప్పు జలము పైఁబడినను
నిప్పుపయిన్ జలము పడిననోగడు నె రెండున్.

అప్పు తీసికోవడం అప్పు ఇవ్వడం రెండు మోసానికి మూలమైనవే. నిప్పు నీటిలో బడితే ఆరిపోతుంది. నీరు నిప్పుపై పడితే ఇంకి పోతాయి. పరస్పర హాని తప్పదు.

'అప్పు ఇవ్వడం, తీసికోవడం రెండు హానికరమైనవే. తీసికొన్న దానిని త్రిప్పి ఇవ్వలేని అల్పులకు అప్పు ఈకూడదు. వారెట్టి సత్యాలనైనా చేసి మోసగిస్తారు' అనుట మూలంలో భావం. అనువాదంలో ఆ భావమే గ్రహింపబడలేదు. అప్పు ఇచ్చుట, తీసికొనుట రెండు మంచివికావని చెప్పబడింది. మూలంలోని భావం ఆదరణీయం.

## 212. కొడుత్తకడన్ కేట్టాల్ కైప్పాదల్

కడం కొణ్ణ ఒణ్పొరు ళై విట్టురుప్పార్.
ఇడం కొణ్ణు తమ్మనే ఎన్నాల్- తొడంగి
ప్పగై మేఱ్కొణ్డార్పోల క్కొణ్డా ర్వెగుడల్
న్గై మేలు మ్మెక్కొప్పాయ్ విడుమ్.

అప్పు ఇచ్చిన వాడు ఇచ్చిన డబ్బును తిరిగి ఇవ్వమని అడిగితే తీసికొన్నవాడు బాధ పడ్తాడు. పైగా నవ్వులాటగ మాటాడతాడు. ఇది అప్పిచ్చిన వానిని చాల బాధ పెట్టుంది.

### ఇచ్చిన ద్రవ్యాన్ని అడిగితే కష్టం వస్తుంది

తే. గీ. పుట్టినప్పుడు మోదంబు పొందుచుండు
చచ్చునప్పుడ దేలకో సమసి పోవు
నప్పు ( దీసెడు వేళ ( దీపగును దాని
తీర్పు వేళను విష మంచు తెలివి తప్పు.

అప్పు తీసుకొనేటప్పుడు మనస్సు ఆనందంతో తేలిపోతుంది. తిరిగి ఇవ్వాల్సినప్పుడు విషమై పోతుంది. పుట్టినప్పుడు ఆనందం గిట్టినప్పుడు బాధ సహజమే కదా!

లోకమందలి మానవ ప్రవృత్తి తెలుగున ఉదాహరణంగ వివరింపబడింది. ఇట్టిది తమిళంలోలేదు.తమిళంలో స్థూలంగ చెప్పబడిన విషయం తెలుగులో సవిస్తరంగ నిదర్శన పూర్వకంగా చెప్పబడింది.

## 7. నన్రియిల్ సెల్వమ్

## 213. పావత్తాల్వంద పొరుళ్ అఱత్తుక్కు ఆగామై

అల్లదు సెయ్వార్ అరుం పొరుళాక్కత్తై
నల్లదు సెయ్వార్ నప్పవో? ఒల్లొలి నీర్
పొయ్వదే పాలుమ్ముత్తైవ! కేళీయన
ఆవదే పోన్ఱు కెడుమ్.

ఓరాజా! విను. సత్పురుషులు పాపాత్ములు కూడ బెట్టిన సంపదను ఏ కార్యాలకు వాడుకోరు. అట్టి సంపద మంచి ఫలితాల నీజాలదు. సర్వనష్టాలకే దారితీస్తుంది.

# III - 7. అన్యాయార్జితము

## పాపంతో సంపాదించిన సొమ్ము మంచి కార్యాలకు ఉపయోగ పడదు

చ. కుమతులు దుష్టవృత్తి సమకూర్చిన యర్థము చేత మంచికా
ర్యములఁ నొనర్ప ( బెద్దలు భయం పడుచుందురు పాపమంచు ని
క్క_ము గద మీఱి చేసినను కార్యము విఘ్నము గాదె కుష్ఠ రో
గము గల వాని తిండి తినగా నగునే రుచి రాన్నమేనియున్.

దుర్మార్గంతో కూడబెట్టిన సొమ్మును మంచి కార్యాలకై ఖర్చు చేసికొనుటకు సజ్జనులు భయపడ్తారు. ఇది నిజం. అట్టి సంపదతో ఏకార్యం చేసినా అది మంచి ఫలితాన్నీయదు. రుచిరాన్నమే అయినా కుష్ఠిరోగి పెట్టితే తినలేము కదా!

ఒక్క_ చక్క_ని నిదర్శనంతో విషయాన్ని అన్వయించి చెప్పుట వలన భావ స్పష్టం గలిగింది. దుర్మార్గంతో సంపాదించే ధనం కుష్ఠి రోగి పెట్టే అన్నం వంటిదని తేలింది. ఆ సంపద ఎంత అసహ్యమైనదో వివరింపబడింది. తమిళంలో కంటె తెలుగు అనువాదం మేల్తరం. ఉపమానం వలన లోకానికి హితోపదేశం చేయడం జరిగింది.

## 214. అఱివిల్లార్ సెల్వమ్ పెఱుదల్ తున్బమ్పెఱుదలే.

తొన్నైమ్మె యిన్ మాణ్డ తుణి వొన్ఱుమ్ ఇల్లాదార్
నన్మైమ్మె యిన్మాణ్డ పొరుళ్పెరుదల్, - ఇన్నెలి నీర్
కేన్మేల్ ఇలంగు మలై నాడా! మాక్కాయ్త్తు
త్తన్మేల్ కుణిల్కొళ్ళు మాఱు.

బుద్ధి చాతుర్యంలో కూడ బెట్టిన సంపదను సంరక్షించుట మిక్కి_లి కష్టం. విరగకాసిన మామిడి చెట్టుకే కదా రాళ్ళ దెబ్బలన్నీ! ఓరాజా దీనిని తెలిసికో.

## బుద్ధి హీనుల సంపద బాధను గలిగిస్తుంది

తే. గీ. కృపణు చేతి ధనము కీడిచ్చు తనకె సం
తోష శూన్య మగును దుఃఖ మొదవు.
మధువు ( జేర్చి కాదె మధుపములకీ డొందు
ననెడి సూక్తి యెఱిగి మనుట నీతి.

లోభి చేత నుండే ధనము అతనికే కూడ సంతోషాన్నివ్వదు. పైగా దుఃఖాన్నే ఇస్తుంది. తేనె సేకరించడానికై పోయిన తేనె టీగలు అందే చిక్కుకొని చచ్చుననే సూక్తి తెలిసికొని బ్రతుకుట మంచిది.

ప్రధాన భావం రెండింటిలోను సమానమే. నిదర్శనాలు వేరు వేరు. తెలుగులోని అన్వయం కంటె తమిళంలోని అన్వయం లోక ప్రసిద్ధం. సుందరం.

## 215. ఇవఅన్మై

పెట్టాలుమ్ సెల్వమ్ పిజఅర్ క్కీ యార్తాన్దువ్వార్
కట్టారు మ్పట్టి ఇఱుగు బవాల్- కట్టా
వరం బిడై పూమేయుమ్వణ్ణిన లూర్!
మరంకుట్టైప్ప మణ్ణామయిర్.

ఓరాజా! విను. చెట్టును కొట్టే గొడ్డలితో వెంద్రుకలు తెగ వేయుటకు వీలులేదు. శాస్త్ర పాండిత్యమంతా గడించినా తాతినక ఇతరులకు పెట్టక లోభి యగుట వలన ప్రయోజనం ఏమి?

''చదువు'' అనే ఆయుధాన్ని సద్వినియోగ పరచుకోకపోతే దాని ప్రయోజనం శూన్యమే.

## ఈవి లేని చోటు

ఉ. ఆకుల పాటు లేక సకలాగమ శాస్త్రము లభ్యసించి దు
ర్వ్యాకులుడైన ధూర్తునికి స్వార్థ పరత్వమె యబ్బు గాని య
స్తోక మనీషిచే నొరుల దుఃఖము నెఱుంగ డేలకో
మ్రాకుల గొట్టు గొడ్డలిల మంగలి కృత్యము సేయ నేర్చునే?

నీచునికి ఏ బాధలు లేక శాస్త్రములభ్యసించి నందువలన స్వార్థ పరత్వమే వుంటుంది. సహృదయాలు ఉండవు. ఇతరుల దుఃఖాలు తెలియవు. గొడ్డలితో మంగలి కార్యము చేయగలడా?

యధా మాతృకం. తమిళంలో కంటె తెలుగులో భావం ఔచిత్యంగా సరళంగా చెప్పబడింది.

## 216. లోబి సెల్వమ్

వళం గలుమ్మూయ్ త్తలు మ్తేట్మా తాన్ పెట్ట
ముళంగు మురసుడై చ్చెల్వమ్- తళంగరువి
వేయ్మట్టి ముత్తు తిరుమ్ వేళ్ప! అదువన్టో
నాయ్పెట్ట తెంగమ్పళమ్.

జలపాతాలు, సెలయేర్లు, నీటి వనరులు గల వెదురు బొంగులలో ఉండే ముత్యపు రాశులకధిపతి అయిన ఓరాజా! విను. లోభికి సంపద ఉండినందువలన లాభం లేదు. తాను తినడు. ఇతరులకు పెట్టడు. వ్యర్థము. అది కుక్కకు దొరికిన నిండు టెంకాయ వంటిదే అవుతుంది.

### లోభి సంపద

తే. గీ. తినగ నేరడు పరులను తినగ నీయ
డట్టి వానికి భోగ భాగ్యంబు గలుగ
నేమి లాభంబు వ్యర్థంబు భూమి మీద
కుక్కకును నిండు టెంకాయ చిక్కినట్లు.

లోభి సంపదను ఇతరులకు ఈయడు. అతడు తినడు. అట్టి వాని భోగ భాగ్యాలు అన్నీ వ్యర్థమే. కుక్కకు నిండు టెంకాయ చిక్కుట వంటిదే.

యధా మాతృకం.

## 217. ఈయాదాన్ సెల్వమ్పొలివు పెఱాదు

ముళవొలి మున్నీర్ ముళు దుడ నాణ్డార్
విళ వూరిల్పాత్తే పోల్ వీళ్న్ద విదల్ కణ్ణుమ్
ఇళ వెన్తేర్ఱు పొరుళ్ ఈ యా దాన్సెల్వమ్
అళ కొడు కణ్ణే నిళువు.

ఒక ఊరిలో తిరునాళ్ళు జరిగాయంటే, ఆ మరునాడు ఆ ఊరంతా పొగరాజుకొంటూ ఉంటుంది. (మిగిలిన చెత్తాచెదారం కాల్చబడుతుంది కాబట్టి) గొప్పప్రభువుకైనా ఇంతకుమించి ఆ ఊరిలో మరేమి గొప్పగా కన్పించదు. సంపద గలిగిన వాడు దానశీలి కాకపోతే రూపవతి గుడ్డిదైనట్లు ఆ సంపద వ్యర్థము.

## దాన గుణం లేని వాని సంపద ప్రయోజన పడదు

మ. సురనాథుం బురుడించు భోగములచే శోభిల్లుచున్ శాస్త్ర వి
స్ఫురణ న్పొందిన రూప వంతుడు దయా శూన్యుండయా నేని సు
దరికిన్నేత్ర విహీనమై నటుల నిందంబొందడే గంగజా
తరలో భూతదయాప్రసంగములు వ్యర్థంబైన చందంబునన్.

రూపవతి గుడ్డిదైనట్లుగా ఒకానొక రూపవంతుడు దేవేంద్ర భోగాలనుభవిస్తూ ఉండినా శాస్త్ర పాండిత్యాలు గడించినా దయలేని వాడైతే అతడు నిష్ప్రయోజకుడే అవుతున్నాడు. బలి మొదలగునవి జరిగే గంగ జాతరలో భూతదయను గురించి ప్రసంగించి ఏమి ప్రయోజనం.

ఇదొక స్వతంత్రానువాదం. మూలంలో దానగుణం చెప్పబడి యుండగా ఇచ్చట దయాగుణం ప్రస్తావించబడింది. మూలంలోని ఉపమానం అస్పష్టం. తెలుగులో సమన్వయ పూరకమైన ఉపమానం వున్నది.

## 218. ఈ యాద పొరుళ్ ఇరుందుమ్ పయన్పడాదు.

నావినిరందార్ కుత్తైయజీందు తాముడైయ
మావినై మాణ ప్పాదికిట్పార్- తీవినై
అంజి లెనంజా విడిలెన్? కురుట్టుక్కణ్
అంజి లెన్తాంజాక్కా లేన్?

గుడ్డివాడు కళ్ళు మూసుకొన్నా తెరుచుకొన్నా ఒక్కటే. ఎప్పుడూ ఏదీ కన్పించదు. ఎంతోమంది లేమిచే బాధ పడుతూ ఉంటారు. కాని ఇవ్వగలిగినంత వస్తు సముదాయం లోభి వద్ద ఉంటుంది. ఉన్నవాడు లేనివారికివ్వడు. అయితే ఉత్త జాలి చూపిస్తూ ఉంటారు. దేనికి నిజంగా భయపడరు. అందువలననే అతనికి కీడు జరుగుతుంది.

## పరులకీయని వస్తు సంపద వలన లాభం లేదు

ఉ. మోసపు వృత్తి చే ధనము ముచ్చిలి దాచెడు మోసగాడు స
న్యాసి వలెన్ విరాగ వచనంబుల ( బల్కిన నేమి కాక పే
రాసను లుబ్ధ వాక్యముల నాడిన నేమగు గ్రుడ్డి కన్నులన్
మూసిన నొక్కటే మరియు మూయక యుండిన నొక్కటే కదా!

మోసంతో ధనం సంపాదించిన వాడు సన్యాసి లాగా వైరాగ్యపు మాటలను మాటాడి లోకాన్ని మోసం చేస్తాడు. గ్రుడ్డివాడు కళ్ళుమూసుకొన్న తెరచుకొన్న ఒక్కటే కదా!

స్వతంత్రానువాదం. మూలంలోని భావం గ్రహింపబడలేదు. ఉపమానము నందు మాత్రం సాదృశ్యం వున్నది.

## 219. ఈయాదు పొరుళై వైత్తిఅప్పవర్.

పడరు మ్పిఅప్పిఙ్కొణ్డీయార్పొరుళై
త్తొడరుంత మ్పట్టినాల్ వైత్తిఅప్పారే
అడరు మ్పు ళుదిన్ కణేట్టుక్కుడ రొళియ
మీ వేలి పోక్కు పవర్.

మరు జన్మకుపయోగపడు మంచిపనులు, దానధర్మాలను కొందరు చేయరు. సంపదను నానాటికి వృద్ధి చేసికొంటారే తప్ప అనుభవించరు. ఇతడు యుద్ధంలో ఓడిపోయి గౌరవ చిహ్నమైన గొడుగు క్రిందపడిపోతే మరల ఆ గొడుగును ఎత్తి యథా స్థానంలో పెట్టాలనుకొనే వాని వంటివాడు. గొడుగు క్రిందపడిపోయిన వెంటనే వానికి ఆయువు మూడిందని తెలిసికోడు. కూడబెట్టిన సంపద వలన ప్రయోజనం లేదు. మరుజన్మకు ఎట్టి పుణ్యకార్యాలు చేయడం లేదు. యుద్ధంలో ప్రాణాలు దక్కినందుకు క్షణకాలం సంతోషించే వానిలాగా లోభి సంపద ఉన్నదనే అల్ప సంతోషానికే మురిసిపోతాడు.

### ధనాన్ని పరులకీయక దాచిపెట్టుట

మ. నరజన్మంబు పవిత్రమంచెఱిగి సన్మార్గంబుతో వర్తిలన్
మరు జన్మంబున సౌఖ్యము ల్కలుగు జన్మంబుల్తరించున్నరా
చరణుండై సుఖ సంపదల్తలపగా (జన్నేకటా వట్టివి
స్తరిలో మంచి జలంబు పోసి పిసుక ధాత్రీ జనుల్నవ్వరే.

నరజన్మం పవిత్రమైందని తలచి మంచి చేయడం వలన మరుజన్మలో సౌఖ్యాన్ని పొందవచ్చు.

ఎల్లవేళల సంపదనే కూడ బెట్టడం వలన లాభం లేదు. విస్తరిలో నీళ్ళు మాత్రమే పోసి అన్నం కలిపే రీతిగ కలిపితే ప్రయోజనం లేదుకదా!

మూలంలో దూరాన్వయంగ చెప్పిన ఉపమానాన్ని తెలుగులో వదిలిపెట్టారు. సుబోధకమైన నిదర్శనంతో ప్రధాన విషయాన్ని అన్వయించి చెప్పడం వలన అనువాదం సులభగ్రాహ్యం.

## 220. ఉట్రారు అవిన్దర్కు ఉదవామలుంబర్కు ఉదవుదల్.

విరుంబి అడైందార్క్కుమ్బుట్రత్తవర్క్కుమ్
వరుందుమ్బసి కళైయార్వ్వంబర్క్కు దవల్
ఇరుంబణ్ణై విళ్ళైత్త పురువత్తాయ్! అట్ర
క్కరుంబన్నై యన్నతుడైత్తు.

సంపాదించిన దానిని తన వారికీయక పోయేవాడు నాటిన వానికుపయోగ పడని చెఱకుగడ వంటివాడు.

### తమ వారికి సహాయపడనివాడు వ్యర్థుడు

కం. ఘనమగు సంపద గలిగిన
ధనవంతుడు మిత్రబంధు తతి (బ్రోచుటచే
ఘన యశము గలుగు లేకు
న్నను వానిని లోభి కుక్క నా జనులనరో?

సంపన్నుడు బంధు మిత్రులను ఆదరిస్తే అతనికి కీర్తి గలుగుతుంది. అట్లు చేయకపోతే లోకం వానిని లోభి, కుక్క అంటారు.

యథా మాతృకం. ఆదరించుట వలన కీర్తి, ఆదరించక పోతే నింద అనే కార్య ఫలితాలు - రెండూ - తెలుగులో చెప్పబడినాయి.

## 221. పూర్వపుణ్ణియత్తాల్పొల్లార్ పారుప్పెరువర్

వళంగార్వ్వలియిలార్ వాయ్చ్చొల్ల మ్పొల్లార్
వళం దొరువర్ క్కుట్టాల్ ఉదవలు మిల్లార్
ఇళం దిల్పెల్వమ్బొఱుదలుమ్ ఇన్నార్,
పళం జెయ్యోర్పిన్న విడల్

లోభి, బలహీనుడు, దుష్టుడు, కనికరం లేనివాడు- వీరి యెడ సంపదలు నానాటికి చేరుతాయి. ఏనాడో ఎరువు వేసిన భూమి తరువాతికాలమున సారవంతమై పంటలు పండుటయే దీనికి కారణం.

## పూర్వ పుణ్య ఫలం వలన దుష్టులకు సంపదలు చేరుతాయి

ఉ. ఉత్తమ కార్యముల్సలిపి యోగ్యులు కష్టములొందు చుండ దు
ర్వృత్తిని జేయుచున్ మతి హీనులు సౌఖ్యములొందుటేలన
చ్చిత్తము తోడఁ బూర్వమున జేసిన పుణ్యముగాదె యెప్పుడో
సత్తువ ఁజేయు క్షేత్రముప్రశస్త ఫలంబు లొసంగు కైవడిన్.

ఉత్తములు మంచి పనులు చేసి కష్టాలనుభవించుతూ ఉంటారు. బుద్ధి హీనులు చెడ్డపనులు చేసి సుఖపడుతూ ఉంటారు. దీనికి కారణ మేమనగా పూర్వమెప్పుడో మంచి మనస్సుతో పుణ్యకార్యాలు చేసి యుండుటయే. భూమిని సారవంతం చేయుట వలన కొంత కాలానికది మంచి ఫలితాన్నిచ్చుట వంటిదే ఇది.

తెలుగులో భావం మూలంలో కంటె మరి కొంత విశదంగా వివరించారు. పుణ్య ఫలమే వారివారి అనుభవాలకు కారణమనుట స్పష్టంగా జెప్పబడింది.

## 222. ఉదవి సెయ్వార్పోల్ కాట్టి ఒమ్త మ్పెయ్యామై

ఓఱ్కుప్పట్టాట్టార్ ఉణర ఉరైత్తపిన్.
నట్పెయ్గై సెయ్వార్ పోల్ కాట్టి వసైయఱుంగ
వట్కొట్ట సెయ్గై యదువాల్ అవ్వాయుట్టై
ప్పుఱ్కుళుత్తిల్యాత్తు విడల్.

దరిద్రునికాతని పేదరికాన్ని గుర్తు చేసి, తాము సహాయపడునట్లుగా ప్రవర్తించి, చివరికతని ఉత్సాహం నశించేటట్టు బలంతో పనులు చేయించుట అనేది ఆకలి గొన్న పశువు నోటికి కసువందించినట్లు నటించి దాని మెడకు తాడు తగిలించుట వంటిదే అవుతుంది.

## సహాయపడే విధంగా నటించడం

ఉ. ఎద్దడి కష్టముల్నెట్టెటో కార్యము సేయు వానికిన్
సుద్దులు చెప్పి మెల్లగను సోమరి యొక్కడు చేరి కార్యముల్
ముద్దుగ ఁదీర్తునంచు ఁదుది ముట్టగ నేరక పాడు చేయువా
డెద్దు తినంగ నున్న కసువెత్తి శిరంబున గట్టు వాడగున్.

కష్టంతో పనులు చేసుకొంటూ ఉండే వాడి యొద్ద కొక సోమరి వచ్చి చేరి కథలు చెప్పి సహాయం చేసేటట్టు నమ్మించి చివరి కతని పనులను నాశనం చేస్తాడు. ఇది తినే గడ్డిని ఎద్దు తలపై పెట్టుట వంటిదే.

భావానువాదంలో మార్పులేకున్నా, వివరణలో మార్పు కన్పిసున్నది. మూలంలో దరిద్రునికి సహాయపడుట అని గలదు. తెలుగులో కష్టంతో పని చేసే వానికి అని ఉన్నది. అట్లే 'గడ్డి అందించేటట్టుగా నటించిన' అవి తమిళంలోఉండగా తెలుగులో తలపై ఉంచుట అని ఉన్నది. అనువాదం కన్న మూలభావం మిన్న.

## 223. ఇయలాదదై ఇయల్వారాగ ఒట్టుదల్

అడైయ ప్పయిన్దార్ సొల్ ఆట్ట వరాక్కోట్టాల్
ఉడైయ తొన్టిల్లామై యోట్టిన్ పడైపై
ట్టడైయ అమర్త కణ్ పైం దొడి! అప్పాదాల్
ఇడైయ నెఱింద మామ్.

వాడియైన చూపులు గలదానా! ఒక వ్యక్తి తమ యొద్దనున్న వస్తువును గోరినపుడు దాని తప్పక ఇచ్చేటట్టు మాట ఇచ్చి చివరకీయక ఏమార్చుట గొల్లవాడు ఒక చెట్టును మెల్లమెల్లగా నఱికి నేల ద్రోయుట వంటిదే అవుతుంది.

ఉ. త్ర్యంబక మిత్రు గేరెడి ధనాఢ్యుడొకించుక లోభి యైన మో
దంబుగ బీద వారలకు దప్పక సాయమొనర్తు నంచు బల్
డంబము లాడు వాని ప్రకటస్ఫుట వాక్యము నమ్మ మట్టిగు
ఱ్ఱంబును నమ్మి యేట దిగు రౌతు గతిన్ దరిగాంచ వచ్చునే.

శివుని చెలికాడగు కుబేరుని మించిన ధనవంతుడైన లోభి గుణముంటే బీదవారికి సహాయం చేస్తానని ప్రగల్భాలు మాత్రమే పలుకుతాడు. కాని ఏ సహాయం చేయడు. మట్టి గుఱ్ఱాన్ని నమ్మి ఏటిలో దిగితే ఆవలి గట్టు చేరలేము కదా!

'వదరుబోతు తనం వలన ప్రయోజనం లేదు. వారి వలన కార్యహాని జరుగుతుంది'. అనే భావాలు రెండింటి యందు సమానమే. నిదర్శనం చెప్పి అర్థాంతర న్యాసంగ అన్వయించుటలో మూలము కన్న అనువాదంలో సారళ్యమున్నది.

## 224. వన్నెం జరిడమిరంద వరొన్ష్ట మ్పెరార్

మరమ్పోల్ వలియ మన్ త్తారై మున్ని
న్టిరందార్పెరు వత్తొన్టిల్లై- కురంగూచల్
వళ్ళియనాడు మలైనాడ! అప్పాతఱో
పళ్ళియుళ్ళయ మ్పుగల్.

ఓ రాజా! విను. చెట్టువలె కఠినమైన హృదయం గలిగిన వారిముందు యాచకులు నిలబడి అడిగితే యేమీ లభించదు. ఈ కార్యము భిక్షాటనచే బ్రతుకుతెరువు చూచుకునే శమణ మహర్షుల చెంత భిక్షకై వెళ్లుట వంటిది.

## లోభిని వేడుకొనుట వలన ప్రయోజనము లేదు.

చ. పరుల కొసంగ లేడు తన బంధుల కీయమనంబు రాదు పె
క్కు రుచుల భోజనంబు దినఁగోర్కె జనింపదు గాన నట్టి భూ
వరుఁడగు లోభి వేడుకొన వ్యర్థము గాదె శుభంబు గల్గునే
పరిమళ కస్తురిన్ బడయఁ బందిని వేడిన నీయ నేర్చునే.

పరులు కేదీ ఈయక, బంధువుల కివ్వడానికి మనసు రాక, తాను కూడ రుచికరమైన భోజనాలను తినక వుండే లోభియైన రాజును వేడుకొనుట వ్యర్థము. సువాసన కలిగిన కస్తూరిని పొందడానికి పందిని వేడుట వంటిదే యిది.

మూలంలో చెట్టు వలె కఠినంగ నుండే వ్యక్తిని అర్థించడం వలన లాభం లేదు అని వుండగ తెలుగులో లోభిని అడుగుట వ్యర్థమని చెప్పడంతోపాటు, ఆ లోభి గుణాలను వివరించారు. ఉపమానంలో తమిళం ఆనాటి సాంఘిక విషయంగ శమణుల ప్రస్తావనతో నున్నది. తెలుగున భావ విస్పష్టతకై ఒక చక్కని పోలిక సూచింపబడింది.

## 225. నంబి వందవనై ఆదరియాదవనుక్కు మోక్షం ఇల్లై

ఇసైవ కొడుప్పదు ఉమ్ ఇల్లెన్పదు ఉమ్
వసైయన్రు వైయత్తియల్బె. అహ్దన్రి
ప్పసై కొణ్డవన్ అ క్క ప్పొత్తు ఞ్ఞానాయిన్
న్నసై కొణ్ణాన్సెల్గై మిల్.

ఒకరికీయదగింది ఇవ్వవచ్చును. లేనిది లేదన వచ్చును. దానివలన నిందరాదు. ఇది లోకం తీరు. అన్నార్థియై వచ్చిన పేదవానికి ఉన్న దానిలో కొంత దానం చేయడం ధర్మం. అతడే మోక్షాన్ని పొందగలడు.

## నమ్మిన వారిని ఆదరించుటయే మోక్షానికి దారి

ఉ. ఖ్యాతి లభించు బీదలకుఁ గల్గిన మట్టుకు దానమీయ సం
పాతము జెందు శక్తికిని పైబడి దాన మొసంగఁ గాన సం
ప్రీతిని శక్తి మాత్ర పరితృప్తిని జేసిన వాడె ముక్తు డౌ
భూత దయా విహీనుడెటు పూజలు సేసిన ముక్తిగాంచునే.

ఉన్నదానితో బీదలకు సహాయం చేయుట వలన కీర్తి గలుగుతుంది. శక్తికి మించి ఇతరులకు పాయపడడం వలన కష్టాలే గలుగుతాయి. తృప్తిగా శక్తికి తగినట్లు పకారం చేసేవవాడే ధన్యుడు. ఆ విధంగా కాక దయా విహీనుడై వాడెట్టి పూజలు చేసినా పుణ్య ఫలాల్ని పొంద గలడా?

'ఎవరికెంత సహాయం చేయాలో తెలిసి శక్తికి తగినట్లు సహాయం చేయడం మేలు' అనుట ప్రధాన భావం. రెండింటి యందు ఈ విషయమే చెప్పబడినా భావ వ్యక్తీకరణంలో భేదాలున్నాయి.

## 226. తృప్తి అడయార్క్కు ఈంద పొరుళిళంద పొరుళే

తమ రాలుమ్త మ్మాలు ముట్టా లొన్త్రాట్రి
విగరాగి చ్చెన్తారు మళ్లర్ ఇవర్త్తై
నీత్త నీర్త్తణ్ర్ప్! సెయద తువరాదార్
కీత్తై యెల్లా మిళవు.

ఓ రాజా! విను. పరులు కష్టాలలో ఉండేటప్పుడు, వారికి తగిన రీతిగ సహాయం చేసి వారి మనస్సుకు తగినట్లుగా వడుచుకొనే వారెవ్వరు ఈ లోకంలో ఉండరు. కృతజ్ఞతా భావంతో మెలగని వారికి చేసిన సహాయం నష్టాన్నే గలిగిస్తుంది.

## తృప్తి లేని వానికిచ్చే ద్రవ్యం దారబోయిన దానితో సమానం

మ. చికిరం బిచ్చిన యంత చాలునని తృప్తింజెందు నయ్యర్థికిం
చుక యీ యన్నులవంతమై నెగడు నస్తోక ప్రీతి నేమిచ్చినన్
సకలంకాత్ముడు దుఃఖ పీడితుడు నిస్సంతోషి యౌ నేని పం
దికి బన్నీర మొసంగు చందమున వ్యర్థీ భూతమౌ నిద్ధరన్.

కొలదిగ ఇచ్చినా చాలు అని సంతృప్తి పొందే వానికి ఏమిచ్చినా ఫలవంత మౌతుంది. దుర్జనునికి అపరిమిత ధనాన్నిచ్చినా అతడు సంతోషపడడు. పందికి పన్నీరు దానం చేయుట వలె దాన ధర్మాలన్ని అతని యెడ అప్రయోజన మౌతాయి.

మూలంలో ఉండే భావాన్ని తెలుగులో నిదర్శన పూర్వకంగ సమగ్రంగ సుబోధకంగా చెప్పారు.

## 8. ఊళ్

## 227. ముయఱ్చి యిన్మమ్ మున్మై విన్నై వలియదు.

ఎవ్వన్నత్తై యా య్యొప్పరుళ్మ్మ డికుమ్ తాళాన్మై
తెయ్వ ముడిప్పుళి ఎన్ చెయ్యుమ్? మొయ్యో్మణ్ణు
పూప్పుక్కు వణ్ణార్కు మూర! కుఱుంబి యంగుమ్
కోప్పు కుళ్ళ చెయ్వదిల్.

ఓ రాజా! విను. ఒకరాజు దిగ్విజయం చేసి ఒక ప్రదేశాన్ని చేరేటప్పుడు అచ్చటి రాజులు లొంగి పోవలసిందే కాని ఎదిరించలేదు. అట్లే దైవం దుఃఖాన్నే నిర్ణయించినపుడు కార్య సాఫల్యానికై వ్యక్తి చేసే ప్రయత్నాలన్నీ వ్యర్థమే అవుతాయి.

## III - 8. కృషి ; కర్మ పద్ధతి

ఉ. భంగము లేక కార్యములు భద్రయుతంబుగ ౘేయ నెంచి యు
ప్పొంగి భటాళి ౘెట్టి ధనము న్వెదజల్లుచు యుక్తి చేసినన్.
భంగము లౌను పూర్వ భవ పాప ఫలంబుల చేత నేలకో
అంగిట నెన్ని యున్న శని యల్లుని నోట వసించురీతిగాన్.

ఆటంకాల్ని అరికట్ట కార్యం శుభప్రదం కావాలని భటుల నియమించి ధనాన్ని వెదజల్లిన కార్యం చెడిపోతుంది. పూర్వ జన్మంలోని పాప ఫలిత మట్టిది. అంగట్లో అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అనే విధంగా ఏమి లభించదు.

పూర్వ జన్మ పాప ఫలంచే కార్య భంగమగునని అనువాదంలో ఉంది. దుఃఖం దైవనిర్ణయమయినపుడు కార్యహాని గలుగుతుందని మూలం. భావమొకటే అయిన చెప్పడంలో భేదమువున్నది. తెలుగులో అర్థాంతర న్యాసం సమన్వయించ బడింది.

## 228. కరుమంగళ్ విన్నైయిన్నగైయ

చుట్టి చ్చొల్పడు మ్పేరఱివి నార్ కణ్ణుమ్
పట్ట విరుత్త మ్పుల వానాల్- పట్ట
పాఱియిన్ వగైయ కరుమమ్ అదనాల్
అఱివిన్నై ఊళే అడుమ్.

ఒక్కొక్కప్పుడు విద్వాంసుని యందు కూడ అనివార్యాలైన దుర్గుణాలుండి, అకారణంగ అతడు చెడు పనులు చేస్తాడు. విధి నిర్ణయమైన పాపమే దీనికి హేతువు.

## కర్మ ఫల విధానాలు

కం. వసురుద్రేందాదులు తొలి
వసమటి చెడు పనులు (జేసి వనటంబడరే
పసులై ''బుద్ధిః కర్మా
నుసారిణి'' యనుచు బుధాళినుడివిన భంగిన్.

వసుదేవుడు, శివుడు, ఇంద్రుడు మున్నగు మహామహులు తమకు తెలియకనే చెడు పనులు గావించి దుఃఖాలపాలైయ్యారు. ''కర్మాన్ననుసరించి బుద్ధి'' అనే పెద్దల వాక్యాలబట్టి వీరు వివేకాన్ని కోల్పోయి ప్రవర్తించారు కదా!

అనువాదంలో వసురుద్రేంద్రాదులు చెడు పనులు చేయడం వలన దుఃఖాన్ని పొందినారని వున్నది.ఈ అకార్యాలు పురాణ ప్రసక్తములుగ గ్రహింపబడవలసి వున్నది. అనువాదం కన్నా మూలంలోని భావం సువ్యక్తం. తెలుగులో సంస్కృత లోకోక్తిని చెప్పి అర్థాంతరముగ సమన్వయించుట జరిగింది.

## 229. ఉట్టపాలుఉుదల్

అంగణ్వై ఖుంభిన్ అగనిలా పారిక్కుమ్
తంగళుం తీంగుఉుదల్ కాణ్డు మాల్-పొంగి
అట్టై ప్పొయరువి అణి మలైనాడ!
ఉట్టపాల యార్క్కుమ్ ముఉుమ్.

ఉత్తుంగ తరంగ చయ ఝరీ వేష్టిత పర్వత భూములకధిపతి యైన ఓ రాజా! విను. చల్లని కిరణాలను భూమికి ప్రసరింపజేసే చంద్రునికి కూడ రాహు కేతువుల బాధ తప్పలేదు. గొప్పవారికి కూడ కష్టాలు తప్పవు. అందుండి వారు తప్పించుకోలేరు.

### కర్మ ఫలం తప్పదు

ఉ. నిర్మల కాంతు లీను రజనీ చర భాస్కరులప్పుదప్డు
ష్మర్మ్మలు రాహుకేతు లొసంగెడు బాధ సహింపరేకటా!
ధర్మముగా విధాత సతతంబును కుమ్మరి వృత్తి చేయడే
కర్మము వీడునే దివిజ గంగను మున్గిన కాశి కేగినన్.

కాంతి కారకులైన సూర్య చంద్రులకే రాహు కేతు పీడ తప్పలేదు. బ్రహ్మ అంతటివాడు కుమ్మరి వలె జీవసృష్టిలో ప్రాణులనే కుండల్ని చేస్తు ఉన్నాడు.ఎట్టి వార్కైనా కర్మములు చేయక తప్పదు. ఆకాశ గంగలో మునిగినా, కాశికేగినా కర్మం తప్పించుకోలేము.

మూలంలో చంద్ర ప్రసక్తియే ఉన్నది. సూర్యునికి కూడ గ్రహణం బాధ ఉండుట వలన తెలుగులో సూర్యుని ప్రసక్తి కూడ చేర్చబడింది. బ్రహ్మ కుమ్మరి వాని పని చేస్తున్నాడనే భావం మూలంలో లేదు. అనువాదం ఆదరణీయం.

## 230. ఉట్టపాల తీణ్డాదు విడామై

కళ్ళు మలత్తి ల్యాత్త కళిఱుమ్ కరువూర్
విళు మియోన్ మేఙ్ స్సెట్ట దనాల్ విళుమియ
వేణ్డినుమ్ వేణ్డా విడినుమ్. ఉట్టపాల
తీణ్డా విడుదల్ అరిదు.

''కరుమలమ్'' అనే నగరంలో ఉండిన ఏనుగు కరికాల చోళుని రాజుగావించింది.ఎవరెవరికి ఏయే కాలాల యందు ఏది అనుభవించవలసి ఉంటే అవి లభిస్తాయి. వారి కిష్టమున్నా లేకున్నా అవి అందియే తీరుతాయి.

''కరుమలం'' అనేది సీర్కాళి నగరమని ఆనగరాన్నేలే రాజు మనశ్శాంతి లేక, అతని తరువాత ఆ బాధ్యతను నిర్వహించే దానికి వారసుని ఎన్నుకోవాలని నిర్ణయించాడు. పట్టపుటేనుగుకు కన్నులు కట్టి నగర వీధులయందు తిరుగాడ జేశాడు. ఆ ఏనుగు ఎవరిని దాని వీపుపై మోసుకొని వస్తుందో అతడే ఆ నగరానికి రాజుగా చేసేటట్లు నిర్ణయం. ఆ ఏనుగు అలా తిరిగి కరికాలుని దాని మూపుపై ఎక్కించుకొని వచ్చిందట. మంత్రులతనిని ఆ తరువాత రాజుగావించారు.'' ఇది జన శ్రుతి.

### రానున్నది రాక మానదు

కం. జ్ఞాను లతి సంచయేచ్ఛకుఁ
బూనక యే నారికేళమున జలము క్రియన్
కానని సంపద కూడును.
రానున్నది తనకు ( దానె రావచ్చు ( గదా!

వివేకం గలవాళ్ళు మానసిక క్షోభకు లోనుకారు.కొబ్బరి కాయలోనికి నీరులాగా సంపద రావాల్సి ఉంటే వచ్చే తీరుతుంది.

మూలంలోని కరికాల చోళుని కథాప్రసక్తి అనువాదంలో లేదు. 'సిరిదావచ్చిన వచ్చును సలలితముగ నారికేళ సలిలము భంగిన్' అనే సుమతి శతకంలోని ఉపమానం గ్రహింపబడి విషయం సుబోధకం గావించబడింది.

## 231. తీణ్ణు దఱ్కురియార్రై ఇలక్కుమి తీణ్ణుదల్

ఆ అయ్యాళర్ల్గు అణి నెడుమ్ పెణ్ణైయ్యై
ఏ ఎయిర వెల్లా మ్కా త్తాలుమ్ వా అయ్పు
డఱ్పాలార్ కణ్ణే పడుమే. పాటియుమ్
తొడ ఱ్పాలార్కు ణ్ణే తొడుమ్.

తాటి పండుకై రాత్రంతా చెట్టు క్రింద కాపలా కాసినా అదృష్టముండే వారికే అది లభిస్తుంది. లక్ష్మి మెచ్చిన వానినే చేరుతుంది.

### సిరిదావలచిన వానినే చేరుతుంది

కం. సురలన మృతము వరించెను
సిరి హరిని వరించె, విషము శివుని వరించెన్
ధర నేరి కేది య్యర్హమొ
కర మర్థిని వారి కదియె గ్రక్కున నమరున్.

అమృతం దేవతలను కోరింది. లక్ష్మి హరిని చేరింది, విషం శివుని చేరింది. లోకంలో ఎవరెవరికి ఏది ఏది అర్హమొ వారలకది వచ్చి చేరుతుంది.

వారివారి అర్హతలను బట్టి ద్రవ్యాదులు లభిస్తాయనే భావం రెండింటను సమానమే. మూలంలో చెప్పిన ఉదాహరణం కాక పురాణోక్తులు తెలుగులో గ్రహింపబడుట వలన కవికి అందలి అభిరుచి వ్యక్త మౌతూ వున్నది.

## 232. పెరియ సెల్వ మ్పెఱా దఱ్కు ము న్వినై కారణం

నుఱ్పారియ నల్వినై ముట్టి న్ది చ్చెయ్యాదార్
పిఱ్పారియ సెల్వమ్పె ఱలామో? వైప్పా
డికలి ప్పారుళ్ సెయ్య ఎణ్ణే యక్కాల్ ఎన్నామ్
ముదలిలాక్కుదియ మిల్.

పూర్వజన్మంలో ఎట్టి పుణ్య పరిపాకాలు లేనివాడు మరుజన్మలో సంపద సౌఖ్యాలను ఆశింపలేడు. మూలధనం మరొకరిదైతే ఫలితాలను ఇతడు పొందగలడా! సొంత మూలధనం లేనివాడు పూర్తి ఫలితాలనుభవించలేడు.

## పూర్వ జన్మ సాఫల్యం వలన గొప్పసంపదలు పొందుతారు

తే. గీ. పూర్వ జన్మార్జితంబగు పుణ్యమూల
ముననె మనుజుడు సుఖియించు మూలధనము
వణిజుడెక్కువ యుంచి లాభంబు వడయు
కరణి ఘను లాచరింత్రు సత్కర్మములనె.

పూర్వజన్మమందు ఒకడార్జించిన పుణ్యవిశేషం వలననే మరుజన్మలో మానవుడు సుఖాలను పొందుతాడు. వర్తకుడు మూల ధనం అధికం పెట్టి లాభాలను పొందేవిధంగా గొప్పవారు సత్కర్మల నాచరించి పుణ్యాన్ని సంపాదించు కొంటారు.

మూలభావం చక్కని పోలికతో వివరింపబడింది.

## 233. కూడుంగా లత్తిల్సెల్వ మ్వందు కూడుదల్.

పన్నాళుమ్ నిన్ర విడత్తుమ్కణి వేంగై
నన్నాళే నాడి మలర్దలాల్ - మన్నర్
ఉవప్పవళి పట్టాళి గిన్నుమ్ సెల్వమ్
తొగళ్పాల పోల్దే తొగుమ్.

వేంగై చెట్లులో పువ్వులు పూచినా పక్వమొచ్చినపుడే కాయలు కాయును. అట్లే రాజానాశ్రయించి సేవచేసినంత మాత్రాన రావలసిన కాలములోనే సంపదలు చేకూరుతాయి.

## రావలసిన సమయం లోనే సంపదలు వస్తాయి

ఉ. చాలుగ నాలవాలము విశాలము చేసి జలంబు పోసి కొ
ద్దాలిక దోహద క్రియలు తంత్రము లెన్ని యొనర్చి కోరినన్
కాలము చేరకుండినను కాయలు పండ్లును గల్గ నేర్చునే
కాలము కూడినన్గద సుకర్మములైన ఫలంబులిచ్చెడిన్.

పారతో తవ్వి పాదుల్ని విశాలం చేసి, తగు విధంగ నీరుపోసి దోహద క్రియలనేకం చేసితే, కాలం సమీపించ[illegible] కాలం సమీపించినప్పుడే ఎంతటిమంచిపనులైన ఫలితాన్నిస్తాయి.

యధామాతృకం.

## 234. ఉయ్‌వదఱ్కు ఉయ్యుమిడమ్ ఉళదాదల్.

కుఱైత్తు కొళప్పట్టార్కోళిళుక్కు ప్పట్టు
ప్పుఱై త్తెళుందు పోగినుమ్పోవర్- అరక్కిలుళ్
పాయ్యట్ట ఐవరుమ్పోయినార్ ఇల్లైయే.
ఉయ్వదఱ్కుయ్యా విడమ్.

స్నేహితులు ఎల్లప్పుడు మనలను కాపాడుతారని అనుకోరాదు. వారు ఎడబాయగలరు. పాండవులులక్క యింటినుండి తప్పించుకొని బ్రతికినట్లు బతకాలని ఉంటే ఎంతటి ఆపదలుండినా తప్పించుకొని బ్రతుకుతారు.

## బ్రతకాలని వుంటే బ్రతికియే తీరుతారు

ఉ. నిప్పిడఁ జేసి పాండవుల నీఱుగఁ జేయ దలంచి కౌరవుల్.
ముప్పగు లక్క యింటినిడ మోసముపోయిరె పాండు నందనుల్.
నొప్పి యొనర్తురొక్కొ కుజనుల్సు జనాళికి సర్ప దష్టమౌ
దుప్పిక మాయు గాని పొడ దోషము కల్గునె యించుకేనియున్.

లక్క యింటిని తగులబెట్టి పాండవులను బూడిద సేయ నెంచారు కౌరవులు. దుష్టులు సాధువులను బాధించదలంచినా వారిని బాధించలేరు. దుప్పిని సర్పం కాటు వేసినా అది మాయమగును కాని విషం పని చేయదు కదా!

పురాణంలోని కథా విషయం రెండింటను ఉదాహరణంగ గ్రహింపబడింది. కాని లోక ప్రసిద్ధమైన ఒక నమ్మకం గ్రహింపబడి- మూలం కంటె భిన్నంగా- ఉదహరింపబడింది.

## 235. ఆవార్కు తీమైయుమ్నన్ మై యాదల్

ఇదుమున్ను తీదెన్ట్రి సైందదువుమ్ ఆవార్
క్కుదు మన్నుమ్ నల్లదే యాగుమ్- మదు మన్నుమ్
వీనాఱు కానల్ విరితిరై త్తణ్ సేర్ప
తీనాళ్ తిరువుడై యార్కిల్.

ఓ రాజా! విను. ఒకానొక కార్యము అతనికి కీడు గలిగించ గలదని పరులు తలంపవచ్చు. కాని అది అతనికి మంచినే గలిగిస్తుంది. అదృష్టం ఉంటే కీడు దరి దాపులకు రాదు కదా!

## అదృష్టముంటే కీడే మేలుగామారుతుంది

ఉ. పాండవ కౌరవుల్కలన బాహుబలంబున బోర కౌరవుల్
బెండు పడంగ నేల జయభేరిని వేయగ నేల పాండవుల్
నిండు మనంబు తోడ హరినిల్చిన ప్రక్క జయంబు గల్గెగా
కొండన నేల దైవము నహో యెదిరింప జయంబు గల్గునే?

కౌరవ పాండవుల శక్తి సామర్థ్యాలతో యుద్ధం చేశారు. కౌరవులకు ఓటమి గల్గింది. పాండవులు రాజ్య పాలకులయ్యారు. శ్రీకృష్ణుడు దైవముండిన వైపే జయం గలిగింది. దైవాన్నెదిరించిన వారికి జయం ఎప్పుడు గలుగదు.

మూలం కంటె భిన్నమైన రచన యిది. మూలంలో అదృష్టమున్న వారికి అన్నీ మంచిగానే జరుగుతాయని ఉన్నది. తెలుగులో దైవ పక్షానికే జయమని మార్చబడింది. పైగా కౌరవ పాండవ కథా ప్రస్తావన చేయబడి అన్వయింపబడింది.

## 236. విది వళి యల్లదు వేణ్డియన కైకూడావై

ఆట్టుం తగైయ అరసుడైం దార్ క్కాయినుమ్
వీట్టు వళి యల్లాల వేణ్డినుమ్కై కూడా
తేట్టార్పిఱియ రెన ల్వేణ్డా, నోట్టార్క్కు
చ్చోట్టుళుమ్ వీళుమ్ కఱి.

పూర్వ జన్మ సుకృతం ఉంటే తినే తిండికి కావలసిన కాయకూరలు కూడా వాటంతటవే వచ్చి పడుతు ఉంటాయి. సకల సంపదలు గల రాజ్యాంగములో ఉండినా పూర్వపుణ్య పరిపాకం లేకపోతే ఒకని కోరికలు నెరవేరవు. ఈ నిజాన్ని తెలిసికోవాలి. ఎట్టివానిని హీనంగా చూడరాదు.

### అభీష్టములు విధి వలన సిద్ధింపవు

మ. ఘనుడై నన్దుర దృష్టవంతుడగు చో కావ్యంబు లెన్నో పఠిం
చిన నభ్రాద్రి శిఖాగ్రమెక్కి శివునిన్సేవించినన్ గల్గ నే
ర్చునె సౌఖ్యంబు లదృష్టవంతుడగు నీచుండైన నే మాడ బో
యిన తీర్థంబెదురైన యట్ల సకలాభీష్టంబు లొందుం గదా!

కావ్యాలన్నీ చదివి, కైలాసంలో శివుని దర్శించిన మహనీయునికైనా - దురదృష్టం వుంటే - సౌఖ్యాన్ని పొందే మార్గం వుండదు. ఒక నీచుడు అదృష్టం కొద్ది వెదుకబోయిన తీగ కాలికి అడ్డమైనట్లు సకలాభీష్టాలను పొందగలడు.

మూలంలో పూర్వ పుణ్య విశేషాలే అన్నింటికి కారణమని ఉన్నది. తెలుకులో అదృష్టమని చెప్పబడి దానిని వివరించే దానికై కొన్ని దృష్టాంతాలు చేర్చబడినాయి.

## 237. ఆగాదార్కు ఆగువ దిల్లావై

ఆగుమ్పమయ తార్కాళ్వినై యుమ్ వేణ్డావామ్
పోగుమ్పోరి యార్పురివు మ్పయమిన్తే
ఏగల్ మలైనాడ! ఎన్సెయ్ తాంగె న్పెఱినుమ్
ఆగా దార్కాగువ దిల్.

ఓ రాజా! విను. సంపదలుండి సుఖంగాబ్రతికేవాడు ఏ ప్రయత్నాలు చేయవలసింది లేదు. సంపదలు జారిపోయే సమయము వస్తే పట్టుకొన్నా నిల్వవు. విధి వక్రిస్తే అన్ని వ్యర్థమే అవుతాయి.

### పొందజాలని వాని కేరియ లభింపదు

తే. గీ. లభ్యమగు పని యెట్లైన లభ్యమగును
కాని పని కేమి చేసిన గాదు కాన
కలిమి నలదక లేమికి కలత పడక
కలిమి లేములు సమముగా ( దలచు ఘనుడు.

ఒక పని జరుగాలని వుంటే ఎట్లైనా జరిగి తీరుతుంది. జరుగలేని పనికై ఎన్ని ప్రయత్నాలు చేసినా లాభం వుండదు. కాబట్టి సంపద వున్నప్పుడు సంతసించి అది లేనప్పుడు వ్యాకుల పడక - ఉన్నా లేకున్న - రెండు సమానమని అనుకొనే వాడే మహనీయుడు.

మూలంలో కంటె అనువాదంలో భావస్పష్టత వున్నది. తత్వార్థబోధకం.

### 238. పగైవర్తు న్బుఱుప్పదు పళ్ విన్నైప్పయనే

పణ్ణు రుత్తు సెయ్దు పళి విన్నై వన్దై, మైమ్మ
ఇణ్ణేఱు క్కణ్ణ తెన వఱియార్- తున్బు ఉఱ్ఱుమ్
మేవలరై నోవదెన్? మిన్నేర్ మరుంగులాయ్
ఏవలాన్ ఊరుంచుడుమ్.

ఒకరి వలన కీడు సంభవిస్తే అతనిని సమూలంగా నాశనం చేయాలను కోరాదు. అట్టి దుర్దశననుభవించడానికి కర్మఫలమే కారణం. ఈ యధార్థాన్ని తెలిసికోవాలి. అట్లు తెలిసికోలేనివారు తమ బాధలకు ఇతరులే కారణమని వ్యధ పడుతారు. అది వ్యర్థం.

### పగ వారికి పొరం జెప్పిన ప్రయోజనం లేదు

చ. వెనుకటి జన్మమందు ( గడు వేడ్కను గూర్చిన పాప కర్మమె
ల్లను దను జుట్టి పెక్కుడు మలన్నొలయింపగ ( దెల్వి లేమి నా
క్కని ( గని కారకుండనుచు ( గాఱియ పెట్టగరాదు దుఃఖలే
ఖనుగొని దూతరానతని కంఠము ద్రుంచుట పాడి యౌ నొకొ.

పూర్వజన్మలో చేసిన పాపం వలన ఈ జన్మలో కష్టాలనుభవిస్తూ, ఈ బాధలకంతా ఎవరో ఒకరిని కారకులని నిందించడం తెలివిలేని తనమే. చెడు వార్తను తెచ్చే దూత కంఠాన్ని నరకడం వంటిదే ఇది.

'ఎవరి కర్మ ఫలాన్ని వారనుభవిస్తారనే తత్వార్థం' అనువాదంలో సరళంగా,చక్కని పోలిక పొందు పరచి వ్యక్త పరచుట వలన భావం సుబోధకం అయింది.

## 239. ఉయిరుడైయార్ ఎయ్దా వినై యిల్లై

సుడ ప్పట్టు యిరుయ్న్ద సోళన్ మగనుమ్
పిడత్తలై ప్పేరానై ప్పెట్ట - కడై క్కాల్
సెయిరఱు సెంగోల్ సెలీ ఇయినాన్ ఇల్లై
ఉయిరుడయార్ ఎయ్దా విణై

పగవాళ్ళు రగిల్చిన అగ్ని యందుండి - పరాంతకచోళుని కుమారుడైన - కరికాలచోళుడు తప్పించుకొని,లోహశిరస్సు అనే వానిని సహాయకునిగా చేసికొని పగవాళ్ళను జయించి రాజ్యపాలన గావించాడు. కాబట్టి బ్రతికి యుంటే ప్రయత్నాలు చేసి ఏ పనైనా సాధించవచ్చు.

### దేనిని అయినా బ్రతికి సాధించాలి

తే.గీ. లక్క యింటను పాండవుల్ చచ్చి రనుచు
పౌరులని నను భాగ్యముల్వడ సిరిగద
బ్రదికి యుండిన శుభములు పడయవచ్చు
ననెడి యార్యోక్తి వ్యర్థమై చనున దెట్లు?

పాండవులు లక్క యింట్లో తగులబడి చచ్చిపోయారనే అందరు అనుకొన్నారు. అయినా వారు బ్రతికి బయటపడి సంపదలనుభవించారు. కాబట్టి 'బ్రతికితే ఎట్టి భాగ్యాలైనా పొందవచ్చు'. అనేది ఈ నాటిమాట కాదు. చచ్చి సాధించేదేదీ లేదు.

మూలంలో ఉండేది కరికాల చోళుని వృత్తాంతం. తెలుగులో గ్రహింపబడింది లోక ప్రసిద్ధమైన భారతకథ. అందరికీ అర్థమయ్యే దానికి భారత కథాంశమే సుకరం.

## 240. అఱివుడైయారు ఆకణం జామై

నని యంజ తక్క అవై వన్దాల్ తంగణ్
తుని యంజార్ సెయ్వతుణర్వార్ పని యంజి
వేళమ్పిడితళువు మ్వే య్యూళ్. మలైనాడ!
ఊళ్గుంబు వీళా నిలత్తు.

ఓ రాజా! విను. కర్మఫలం అనేది గురి తప్పి నేలబడే బాణం వంటిది కాదు. బుద్ధి మంతుడే కార్యాన్ని చేయాలని అనుకొన్నా, ఎన్ని అడ్డంకులు వచ్చినా, వాటిని లెక్కచేయక ఆ పనిని పూర్తి చేస్తాడు.

## బుద్ధిమంతుడు దేనికి భయపడడు

కం. ఎంత పయినుండి పడినను
స్కాంతంబు న్నెడకు నినుము జాఱెడు భంగిన్
చింతలు వోవును కర్మము
పొంతకు నగడితకె పంది పోవును గాదే.

ఇనుప ముక్క పై నుండి జారితే అయస్కాంతానికంటుకొంటుంది. అట్లే కర్మాన్ననుసరించే మానవునికి చింతలు గలుగుతూ ఉంటాయి. ఇది పంది అగడ్త నీటిని చేరుట వంటిదే కాని వేరు కాదు.

'బుద్ధి మంతుని కార్య నిమగ్నత కర్మ ఫలం వలె తప్పక ఈడేరుతుంది. అనుట మూల మందలి విషయం. బుద్ధిమంతుని కార్యదీక్ష ప్రధానం. అనువాదంలో ఈ విషయం పూర్తిగా మార్చబడింది. ఎవరికైనా బుద్ధిని బట్టే కర్మ ఉంటుందనుట ప్రధానంగా చర్చించబడింది. రెండు ఉపమానాలు ఉదహరించబడినాయి. ఇనుము అయస్కాంతాన్ని అంటిపోతుంది. పంది అగడ్తకు పోతుంది. అట్లే బుద్ధిమంతుడు కర్మను అనుసరించి నడుచుకొంటాడు. తత్వార్థబోధకం స్వతంత్రానువాదం.

# IV

## అరసియల్బు

### 241. కుట్ట మ్మెయ్దువరై ఒఱుత్తల రసియల్బు.

ఎంగణి నై యర్ ఎన్నక్కరుదిన్ ఏదమాల్
తంగణ్ణ రాన్నుమ్ తగవిల కణ్ణక్కాల్
వన్కణ్ణనాగి ఒఱుక్క. ఒఱుక్కల్లా
మెన్కణ్ణన్ ఆళాన్ అరసు.

అప్పుడొకడు తప్పుచేసితే, వీడు మనకు దగ్గరి వాడు కదా యని రాజువానిని దండించకపోవడం రాజ ధర్మానికి చేసే ద్రోహమే అవుతుంది.

## IV - 1. రాజకీయము

### నేరస్తుని - ఆప్తుడైనా - శిక్షించడం రాజధర్మం.

ఉ. నేరము చేసినట్టి యొక నీచుని గాంచి విభుండు వీడు నా
కూరిమి చుట్ట మంచు దయకూరిచి శిక్షవిధింప కుండినన్
భూరమణుండు దూఱువడు (బూర్తిగ నాశము నొందు నెట్లనన్
గూరిమి చేతి పుండనుచు (గోయక ముద్దిడు మూర్ఖుకైవడిన్.

నేరం చేసినవాడు తనకు బంధువని రాజువానిని శిక్షింప కుండినచో ఆ రాజు నిందల పాలౌతాడు. నాశనం అవుతాడు. చేతి పుండును కోయాలి. చికిత్స చేయించాలి. కాని ముద్దు పెట్టుకోకూడదు.

భావం రెండింట స్పష్టం. ఉదాహరణ సమన్వయం ప్రశంసార్హము.

## 242. మూప్పిళమై ముఱైమై యిల్వరికారమాగా

సాల మఱై త్తోంబి స్పొన్ద వఱ్ఱైక్కాప్ప
క్కాలై కళిందన్ ప్పిన్త యుమ్మేలై
క్కఅ వైక్కన్ ఊర్దావై తండైయు మూర్దాన్
ముఱై మైక్కు మూప్పిళమై యిల్.

మనునీతి చోళుని, కుమారుని రథం క్రింద ఒక దూడ పడి చనిపోయింది. అది ఆరాజు తెలిసికొని ఆతని కుమారునిపై రథం నడిపించి చంపించాడు. నీతిని కాపాడినాడు. ఈ విషయాన్ని వాళ్ళు అతి రహస్యంగా ఉంచినప్పటికి ఆర్యులు గుర్తించి ఆ వంశం వారు నీతిని కాపాడేటట్టు చేశారు. నీతిని పాటించడానికి ముదిమి లేత అనే భేదం లేదు. నీతి ఎల్లప్పుడు నూతనమైనదే.

### నీతికి వయస్సు – పరిహారం లేదు

చ. మును పాక చోళరాజు తన ముద్దుల పుత్రుడు తోలు తేరి క్రిం
దనుబడి దూడ యొండు మరణంబును బొందగజాలి చెంది యా
జనపతి యట్లె పుత్రు రథ చక్రము క్రిందను ద్రోసి చంపడే
ఘనులు పరార్థమై కడిది కష్టములన్వహియింతు రెప్పుడున్.

పూర్వమొక చోళరాజు తన ముద్దుల కుమారుని తేరు క్రింద బడి ఒక దూడ మరణించుట చూచి ఆ పిల్లవాని నేరానికి శిక్షగా ఆతనిని అవిధంగానే తేరుక్రింద తొక్కించి చంపించారు. గొప్పవారు పరుల కొరకు ఎంత కష్టాలనైన సహించుకొంటారు.

మూలంలో 'నీతిని కాపాడడం' ప్రధానంగా చెప్పబడింది. తెలుగులో నది ధ్వని మాత్రంగా ఆ విషయాన్ని గుర్తించి మహానుభావుల ఓర్పు పొగడబడింది.

## 243. నడువునిలై మై

ముఱై తెరిందు సెల్వర్కున ల్కూఱ్ఱ్ని వర్క్కమ్
ఇఱై తిరియాన్ నేరొక్క వేణ్డుమ్. ముఱై తిరిందు
నేరొళుగానాయినదు వామొరు పక్కమ్
నీరొళుగి ప్పాలొళుగు మాఱు.

రాజు నీతి పాలనలో పేద కలిమి అనే తేడాలు చూపరాదు. పక్షపాతంతో న్యాయ నిర్ణయం చేయరాదు. ఒక తల్లి ఒక బిడ్డకు పాలు మరో బిడ్డకు నీళ్ళు ఇచ్చే పాలింఢ్లను కలిగి యుండదు కదా!

## సమానత్వం

ఉ. పాటిత నీతి మార్గుడగు పార్థివుడెప్పుడు పక్షపాతమున్
మాటను వీడి సర్వుల సమానముగాఁ బరికింపకున్నచో
జేటగు గాని సౌఖ్యములు చేరవు సున్నమునొక్క కంటికిన్
గాటుక యొక్క కంటికిడు కాంతను గన్గొని నవ్వరే జనుల్.

నీతి గల రాజు పక్షపాత రహితుడై అందరిని సమానంగా చూడాలి. అట్లు చేయకపోతే నాశనం తప్పదు. సౌఖ్యాలు చేరవు. ఒక కంటికి సున్నం, మరో కంటికి కాటుక పెట్టుకొన్న స్త్రీని చూచి జనులు నవ్వుతారు. ఆ స్త్రీకి అది ఆరోగ్యదాయకం కాదు.

'నీతిమంతుడైన రాజు పక్షపాతం లేనివాడుగ ఉండాలి' అనేది ప్రధాన భావం. మూలంలో ధనవంతుల యెడ దరిద్రుల యెడ న్యాయపాలన సమానంగా ఉండాలని ఆ యావర్గాలను వేర్పరచి చెప్పారు. తెలుగులో అట్లుకాక 'అందరు' అనే ఒక్క మాటతో భావార్థం అన్వయింపబడింది. మూలంలో ఉపమానం ప్రకృతి విరుద్ధం. అనువాదంలో అది లోక ప్రసిద్ధమైన ''నుడి''. మూలం కన్న అనువాదం సమగ్రం.

## 244. వరుత్తామల్వారి వాంగుదల్

పొరుత్త మళియాద పూవ్వణ్ణార్మన్నర్
అరుత్త మడినిళలారై - వరుత్తాదు
కొణ్ణారుమ్మోలాదే కోడల్ అదువన్ఱో
వణ్డదా తుణ్ణు విడల్.

రాజు ప్రజల నెట్టి భారానికి గురిచేయకుండా పన్నులు వసూలు చేసుకోవాలి. పువ్వులు నలుగకుండ తేనెటీగ తేనె గ్రోలే విధంగా అది జరుగాలి.

## కష్ట పెట్టక కప్పం వసూలు చేయాలి

చ. సమహిత చిత్తుడై ప్రజల సమ్మతి నారసి తండ్రి వోలె స
ద్విమల యశంబు గోరి పృథివీపతి కష్టము లేని రీతి న్యా
యముగ (గరంబు (గైకొని ప్రజా దరణంబును బొంద గావలెన్
భ్రమరము పూవునుండి మకరందము (గ్రోలు విధంబు నందగన్.

రాజు ప్రజలకు తండ్రి వంటివాడు. కావున ప్రజల శ్రేయస్సును గోరి న్యాయరీతిలో పన్నులను- భారం లేకుండ-వసూలు చేసి ఆదరణ పొందాలి. పూవుల నుండి తేనెటీగ తేనెను త్రాగేవిధంగా సుకరంగా అది సాగాలి.

యథా మాతృకం.

## 245. నిలువై వైక్కామల్ వరి తణ్డుదల్

మాఱ్పుట్టు వాళ్బ వెన్నినుమ్ కుడికణ్ మేల్
మేఱ్పట్ట కూట్టు మిగ నిట్టల్వేణ్డావామ్
కోట్టలైయే యాయినుమ్ కోణ్డీగ కాణుంగాల్
పాట్టలై పాలూఱవిల్.

ప్రజలు తమ కట్టుదిట్టాలకు అణగియున్నారు కదా! అని రాజు పన్నులను ఎప్పటికప్పుడు వసూలు చేయక ఏమార కూడదు. పశువు నుండి సకాలంలో పాలుపిండకపోతే ఆతరువాత పిండదలచినా అది చేపదు.

## పన్నులు నిలువ ఉంచరాదు

తే. గీ. ప్రజల యెడ శిస్తు నిల్పి తర్వాత (దీసి
కొందునని ప్రభు వెంచుట కూడదు గద
వేళ వేళకు పిండక విడిచి పెట్ట
నొక్క సారిగ పాలిచ్చునొక్కొ మొదవు.

ప్రజల యందు పన్నులు వసూలు చేయక నిల్పి ఆతరువాత తీసుకోవచ్చుని రాజు తలపరాదు. ఏవేళ కావేళ ఆవు దగ్గర పాలు పిండాలి. విడిచిపెడితే ఆవు ఒక్కసారిగ పాలివ్వదుకదా!

యథా మాతృకం.

## 246. అది కప్పుడి వరికొణ్డు ఆళి సెయ్దల్

అడైయ వడైన్దారై అల్లవై సెయ్దు
కొడై వేన్దన్ కొల్కొడియనాగిక్కుడి కణ్మేల్
కూట్టిఅప్ప క్కొణ్డు తలై యళిప్పిన్ అప్పాదన్నో
చూట్టైయుత్తు వాయి విడల్

రాజు ప్రజలను పీడించి ఎక్కువ పన్నులు వసూలు చేసి, ప్రజా సంక్షేమ కార్యాలు చేయనెంచుట నెమలి శిఖలోని పింఛమునుకోసి దానిచే మరల తినిపించ దలంచుట వంటిదే అగును.

### ఎక్కువ పన్నుల వలన నాశనం

కం. హిత మొనరించెదనని భూ
పతి యెక్కువ శిస్తు ప్రజలపై నిడఁదగునే?
మతి హీనుడగు శిర సం
స్థిత శిఖ ఁదెగకోసి శిఖిని తినిపించు గతిన్.

రాజు ప్రజలకు హితం చేస్తున్నానని చెప్పి ఎక్కువ పన్నులు విధించుటలో ప్రయోజనం లేదు. బుద్ధి లేనివాడు నెమలి శిఖను కోసి దానిచే తినిపించాలనుకోవడమే అవుతుంది.

యధా మాతృకం.

## 247. కొడుం గోలుక్కు కుడిగళ్పెయ్యుమ్ పరికారం ఇల్లై

వెణ్కుడై క్కీళ్ వాళుమ్ కుడి కట్కు వేన్దనుమ్
సెంగోల నల్లా క్కాల్ సెయ్వదెన్? - పొంగు
పడుతిరై చేర్పు! మట్టిల్లైయే- యానై
తొడు వుణ్ణిన్ మూడుంగలమ్.

రాజు తెల్లగొడుగు గలిగి ప్రజా క్షేమం కోరి రాజ్యపాలన చేయాలి. నిరంకుశాధికారం చేయరాదు. ఏనుగు కబళమున్న పాత్ర మెంగిలి అయిన దని దానికి తెలుపడానికి మూతపెట్టుట అసాధ్యం. అట్లే రాజు విచ్చలవిడిగ వ్యవహరిస్తే ఆతనిని అణిచే వాళ్ళెవరూ వుండరు.

## నిరంకుశాధికారాన్ని అణచే ప్రజలు లేరు

తే. గీ. ప్రజల రంజిల్లఁ జేయక పార్థివుండు
మంకు తనమును బూని నిరంకుశాధి
కారమొనరింప వారించు వారు గలరె
కల్లయే చేను మేసిన గలదె ముక్తి.

రాజు ప్రజల సంతోషపెట్టక ఇష్టానుసారం వర్తిస్తే ఆతనిని ఎదిరించే వారెవ్వరు ఉండరు. కంచెయే చేనును మేసినట్లు కాపాడేవాడే బాధించితే అది ధర్మసమ్మతం కాదు.

మూలభావం యధాతథంగా ఉన్నా అనువాదంలో అర్థాంతర న్యాసంగా గ్రహించిన ఉపమానమందు భేదము వున్నది. ఏనుగు తిను ఆహారాన్ని మూత మూయడ మనే మూలభావం కన్నా లోక విదితంగా తెలిసిన 'కంచెయే చేను మేసినట్లు' అనే సూక్తి సమన్వయపూరకంగ వున్నది.

## 248. పగైవరై ఆడాదవరు మీన్నది తవఱిన వరుమెళియరావర్

ఒళియార్రై మీదూర్ న్దాళు గువ దల్లాల్
కళియనై మన్న ర్కోక్కై కడత్త లేదమ్
తుళియుణ్ణాఅవై పోల్వ్వనో ర్వారుమ్
ఎళియార్రై ఎళ్లా దారిల్.

శత్రువులను జయించినపుడే రాజు వీరఖ్యాతిని పొందుతాడు. మదపుటేనుగుపై నెక్కుట వలన, సైన్యాన్ని చేర్చుకోవడం వలన కాదు. వాన చినుకులను మాత్రమే త్రాగే చాతక పక్షులను గౌరవించువారు కలరా? కాబట్టి రాజుకు మంచితనం తోపాటు పౌరుషం ఉండాలి.

## పగవారిని జయింపనివారు, నీతి తప్పినవారు హీనులౌతారు

తే. గీ. నీతి యెఱిగి శత్రు నిహంబుల జయించి
హితము కూర్చి ప్రజల నేలకున్న
రాజుఁ గాంచి ప్రజలు జొవ్వలు సేయరే
మూతి మొగము లేని మూర్ఖుడనుచు.

రాజు నీతి పరుడైన శత్రువులను జయించి ప్రజాసంక్షేమాన్ని కాపాడాలి. అట్లు చేయనిచో ఆరాజు ముందు వెనుకలు తెలియని మూర్ఖుడని ప్రజలంటారు.

'రాజుకు మంచితనం మాత్రమే చాలదు.పౌరుషం గలిగి శత్రువుల నణచుట తప్పనిసరి. అప్పుడే ప్రజల గౌరవం అతనికుంటుంది'. అనేది మూలవిషయం. తెలుగులో కొంచెం మార్పు చేయబడింది. నీతితో శత్రు సంహారం చేసి ప్రజలను రక్షించుట రాజ ధర్మమని చెప్పబడింది. మూలంలోని భావం సమగ్రంగా అనువాదంలోలేదు. తమిళంలో గల ఉపమానం తెలుగున లేదు.

## 249. పగైవరై వెల్లుం పడై అరసన్నుడైయ అన్బే

మఱు మనత్తన ల్లాడ మానలన్ల వేన్దన్
ఉఱు మనత్త నాగి ఒళుగిన్ - సెఱు మనందార్
పాయిరం కూఱిప్పడై తొక్కాలెన్సెయ్యు
ఆయిరం కాక్కై క్కోర్ వల్.

కల్లకపటం లేని మంచిమనసు గల రాజు ప్రజలయందు ప్రేమాభి మానాలతో ప్రవర్తిస్తాడు. అట్టి వాని పై శత్రువులు పెద్దపెట్టున దండెత్తి వచ్చిన జయించలేరు. వేయి కాకుల తరుముట కొక్క రాయి చాలును. అట్లే ఆ రాజు ఒకడే శత్రువుల నందరిని తరిమికొట్ట గలడు.

### శత్రువుల జయించుటకు రాజు ప్రేమయే చాలు

తే. గీ. పట్టణ ము ముట్టడించిన పగఱగెల్వ
నృపుడు సైన్యంబు (జేర్ప చింతింప నేల?
ప్రేమ పరిపాలన మె చాలు సేమ మొసగు
ప్రేమ కంటెను సైన్యంబు వేఱు కలదె.

శత్రువులను జయించడానికి రాజు సైన్యాలను చేర్చవలసిన పనిలేదు. ప్రేమతో రాజ్యపాలన చేయుటయే రాజ్యానికి క్షేమం. ప్రేమకంటెను బలమగు సైన్యము లేదు. రాజ ప్రీతితో ప్రజలందరు సైన్యంగా మారగలరని ధ్వని.

'రాజు ప్రజా సంక్షేమాన్ని కోరితే శత్రురాజు లతనిని ఏమి చేయలేరు' అనే మూలభావం కన్న తెలుగు స్పష్టంగా నున్నది. తమిళంలోని ఉపమానంలో అన్వయ సామరస్యం లేకపోవుటచే కాబోలు తెలుగున అది వదిలి వేయబడింది.

## 250. పగైవర్ వలియ్మై క్కోడు ప్పదు కొలిన్ దడ్పమే.

అంగోల వీర్తాడి। అళి యానాయిలుమ్
సెంగోల నల్లాక్కాల్ సేర్దారు మెళ్లా వరాల్
వెంగొన్మై మ్మే వేన్దర్గ ణ్వేణ్డు మ్పి జి దెనినుమ్
తణ్గో లెడు క్కు మామెయ్.

చక్రాన్ని ధరించిన విష్ణువే అయినా, రాజదండాన్ని పూనకపోతే ఎవరు అతనిని గౌరవించరు. దండం పూనకపోతే శత్రువుల నెదిరించే బలగం రాజుయొద్ద ఉండదు. శత్రువులతనిని ఆక్రమించే దానికదే గొప్ప సాధనం.

### రాజ దండము వలననే శత్రువును జయించగలం

కం. కడిది పగతుర జయింపను
పుడమిని బాలింప నొక్కపోలిక చట్టం
బిడరాదు మంత్ర మొక్కటే
పిడుగునకున్ బియ్యమునకు ప్రబేలం దగునే?

భూ పాలనకు, శత్రువిజయానికి, ఒకేవిధంగా చట్టాలుండలాదు. పిడుగునకు బియ్యానికి ఒకే విధమైన మంత్రం చదువుట సరియా?

స్వతంత్రానువాదం. ప్రధానభావాన్ని స్పష్టంగా చెప్పుటకై వివరణాత్మంగా వర్ణింపబడింది. మూలంలో గల ఉపమానం వదిలిపెట్టబడింది. సరికొత్త అర్థాంతర న్యాసం సమన్వయింపబడింది.

## 251. అరసన్నా ణైయిన్ కీళ్ ప్పిఱరాణై నడలామై

మన్నవ న్నాణై క్కీళ్ మట్రై యార్మెకున్నాట్టమ్
ఎన్న వ్గై యాల్ సెయప్పెఱుప పున్నై
పరప్పు నీర్తావు మ్పదు కడల్త ణ్సేర్ప
మరత్తిన్ కీళ్ ఆగా మరమ్.

పొన్నచెట్టు నిండిన తీర భూముల కల ఓ రాజా! విను. పెద్దచెట్టు క్రింద నాటిన మొక్క బ్రతుకదు. సామాన్యుని అధికారం రాజు ముందు చెల్లుతుందా?

## ఇతరుల అధికారాలు రాజుయొద్ద చెల్లవు

కం. వీర్యపు రాజాజ్ఞను మా
త్సర్యంబున ధీ కొనంగ ఁదగు నేయ త్యా
శ్చర్యమున ప్రజలు నగరే
సూర్యునెదుట చేతి దివ్వెచూపిన రీతిన్.

ఒలవంతుడైన రాజును సామాన్యుడెదుర్కొంటే నవ్వుల పాలౌతాడు. కాంతికి ఆస్కారమైన సూర్యుని ముందు చేతిలోని చిరుదివ్వెను చూపించినట్లే అవుతుంది.

'రాజాజ్ఞను ధిక్కరించలేము' అనేది ప్రధాన విషయం. తమిళంలో ఇచ్చిన దృష్టాంతము కంటె తెలుగులోని దృష్టాంతం లోక ప్రసిద్ధం.

## 252. అరసరాక్కలు మళి త్తలుమ్

వళిప్పట్ట వరై వలియ రాస్సెయ్దార్
అళిప్పినుమ్ ఆక్కిను మాగుమ్. విళిత్తక్క
పైయమర్మాలై పణైత్తోళాయ్! పాత్తఱివెన్
మెల్లర్? కవుట్కొణ్ణ నీర్.

చెక్కిట కారే నీటిని మింగొచ్చు లేదా ఉమ్మవచ్చును. అట్లే రాజు ఒకనిని చేరదీసి బికారిగా చేయవచ్చు లేదా సంపన్నునిగాను చేయవచ్చును. ఆలోచించి తెలుసుకొనే అంత క్లిష్టం ఇందులో లేదు. స్పష్టం. రాజాజ్ఞ మీర జాలం.

## రాజు తలచుకొంటె ఏమైనా సాధ్యమే

ఉ. బాలుండైనను వృద్ధుడైనను సభన్ ప్రఖ్యాతి గొన్నట్టి వా
చాలుండైనను రూపవంతుడయినన్ సంసారియౌనేని భూ
పాలాజ్ఞం గొని యాచరించినను సంప్రాప్తించు సుశ్రేయముల్
పాలన్ముంపను నీట ముంపను ధరాపాలుండ యోపున్ గదా!

బాలుడు, వృద్ధుడు, చమత్కారి, రూపవంతుడు- ఎవ్వరైన గృహస్థుడైనచో రాజాజ్ఞ అనుసరించి వేడుకొన్నప్పుడే శ్రేయస్సు గలుగుతుంది. పాలముంచిన నీట ముంచిన రాజుదే బాధ్యత.

మూలంలోని భావానికిని వ్యాఖ్యానం. అర్థాంతర న్యాసముగ చెప్పిన విషయం. మూలం కంటె తెలుగులో సమగ్రమై అన్వయ సౌలభ్యం గలిగి వున్నది.

## 253. తలైమై కరుదువోరై నేర్స్ యొద్దిరుత్తలిన్ అపాయమ్.

తలైమై కరుదుమ్తై యార్ వేన్దన్
నిలైమై యాల్ నేర్సెయ్ తిరుత్తల్ మలైమిసై
క్కాంబనుక్కు మెన్డోళాయ్! అప్పార్దన్తే ఓరత్తైయుళ్
పాంబోడు డనాట్రైయుమాఱు.

తనకొక ఉన్నత స్థానం కావాలని అధిక్యంతో పలికే వానిని రాజుచేరదీసి అతని మాటల నంగీకరించి సమాధానపరపచూచుట ఒక్క గదిలో పాముతో సహవాసం చేయడం వంటిదే.

### ఆధిక్యం ప్రదర్శించే వారితో మెలగుట అపాయం

కం. తనపైనధికారమొన
ర్పను రంధ్రాన్వేషణంబె పనిగాఁగల ధూ
ర్తునితో మంత్రము జేనికిఁ
జనునే ఫణితోడ మైత్రి సలుపుట గాదే.

తన మీద అధికారం చెలాయించే దానికి తప్పులు వెదికే నీచునితో రాజు ఆలోచనలు చేయడం సర్పంతో చెలికారం చేయడం వంటిదే.

యధా మాతృకం

## 254. అరసనడిమై కొణ్డాల్ ఓరుప్పడుదల్

కుట్టుముయిర్ కొళ్ళుమ్ పోళ్దు కుఱిప్పుఱిన్దు
మాట్టముడై యారై ఆరాయా తొట్టవుమ్
ముల్లై పురైయుమ్ ముఱువలాయ్! సెయ్వదేన్
వల్లై అరసాట్ కొళిన్

నేరస్థులను దండించుటకు మరణశిక్ష విధించడానికి ముందే తీగా విచారించి అతనిని క్షమించుట యాకాదా అని తేల్చుకోవాలి. అట్లే రాజ్యాన్నేలే రాజు ప్రజలను బానిసలు గావించి హింసించితే నిలదీసి అడిగే వారెవ్వరు లేరు.

## రాజు ప్రజల హింసించినచో అడ్డుకొనేవారు లేరు.

తే. గీ. అంతకుడు వచ్చి ప్రాణములపహరింప
బుడమి నాథుడు శిక్షింప (బూను గొనగ
చెలువమును చూరగొన వేశ్య చింత సేయ
ధనికుడైనను తప్పించుకొన గలండె.

ఎంతటి సంపన్నుడైనా యముడు ప్రాణాలు తీసుకొని పోదలంచినపుడు, రాజు శిక్షింపదలచినపుడు, ధనాన్ని దోచుకోడానికి వేశ్య ఆలోచించినపుడు తప్పించుకొనలేడు.

స్వేచ్ఛానువాదం. ప్రధాన విషయాన్ని మరికొంత లోతుగా నాలోచించి వివరించారు. ఏ భావానికాభావం సమన్వయ పూరకంగ వున్నది.

## 255. అల్వరి డత్తిలదికార మ్కొడార్

ఉడై ప్పెరు శ్చెల్వ త్తు యర్న్ద పెరుమై
అడక్కమిల్ ఉళ్లత్తనాగి నడక్కైయిన్
ఒళ్ళి యనల్లాన్మే ల్వైత్తల్కురంగిన్కై
క్కొళి కొడుత్తు విడల్.

అణకువ లేని వ్యక్తి ప్రవర్తనలో మంచితనం కన్పించదు. సంపదతోపాటు అధికారాన్నతనికి ఇచ్చితే కోతి చేతిలో కొరివినిడుట యే అవుతుంది.

## అల్పున కధికార మీయరాదు

తే. గీ. కోతి చేతికి నిచ్చిన కొఱవి రీతి
దలప (దేలున కిచ్చు పెత్తనము భాతి
నల్పున కిచ్చు నధికార మగును గాన
ప్రక్రియ యొసంగు పతికి జాగ్రత్త వలయు.

అల్పున కెట్టి పరిస్థితి యందును అధికారం ఇవ్వకూడదు. కోతి చేతికి కొరవి ఇచ్చితే, తేలుకు పెత్తనం ఇచ్చితే సర్వనాశనం అవుతాయి. ఈ విషయాన్ని తెలిసికొని ప్రభువు కార్య నిర్వహణ చేయాలి.

సూచన ప్రాయంగా చెప్పిన విషయాన్ని అనువాదకుడు వ్యాఖ్యానించాడు. అర్థాంతరముగ నొక్క ఉపమానానికి తోడుగ రెండవది కూడ చెప్పినందువలన భావం సువ్యక్తమయింది.

## 256. పొల్లాంగు సెయ్దారు మ్మ్వణంగుంపడి సెయ్దల్

ఎల్లై యోన్టి న్ఱి యే ఇనా సెయ్యార్లైయుమ్
ఒల్లై వెగుళారులగాడు మెన్బవర్
సొల్లి న్వళా అయ్తుమ్ తాణిళ ల్క్కొళ్బవే
కొల్లై యుళప్పాళ్ మరమే పోన్ఱు

'మేము ఈ భూమి నేలే రాజులం'' అనుకొనే ప్రభువు కూడ కీడు తలపెట్టిన వారిపై తొందర పడి కోపాన్ని వెలిబుచ్చకూడదు. పెరటి చెట్టు నీడ నిచ్చేటట్లు రాజు మంచితనంతో దోషులను కూడ వశపరచుకోవాలి.

### దోషులను కూడ వశపరచుకొనుట

ఉ. సాయము చేయలేక పలు సంకటముల్కలిగించు వాని భూ
నాయకుడాదరించి కరుణామయుడై దరిజేర్చుకున్నచో
హేయముగా ఁబతిం దలంపరే కుజముల్తముగొట్టు వారికిన్
దీయని పండ్లు సాంద్రమగునీడ లొసంగి సమాదరింపవే.

రాజ్యాన్ని కాపాడుట కెట్టి సహాయం చేయక ఉపద్రవం ఇచ్చేవానిని కూడ రాజు ఆదరించి ఆశ్రయమివ్వాలి. రాళ్ళు రువ్వే వారికి కూడ చెట్లు కాయలు పండ్లు ఇస్తున్నవి కదా!

అర్థాంతరన్యాసంగ ప్రయోగించిన ఉపమానం తెలుగులో తమిళంలో కన్న ప్రత్యంగ సుందరంగ అన్వయింపబడి ఉన్నది.

## 257. పెరియార్లై చ్చార్ద్రు పయన్పెఱుదల్

పొలన్దారి రామన్తుణై యాగ త్తాన్ఱిన్
తిలంగై క్కోళ్ వఱ్కొళైయాన్ - ఇలంగై క్కో
పొన్దిఱై యాయదువు మ్పెట్టాన్. - పెరియార్లై
చ్చార్ద్రు కెళీ ఇయిలారిల్.

సైన్యాన్ని చేకూర్చుకొని శ్రీరాముని సాయంతో లంకను జయించి లంకాధిపతియైనాడు విభీషణుడు. గొప్పవారి చెలిమి వలన లాభాలు, సత్ఫలితాలు పొందని వారుండరు.

## గొప్పవారి ఆశ్రయం సత్ఫలితాలనిస్తుంది

ఆ.వె. రామునాశ్రయించి రాజ్యంబు వడసెవి
భీషణుండు దైత్య పోషకుండు
గొప్ప వారి తోడ (గూడ గౌరవ మబ్బు)
విరుల (గూడి నార వెలసినట్లు

విభీషణుడు రామునాశ్రయించి రాజ్యాన్ని పొందినాడు. గొప్పవారితో చేరుట వలన గౌరవం లభిస్తుంది. పువ్వులతో చేరిన నారకు వాసన లభిస్తుందికదా!

యధామాతృకం. విషయాన్ని స్పష్టం చేయడానికి జనశ్రుతి లోనుండే సూక్తిని అర్థాంతర న్యాసంగా చెప్పి అన్వయించడం జరిగింది.

## 2. అమైచ్చర్

### 258. అరసన్ తిఱుత్తుక్కు అవన్సబై అఱికుఱి

కల్వి యగలము మ్కట్టు రై వాయ్పాడుమ్
కొల్సిన వేన్దన్ అవైక్కాట్టుమ్ - మల్గి
తలై ప్పెయ్ ఇళిదరు తణ్పున లీన్తమ్
మలై ప్పెయల్ నాట్టున్తై.

సెలయేర్ల జోరు కొండల్లో పడే వర్షాన్ని బట్టి ఉంటుంది. రాజు వివేకాలు, మాటాడే చాతుర్యం అతని మంత్రి సభను అనుసరించి ఉంటుంది.

## IV - 2. మంత్రులు

### రాజు వివేకానికి మంత్రి సభయే సాక్ష్యం.

మ. బలసామంతుల మాత్యులుండెడి సభాపాధోధి వీక్షించుచో
నిలలో భూపతి రాజ్య మెటు పరిపాలించున్ విరోధా వనీ
శులనే రీతి జయించునం చెఱుగ వచ్చున్ లోయలో వెల్లియా
సెలయేటిన్ గని పర్వతాగ్రమున దృష్టిన్ప్రాజ్ఞు లూహింపరే.

బల పరాక్రమ వంతులైన సామంత రాజులు, మంత్రులు, నిండిన సభా సముద్రం మొదలగు వాటిని చూచితే ఆ రాజు పరిపాలనా దక్షత తెలుస్తుంది. లోయలో ప్రవహించే సెలయేటిని చూచి కొండపైన దాని ఉనికిని వివేకులూహించు కో గలరు కదా!

యధా మాతృకం.

## 259. అరసన్నెప్పుడి అమైచ్చరుమప్పుడి.

సెయిరఱు సెంగోల్చిన వేన్దన్ తీమై
పయిరఱు పక్కత్తార్ సొళ్ వర్ - తుగిర్పురైయుమ్
సెవ్వాయ్యుమ్మఱువన ఖ్సిన్ మొళి యామ్ సెయ్దాన్దై
ఒవ్వాద పావయో విల్.

దోషరహితమైన రాజ దండాన్నే రాజు వహించాలి. రాజు గావించే నేరాలను అతని మంత్రి వర్గం ఆమోదించినట్లే అవుతుంది. చిత్రకారుని భావాల ననుసరింపని చిత్రలేఖన ముండదు కదా!

### రాజు ననుసరించియే మంత్రి వర్గం ఉంటుంది

తే. గీ. నిగ్రహానుగ్రహములందు నృపుని తోడ
కలిసి మెలసి ప్రవర్తింప వలయు మంత్రి
ధరణిలో యథా రాజా తథా ప్రజాని
యనెడు నార్యోక్తి పొల్లయు చనున దెట్లు?

మంత్రి రాజు నిగ్రహానుగ్రహాలననుసరించి నడుచుకోవాలి. 'యథా రాజా తథాప్రజా' అను ఆర్యోక్తి నిజమే కదా!

మూల భావమునగల భావ విస్తృతి యిందు లేదు. మూలమున నున్న ఉపమానం వదలబడింది.

## 260. అమై చ్చరై కణ్ణాగ కొళ్లాద అరసన్

కట్టార్పలరైత్తన్ కణ్ణాగ ఇల్లాదాన్
ఉట్టి డర్పట్ట పొళుదిన్ కణ్ తేట్టమ్
మరైయా తుణ్జై పయిరు మ్మా మలైనాడ!
సురైయా ళ్ళరమ్పుఱుత్తట్టు.

ఓ రాజా! బహు శాస్త్ర విజ్ఞానం, వివేకం గలిగిన మంత్రి బృందం రాజుకు కన్నులవంటివారు. వారితో ఆలోచింపక రాజు తనకు తానై ఏకార్యాలను నిర్ణయింప తగదు. శ్రుతి చేసిన వీణాతంత్రులను త్రుంచి వేసి రాగాన్ని కట్టడానికి పూనుకోవడం వంటిదే అవుతుంది.

## రాజుకు మంత్రులు కన్నులు

తే. గీ. రాజనీతి శాస్త్రముల నారసి వివేక
వంతులౌ మంత్రి వరులతో మంతనంబు
సేయకయ రాజు పాలింప సేమమగునె
త్రాడు లేక బావిని నీరు తోడ నగునె.

రాజనీతి తెలిసిన మంత్రులతో ఆలోచనలు చేయక రాజ్యాన్ని రాజు పరిపాలించడం క్షేమం కాదు. త్రాడు లేకుండ బావిలో నీటిని తోడ సాధ్యము కాదు గద.

ప్రధాన విషయం రెంటి యందును సమానమే. ఉపమానాలు దేనికది ప్రత్యేకంగా ఉన్నాయి. 'వీణతంత్రులను త్రుంచి రాగాన్ని కట్టడ మనేది' మూలం. ఈ ఉపమానం వలన మంత్రుల ప్రాధాన్యం కంటె రాజు అవివేకం వ్యక్తమౌతుంది. ఈ కారణం వలననే కాబోలు అనువాదంలోని ఉపమానం వేరు విధంగా మార్చబడింది. త్రాడు లేనిదే బావిలోని నీరు ఉపయోగ పడవు. అనుట మిక్కిలి సమంజసమైంది.

## 261. అమైచ్చరై ఆరాయ్న్దు వసప్పడుత్తల్

నల్లవు మ్తీయవుమ్నాడి ప్పిఱు రురైక్కుమ్
నల్లపిఱవు ముణర్వారై క్కట్టు రైయిన్
వల్లిది నాడి వలిప్పడే పుల్లత్తై
ప్పుల్లమ్పుఱమ్పుల్లు మాఱు.

రాజు మంచి చెడులను తానే వివేకించాలి. బుద్ధిమంతులను మంచిమాటలతో వశపరచుకోవాలి. తన అదుపులోఉండే ఎద్దును వదలివేరే ఎద్దును కూడ తన వైపుకు లాగుకొనుట వంటిదే యిది.

## మంత్రులను వశపరచుకొనుట

తే. గీ. మంచి చెడ్డలనారసి మంచివాని
మది నెఱింగెడి మంత్రుల మానవ పతి
మంచి మాటల చేత మన్నించవలయు
మంచి రత్నాల ప్రజలు వరించునట్లు

రాజు మంచి చెడ్డలను తెలిసికొని, మంచి వానిని గుర్తించి చక్కగ తెలిసికొన్న మంత్రులను గౌరవించి మంచిమాటలతో వారిని వశపరచుకోవాలి. మేలి రత్నాలను ప్రజలు కోరడం వంటిదే ఇది.

యధామాతృకం. మూలంలో కన్న ఉపమానం అనువాదంలో అన్వయసుకరంగ ఉన్నది. ఒక ఎద్దును వదలి మరో ఎద్దును వశపరచుకోవడం లోక ప్రసిద్ధమే అయినా, రాజు మంత్రుల వశపరచుకోవడం అన్వయక్రమంగా ఉన్నా 'బుద్ధిని ఎద్దు'తో పోల్చడం సమంజసంగాలేదు. కాబట్టే తెలుగులో బుద్ధిని రత్నంతో పోల్చి చెప్పడం ఉచితం రమ్యతరం.

## 262. ఉయిర్ గళ్ ఇన్నిదు వాళ్లయ్క్కు అమైచ్చర్ కారణం.

మన త్తినుమ్ వాయినుమ్ మెయ్యినుమ్ సెయ్గై
అనై తినుమ్ ఆన్ఱ విన్దారాగి నినైత్తిరున్
తొన్ఱుమ్బరియలరాయ్ ఓమ్బువర్ ఇల్లై నిన్
సెన్ఱు పడుమామ్ ఉయిర్.

త్రికరణ శుద్ధియైన వాడు మంత్రియైతే ప్రజలు సుఖపడుతారు. అట్టిమంత్రులే గొప్పవారు. అట్లు కానివాడు ప్రజలు వలస పోయి బాధలు పడుతారు.

### ప్రజల సుఖాలకు మంత్రులే కారణం

ఉ. వీర వనీవిహారమున వెంగలి హృత్తనుభాషలందు సం
స్కారము లేని మూర్ఖుజన సమ్మతి ఁబొందని వాని మంత్రిగా
భూ రమణుండు గైకొనిన ఁబొన్పడి రాజ్యము నాశ మొందదే
నేరుపు లేని సారధి యనిన్ రధ చోద్గక వృత్తి చేయునే?

మృగయా వినోదంలో సంతసించే వెఱ్ఱివానిని, త్రికరణ శుద్ధి సంస్కారము లేని మూర్ఖుని , జనాదరణ పొందని వానిని మంత్రిగ గ్రహిస్తే రాజ్యం సర్వనాశనం అవుతుంది. రధం తోలుటలో నేర్పరి కానివాడు యుద్ధరంగంలో రధాన్ని నడుపగలడా?

'మంత్రి త్రికరణశుద్ధిగా కార్యనిర్వహణ చేయాలనేది మూలం. తెలుగులో ఈ విషయానికి వ్యాఖ్యానం గావించబడింది. స్పష్టతకై మూలంలో లేని అర్థాంతర న్యాసం ప్రయోగింపబడింది. ఇది యొక స్వతంత్రానువాదం.

## 263. అమైచ్చర్ సొల్లై అరసన్‌కొళ్లుదల్

సెయల్ వేణ్డా నల్లన సెయ్యిక్కుమ్ తీయ
సెయల్ వేణ్డి నిఱ్పిన్ విలక్కుమ్ ఇగల్వేన్దన్.
తణ్డై నలిన్దు తనక్కు ఉఱుది కూఱలాల్
మున్నిన్ను ముత్తార్వాయ్ సొల్.

పెద్దలు చెప్పే మాటలను బట్టి చిన్నవారు తమకు తెలియకుండనే కొన్నిమంచిపనులు చేస్తూ ఉంటారు. చెడు పనులను చేయవలెనని అనుకొన్నా పెద్దల హితోపదేశాల వలన చేయరు. అట్లే మంత్రులు రాజుకు బాధను గలిగించే హితోక్తులను చెప్పినా అవి రాజాకు మంచినే గలిగిస్తాయి.

### మంత్రి మాటలను రాజు వినుట

ఉ. బాగుగ రాజ్యమేలుటకుఁ బల్కునమాత్యుల నీతిబోధనల్
సేగి గనెంచి రాజు చెవి ఁజేర్పక యుండిన సౌఖ్యమొందునే?
రోగికి వెజ్జు మందొసగ రోతగ నెంచి భుజింప కుండినన్
భోగము లెన్ని యున్న పరిపూర్ణ సుఖంబుల ఁబొంద నేర్చునే?

రాజ్యపాలన చక్కగా జరుగాలని యెంచి మంత్రి చెప్పే మంచిమాటలను అపాయంగా తలచి రాజు చెవిని పెట్టకపోతే రాజ్యానికి సౌఖ్యం గలుగదు. వైద్యుడు రోగం తగ్గడానికి మందిచ్చితే రోగి దానిని రోతగా తలచి త్రాగకపోతే ఎన్ని సుఖాలున్నా- రోగం తీరదు.

మూలంలో లేని ఉపమానం తెలుగులో కూర్చబడింది. కవి సహజ పాండిత్యానికిది గీటురాయి.

## 264. పొయ్యురై త్తాయినుమ్ అరసనై నల్ వళిప్పడుత్తల్.

సెఱివుడై త్తార్ వేన్దన్ సెవ్వియల పెట్టాల్
అఱివుడై యార్ అవ్వియము మ్సెయ్యార్ వఱితురైత్తు
ప్పిళై ఎ కళైమరుట్టుమ్ తాయార్పోల్ అంబులి మేల్
ఒళ్ళియ కాట్టాళర్ క్కారిదు.

రాజు చెడు పనులు చేస్తూ ఉంటే మంత్రులు ఎన్ని అసత్యాలనైనా పలికి రాజును మంచిమార్గానికి తేవాలి. చందమామకై పట్టుబట్టిన బిడ్డను తల్లి చందమామ పై నిందారోపణలు గావించి మరల్చుకొను చుండును గదా!

## మంత్రులు అసత్యాలు పలికి యైన రాజును సరియైన మార్గానికి తేవాలి

ఉ. తప్పులు సేయు రాజునకు (దప్పుటెంగించిన (గోపమూనునం
చొప్పరికింప రాదు. సచివోత్తముడెట్లయినన్ నృపాలు తీ
రొప్పగ (జేయుటొప్పు. శశినుప్పర మందున జూపి తల్లినే
ర్పొప్పగ బిడ్డ మొండి తన మొయ్యన తీర్చుట సాజమే కదా!

తప్పు చేసే రాజుకు ఆ తప్పును తెలియజేసిన కోపం వస్తుందని మంత్రి ఊరకుండుట పాడిగాదు. ఏవిధంగానైన రాజుకు మంచిని తెలుపాలి. తల్లి బిడ్డకు చంద్రుని సముద్రంలో చూపి నేర్పుగా లాలిస్తుంది కదా!

యధామాతృకం. మూలంలో రాజుని వర్ణించిన తీరు సమన్వయ పూరకంగా లేదు. సముద్రంలో చంద్రుని చూపి బిడ్డ మొండితనాన్ని తల్లి మాన్పించుట లోక విదితం. మూలమున యిది లేదు. అనువాదం సహజ సుందరం.

## 265. అరసన్ సెయ్దు తీంగై కల్వి మాన్గ ళ్పొఱుక్క

తీయన వల్ల సెయిన్నుమ్తిఱల్ వేన్దన్
కాయ్వన సిన్దియార్క్కట్టిన్దార్ - పాయుమ్
పులిమున్నర్ ప్పుల్లాయ్క్కు పాక్కిల్ అదువే
వళి మున్నర్ వైప్పారమ్ ఇల్.

తనపై కినురికే పులిని ఎదిరించే జింక సృష్టిలోలేదు. తుపానుకు కొట్టుకొని పోక నిల్చే గడ్డిమోపు లేదు. దుండగి యైన రాజును విమర్శించే పండితులు లేరు.

## రాజు దుండగపు పనులను పండితులు సహించుకొంటారు

ఉ. కానన మందు బెబ్బులిని గండడగించెడు లేడిలేదుకా
లానిల వేగమ్మునకి యాపు తృణంబును లేదులేదు భూ
జాని దురాగ్రహం బణప (జాలెడు ధీరుల లేరు కావునన్
జానికి నప్రియంబు లొనరింప తలంపరు పండితుల్ మహిన్.

అడవిలో పులి నెదిరించే లేడి ఉండదు. గాలి వేగానికి నిలిచే గడ్డిపోచ ఉండదు. రాజు ఆగ్రహాన్ని అణచే పరాక్రమవంతులు లేరు కావున రాజుకే వేళలోను అప్రియంజేసే దానికి పండితులు పూనుకోరు.

మూల భావం ఇంచుక మార్చబడింది. 'రాజు దుండగి చేష్టల మాన్ప ఎవరి తరం కాదు' అనేది మూలం. తెలుగులో అట్లు కాక 'రాజు ఆగ్రహం వహిస్తే దానిని అణపశక్యం కాదని, కాబట్టి రాజుకు ఆగ్రహం కలుగని రీతిలో పండితులు ప్రవర్తిస్తారని చెప్పబడింది. మూలంలో కంటే అనువాదం సుకరం. రమ్యతరం.

## 3. మన్నరైచ్చే ర్న్దొళుకల్

### 266. పేరాసరేవియద్దై చ్చోం బామట్సోయ్గు

కొడిత్తి ణ్డో ర్మన్నరాల్ కూట్టుణ్డు వాళ్వార్
ఎడుత్తుమేట్కొండవ రేయ వినై య్యై
ముడిత్తొళిదల్ ఎన్నుణ్డామ్. మాణిళా యక్కళై ళ
క్కుడిత్తు క్కుళై వారో ఇల్.

కల్లుత్రాగే వాడు పశ్చాత్తాపం పొందకున్న ఫలితాన్ననుభవిస్తాడు. గొప్ప చక్రవర్తులుకూడ దేశం కాపాడం కోసం సామంతులకిచ్చిన వేతనాలను వారు సోమరి తనంతో ఉపయోగింపకపోతే ఫలితాలను అనుభవించియే తీరుతారు.

## IV - 3. రాజాశ్రయము

### రాజాజ్ఞను సోమరితనం లేక నిర్వహించాలి

చ. వగపునొసంగు మద్యమును వాడెడిచో సుఖమంచు దోచున
ట్లుగఁ దొలుదొల్త చెడ్డపనులున్మదికింపుగఁ దోచుగాన దుం
డగులు నృపాజ్ఞ వీడి తుది నాశమునొంది తపింతు రేలకో
తగిలిన వెన్కనే గద వితాకున శీర్షమునంటి చూచుటల్.

కల్లు, సారాయి మొదలగు వాటిని త్రాగేటప్పుడు మత్తుగ ఆనందంగ ఉంటుంది. చెడ్డపనులు కూడ చేసేటప్పుడు మనస్సు కింపుగనే తోచును. దుష్టులు రాజాజ్ఞను పాటింపక చివరికి నాశనాన్ని పొందుతారు. దెబ్బ తగిలిన తరువాతనే కదా తలను తడిమి చూచుకొంటాము.

అనువాదంలో మూలంలోకన్న కొంత భిన్నభావం పొందుపరుచబడింది. అచ్చట సామంతులు సోమరులై కార్యాలు చేయకున్న నాశనం పొందుదురు అని ఉన్నది. ఇచ్చట దుండగులు రాజాజ్ఞను నెరవేర్పకున్నచో అని మార్చారు. మూలంలో ఉండే ప్రధాన విషయ మిందులేదు. తమిళంలోని లేని అర్థాంతర మిచ్చట చేరింది.

## 267. అరసవేవియదు సెయ్యోర్ నన్మై పెఱాదల్

వెట్టివేల్ వేన్దన్ వియం కొణ్డాల్యామెన్టుమ్
పెట్ట్రిలే మెన్బదు పేదైమైయే-మట్టదన్నై
ఎవ్వమిలరాగి సెయ్గ. అదువన్ట్రో
సెయ్ నెన్ట్రాన్. ఉణ్‌గెన్బు మాఱు.

రాజు అజ్ఞాపించిన కార్యాలన్నింటిని సక్రమంగా చేసిన లాభమేమి? అని ఆలోచింపరాదు. ఆకష్టాలకు తగిన ఫలం తప్పక లభిస్తుంది.

### రాజాజ్ఞ యందలి పనులు ఫలితాన్నిస్తాయి.

ఉ. ఇన్ని పనుల్ క్షితీశుడొనరింపగ జేసెను దాని చేతనా
కున్నతి కల్గునే యనుచు నుమ్మలికం పడరాదు భృత్యుడా
పన్నత దీర్ప భూ వరుడుపాయము పన్నుటగాదె తల్లిదా
నన్నము పెట్టినం దినుట కంచని బిడ్డ డెఱుంగ కుండునే?

రాజు నాచేత ఇన్ని పనులు చేయించువలన నాకెట్టి ప్రయోజనం ఙ దుఃఖించరాదు. సేవకుని ఆపదలనుండి రక్షించే దానికే రాజు ఉపాయాలు చేస్తుంటాడు. తల్లి అన్నం పెట్టిన వెంటనే అది తాను తినే దానికే అని ఊహించని బిడ్డ కలదా?

యధా మాతృకం. రాజును తల్లితోను సేవకుని బిడ్డతోను సరిపోల్చి సాదృశ్య ధర్మాన్ని సమన్వయ పరచిన తీరు చెప్పుకోదగింది. ఇది ఒక స్వతంత్ర రచన.

## 268. అరసన్వేవి యద్దై త్తమర్సెయ్యా మై తవఱు

ఎమరిదు సెయ్గ ఎమక్కెన్ట్ర వేన్దన్
తమరై త్తలై వైత్త కాలైత్త మరవఱ్కు
వేలి న్వాయా యినుమ్ వీళా్ర్ మఱుత్తురైప్పిన్
ఆ లెన్ని ఱ్పూలెన్నా మాఱు.

రాజు బంధుత్వమున్న వారికి పని అప్పగించినపుడు వారాపనిచేయక వేరొక పనిచేసి రాజును తృప్తిపరచలేరు. మర్రి చెట్టును చూచి మర్రిచెట్టు అనగా మరొకడు పూరిచెట్టు (గడ్డి) అని చెప్పినట్లున్నది. అనగ విషయాన్ని తారుమారుచేయడం. తమిళంలో ఆలమరం, పూలమరం అని చెప్పబడింది. (పూలమరం = గడ్డి విశేషం)

## బంధువులైనా రాజు చెప్పిన పని చేసి తీరాలి.

ఉ. గుట్టుగ నెట్టులైన సమకూర్పుము మిత్రుడంచునిన్
గట్టిగ నమ్మినాడనని కట్టడ ( జేసిన జేనితోడనే
నట్టిద యేల వేఱొక సహాయమొనర్తు ననంగ న్యాయమే.
పట్టినవాడు పామనగ (బ్రక్కన వాడది కప్ప యన్నటుల్

రాజు స్నేహితునితో ఎవ్వరికి తెలియకుండ ఈ పనిచేసి పెట్టుము. నిన్ను నమ్మి ఉన్నాను అని ఆజ్ఞాపించినపుడు, ఆపని ఎందులకు వేరొక పని చేస్తాలే అని చెప్పడం న్యాయం కాదు. పట్టిన వాడు'పాము' అంటే ప్రక్కన చూచినవాడు 'కప్ప' అన్నట్లున్నదీ వరస.

భావంలో. మార్పు లేదు. తెలుగుజాతీయం పలుకుబడి వాడినందున రచనలో సారళ్యం చేకూరింది.

## 269. అరసరువప్పన సెయ్యువరరియ పొరుళ్పొఱువర్

విడలమై సెయ్యు వెరుణ్ణ కన్ను నిల్లా
దుడలరు మన్నరువప్ప వొళుగిన్
మడలణి పెట్ట మలిదిసై చ్ఛేర్ప
కడల్పడా వెల్లా మ్పడుమ్.

రాజు కిష్టం లేని పనులు చేసి రాజు ఏశిక్ష వేస్తాడో అని దిగులు పడుట కంటె ,రాజు శ్రేయస్సును కోరి అతని కిష్టమైన పనులు చేసే రత్నాకరాన్ని మించిన ఐశ్వర్యాలతో సుఖించవచ్చు.

## రాజాజ్ఞ అనుసరించే వాడు సంపన్నుడౌతాడు.

తే. గీ. ఆగ్రహంబును పొందిన యధిపునిగ్ర
హింపగారాదు భృత్యుండు హితమె సేయ
వలయు దాన మేలౌనఁగూడ (గలదు కోప
మున్నచోటనె సద్గుణంబుండు (గాదె.

ఆగ్రహించిన రాజును సమాధానం చేయ సేవకుడు ప్రయత్నించరాదు. రాజుకు హితాన్నే చేయాలి. అందువల్ల మేలే జరుగుతుంది. కోపం ఉండే చోటనే గుణముంటుందనేది అందరికి తెలిసిందే కదా!

యధా మాతృకం. అనువాదంలో ప్రసిద్ధమైన సూక్తి అన్వయించబడింది.

## 270. కరుమ్మొడిత్త వన్మేల్ ముడిత్త పుగల్నిఱ్కుమ్

ఉవప్ప ఉడన్పడుత్త ఱ్కోయ కరుమమ్
అవట్ట వట్టాం తుణైయ వాగిప్పత్తాల్
విన్నైముదిరిన్పెయ్దా న్మేలేఱుమ్ పనై ముదిరిన్
త్తాయ్దా ణ్మేల్ వీళుందు విడుమ్.

తాటి పండు ముదిరిన పిదప ఆ చెట్టు క్రిందనే పడుతుంది. రాజు చెప్పిన పనులుచేస్తే వాటి ఫలితాలు కూడ చేసిన వారే పొందుతారు.

### కార్య నిర్వాహకునికే ఫలితం దక్కుతుంది.

తే. గీ. అధిపుముదల భృత్యుడౌదల ధరియించి
వదలకుండఁ జేయఁ దుది ఫలమ్ము
తన్నె చేరు చుండుఁ దాఁ బెట్టు చెట్టైన
పండ్లు దాని కడనె పడెడు కరణి.

రాజు చెప్పిన పనులను సేవకుడు తలపై పెట్టుకొని చేసి ముగించినపుడు దాని ఫలితము తన్నే చేరుతుంది. చెట్టును ఎవరు నాటినా దాని పండ్లు దాని క్రిందనే పడతాయి కదా!

మూలంలో ఉపమానం 'తాటిపండు' అని మాత్రమే ఉన్నది. తెలుగున విషయమును సర్వసమాన ధర్మంగా గ్రహించారు. చెట్టునాటే వాడెవడైనా పండ్లు ఆ చెట్టు క్రిందనే పడతాయని చెప్పుటలో భావ స్పష్టత వున్నది.

## 271. పేరరసరై యడైన్ద వర్పిఅర్రై యంజార్

సెరుక్కోళ్ మన్నర్ తిఱలుడై యార్ చేర్న్దార్
ఒరుత్తారై యంజి ఉళైతలు ముణ్డో?
ఉరుత్తచుణంగిన్ ఒళియిళాయ్! కూరి
తెరుత్తు వలియదన్ సొంబు.

పరాక్రమాతిశయం, శూరత్వం గల రాజాశ్రయం ఉన్నవాడు పరులకే కారణాల వలన భయపడడు. ఎద్దుబలాన్ని బట్టియే దాని కొమ్ముల వేగముం టుంది కదా!

## రాజాశ్రయం ఉండే వాడి తరులకు భయపడడు.

కం. నరపతి కడగల భృత్యుడు
సరకు గొనం డెట్టి శూర సంఘము నేనిన్
వర జననీ జనకుల కడఁ
బెరిగిన సుతుడెవరినేని ఁబెర్ద్దగ ఁగనునే?

గొప్పరాజు కడ సేవకుడుగా ఉండేవాడు ఎంతటి శూరునైన లెక్కచేయడు. తల్లిదండ్రుల ప్రాపున పెరిగిన వాడు ఎవరిని లెక్కచేయడు.

మూలంలో సామాన్యంగా చెప్పిన భావానికి సాభిప్రాయ విశేషంతో సమన్వయించుట యందు కొంచెం భేదమున్నది. మూలంలో రాజు పరాక్రమాతిశయానికి ప్రాధాన్యమున్నది. కాబట్టే దానికి సంబంధించేటట్టుగ ఉపమానం చెప్పబడింది. తెలుగున రాజు యొక్క ప్రేమాదరములకే ప్రాధాన్యమీయబడింది. దానికి తగినట్లు ఉపమానం చెప్పబడింది. ఈ విషయమున ఇదొక స్వతంత్ర రచన అని చెప్పక తప్పదు.

## 272. మన్నన్మదిత్తవనై మాన్ దరుమ్ మదిప్పర్.

వేన్దన్ మదిత్తు వప్పట్టారై క్కొ ళ్లనై
మాన్దరు మాంగే మదిత్తుణర్వర్ - ఆయ్న్ద
నలమెన్ కదుప్పినాయ్! నాడినెయ పెయ్ద
కలనే నెయ్పె య్దు విడుమ్.

ఆలోచించి చూస్తే నేతిని పోసిన కుండలోనే మరల నేతిని పోస్తాం. మహారాజుచే గౌరవింపబడిన వ్యక్తినే మరల అందరు గౌరవిస్తారు.

## రాజు గౌరవించితే ప్రజలూ గౌరవిస్తారు.

చ. బలియుండైన నృపాలకుండె వని సంభావించు నో వాడు దు
ష్కులుడే యైన ఁగురూపియైన నతడే ధీరుండు ధన్యుండు నొ
విలలో నందఱు మెత్తు రాతని ధరిత్రీశుండె యిట్లోట ఁబె
ద్దలు సేయన్నెరు మాళ్ళు చేసినట్లుగా ధాత్రీ జనం బెంచరే.

బలవంతుడైన రాజు ఎవరిని గౌరవిస్తాడో అతడు కుల రూప హీనుడైనా అతడే ధీరుడని - ధన్యుడని అందరు మెచ్చుకొంటారు. రాజు మాట అట్టిది. పెద్దలు చేస్తే పెరుమాళ్లు చేసినట్లే అనుట సరియే కదా!

మూలంలో లేని వ్యంగ్యం. అర్థాంతరంగా ద్యోతకమౌతున్నది. పెద్దలు ఏమి చెప్పిన అది పెరుమాళ్ళు చెప్పినట్లనుట సమన్వయంగా వున్నది.

## 273. అరసనై యడైన్దవర్ ఒన్ఱుమ్ వేణ్డామై

ఆణ్డాగై మన్నరై చ్చార్ద్దాతామ్ అల్లాటినుమ్
అణ్డొన్ఱు వేణ్డుదు మెన్బ తురై యఱ్ఱ
పూణ్డాంగు మార్బ౹ పొరు డక్కార్ వేణ్డామై
వేణ్డియ తెల్లాన్ తరుమ్.

రాజు నాశ్రయించిన వాడు దరిద్రుడై బాధపడుతూ ఉండిన బాహాటంగా దానిని తెలియజేయడు. తనకు కొరత లేనట్లుగానే ప్రవర్తిస్తాడు. అడుగకుండ ఉండడంవలననే అతనికి కావలసిన ద్రవ్యాదులు వాటంతటవే సమకూరుతూ ఉంటాయి.

### రాజాశ్రయమున్న వానికేవియు అవసరం లేదు.

తే. గీ. భూమిపతినాశ్రయించిన పురుషుడొరుల
వేడఁజాలడు రాజునే వేడ డతడు
చింత పడినను లేదని చెప్పుకొనిన
వెన్నఁగొని నేతికై యేడ్చు వెఱ్ఱిగాదె.

రాజు నాశ్రయించినవాడు పరుల నేదియు అడుగలేడు. ఆశ్రయించిన రాజును కూడ అతడడుగడు. ఆతడు ఆవేదన పడినా లేదని చెప్పుకొన్నా సరిగాదు. వెన్న చేతిలో ఉంచుకొని నేతికై వెదికే వాడు వెర్రివాడుకాక మరే మవుతాడు.

'రాజు తన్నాశ్రయించిన వారి అవసరాలను తెలిసికొని వారి వారికాద్రవ్యాలను సమకూర్చుతూ ఉంటాడు. కాబట్టి ఆశ్రితులు మౌనంగ తృప్తిగ ఉన్నట్లుండుట వలన వారి అవసరాలు వాటంతటవి సమకూరుతాయనేది మూలంలో విషయం. తెలుగులో ఈ భావమే విశదీకరింపబడినప్పటికి మరొక ఉపమానంతో అన్వయింపబడింది.

'వెన్న చేత ఉన్న అది నేయిగా మార్పు చెందింపజేసుకోడానికి కొంత ప్రయత్నం సమయం అవసరం. అట్లే మిక్కిలి నేర్పరి తనంతో ఓర్పుతో రాజునాశ్రయించి ప్రయత్నిస్తే కాని కావలసినవి, రాజు నుండి లభింపవు'. అనుభావం అనువాదంలో సూచన ప్రాయంగా ఉంది. ఇట్టి యెడ ఇదొక స్వతంత్ర రచన.

## 274. సేవగరాల్ కారియ మ్ముళ్వదు సెవ్వి దన్ఱు

కావలనై ఆగవళి పట్టార్మట్టువ
నేవల్ వినై సెయ్దురున్దార్ క్కు దవడుత్తల్
ఆవిణైయ నిన్ఱ తన్ కన్ఱు ములైయిరుప్ప
త్తాయణల్ తాన్ నువైత్తట్టు.

హితులు, పనులు చక్కగా చూచుకొనే అప్తులవలననే రాజుకు పనులు సులభంగాజరుగుతాయి. అట్లు కాక సేవకులను నమ్ముటలో ప్రయోజనం లేదు. దూడ పాలుత్రాగేదానికి అవు పొదుగును చేరాలేకాని దాని గంగడోలును (మెడక్రింద) చప్పరించుట వలన లాభమేమి?

### సేవకుల వలన పనులు జరుగుట కష్టం

తే. గీ. హితులు గల్గ భృత్యతతి కాజ్ఞయిచ్చిన
చక్కఁబడునె నృపుడు? చన్ను విడిచి
గంగడోలు గట్టిగాఁ బట్టి కుడిచినను
కడుపు నిండఁ గలదె కదుపునకును.

రాజుకు హితులుండగ సేవకుల కాజ్ఞాపిస్తే ఏ పనులు జరుగవు. పాలు త్రాగాలంటే దూడ అవు పొదుగును చేరాలేగాని గంగడోలు చేరుట వ్యర్థము.

యథామాతృకం.

## 275. కాలమఱిన్దు సాల్వోర్కు కరుమమ్మొడిదల్.

చిఱుప్పుడై మన్నవరై సెవ్వియి నోక్కి
త్తిఱత్తిన్ ఉఱైప్పార్ క్కొన్ఱా గాద దిల్లై
విట్టపుగళ్ మన్నర్ క్కుయి రన్న రేనుమ్
పుఱత్త మైచ్చిన్ నన్ఱ గత్తుక్కున్.

మంచి సమయం తెలిసికొని రాజును సమీపించిన వారికి పనులు సులభంగా జరుగుతాయి. రాజుకు సుదూరంలో ఉండే మంత్రికంటె - ప్రాణతుల్యుడైన- అంతఃపురంలో ఉండే గూనివాడే పనులు చక్కగ నెరవేర్చుతాడు.

## కాలాన్ని తెలిసికొని ప్రవర్తించే వానికి పనులు సులభంగా జరుగుతాయి

ఉ. మేలిమి యైన కార్యములు మెప్పుగను న్పల సిద్ధి చెందు భూ
పాలుని చెంత నున్న భట వర్గము కోరిన యట్ల మంత్రిస
చ్ఛీలుడెయైన వాని పని శీఘ్రముగా నెఱవేఱదేలకో?
కాల మెఱింగి వేడు మొనగాడె గదా సుఖియించు నిద్ధరన్.

రాజసమీపంలో మెలిగే సేవకులు వారు కోరిన రీతిగ పెద్దపనులనుగూడ సులభంగా నెరవేర్చుకొంటారు. మంత్రి సత్ప్రవర్తకుడే అయినా అతని పనులు త్వరగ నెరవేరవు. కాలాన్ని తెలిసికొని ప్రవర్తించే బుద్ధిమంతుడే సుఖం పొందుతాడు.

మంత్రి రాజు సమీపంలో ఎల్లవేళల లేకపోవుటచే రాజుసంతోష సమయాలను తెలిసికోలేడు. కాబట్టి ఆతడనుకొన్న పనులు సులభంగ శీఘ్రంగ జరుగవు. కాని రాజుతో సదా అంతఃపురంలో ఉండే గూనివాడు రాజు సంతోష సమయాలను గుర్తించి తన పనులను సులభంగా శీఘ్రంగా నెరవేర్చుకోగలడు. ఈ మూలభావం అనువాదంలో స్థూలంగానే చెప్పబడింది. యధామాతృకంగ గ్రహింపబడలేదు.

## 276. మన్నర్ విరుంబువదై త్తాము వ్విరుంబఱ్క

ఇడుకుడై త్తేర్ మన్నర్ ఎమక్కామై యు మెన్రు
కడిదవర్రా మ్మాదలిప్పతామ్మాద ల్కొండు
ముడియ ఎన్నైత్తు మునరాము యఱల్
కడియ కన్నైత్తు విడల్

తాబేలు గుర్తు కేతనంతోడి రథములు గలవారు రాజులు. వారాశించిన వస్తువులను అప్పులైనా కోరరాదు. అట్లు కోరినచో ఆపదలు గలుగుట నిశ్చయము. క్రూరమృగాలను అరచుచు తామే పిలుచుట వంటిదగును.

## రాజు కోరిన వాటిని తదితరులు కోరరాదు

ఆ.వె. పుడమిఱేడు దేని బడయఁగోరునో దాని
బడుగు కూడఁ గోరఁ బడయఁ గలడె
అందరాని పండ్ల కఱ్ఱులు చాచెడి
మందబుద్ధి భంగి మ్రగ్గఁ గాక!

రాజు కోరిన వానిని బడుగు ఒకడు కోరరాదు. అందరాని పండ్లకై ప్రయత్నించుట బుద్ధి లేనిపని కాదా?

విస్తృతిగ నుండే మూలంలోని భావం తెలుగులో సంక్షేపింపబడింది. 'రాజుకోరిన వానిని సామాన్యుడు కోరుట బాధలను కొని తెచ్చుకోవడమే అవుతుంది. క్రూర మృగాల దృష్టిని మనమే ఆకర్షించినట్లు అవుతుంది' అనుభావసారాంశం తెలుగులో లేదు. 'తాబేలు చిహ్నం గల కేతనములు' అనుట కూడ ఇందు వదలబడింది. అందరాని పండ్లకు అఱ్ఱులు సాచుట అనే లోకోక్తి ప్రయోగింపబడింది.

## 277. అరసన్సీర్కొట్ట విడత్తు మవనై ఇగళార్

సీర్తగు మన్నర్సిఱన్దనై త్తుం కెట్టాలుమ్
నేర్తురై త్తెళ్లార్నిలైన్గొక్కి చ్చిర్త
కిళై యిన్ఱి పోప్పి ఒయ్దుత్తని త్తాయక్కణ్ణుమ్
ఇళై తెన్ఱు పాంబికళ్వారిల్

ఒంటరితనాన్ని అనుభవించేటప్పుడు కూడ రాజును గురించి సేవకులు నీచంగ పలుకరు. తక్కిన గుంపుతో చేరక చెట్టులో ఉండే చిన్నపామును చూచి తక్కువగ ఎవరు మాటాడరు కదా!

## రాజు దుస్థితిలో నున్న ఎవ్వరు తక్కువగ చూడరు

తే.గీ. రాజు నొచ్చెనని తిరస్కారమొనరించు
భటుడు బాగుపడక బాములు కీడు
కడు కృశించె ననుచు కంఠీరవము మీస
ములను పట్టి యీడ్చు మూర్ఖుని గతి.

రాజు బాధలయందున్నాడు కదా! యని పట్టని యట్లు ఉండే సేవకుడు బాధలను కొనితెచ్చుకొంటాడు. ఎన్ని కష్టాల్లో ఉండినా కృశించిపోయినా సింహం మీసాలు లాగితే అది బ్రతుకనిస్తుందా?

మూలంలోని భావానికిది చక్కని వ్యాఖ్యానం. పలుకుబడిలో నున్న సూక్తులను గ్రహించి సమన్వయం చేయుట వలన భావం సుబోధకమైంది.

## 278. అరసరిరువరి డైయిల్పు గుంద వన్తీ మైయడైవాన్

సెరక్కుడైయ మన్నరిడై ప్పుక్కువురుళ్
ఒరుత్తఱ్కుద వాద సొల్లి న్తనక్కు
త్తిరుత్తలు మాగా దుతీదామ్. అదువే
ఎరుత్తిడై వైక్కోల్ తినల్.

ఇరువురు రాజుల మధ్య ఒకడు ప్రవేశించి వారిలో నొకరికి ఇష్టంలేని మాటలు మాటాడితే ఇరువురు రెచ్చిపోతారు. సరిచేయడానికి ప్రయత్నించిన వ్యక్తికే నష్టం జరుగుతుంది. రెండెద్దు మధ్యనున్న గడ్డి తినడానికి దూరిన ఆవు రెండెద్దుల కొమ్ముల కుమ్ములకు గురి యౌతుందికాని గడ్డి తినలేదు.

### ఇరువురు రాజుల మధ్య దూరిన వాడు నష్టపోతాడు

ఉ. ఎవ్వడు రాజులిద్దరికి నిష్టుడు గాగ దలంచి వారితో
నెవ్వగ గల్గి నొండొరుల నెయ్యముఁ బాపునొ వాడు దానిచే
జవ్వలు నివ్వటిల్ల సరిచేయగఁ జాలక నాశమొందుఁ దా
ద్రవ్విన గోతిలోన పడి తానె నశించెడి మూర్ఖుకైవడిన్.

ఇద్దరు రాజులమధ్య దూరి వారిలో ఒకరిని వశపరచుకొన దలచి, వారి మధ్యస్నేహాన్ని పోగొట్టి కలహం పెంచి, మరల దానిని సరిచేయ ప్రయత్నిస్తే నాశనం తప్పదు. తాను త్రవ్వుకొన్న గోతిలో తానే పడుతాడు.

సూత్రప్రాయంగా మూలంలో చెప్పబడిన భావాన్ని అనువాదంలో విస్తరించారు.

## 279. అరసన్నిడమ్ కవర్న్దు పొరుళాల వన్నై వశపడుత్తల్

పన్నాళ్ తొళిల్సెయ్ దుడయ కవర్న్దుడార్
ఇన్నామై సెయ్యామై వేణ్డి ఇఱై వర్కు
ప్పొన్. యాత్తు క్కొణ్డు పుగుదల్కువళై యై
త్తన్నా రాల్యాత్తు విడల్

పెద్దకాలం రాజును సేవిస్తూ, రాజొసగిన సంపద ననుభవిస్తూ ఉన్న ఉద్యోగి తన ప్రభువలన తనకే కష్టాలు గలుగకూడదని ఆ ప్రభువును సంతోషపెట్టదలంచి, రాజు ఇచ్చిన సంపద నుండియే ఆతనికి కానుకలు

సమర్పించుకొంటాడు. కలువ తూడులోని నారను తీసి కలువ పువ్వులను కట్టుట వంటిది యిది.

## రాజుధనం తోనే రాజును వశపరచుకొనుట

ఉ. బెల్లములో వినాయకుని బ్రీతిమెయిన్ బచరించిదానినే
గిల్లిని వేదనంబిడి సుఖింపగ నెంచెడి వాని భంగి భూ
వల్లభు సేవచే తనకు వచ్చిన యర్థము కాన్క యిచ్చి తా
మెల్లగ జేని యుల్లము రమింపగ జేయుట యొప్పుమిత్రమా!

బెల్లం ముద్దతో వినాయకుని ప్రతిమచేసి దానినే కొంత గిల్లి వినాయకునికి నైవేద్యం పెట్టునట్లుగ రాజు ఇచ్చిన సంపదను గ్రహించి దానిని మరల రాజుకు కానుకగా సమర్పించి అతని మంచి తనాన్ని పొందుట న్యాయమే.

## (లేక)

తే. గీ. నరపతి యొసంగు ధనము కాన్కగ నొసంగి
యతని చిత్తంబు వడయుదు రవని జనులు
ధరణి చెంగల్వ పూవుల దాని నార
చేతనే కట్టి యనుభవించెడు విధాన.

రాజు ఇచ్చిన ధనమునుంచే రాజుకు కానుకలిచ్చి అతని మనస్సును పొందదలతురు. చెంగలువపూవులను దాని నారతోనే కట్టి అనుభవించుట ఇట్టిదే.

అనువాదంలో రెండు పద్యాలున్నాయి. లోకంలోని సహజ సంప్రదాయం మొదటి పద్యంలో ఉపమానంగా చెప్పబడింది. రెండవది యథామాతృకం. మొదటి దానిలో కవి సహజ కవితాశిల్పం ద్యోతకమౌతున్నది.

## 280. తమ్మైమ్మ యాక్కియ అరసనై వంజిత్తు కాన్డవర్

మె య్మైయే నిన్ఱు మిగ నోక్క పట్టవర్
కై మ్మేలే నిన్ఱు కఱుప్పన సెయ్దొళి గిప్పార్
పాయ్మ్మేలే కొణ్డ వ్విట్టైవ ఱ్కొన్నార్క్కుత్తై
తమ్మేలే వీళ ప్పనై

మంచిమార్గమందే నడచి రాజుచే గౌరవ మర్యాదలు పొంది, కొంతకాలానికి రాజు కోపించే విధంగా ప్రవర్తించి మోసంచే రాజును చంప ప్రయత్నించేవాడు, తాటి చెట్టు తన మీద పడునట్లు మొదలంట నరకు మూర్ఖుడే అవుతాడు.

## రక్షించిన రాజును మోసంతో హతమార్చేవాడు

తే. గీ. ఎవని వలన మహోన్నతి కెక్కినట్టి
ఘనుని కెగ్గు సేయగ నెంచుకాపురుషుడు
చెట్టుపై నెక్కి మొదలంటఁ గొట్టువాని
చందమున వాడె నాశంబు నొందుఁ గాదె

తానుగొప్ప స్థితిని పొందే దానికి కారణమైన మహానుభావునికే కీడును తలపెట్టే కుత్సితుడు చెట్టుపైకెక్కి దాని మొదలంట నరుకు మూర్ఖుడే అవుతాడు.

మూలంలో 'రాజు సేవక' సంబంధమున్నది. ఈ భావానికి అర్థవ్యాప్తి గలిగించే దానికోసం చెట్టుపై కెక్కి మొదలంట నరుకువాడు సర్వనాశనం పొందుతాడని ఉపమానం చెప్పడం మెచ్చదగినదే.

## 281. అరసన్ కఱువు కొళ్లత్తక్కన సెయ్యార్

వెళ్జిన మన్నవన్ వేణ్డాద వేసెయినుమ్
నెళ్జత్తుట్ కొళ్వసి ఱీదు మ్సెయల్వేణ్డా
ఎన్సెయ్ తగప్పట్ట కణ్ణుమెళ్ళు ప్పు పవో
తుఞ్జు పులియై త్తు యిల్?

కోపిష్టియైన రాజు ఆశ్రితునకు కీడు గలిగించిన అతడోర్చుకొనియె ఉండాలి. పగను సాధింపలేడు. సాధింపనెంచడం నిద్రపోతున్న పులిని తట్టిలేపడం వంటిదే అవుతుంది.

## రాజుకిష్టం లేనిపని చేయకూడదు

తే. గీ. ప్రభువు కోపించి దూఱులు పల్కినేని
బదులు కసిగొని కీడు సల్పంగ రాదు
ముప్పు గల్గును తనకె సంపూర్ణముగను
క్రొవ్వులిని నిద్ర లేపంగఁ గోరు నెవడు.

రాజు కోపంతో నిందించి పలికిన అతనిపై కసితో కీడు చేయరాదు. అట్లు చేస్తే చేసేవానికే అధికంగ కీడు గలుగుతుంది. నిద్ర పోతున్న పులిని ఎవరు లేప దలపరు కదా!

యథా మాతృకం.

## 282. அரசனை க்கோபிப்பது உயிர்க்குறுதியாகும்.

(Telugu script transliteration:)

## 282. అరసనై క్కోబిప్పదు ఉయిర్క్కుఱుదియాగుమ్.

తామే యుమ్తమ్మైమ్మ పుఱందా వాట్టాదార్
వామాన్టేర్ మన్నరై కాయ్వ దెవన్కొల్లో?
ఆమా ఉగళ్ళుమ్ అణివరై వెఱ్పు! కేళ్
ఎమరార్క్కొంగే ఱినార్.

ఓ రాజా! తమ్మ్ను తామే రక్షించుకోలేనివారు రథాధిపతి యైన రాజుపై క్రోధాన్ని ప్రదర్శించగలరా? కొమ్మలు విరిగిపడే చెట్టును (కొంగుచెట్టు/ మునగ చెట్టు?) నెక్కు వానికి సంరక్షణ లభించునా?

### రాజును కోపించుకోవడం ప్రాణాపాయమును గలిగిస్తుంది

ఆ.వె. తన్ను గాచు కోనెడు ధర్మంబు తెలియక
జేనిమీద (గిన్క పూనరాదు.
దానకీడు కల్గు తథ్యంబు ముండ్ల చె
ట్టెక్కు వాడు సేమ మెట్లు పొందు.

తన్ను తాను రక్షించుకొనే సమర్థత లేనివాడు రాజుపై కోపించుకోరాదు. ఆతనికే దానివలన ఎక్కువ కీడు గలుగుతుంది. ముండ్ల చెట్టు నెక్కేవాడు క్షేమంగా దిగి రాగలడా?

ప్రధాన విషయం రెండింటను సమానమేకాని తమిళంలో 'కొంగు చెట్టు' అనే చోట తెలుగులో 'ముండ్ల చెట్టు' అని చెప్పడం జరిగింది. కొంగుచెట్టు కొమ్మలుపెళుసుగా ఉండి మనిషి ఎక్కినంత మాత్రాన విరిగిపోతాయట. మునగ చెట్టు వలె కాబోలు. ముండ్ల చెట్టుకు బదులు మునగచెట్టు అనియు చెప్పవచ్చును.

## 283. అరసన్పోఱ్ఱుత్తా నైన్ట మేలుమ్పొఱాదన సెయ్యల్

ఉఱాఅప్పొయదు సెయ్యారై వేన్దన్
పొఱాఅన్పోల పొఱ్ఱుత్తాల్ పొఱామై
మెన్మేలు మ్సెయ్యు విడుదల్ అదువన్టో
కూన్ మేల్ ఎళు వ కురు.

రాజు తనకాప్తుడైనవాడు పెక్కు దుష్కార్యాలను చేసినపుడు పలువురెదుట అతనిపై కోపాన్ని చూపి, దండించినట్లు నటించి, లోలోన వాటిని సహించుకొన్నచో - చివరికది బాధాకరంగా తేలుతుంది. వీపుపై లేచిన రాచపుండు ఏమరితే ప్రాణాలనే తీస్తుంది.

## రాజు సహించుకొంటే పెక్కు చెడు కార్యాలు జరుగుతాయి

తే. గీ. తప్పులను జేయనైచు నీ ధారణీశు
డనుచు పైపైన తప్పు లే యాచరింప
ఘోర బాధలు గల్గవే గోరుచుట్టు
పైన రోకటి దెబ్బలు పడినట్లు.

మన మెన్ని తప్పులు చేసినా రాజు క్షమించుచున్నాడు లే అనిపైబడి మరలమరల తప్పులు చేస్తూపోతే చివరికి బాధలే గలుగుతాయి. గోరుచుట్టుపై రోకటి దెబ్బలు తగిలినట్లు.

భావవ్యక్తీకరణంలో కొంచెం భేదమున్నది. అనేక దుష్కార్యాలను రాజు సహించినచో వీపుపై పుండు వలె తగిన చికిత్సలను ప్రారంభంలోనే చేసికోలేక చివరికి మిక్కిలి బాధలను గలిగించును. అని తమిళంలో రాజుకు బాధ గలుగునని చెప్పబడింది. ఈ విషయానికి రాచపుండు విషయం నిదర్శనంగా ఈయబడింది.

తెలుగులో పెక్కు తప్పులు చేస్తే అది బాధలు గలిగిస్తుందని అంటే చేసిన వానిని రాజు దండిస్తాడని చెప్పబడింది. కాని గోరుచుట్టుపై రోకటి దెబ్బలు అనే నుడికార ప్రయోగం రాజు పడే బాధకే అన్వర్థమగు తున్నది. కాని మూల భావాన్వయ మిందులేదు.

## 284. కులఖైయ్యై ప్పొయ్యైన్ష అరసనై తెర్తుట్టల్

పొరుళుల్లార్ కూజియ పొయ్‌క్కు-అళై వేన్దన్
తెరు ళాంతి ఆందెరి దల్లలాల్-వెరుళ వెళం
దాడు బవరోడే ఆడార్ ఉణర్వుడై యార్
ఆడుబణై ప్పొయ్యూ-లే పోన్ష

రాజుతో అసత్యాలు చెప్పి అతనిని మార్చాలని యెంచిన వారిని గుర్తించి మంత్రులు రాజుకు సముచితంగ వివేకాన్ని బోధించాలి. అట్లుకాక తాము వారితోచేరి నడుచుకోరాదు. ఇది వెదురుబొంగుతో చేసిన కాళ్లతో నాట్య మాడుట వంటిదే అవుతుంది.

## అసత్యాన్ని ఉపాయంతో రాజుకు తెలుపుట

చ. పగొని యెుక్క డొక్కరునిపై నరపాలుని తోడ కొండెముల్
వెగటుగ చెప్పగావిని వివేక హీనుడు నాట్యమాడిన
మ్మిగ (గలిగించు రాజునకు మెత్తురె లోకులు వాని పాటకున్
దగిన మృదంగ తాళములు తట్టెడు వాడని చెప్పరే బుధుల్.

ఒకడు మరొకనితో పగబూని రాజుతో కొండెములు చెప్పి, రాజుకూడ ఆమాటలు నమ్మి ప్రవర్తిస్తే 'పాటకు తగిన తాళ' మని ప్రజలు నవ్వి ఆరాజును గౌరవించరు కదా!

మూలంలో వెదురుకాళ్ళతో నాట్యము చేయుటవంటిదనే ఉపమానం అనువాదంలో లేదు.

## 4. పగైత్తిఱమ్

## 285. తమ్ వలియిల్లార్ పుగళేయ్ దామై

వన్ పార్ పుడైయ రెనినుమ్ వలిపె య్యు
తంజ్ఞార్ పిలాదారైత్తే సూన్టలాగుమో?
మజ్ఞు సూళ్ సోలై మలైనాడ! యార్క్కానుమ్
అజ్ఞు వార్క్కిల్లై యరణ్.

ధైర్యసాహసాలు గల స్నేహితుల సంరక్షణ ఉన్న ఒక పిరికి వానికి సాహసమేనాడును అలవడదు, అతనికి ధైర్యాన్ని గలిగింప నెంచుట వ్యర్థమే. మేఘాక్రాంతమైన పర్వత ప్రదేశాలకధిపతియైన ఓరాజా! విను. పరాక్రమ వంతులైన వారితో స్నేహం గలిగించినా మనస్సులో ధైర్యం లేని వానికి సంరక్షణాలన్ని నిష్ప్రయోజనాలే.

# III - 4. శత్రు ప్రకరణము

## మనస్సులో ధైర్యం లేనివానికి ప్రశంసలుండవు

చ. తగునని సమ్మతించి తన ధర్మము సేయ గడంగు వానికిన్
తగునుపకారముల్సలు ప ౘదర్థయు నిష్టములేక యున్నమే
లగునొకొ వ్యర్థమేకద తనంతట దాసరిగాని వాని ౘదా
దిగబడ ౘద్రోసి నామములు దిద్దిన దాసరియౌనె మిత్రమా!

ఉపకారం పొందడానికి ఇష్టపడని వానికి ఉపకరించబోవుట తగదు. తనంతట తాను దాసరి కావాలి కాని పడద్రోసి నామాలు పెట్టినంతమాత్రాన ఒకడు దాసరౌతాడా?

మూలంలో కంటె భిన్నమైన భావం గల అనువాదం ఇది. తెలుగు పలుకుబడి స్వతంత్రించి ప్రయోగింపబడింది. మూలంలో 'పిరికి వాడు ఎట్టి పరిస్థితులలోను ధైర్యవంతుడు కాలేడు' అనే భావముండగ యిది అనువాదంలో లేదు. 'ఏ గుణమైన ఒక వ్యక్తికి తనంతట తానై కలుగవలెనే గాని బలవంతంగా గుణాలను చొప్పించలేము' అనుమూలమందలి సామాన్యభావం మాత్రం గ్రహించబడింది. ఇది ఒక స్వతంత్రానువాదం.

## 286. ఉళ్ళాన పోదే పగై యెక్కలిదల్

ఎదిర్త్త పగైయై ఇళైదాయ పోళ్దే
కదిత్తుక్క ళైయి న్మది రాదే తర్తదు
ననిన యప్పచ్చె య్ద వర్పి ణ్బి ల్లాన్దీర
తని మరమ్ కాడాదవిల్.

ఆదిలోనే పగవాళ్ళను అణగ త్రొక్కాలి. అప్పుడే శత్రుత్వం పెరగదు. పగ వాని మిత్రులను మంచిచేసికొని వారికిష్టమైన పనులు చేయుట వలన శత్రువు ఒంటరి వాడౌతాడు. ఒక్క చెట్టుఅడవి కాదు కదా!

## శత్రువును తొలిదశ యందే అణచి వేయాలి.

ఉ. తుంటరి తోడ శాత్రవము దోచిన యప్పుడ మట్టుబెట్టడే
బంటు తనంబగు న్నగతు పక్షము వారిని లొంగదీసినన్
దుంటరి తోడులేక తన దోర్బలములోవిడి నాశమొందడే.
యొంటరి చెట్టు నిల్చునొకొ హోరున వీచెడి బోరు గాలికిన్.

దుష్టునితో విరోధమేర్పడిన వెంటనే వానిని అణగ ద్రొక్కాలి. అతని వైపున్న వారిని తన వశం చేసుకోవాలి. అప్పుడే పగవాడు సరియైన తోడులేక శక్తిని కోల్పోయి నాశనం చెందుతాడు. ఒంటరి చెట్టు హోరు గాలికి నిలుస్తుందా?

భావం మూలంలోనిదే అయినా తెలుగులో అర్థాంతర న్యాసం గ్రహించుటలో కొంచెం స్వతంత్రమున్నది.

## 287. నలింద పగైవరై ఉడనే నలిదల్

మున్నలిందాట్ట మురణ్ కొణ్ డెళుం దొరై
ప్పిన్నలిదుమెన్ఱిరుత్తల్ పేదైమైయే. మిన్నిన్ను
కామ్ పన్నతోళి! కలిత్తిట్ కడిత్తోడుమ్
పాంబిన్ పల్ కొళ్వారో ఇల్.

ఓ సౌందర్యవతీ! విను. ఒక మూకుడులో దాగియుండిన పాము వెలుపలికి వచ్చి కాటువేసిన పిదప దాని విష కోరలను పెరికి వేయదలచుట మూర్ఖత్వమే అగును. కోరలను పెరుకునంతలో కాటు పొందిన వ్యక్తి మరణించే ప్రమాదం ఉంది. అటులనే దుష్టుల ప్రవర్తనను ముందుగనే వారింపక పోయినచో వారి పనుల వలన నాశనము పొందుతాము.

### దుష్టులైన శత్రువులను ముందుగనే అణగ ద్రొక్కవలెను

ఉ. క్షితి పతి శత్రువై తను నశింపగ జేయ గడంగ నీతడే
గతిఁజరియించుఁజాతమని కాలము పుచ్చిన ( గాటువేసికు
త్సిత మతి పాఱు సర్పమును దీరతఁగోరలు దీయునట్టులున్
గత జలసేతు బంధనమ కాయని యెంచి హసింపరే జనుల్.

రాజు తనతో శత్రుత్వము వహించి ప్రవర్తించుచున్నప్పుడు ఇతడు మనలనేమి చేయగలడు? అని పరాకుతోనుండరాదు. అట్లుండుట కాటు వేసిన పిదప పాముకోరలను పెఱుక దలంచుట వంటిదే అగును. వెల్లువ దాటిన తరువాత సేతువు కట్టుట వంటిదని ప్రజల పరిహాసం చేయుదురు కదా!

మూలము కన్నను ఇందు భావ విస్తృతి యున్నది. అధికారుల తోటి విరోధము హానికరమని చెప్పబడినది. మూలములో దుష్టులతో శత్రుత్వమని చెప్పబడినది. తెలుగున 'గతజల సేతు బంధన' మను లోకోక్తి అను సంధింపబడిన సొందిక సహజముగా నున్నది.

## 288. పగై వఱై వేరఱుత్తల్

నిరంబ నిరై యత్తై కండన్ నిరైయమ్
వరంబిల్ పెరియానుమ్ పుక్కాన్ - ఇరంగార్
కొడియార మార్బ! కుడికెడ వన్దాల్
అడికెడ మన్ఱి విడల్.

ముత్యాలహారాన్ని ధరించిన ఓరాజా! అలనాడు తన వంశమును రక్షించుకొనుటకై ధర్మరాజు అసత్యమును పలికెను. దానివలన తాను నరకాన్ని పొందగలడను విషయము తెలిసియు అట్టి పాపమును చేయుటకు అతడు వెనుకాడలేదు. సజ్జనులు తమకు కీడును తలపెట్టు శత్రువులను పూర్తిగా నాశనము చేయుటకే మాత్రము సంశయింపరు.

### పగవారిని నిర్మూలించుట

తే. గీ. వంశమున కెట్టి హానియు వరలనీక
శత్రువుల ద్రుంపగ నజాత శత్రు డెఱిగి
యుండియును బొంకి నిరయంబు నొందె జగతి
గోవు దూడకై పులిని ఢీ కొనదె మిత్ర.

ధర్మరాజు అతని వంశమున కెట్టి కీడును గలుగ గూడదని యెంచి తెలిసి తెలిసియు అసత్యమాడి దుర్గతి పాలయ్యెను. గోవు దాని దూడను కాపాడుకొనుటకై పులిని ఎదిరించుట సహజమే కదా!

మూలమున లేని అర్థాంతరము తెలుగున ఉన్నది. సమన్వయ పూరకమైనది.

## 289. పగవర్ ఒట్టామై

తమరల్ లవరై తలైయళిత్తకణ్ణుమ్
అమరాకు ఱిప్పవర్ క్కాగాదే తోన్ఱుమ్
సువర్నిలమ్ సెయ్‌దమైయ కూట్టియ కణ్ణుమ్
ఉవర్‌నిలమ్ ఉట్కొదిక్కు మాఱు.

భూమిచుట్టు కంచె గోడలను శ్రమపడి కట్టినప్పటికిని, ఆభూమి యందున్న వెచ్చదనమును పోగొట్టలేము. అట్లే మన బంధుమిత్రులు కాని అన్యులకు సహాయము చేసినను వారు అందలి మంచిని గ్రహింపరు.

## శత్రువులను చేరక యుండుట

ఆ.వె. పగతునకు సహాయపడరాదు పడినను
నమ్మలేక వాఁడె నాశమొందు
చవిటి మట్టి గూర్చి చక్కఁగాఁ బెట్టిన
గోడమన్ను రాలి కూలకున్నె.

శత్రువునకెప్పుడును సహాయము చేయరాదు. ఒకవేళ చేసినా వాడు దానిని నమ్మడు. నాశనము పొందును. చవిటి మట్టితో కట్టిన గోడ ఎన్నాళ్ళు నిలుస్తుంది. కూలిపోక.

మూలమున కంటెను అనువాదమున భావ స్పష్టత యున్నది. మూలమున లేని ఉపమానముతో భావాన్వయము కుదిరింది.

## 290. పగవరై వసప్పడుత్తలాగామై

ముగమ్ పుఅత్తు కణ్డాల్ పొఱుక్కలాతారై
అగమ్పుగుదు మెన్డిరక్కుమ్ ఆసై, ఇరుంగడతుం
తక్కనెఱియిడై పిన్నుమ్ సెలప్పెఱార్
ఒక్కలై వేణ్డి అళల్

దుర్గమారణ్యంలో ప్రవేశింపనున్న తల్లిదండ్రులు 'తన్ను చంకన బెట్టుకొని వెళ్ళవలసినదని' బిడ్డ యెంత ఏడ్చినను తీసికొని వెళ్ళరు. అచ్చటి అపాయము వారికి తెలియును. అట్లే తమ ముఖమును చూచుట కిష్టపడని విరోధులను మార్గమధ్యమున చూచినా పలకరించి భోజనమునకు పిలువ నెంచుట మిక్కిలి అసాధ్యము.

## పగవారిని వశపరచుకొనలేము

ఉ. నమ్మిక లేని శత్రువు గనంబడి నప్పుడ దెట్టుఁదాఁబరో
క్షమ్మునఁదిట్టు నా పరమ శత్రువు నింటికి విందుగా గదా
రమ్మని పిల్వరాగలడె క్రౌర్యముఁజూపును గాని వెంటరా
సమ్మతి లేని తండ్రి సుతుఁజంకకు నెత్తి కొనంగ నేర్చునే.

నమ్మకము లేని శత్రువు కంటబడినప్పుడు పరోక్షమున తన్ను నిందించునని తెలిసియు అతనిని విందుకు రమ్మని పిలువగలడా! అతడు కూడ విరోధముతోనే ప్రవర్తించును గదా! ఇష్టము లేని కుమారుని యే తండ్రి చంకకెత్తుకోడు కదా!

మొదటి భావము రెంటను సమానము. సామాన్య విషయాన్వయము అనువాదము కంటెను మూలమున భావస్పష్టత యున్నది.

## 291. పెరియారోడు పగై కొళ్లామై

అట్ట ప్పెరియార్ పగై వేణ్డిక్కొళ్ళుక్క
పాట్టాదు కొణ్డాక్కళ్ పోరిన్ అగప్పట్టాన్.
నోట్ట పెరుమై యుడై యారుమ్ కూట్టమ్
పుఅంగొమ్మైమ్మై కొట్టినారిల్

నోములు పెక్కుచేసి పిదప పాపములను తనకు తానై చేతులు తట్టి పిలుచువారు లేరు. సీతను తానై అపహరించిన రావణుడు రామునిచే చంపబడెను. అట్లే మహాత్ములతో విరోధము తెచ్చిపెట్టుకొనుట మిక్కిలి కీడును కలిగించును.

### గొప్పవారితో విరోధము తెచ్చికొనరాదు

తే. గీ. వరము వడసి దైత్యులు గొప్పవారితో వి
రోధమును బూని మడిసిరి. బాధ పడిరి.
గొప్పవారి విరోధము కూడదు గద
జముని వెనుదట్టి బ్రదుకంగ జనునెవండు.

రాక్షసులు వరములను పొంది మహాత్ములతో విరోధము పెట్టుకొని నాశన మయ్యారు. గొప్పవారితో విరోధమేనాటికిని మంచిదికాదు. యముని వీపు తట్టి బ్రతుక గలవారు లేరు.

మూలమున ఒకే ఒక పురాణోక్త ఉదాహరణమునిచ్చి విషయము అన్వయింపబడినది. అనువాదమున ప్రత్యేకించిన పురాణకథలేవియు నిర్దేశింప బడలేదు. సామాన్య విషయమును జెప్పి సరికొత్తగా అర్థాంతరన్యాసముతో సమన్వయింపబడినది. ఇది మూలమున లేదు.

## 292. పెరియారై చార్న్దారోడు మాఱుకొళ్లామై

పెరియారై చార్న్దార్మేల్ పేదైమై కన్దా
చ్చిఱియార్ మురణ్ కొణ్ డొళుగల్- వెఱియొలి
కోనాయిన్మవెరియా ఉమ్వెఱ్పు! పులిమ్ పుగిన్
తీనాయ్ ఎళు ప్పుమామ్ ఎణ్గు.

పేరడవిలో వసించు ఎలుగుబంటిని ఒక కుక్క నిద్రలేపునట్లు అధికారమున బలవంతులుగ నున్న వారిపై సామాన్యుడు శత్రుత్వమును వహించుట నాశనము పొందుటకే అగును కదా!

## గొప్పవారిని, వారిని ఆశ్రయించిన వారిని విరోధము చేసికొనరాదు

కం. బలవంతునాశ్రయించిన
బలవంతునితో విరోధపడిన శుభంబుల్
కలుగవు భయదాటవిలో
వెలుగును మేల్కొలుపు కుక్క యెట్లు సుఖపడున్.

బలవంతున్నాని ఆశ్రయించిన వారితోడను, బలవంతుని తోడను విరోధము పెట్టుకొనుట యెప్పుడును మంచిని కలిగించదు. మిక్కిలి భయంకరమైన అడవిలో నున్న ఎలుగుబంటిని తనకుతానై లేపిన కుక్క బ్రతికి బయట పడగలదా?

యథామాతృకము.

## 293. వలియారోడు పోరుదల్ కుట్టమ్

ఇగలిన్ వరియార్రై ఎళ్లి ఎళియార్
ఇగలిన్ ఎదిర్ నిట్టల్ ఏదమ్- అగలప్పోయ్
ఎన్ సెయ్‌దేయాయినుమ్ ఉయ్‌న్ దీగ సావాదావ్
మున్నై వళైయున్ తోడుమ్.

మిక్కిలి బలవంతుడగు శత్రువుతో యుద్ధభూమియందు తగుల్కొనక తప్పించుకొని పారిపోవుటయే మంచిది. శత్రువుగావించు కుట్రలనుండి తప్పించుకొని మరల సమయము వచ్చినప్పుడు, తగిన బలమును చేకూర్చుకొని శత్రువును జయించి రాజ కంకణమును ధరింపవచ్చును. కావున ప్రాణాలను చేజిక్కించుకొనుటయే ఉత్తమమైనది.

## బలవంతులతో యుద్ధము చేయుట తగదు

తే. గీ. లావుగల వానితోఁబోరఁజావు నిజము
పాఱిపోయిన శుభములు బడయవచ్చు
చిక్కి బిక్కరించుట కంటె వెక్కిరింప
బాఱి పోవుట మేలని ప్రాజ్ఞులనరె.

మిక్కిలి బలము గలవారితో యుద్ధము చేసిన మరణము తప్పదు. ఏదో ఒకవిధముగా తప్పించుకొని పారిపోయినచో శుభములను పొందగలము. శత్రువు చేతిలో చిక్కిబాధలను పొందుటకంటె పలువురు పరిహాసము చేసినను సరే పారిపోవుటయే శ్రేయస్కరమని బుద్ధిమంతులు తలంతురు.

యథామాతృకము.

## 294. వలియ పగైవరుక్కు కోబం ఉండాక్కామై

వెన్ఱడు కిఱ్ఱారై వెప్పిత్తవర్క్కాయ్వు
తాన్ఱోడు విన్ఱు చిఱైయార్ పలసెయ్దల్
కున్ఱోడు తేన్ గలామ్ వెఱ్ఱు! అదు పెరియదుమ్
నన్ఱోడు వన్ద దొత్తన్ఱు

తమ్ము ఎదుర్కొని జయింపగల శక్తిగలిగిన శత్రువుతో ఏనాడును యుద్ధమునకు పోరాదు. అతనికి కోపమును గలిగించిన కార్యములను చేసినను చివరికి నాశనమును పొందుదుము.

### బలవంతులగు శత్రువులకు కోపమును కలిగింపరాదు.

కం॥ తన ఢీకొని జయమొందఁద
గిన శక్తి గలట్టి పతికిఁగినుకఁగలుగఁజే
సిన మేలు గలుగునే? తో
కను ద్రొక్కిన పన్నగంబు కఱువక యున్నే?

తన్ను ఎదుర్కొని జయమును పొందగల రాజునకు కోపాన్ని గలిగించే కార్యాలను చేయుట వలన మేలు గలుగునా? పాము తోకను తొక్కితే అది కాటు వేయక విడుచునా?

మూలమున అర్థాంతరన్యాస రచన లేదు. ఇట్టిది భావమును స్పష్టతరము గావించును.

## 295. వలియారై వెగుళ్ విత్తు ఉయిరిళత్తల్

ఉరైత్తవర్ నావో పరుం దెఱియాదెన్ఱు
చిలై త్తెళుందు సెమ్మాప్పవరే- మలైత్తాల్
ఇళైత్త తిగవాతవరై క్కనట్టి
ప్పులిప్పుఅత్తుణ్బార్ ఉణా.

'నన్ను ద్వేషించి నిందించిన వ్యక్తి చనిపోయిన తరువాత అతని నాలుకను గ్రద్దకూడ ముట్టుకొనదు' అని తలంచుచు పలువురితో విరోధమును పూనినవాడు తప్పక నశించును. బలిరాయిపై యుంచిన పులిమాంసమును తినెడి బ్రతుకగును.

### బలవంతులను నిందించి నాశనమగుట

చ. చనిన యనంతరంబుఁదినజాలవు నాల్కను పక్షిజాలమం
చు నెఱుగమీం దురాత్ముఁడు విశుద్ధ జనాళిని బూతుమాటలన్
ఘనముగఁబల్కు కట్టకడ ఁగాంచు మృతిన్ బెరనారి చేతనిం
టను సరిగాని మానవునడంపరె యూరను సజ్జనోత్తముల్.

'సజ్జనులను నిందించిన వాడు మరణించిన తరువాత అతని నాలుకను పక్షులుకూడ తినజాలవు కదా! అను విషయము తెలిసియుండియు దుర్జనుడు ఎల్లవేళల మంచివారిని నిందించుచుండును. అట్టివాడు మరియొక స్త్రీ చేత మరణము పొందును. ఇంటిలో అణగనివాడు ఊరిలో అణిగి పోతాడు కదా!

స్వతంత్రానువాదము. మూలము కంటె విభిన్నమైన భావాన్వయమును అర్థాంతరన్యాసమును అనువాదమున నున్నవి. ఇందలి విషయము లోక ప్రసిద్ధము.

### 296. పళమ్ పగైవరై నళ్ళామై

తళంకు కురల్ వాన త్తు తణ్పెయల్ పెట్టాల్
కిళం కుడైయ వెల్లామ్ ముళైక్కుమోరాట్టాల్
విళైన్దవరై వేర్ చుట్ట కొణ్డాళు గల్ వేణ్డా
పళం పగై నట్పాదవిల్.

ఎప్పుడో నాటిన దుంప ఒక్క వర్షము పడినప్పుడు మరల మొలకెలెత్తును. శత్రుత్వము అట్టిదే. విరోధమిప్పుడు లేదుగదా యని చెలిమితో ప్రవర్తించినప్పుడు అవకాశము గలిగినప్పుడు పాతశత్రుత్వము మరల విజృంభించును.

### శత్రుత్వమే నాటికి నశింపదు

తే. గీ. చచ్చినను కందమూలముల్ జల్లువాన
పడ విజృభించి తలచూపు పగిది ప్రాత
శత్రు వైనను నెయ్యంబు సల్పరాదు
పొగయు నిప్పునట్లగుఁబాత పగతు చెలిమి.

నాటిన కందమూలములు భూమిలో చచ్చినప్పటికి ఒక్కవాన జల్లు పడిన వెంటనే మొలకలతో తలలెత్తును. శత్రుత్వము ప్రస్తుతము లేదుకదా అని స్నేహముతో నుండకూడదు. అది పొగయుచున్న నిప్పువంటిది. లోపల శత్రుత్వము తప్పక దాగియుండును. పాతపగ చెలిమిని కలిగింపదు.

యథామాతృకము. తెలుగున ఉపమాన సహితముగా చెప్పుట వలన భావస్పష్టము ఎక్కువైనది.

## 297. ఉట్పగై తున్బంతరుమ్

వెళ్ళుమ్ పగై యెనినుమ్ వేఱిడత్తార్ సెయ్యాతెన్?
కళ్ళుమ్ ఉఢ్డైత్కాగిచ్చార్కు కళినట్పు
పుళ్ళొలి పొయ్గైప్పున లూర! అప్పాతన్డో
అళ్ళిల్ల తుణ్డై తనిచు.

పక్షుల కిలకిలరావములతో కూడిన వన ప్రదేశములకధిపతియగువాడు శత్రువు దూరప్రదేశమున నున్నచో వానివలన ఎట్టికీడును సంభవింపదు. కాని స్నేహితుడుగానుండి పైపైకి స్నేహితునివలె ప్రవర్తించు దుర్మార్గుని వలన తప్పక హాని గలుగును. ఒకే ఇంటిలో ఒకరితోనొకరు అప్పులు పడినవారివలె నుందురు.

### మనతో నున్న శత్రువుల వలన బాధ కలుగును

చ. పరదేశంబున నుండు శత్రువులచేఁ బ్రాణాపదల్రావుద
గ్గరనే మైత్రి నటించుచున్ మనమున న్గార్పణ్యమున్బూనుమ
త్సరుడే ప్రాణముఁదీయ నేర్చునిదియే తథ్యంబదెట్లన్నచో
నరచేతన్గల తీట యింటి ఋణమహాప్రాణముల్ దీయవే.

దూరదేశమున నున్న శత్రువువలన ఆపదలురావు. దగ్గర చేరి మిత్రునివలె నటించెడి ఈర్ష్యాళువే ప్రాణముల దీయును. అరచేతిలోని దురద ఇంటివారి ఋణప్రాణాలను తీస్తుందికదా!

యథామాతృకము. తెలుగున మరొక ఉపమానము గ్రహింపబడియున్నది.

## 298. వెళిప్పగై తీయదన్టు

ఇమ్మైమ్ పళి యుమ్ మఱుమైక్కు పావముమ్
తమ్మైమ్ పరియార్ తమరాయడైన్దారిన్
సెమ్మైమ్ పగై కొణ్డు సేరాదార్ తీయరో?
మై మ్మైమ్ పిన్ నన్టు కురుడు.

బంధు మిత్రాదులవలె మనతో మెలగుచు లోన శత్రు భావము కలిగిన వారి నుండి దూరముగా వైదొలగి యుండువారు బుద్ధిమంతులు . మసక మసకగా కనిపించు రేచీకటి కంటె కంటెను గ్రుడ్డితనమే మంచిది. మిత్రునివలె నటించు శత్రువు కంటె పూర్తి శత్రుత్వమున్న శత్రువే మేలు.

## శత్రుత్వమును బాహాటముగ తెలియజేయు శత్రువు నుండి కీడు వాటిల్లదు.

తే. గీ. ఒకటి మనమున నెంచి వేఱొకటిఁబలుకు
స్నేహితుని కంటెఁ ద్రికరణ స్థిరుడయైన
పగతుడే మేలు రేఁజీకటి గలవాని
కంటె పుట్టు గ్రుడ్డియ మేలుగాదె తలప.

మనసులో ఒకటి తలచుకొని వేరొకటి పలుకుచు తిరుగుచున్న స్నేహితుని కంటెను త్రికరణశుద్ధిగా పగబూనిన శత్రువే మేలు. రేచీకటితో బాధపడుట కంటెను గ్రుడ్డితనమే మేలుకదా!

యథామాతృకము. మూలమున భావ విస్తృతియున్నది.

## 299. వెన్డపగై వరై వెగుళల్

పొరుందా దవరై పొరుతట్ట కణ్ణుమ్
ఇరుందమైయారాగి ఇఱప్ప వెగుడల్
విరుందరువి వీళ్ . తరుమ్ వెఱ్ప! అదువే
అరిందరికాల్ నీర్పడుక్కు మాఱు.

జలపాతములు పొంగు పర్వత ప్రదేశములకధిపతి యగువాడా! వినుము. పౌరుషవంతుడగు రాజు తన శత్రువులను సంపూర్ణముగా నాశనము చేయును. శత్రువు మరణించిన కాని రాజు సంతృప్తిని పొందడు. పొలమును దున్ను రైతు పంటలు కోసిన తరువాత మిగిలిన మొలకలను కూడ పూర్తిగా దున్ని వేయును. అప్పుడే అవి మరల మొలవవు. అట్లే విరోధులను సమూలంగా నాశనం చేయాలి.

## శత్రువును జయించి, అతడు మరల తలయెత్తకుండ చూచుకోవాలి

తే. గీ. పోర నపజయపడి పాఱిపోవఁజూచి
వెనుకఁబడి శత్రువును బట్టుకొనుటఁజూడ
వెన్ను కోసిన తరువాత దున్ని దాని
బురదలోఁబైరు త్రొక్కుటఁబోలు గాదె.

యుద్ధమున అపజయమునుపొంది పారిపోవుచున్న శత్రువును వెన్నంటి చంపుటయే సరి. వరి కోసిన తరువాత భూమిలో మొలచిన నాపమొక్కలను కూడ మిగిలిన వానితోచేర్చి దున్నుదురు కదా!

యథామాతృకము.

## 300. వలియిలారోడు పగై కొళ్ళల్పయనిన్ను

వన్పాట్టవర్పగై కొళ్ళినుమ్మేలాయార్
పున్పాట్ట వర్పగై కోడల్పయ మిన్నే
కణ్పాట్ట పూంగళి కానలన్తణ్సేర్ప
వెణ్పాట్ట మ్వెళ్ళంతరుమ్.

చల్లని నీటిపారుదల, మంచిపువ్వులతోడి ప్రదేశాలు గల అధిపతీ! వినుము. వర్షాకాలంలో వర్షంపడే దానివలన దేశానికి మేలుగలుగుతుంది. అయితే దీనివలననే వరదల బాధ కూడ వుంటువది. అకాలంలో పడే చిన్నచిన్న తుంపరలే ఎక్కువై వెల్లువలు అవుతాయి. అట్లే సమాన బలం గల వారితో విరోధం పూనుటకంటె అల్పులతో విరోధం వహించుట చాల హానికరం.

### బలహీనులతో పగబూనడం పనికిరాదు

తే. గీ. కాలమున కుంభ వృష్టి సౌఖ్యంబొసంగు
కాలమున కాని పొడివాన కష్టమిచ్చు
ఘనునితోడపోర సత్కీర్తి గలుగుచుండు
నల్పుతోఁ బోరఁగలుగదే యప యశంబు.

కాలాన్ననుసరించి పడే వర్షం లోకానికి ప్రయోజన పడుతుంది. అకాలంలో పడే పొడిపొడివర్షం చికాకును గలిగిస్తుంది. గొప్పవారితో పోరాడడంవలన కీర్తి లభిస్తుంది. కాని అల్పునితో పోరితే అపకీర్తి వస్తుంది.

యథామాతృకము.

## 5. పగైయఱుక్కు ముపాయమ్

## 301. ఉరువు పగై తలిర్తల్

వాట్టెఱలాసై వళైత్తార్గళ్ అణ్ణాన్తు
వీట్టెయ సెన్హార్వెళం గొళి-కాట్ట
ప్పారు వఱుతన్మై కణ్ణప్పతొళి న్దార్ అప్పాదాల్
ఉరువు తిరువుట్టు మాఱు.

పూర్వం మధుకైటభులనే రాక్షసులు విష్ణుమూర్తిని సంహరించాలని పట్టుపట్టారు. కాని విష్ణుమూర్తితేజ స్స్వరూపంలోని విశ్వాకారాన్ని దర్శించిన క్షణం తమ అభీష్టాన్ని మానుకున్నారు. ఎదుటివారిని సులభంగ లొంగచేసేది స్వరూపం మాత్రమే.

## IV - 5. పగను సాధించు ఉపాయములు

### స్వరూపమే పగను సడలింపజేస్తుంది

తే. గీ. తొల్లి మధుకైటభులను దైత్యులు కడలిని
నందకధరుని విష్ణుని బ్రమంద ఁజేయఁ
జొచ్చి హరి రూపు ఁగని నొచ్చి చచ్చిరి ఁగద
రూప గాంభీర్య మరులను ద్రుంచు గాదె.

పూర్వం మధుకైటభులనే రాక్షసులు విష్ణుమూర్తిని సంహరించడానికి సముద్రంలోపలికి ప్రవేశించి, అక్కడ హరి స్వరూపాన్ని చూచిన మరుక్షణమే చచ్చిరి. రూప గాంభీర్యమే శత్రువులను నాశనం చేస్తుంది కదా!

యధామాతృకం.

### 302. వలియారిడమడంగి మెలియార్రై మీ తూర్దల్

వలియార్రై కణ్డక్కాల్వాయ్ వాళారాగి
మెలియార్రై మీదూరు మెన్నై మ యుడైమై
పులిగలాం కొళ్ళాన్రై పూంగున్ర నాడ!
వలియ లాన్దాయక్కు వలిదు.

బెబ్బులులతో సమానంగ పోరు సలుపే మదపుటేనుగులున్న పర్వత ప్రాంతాలకధిపతీ! విను. తమకంటె బలవంతులైన వారితో ఏ విషయాన్ని ప్రస్తావించకుండ మౌనంగ ఉంటారు. బలం లేని వారి యెదుట తమకు తోచిన విషయాలను ప్రస్తావిస్తారు. ఈ నడవడిక, అవసరం లేనప్పుడు మన బలాన్ని ప్రదర్శించడం వంటిదే ఇది.

### బలవంతుల యెడ అణగిపోతూ బలహీనుల యెడ విజృంభించడం

కం. మ్రందింతురు జనులల్పుని
వందన మొనరింతురు బలవంతుని కేలా
అందినచో సిగ పట్టుట
అందనిచో ఁగాళ్ళు బట్టుటనరే లోకుల్

సామాన్యంగా అల్పుని చూస్తే లోకానికి మొత్తబుద్ధి పుట్టుతుంది. బలవంతునికి వంగి వంగి నమస్కారాలు చేస్తారు,జనం. అందితే జుట్టు అందకపోతే కాళ్లు పట్టడం అని ఇట్టి దానినే లోకం చెప్పుకుంటుంది.

'అధికునికి మర్యాద, అల్పునికి అమర్యాద అనేది లోకరీతి'. అన్నంత వరకు మూలానుగుణంగ భావముంది. కాని అర్థాంతరన్యాసంగ తెలుగులో మాత్రం చెప్పిన సామాన్యవిషయం ప్రధాన భావానికి సమన్వయ పూరకంగ లేదు.

## 303. పలరై త్తుణైయాగ క్కోళ్గ

ఒన్నార్ అడన్నిత్త పోర్ట్లిన్ ఒరుమగన్
తన్నై ఎనై త్తు మ్మియవల్కా తున్నినార్
నన్నై యిలరాయ్యిడి నుమ్ నని పలరామ్
పన్నై యిజ్వాడుడై యదిల్.

రాజు మిక్కిలి పరాక్రమ వంతుడైనప్పటికి బలహీనుడైన శత్రువు పెక్కుసైన్యాలను సమకూర్చుకొని ఎదిరించినపుడు రాజు అపజయాన్ని పొందగలడు. కాబట్టి రాజు సర్వవేళల యందు అతని సైన్యబలాన్ని పెంపొందించుకోవాలి.

### పలువురిని సహాయానికి తీసికోవచ్చు

ఉ. దీనుని సైన్య హీనుని వధింపగ లేశము కానమెండుగా
సేనల కూర్చ నేల యని చిత్త వికారము చెందకుండ నెం
తేని బలంబు గైకొని యెదిర్చిన గల్గు జయంబు చిన్నపా
మైనను పెద్ద కఱ్ఱ (గొనుమంచు లోకులు చెప్పరే కదా!

సరైన బలం లేక చాల దైన్య స్థితిలో నున్నాడు కదా! అని శత్రువుని హతమార్చుడానికి పెద్దసైన్యబలం అవసరం లేదని తలచరాదు. చతురంగ బలాన్ని సమకూర్చుకొని యుద్ధానికి వెళ్ళితేనే జయం గలుగుతుంది. చిన్న పామును చంపడానికైనా పెద్దకఱ్ఱ తీసుకోవాలనే కదా! పెద్దవాళ్ళు అంటున్నారు.

(లేదా)

తే. గీ. బలహీనుని పగతుని గెలుచు కొఱకు
సేనలింకేలకో యని చెప్ప కధిక
సేన(గొని పోర జయమగు చిన్న పాము
నైన పెద్ద కఱ్ఱనుగొని యడచవలయు.

శత్రువు బలహీనుడు కదా! అని ఉన్న స్వల్ప సైన్యంతో అతనిని జయింప ప్రయత్నించరాదు. ఎంత ఎక్కువ సైన్యబలమున్న అంత సులభంగ జయం లభిస్తుంది. చిన్న పామునైన పెద్ద కట్టెతోనే కొట్టాలి కదా!

అనువాదంలోని పద్యాలు రెండు సైన్యబలం రాజుకు మిక్కిలి అవశ్యమనేది భావం.

మూలంలో 'బలహీనుడైన శత్రువు పెక్కు సైన్యబలంతో వచ్చినప్పుడు రాజు పరాక్రమవంతుడైనప్పటికిని అతనిని జయించడం దుస్సాధ్యం' అని. కాని అనువాదంలో 'శత్రువుసైన్యహీనుడని రాజుసైన్యబలం లేకుండ యుద్ధానికి వెళ్ళరాదు' అని మార్చబడింది. మూలానికంటె భిన్నమైన భావమిందున్నది. మూలంలో లేకపోయిన, తెలుగులో అర్థాంతరన్యాసంతో సమన్వయం చేయడం వలన భావస్పష్టత యేర్పడింది.

### 304. వలియ పగైవనై త్తమదు తుణైవలి యాల్త విర్తల్.

తన్నలి కిఱ్పాన్ తలైవరి న్నాన వఱ్కు
ప్పిన్నలి వానై పెఱల్వేణ్డుమ్- ఎన్నతూ ఉమ్
వాయ్మన్న దాగ వలిప్పినుమ్ పోగాదే
నాయ్పిన్న దాగత్తగర్.

మేకపోతు మెడకు తాడుకట్టి ఎంతలాగిన దాని వెనుక కుక్క ఉన్నట్లయితే ఆమేకపోతును లాగలేము. అట్లే తనకు రక్షకుడుగ ఒక వీరుడు వెనుక ఉన్నట్లయితే శత్రువులు ఏమీ చేయలేరు.

#### శత్రువును తమ రక్షకుని వలన అడ్డగింపవచ్చు

మ. తనపై ఢీకొను శత్రువెంట నొక సత్వక్ష్మాతలాధీశునుం
చిన యామీదట శాత్రవుండనికి విచ్చేయంగలేడెట్లు? నో
టిని త్రాటన్బిగియంగ కట్టికొని పొట్టేలున్వెసన్లాగుచో
వెనుకన్కుక్కను పట్టినన్తగరు దాన్వెంట పో నేర్చునే.

తన్ను ఎదిరించడానికి సిద్ధంగా ఉన్న శత్రువు వెనుక బలవంతుడైన భూమీశుని వుంచితే, ఆ పగవాడు యుద్ధానికి రాడు. పొట్టేలు నోటిని కట్టిలాగినప్పటికిని దాని వెనుక కుక్క వున్నట్లయితే పొట్టేలును లాగలేముకదా!

(తగరు = పొట్టేలు)

'మనలను శత్రువు నుండి కాపాడుకోవాలంటే సర్వసంపన్నుడైన ఒక రక్షకుడు మనకు అండగ వుండాలి'. అనేది మూలంలోని భావం. తెలుగులో ఆవిధంగా కాకుండ 'శత్రువు మనపైకి రాకుండ ఉండాలంటే మన పక్షానికి చెందిన బలవంతుడైన అధికారిని అతని చర్యలకు కాపలాగ పెట్టాలి అని వున్నది. మూలానికి సరియైన అనువాదం కాదు.

## 305. పగై వరై చ్చార్దా్రవైవసప్పడుత్తల్

యాను మట్టి వ్విరున్ద ఎమ్మనుమ్ ఆయక్కాల్
వీరం చెయక్కి డన్ద తిలైన్టు కూడ
ప్పడై మాఱుకొళ్ళ ప్పగై తూణ్డలప్పాదే
ఇడై నాయిఱ్కా న్బిడుమాఱు

మేకల మందను కాచే కుక్కకు మాంసం ముక్కవేసి వశపరచుకొన్న తరువాతే దొంగ మేకను దొంగిలిస్తాడు. అలాగే రాజు శత్రువును లొంగ దీసుకోవాలంటే అతని మిత్రుని మచ్చిక చేసికొని తన వైపుకు వచ్చేటట్టు పొగడాలి. అప్పుడు ఆ మిత్రుడు తనకూ మిత్రుడౌతాడు. ఆవిధంగా శత్రువును సులభంగ చేజిక్కించుకోవచ్చు.

### శత్రువునకు సంబంధించిన వ్యక్తిని వశపర్చుకోవాలి

కం. అక్కటిక మేది శత్రుడు
చిక్కుల పెట్టినను వాని స్నేహితులకు
రొక్క మిడవలయు మొఱిగెడి
కుక్కకు నెమ్మొసగ మేలు కూరక యున్నే?

శత్రువు వలన కలిగిన కష్టాలన్నీ నాశనం అయినప్పటికి అతని స్నేహితులకు రొక్క మిస్తూ మంచి చేసుకోవాలి. మొరిగే కుక్కకు ఎముక ముక్కవేసి మంచిచేసుకోవడం వలన మనకు లాభమే కదా!

మూలభావం గ్రహింపబడినా, చెప్పే తీరులో కొంత మార్పు కన్పిస్తున్నది.

## 306. పగై వన్నుక్కుమ్ మట్టారువన్నుక్కుమ్ పగైయాక్కల్

ఇయఱ్పాగై వెల్గుఱు వానే మాప్పమున్నే
అయఱ్పాగై తూణ్డి విడుత్తోర్-నయత్తాల్
కఱు వళంగి కైక్కొళి దాయ్చ్చెయ్గ్గ- అదువే
చిఱు కురంగి కైక్క యాట్టుళా

తనకు శత్రువైన వ్యక్తిని తనకు తానుగ ఎదిరించకూడదు. ఆ శత్రువునకు విరోధులను పురికొల్పి అతనిని తన ఆధీనంలోకి తెచ్చుకోవడం తెలివైన పని. పెద్దకోతి చిన్న కోతి చేతితో వేడివస్తువుల్ని తీయించడం వంటిది.

## శత్రువునకు మరొకరితో విరోధం కల్పించుట

చ. తనుమగ వచ్చు శత్రుడని తోచిన యంతనెతత్తరించి పో
రొనరుపరాదు వాని పయి నొండొక తేనికి నాగ్రహంబుగ
ల్గ నటులు సేయ నొండురులకు న్సమరంబగు పిల్లకోతి చే
తిని గొని పెద్దకోతి వడ తీసిన కైవడి వేడిబాణలిన్.

శత్రువని తెలిసిన క్షణమే అతనిని నాశనం చేయాలి. కాని వెంటనే అతనితో యుద్ధానికి దిగరాదు. ఇతర రాజులను అతనిపై విరోధాన్ని కలిగించి పోరుకు పురికొల్పాలి. ఇది ఎటువంటిదంటే వేడిగ ఉన్న వడలను బాణలిలో నుంచి తీయడానికి పెద్దకోతి పిల్లకోతి చేతిని దూర్చడం వంటిది.

యధామాతృకం. మూలంలో వేడి వస్తువులు అని మాత్రమే ఉన్నది. తెలుగులో 'బాణలిలో వేడి వడలను తీయడం' అనడం చేత భావం స్పష్టంగ గోచరిస్తున్నది.

## 307. తమ్మైగెవరై అవర్నైగెవరై కొణ్డుకళైదల్

మాట్టత్తై మాట్టముడైత్తలాన్ మాట్టవర్
క్కొట్టుమ్మైయాల్ అవర్గళైయ వేణ్డుమ్.
వేట్టు మై యార్క్కు ముణ్ణాగలాన్ ఆట్టువాన్
నూట్టువరై క్కొన్టు విడుమ్.

లోకంలో భిన్నాభిప్రాయాలుండడం సహజం. కాని మన అభిప్రాయాలతో వారి భావాలను మార్చగలిగినపుడే మన అభిప్రాయాలకు బలం చేకూరుతుంది. ఆవిధంగానే మన శత్రువును నాశనం చేయాలంటే అతనికి కొందరు పగవాళ్లను కలిగించి వారిద్వారా అతనిని హతమార్చాలి. ఈలాంటి అభిప్రాయాలున్న వాడు నూర్గురిని ఎదుర్కొనగలిగిన శక్తి మంతుడౌతాడు.

## మన శత్రువును అతని పగవారి ద్వారా నాశన మొనర్చుట

కం. తన పగతుని జంపగ నా
తని పగవాని పురికొల్ప తగిన యుపాయం
బును నేర్వ వలయు మండెడి
యనలంబును జలము చేత నార్పు విధమునన్.

తన శత్రువును నాశనం చేయాలంటే అతని పగవాళ్ళను పురికొల్పి, తగిన ఉపాయాలను నేర్చుకోవాలి. మండే నిప్పును నీటితో ఆర్పుట వలె.

మూలంలో భిన్నాభిప్రాయాలనే విషయాన్ని పూర్వభాగంలో చెప్పి అన్వయ క్లిష్టతను కలిగించాడు కవి. అనువాదంలో అప్రస్తావనే లేదు. తగిన ఉపాయాలను నేర్చుకోవాలని ఒక నిదర్శనం సమన్వయింపబడింది.

## 308. ఉట్పగైయుడై యార్ కొణ్డు పగైవరై కళైదల్

తెళ్ళియుణరుమ్ తిఱన్ డైయార్ తమ్ పగై
క్కుళ్ వాళ్ పగైయై ప్పెఱుదలుఱుదియే.
కళ్ళినాల్కళ్ళ ఱుత్తల్కొణ్డుమ్ అదువన్ఱో
ముళ్ళినాల్ ముట్కళైయు మాఱు.

అత్యంత కుశాగ్రబుద్ధిగల ఒకవ్యక్తి తన శత్రువుని జయించాలంటే ఆ శత్రువు కొలువు కూటంలోనే వున్న అంతశ్శత్రువును పసిగట్టి అతని ద్వారా శత్రువును పరిమార్చగలడు. ఒకసారి కల్లు త్రాగి వదరుతున్న త్రాగుబోతుకు మరల కల్లు త్రాగించి మత్తెక్కించుట వంటిదే ఇది. కాలిలో గుచ్చుకొన్న ముల్లును తీయడానికి మరొకముల్లునే కదాతీసికోవాలి.

## అంతశ్శత్రువుల సహాయంతో శత్రువును నాశనం చేయవచ్చు

తే. గీ. శత్రు వర్గంబునంబరస్పర కలహము
వర్ధిలగ చేయ తనకెంతొ వాసిగాదె
వజ్రమును వజ్రమున కోయు పగిది కాలి
ముంటి ముంటి తోడనె తీయు పోల్కి మిత్ర.

ఓ మిత్రమా! విను. పరస్పరం శత్రువుల మధ్య కలహాన్ని పెంచడం వలన మనకెంతో లాభం. వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి. కాలి ముల్లును ముల్లుతోనే తీయాలి కదా!

ప్రధాన భావంలో మార్పులేదు. తమిళంలో అంతశ్శత్రువులను తెలిసికొని వారిద్వారా తమ విరోధులను నాశనం చేయవచ్చు అని భావం చాల స్పష్టంగ ఉన్నది. తెలుగులో అంత స్పష్టంగా లేదు. ఉపమానాలలో కూడ ఒకటి వేరు విధంగా వున్నది. ఈ విషయంలో తమిళంలోకంటే తెలుగులో చెప్పిన ఉపమానం అంటే 'వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి' అనేది సమన్వయంగ సమగ్రంగ వున్నది.

## 309. నలింద విడత్తుత్తళరాద వనై నట్టల్పన్తన్ను

నలిందొరువర్నాళు మడు పొక్కుప్పు క్కాల్
మెలిందొరు వర్వీళామై కణ్ణు- మలిందడైదల్
పూప్పిళైత్తు వణ్ణుపుడై యాడు మ్కణ్ణినాయ్
ఏప్పిళైత్తు క్కాక్కొళ్ళు మాఱు.

కలువ రేకుల వంటి కన్నులు కలదానా! విను. ఒకనిని నాశనం చేయాలని ఎంతో ప్రయత్నించినప్పటికి ఆవ్యక్తి వాటివలన ఏ చలనాన్ని పొందక ఎప్పటిలాగవుండడాన్ని చూచి మన పన్నాగాలేవీ సాగలేదు కాబట్టి ఇతనిని మనకు స్నేహితునిగా తీసుకోవచ్చు అని అనుకోవడం చాల హానిని కలిగిస్తుంది. ఒక వ్యక్తిపై గురిచూచి వేసిన బాణం తప్పిపోయినపుడు ఆవ్యక్తినే మనకు అంగరక్షకుడుగ పెట్టుకోవడం వంటిదే.

### నాశనం చేయాలనుకొన్న శత్రువుని మిత్రునిగ చేసికోవడం మంచిది కాదు

తే. గీ. అరిని హింసించు యత్నంబు వ్యర్థమగుడు
వానితో మైత్రి సేయుట హానిగాదె.
శత్రు చంపగ వదలిన శరము మరల
వచ్చి విలుకాని శరణని చొచ్చినట్లు.

శత్రువుని చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమైనపుడు అతనితో మైత్రి చేసుకోవాలనుకోవడం చాలా హానిని గలిగిస్తుంది. శత్రువుని చంపడానికి వదలిన బాణం గురితప్పి మరల వదలిన వానినే వచ్చి చేరడం జరిగే పనికాదు కదా!

మూలభావంలో మార్పులేదు. అర్థాంతరంగా చెప్పిన విషయంలో భేదం వున్నది. శత్రువుని అంగరక్షకుడుగ ఉంచుకోవడం కీడును గలిగిస్తున్నది. అనే మూలంలోని భావానికి తెలుగు సేత భిన్నంగ వున్నది. ప్రయోగించిన బాణం తిరిగి వచ్చి విలుకానిని శరణువేడడం అనేది అసంభవం. కాని అది అతనికే కీడు కలిగిస్తుందనేది సారాంశం.

## 310. చత్తురువై వెల్లుమ్ చతుర్విద ఉపాయమ్

మత్తైయాదిని దురైత్తల్ మాణ్పొరు ళీదల్
అత్తై యానగప్పడుత్తుకోడల్-ముత్తైయాల్
నడువణాచ్చెన్నవరై నన్గెఱిదలల్లాల్
ఓడి యెఱియ త్తీరాహై.

కల్లాకపటం లేకుండ ఇంపుగ మాటాడడం; మంచి వస్తువులను దానం చేయడం; వంచనతో కుతంత్రంగ వశపరచుకోవడం; పరస్పర విరోధులుగ ఉన్నవారికి మధ్యవర్తిగ నిలబడి శత్రువును సర్వనాశనం చేయడం- అనే నాలుగు ఉపాయాలవలన శత్రువుని జయింపగలం. ఆ విధంగా కాకుండ సగం కొట్టిన మానును కాల్చి వేయడం వలన లాభం వుండదు. మళ్ళీ ఆ చెట్టు ఎప్పుడో చిగురిస్తుంది. తాత్కాలికంగ శత్రువును దూరం చేయడం వలన శత్రుత్వం సమసిపోదుకదా!

### శత్రువును జయించు చతుర్విధ ఉపాయాలు

ఉ. చల్లగ పల్కు సామము వశం పడ నిచ్చుట దాన మౌను భీ
తిల్లగ చేయు భేదమగు తీవ్రత పోరిన దండమౌను సం
ధిల్లు జయంబునాల్గిటను నిక్కము వేఱె యుపాయమైనచో
గొల్లడు మ్రాకు నెక్కి కొనకొమ్మను మేకకుంద్రుంచినట్లుగున్.

మంచి మాటలతో పలకడం సామోపాయం. శత్రువును లోబరచుకోవడానికి ఏదైనా ఇవ్వడం దానోపాయం. భయపడేటట్టు కుతంత్రాలు చేయడం భేదోపాయం. యుద్ధంలో పోరు సల్పడం దండోపాయం. ఈ నాలుగు ఉపాయభేదాలచేత జయాన్ని సాధించవచ్చు. ఇవి తప్పించి వేరొక ఉపాయంతో సాధించాలనుకోవడం గొల్లవాడు మేకకోసం చెట్టెక్కి కొనకొమ్మలో కూర్చొని ఆ కొమ్మ మొదలు కొట్టి వేయడం వంటిదే.

మూలంలో ఉపాయ భేదాల పేర్లు చెప్పలేదు. తెలుగున చతుర్విధ ఉపాయాలు చెప్పడంతోబాటు అర్థాంతరన్యాసంగ సమన్వయం చేయడం సమంజసంగ వున్నది.

## 6. పడై వీరర్

### 311. పగైవరైతాక్కి వేల్బవరే వీరర్

నూక్కి అవర్ వెలినుమ్ తామ్ వెలినుమ్ వెంజ మత్తుళ్
తాక్కి ఎదిర్ప్పడు వర్ తక్కవర్ అప్పాదన్ని
క్కాప్పిన కత్తిరుందు కాయ్యార్ మిగువురై త్తల్
యాప్పినుళ్ అట్టియనీర్.

శత్రువు బలాబలాలను గుర్తించి రణరంగంలో పోరు సలపడమే వీరుని లక్షణం. ఆవిధంగా కాకుండ కోటలోనే కూర్చొని పగవాని బలాన్ని గురించి మాటాడడం వలన ప్రయోజనం లేదు. పైగా శత్రువు యొక్క శత్రుత్వమనే పైరుకు ఈ వ్యర్థప్రలాపాలు ప్రవాహం వలె పనిచేసి ఇంకా విరోధాన్ని పెంచుతుంది కదా!

## IV - 6. యుద్ధవీరుడు

### శత్రువును ఎదిరించి జయించువాడే వీరుడు

ఉ. సంగరరంగమందు నిజశౌర్యము చూపక యాడువాండ్రు మె
చ్చంగ ప్రగల్భముల్ పలికి శాత్రవులన్ హాసమాడునే
గంగకు నడ్డమైన యొక కట్టను గొట్టిన వాని మీదను
త్తుంగ తరంగ సంఘములు దూకొని పాఱెడి చందమౌగదా!

యుద్ధరంగంలో తన శౌర్యప్రతాపాలను ప్రదర్శింపకుండ, స్త్రీ జనాలతో ప్రగల్భాలు పలుకుతూ శత్రువుని పరిహాసమాడడం వలన ప్రయోజనం లేదు. ప్రవహిస్తున్న గంగా తరంగాలపై ఒక కట్టను కొట్టినట్లయితే అది ఉత్తుంగ తరంగాలతో పైకి ప్రాకి వస్తుంది కదా!

మూలంలో లేని ఒక చక్కని సమన్వయ ఉపమానం తెలుగులో వుండడంవలన భావం మరికొంత స్పష్టంగ నున్నది.

### 312. తన్ అరశన్నుక్కు తన్ ఉడమ్ బై ఉదవల్

ఉట్టాలి త్తైవఱ్ఱుడంబు కొడుక్కి త్తాన్
మట్టవర్ కొన్నారో డొన్తుమో? తెట్ట
మురణ్ కొణ్డు మాఱాయ ఉణ్ణామో? ఉణ్ణా
ఇరణ్డేఱోరు దుత్తై యుళ్ నీర్.

బలిష్టమైన రెండెద్దులు ఒకే నీటి మడుగులో నీళ్ళు త్రాగవు. ఒకదానితో ఒకటి కుమ్ముాలాడుతాయి. ఆవిధంగానే ఇరుపక్షంలో ఉండే శత్రురాజులు ఒకే వీరుని సహాయాన్ని కోరలేరు. రాజభక్తి గలిగిన వీరుడు ఏనాడు శత్రుపక్షం వహింపడు. తన శరీరాన్ని కూడ రాజుకోసం అర్పించగలడు.

## తనరాజుకు వీరుడు శరీరమును కూడ అర్పించుట

ఉ. నిర్దపు భక్తితో భటుడనిన్ ప్రభుకై తన ప్రాణమిచ్చునం
చిద్దరు రాజు లొండొరుల హీన బలంబున పోరి సేనకున్.
పెద్దగనుండ రమ్మనుచు పిల్చిన వచ్చునె పాడి యొనెరెం
డెద్దులు క్రుమ్ములాడి గ్రహియించునె నీరము లొక్క రేవునన్.

ఎంతో రాజభక్తిగల భటుడు యుద్ధంలో తన ప్రాణాలను కూడ లెక్కచేయడు. అనే విషయాన్ని తెలిసికొని ఇద్దరు రాజులు పరస్పరం విరోధంతో ఆ ఒక్క భటుని కోసం యుద్ధం చేసి తమసైన్యానికి అధిపతిగ నుండ వలసిందని కోరినప్పటికి అతడు రాగలడా? ఒక్క రేవులో రెండెద్దులు కుమ్ములాడుకోకుండా నీరును త్రాగగలవా.

యధా మాతృకం.

## 313. వీర మిల్లాదార్ సిఱప్పిడ్లైయార్

ఆట్రువినై సెయ్యార్ నిఱ్ప పలవురై
త్తాట్రాదార్ వేన్దనై నోవరు సేట్రుళ్
వళా అమైక్కాత్తొంబి వాంగుమ్ ఎరుదాం
గెళా అమై సాక్కాటెళుల్.

యుద్ధరంగంలో శక్తిసామర్థ్యాలతో పోరు చేయలేనివాడు, ఓపిక లేక తమ రాజు అసమర్థుడని ఏవో లేనిపోని దోషాలు ఆరోపించి తప్పించుకొంటాడు. బురదలో చిక్కుకొన్న బండిని ఎద్దు శక్తికొలది పైకి లాగడానికి ప్రయత్నించాలి కాని దానికి బదులు చతికిల బడిందంటే బండి పరిస్థితి ఏమౌతుంది?

## వీరము లేనివాడు ప్రశస్తిని పొందలేడు

చ. చలమున యుద్ధరంగమున శాత్రవులంబొలియించ లేని దు
ర్బలుడగు సైనికుండు తన రాజును నింద యొనర్చు యుద్ధకౌ
శలము నెఱుంగ చాలడని చాటును, నృత్యమునాడ లేక మ
ద్దెల పయి మొత్తుకొన్ననటి తీరున లోకము నవ్వమిత్రమా!

యుద్ధరంగంలో పట్టుదలతో శత్రువులను జయించలేని దుర్బలుడైన సైనికుడు తన రాజును యుద్ధ కౌశలం తెలియని వాడని నిందిస్తుంటాడు. ఇది ఎలా వుందంటే నృత్యం చేయడం తెలియని నటి మద్దెలను సరిగా వాయించడం లేదని నిందిస్తున్నట్లుగ వున్నది.

ప్రధాన విషయం రెండింటిలో సమానంగా వున్నది. కాని ఉపమానాలు రెంటిలోను వేరువేరు. మూలం కంటె తెలుగులో వున్న ఉపమానం లోక ప్రసిద్ధం. సమన్వయ పూరకం.

### 314. అరసన్ నమ్మ మదిక్కావిట్టాలుమ్ వీరర్ వినై సెయ్గ

నారేట్ట నీణ్ మార్బిన్ తమ్మిత్తైవన్ నోక్కి యక్కాల్
పోరేట్టు మెన్ పార్ పాదు వాక్కాల్ వేణ్డుమో?
యార్ మేట్టాక్కొళ్ళినుమ్ కొణ్డీగ. కాణుంగాల్
ఊర్ మేట్ట తామ మణార్ క్కోడు.

భిక్షాపాత్ర ఎవరేది వేసినా గ్రహిస్తుంది. దానికి భేదభావం లేదు. యుద్ధ సమయంలో వీరుడు రాజు తన్ను ఉద్దేశించలేదుకదా! అని యుద్ధానికి వెళ్ళకుండ ఉండకూడదు. ఎవరితో చెప్పినప్పటికి తనతో చెప్పినట్లే గ్రహించి పనులు చేయడం ఉత్తమం.

### రాజు చెప్పకపోయినా పనులు చేయక తప్పదు

చ. ఒడయడొసంగు నాజ్ఞ తనకో మఱి యొక్క నికో యటంచునె
ప్పుడును భటుండు సంశయము పొందక సేయుట పాడియౌ వదా
న్యుడు ముదమంది. యర్థుల కనూనముగా నిడు భిక్ష నెమ్మితో
నడవి తపస్వియున్ తెరువు యాచకుడున్ సములై గ్రహింపరే.

రాజు తననాజ్ఞాపిస్తున్నాడా? లేదా! మరెవరినైనా? అని ఒక భటుడు ఏనాడు సందేహించకూడదు. దానశీలుడు దానం చేసినప్పుడు భిక్షుడు తపస్వి ఒకే రీతిగానే దానిని గ్రహిస్తున్నారు కదా!

మూలంలోని లేని భావం తెలుగులో కొంత విడమరచి చెప్పబడింది.

### 315. తమ్ వీరత్తై తామే పుగళ్దలాగాదు

చెమ్మాన్దు చెల్లుమ్ సెఱునరై అట్టవర్
తమ్మేల్ పుగళ్ పిఱర్ పారాట్ట- త్తమ్మేట్టామ్
వీరం జొల్లామై యే వీళ్గ కళిప్పినుమ్
చోర పాదియ్యాద వాఱు

శత్రువును జయించిన వీర భటుడు పలువురు తన పరాక్రమాన్ని గురించి స్తుతించినప్పటికి వాటిని సరకు సేయరాదు. తన గొప్పను గురించి తానే పొగడుకుంటే వాటిలో వున్న దోషాలు వాటికవే బయటపడుతుంటాయి. కల్లుత్రాగిన వ్యక్తి తన వస్తువులు క్రిందజారి పోకుండ వుండేటట్లు వ్యవహరించడం వంటిది.

## తమ వీరమును తామే పొగడుకొనరాదు

తే. గీ. సంగరములోన భటుడు విజయము నొంది
తన్నుతానే పొగడు కొన తగదు తగదు
కల్లు త్రాగిన వాడు జాగ్రత్త తోడ
మాట జాఱక మెలగెడు మాడ్కి మిత్ర.

యుద్ధంలో భటుడు జయాన్ని పొందిన తరువాత తనను తాను పొగడుకోకూడదు. కల్లు త్రాగిన వాడు చాల జాగ్రత్తగ మాడాడడం వంటిదిది.

'వీరుడు తన గొప్పదనాన్ని ఏనాడు పొగడు కోకూడదు'. అన్న విషయం మూలంలో వివరంగ చెప్పబడింది. ఉపమానంలో కూడ రెంటికి ఇంచుక భేదం వున్నది. అనువాదంలో కంటె మూలంలోని విషయం స్పష్టంగ వున్నది.

## 316. చొల్లాలన్తి ప్పగైవర్రై చ్చె యలాల్ అడుదల్

ఉరైత్తారై మీదురా మీక్కుట్టమ్ పల్లి
నెరిత్త చినై పోలుమ్ నీళిరుమ్ పున్నై
ప్పొరి ప్పూ ఇదళ్ త్తైక్కుమ్ పొంగు నీర్ చ్చేర్ప!
నరిక్కు క్కడజ్ కెయ్దావాఱు.

బల్లి పెట్టే తెల్లని గ్రుడ్ల తునకలు లాగా పొన్నచెట్టు పూరేకులు భూమిపై పడి వున్నాయి కదా! అట్టి ప్రదేశాలకు అధిపతియైన వాడా! విను. మాటలచే నిన్ను అవమాన పరచిన వ్యక్తిని నీవు మరల నీమాటలచే అవమాన పరచడం వలన లాభం లేదు. దానికి తగిన శిక్ష చేతలలో చూపించాలి. సముద్ర ఘోషను నక్క ఊళలతో ఆపగలుగుతుందా?

## మాటలతో కాక చేతలతోనే శత్రువులను అణగద్రొక్కాలి

ఉ. ఎక్కువ లావు కల్గిన మహీశుని మానము దీసి యెంత యేన్
స్రుక్కగ చేయ వారిపుడు క్రోధముతో చెలరేగినప్డు
ద్వాక్కులు దాన భేదములు వ్యర్థములై గాక చెల్లునే?
నక్కరవంబు వారిధి నణంపగ నోపునె మ్రోగ కుండగన్.

బలవంతుడైన రాజునకు మానహానిని కలిగించి క్షీణించి పోయేటట్లు చేసిన అనంతరం ఆ రాజు క్రుద్ధుడై విజృంభించినపుడు మంచి మాటలు దానము భేదము మొదలైన ఉపాయాలన్నీ వ్యర్థములే. నక్క ఊళ పెట్టి సముద్ర ఘోషను ఆపగలుగుతుందా?

యథా మాతృకం.

### 317. వలియ పగ్గై వర్ మేల్ ఎళియ వీరర్ పడై విడుదల్

అమర్ నిన్ద పోళ్ దిన్ కణ్ ఆట్టువారేనుమ్
నిగర్నిన్ది మేల్ విడుదల్ ఏదమ్- నిగర్నిన్ది
విల్లాడునేరోత్త పురువత్తాయ్-అష్వాదన్త్రో
కల్లోదుక్కై యెటియు మ్గాఱు.

యుద్ధం చేయదగిన కాలం కానపుడు సమాధానం లేకుండ తన పౌరుషాన్ని ప్రదర్శించాలని బలవంతుడగు రాజు పైకి యుద్ధానికి వెళ్ళకూడదు. యుద్ధమాసన్న మైనప్పుడు కూడ శత్రువున కనుసరించి మెలగడమే మంచిది. వారిని ఎదుర్కోవడం హానిని గలిగిస్తుంది. పిట్టను తరమడానికి రాయి రువ్వినపుడు రాయితో బాటు చేతిని విసరడం వంటిదే.

### బలవంతుడగు శత్రువు పైకి బలహీనుడగు వీరుడు యుద్ధానికి పోవుట

ఉ. భూతలనాథుడాహవము మూడని యప్డరి నోర్వనేర్చు ప్ర
స్ఫీత బలాఢ్యుడయ్యు తన సేనలు తగ్గిన వెన్క శత్రుపై
ప్రీతిని ఢీకొనం దగదు పెంపఱు పిట్టను కొట్ట జాతితో
చేతిని కూడ ఱువ్వినను చేటొనకూడక యున్నె మిత్రమా?

యుద్ధకాలం కానపుడు తన సైన్యబలం తగ్గినపుడు తానెంతటి బలాఢ్యుడైనప్పటికి శత్రువునెదిరించరాదు. పిట్టను కొట్టడానికి రాతిని రువ్వేటప్పుడు విసురుగ విదిలించినట్లయితే అది చేతికే బాధను కలిగిస్తుంది కదా!

మూలంలో ఉన్న భావ విస్తృతి అనువాదంలోలేదు.

### 318.వలియడంగియుపిన్ పగైవరై వెల్వోమెన్బదు వీణ్

వరపురై వేళత్త వన్మగై యెన్అం జా
ఉరైయుడై మన్నరుళ్ పుక్కాఙ్ కవై యుళ్
నిరై యురైత్తు పోగా తొన్వాట్ల తుణిగ
తిరైయ విత్తాట్టార్ కడల్/

సముద్రంలో అలలు అణగిన తర్వాత స్నానం చేయవచ్చునని అనుకోవడంలో లాభం లేదు. రాజసభను ప్రవేశించేటప్పుడు శత్రువులను తప్పక జయించగలను అని బీరములు పలికి నిజంగ యుద్ధమాసన్నమైనప్పుడు శత్రువుల ప్రక్క కొండంత బలం వున్న ఏనుగులున్నాయి, ప్రస్తుతం వారితో యుద్ధం చేయలేను అని వెనుదీయుడం పిరికివాని లక్షణం. ధైర్యంగా కార్యరంగంలోనికి దూకడమే వీరుని గుణం.

### బలము నశించిన పిదప పగవారిని జయింప నెంచుట వ్యర్థము.

చ. కొలువున శేసితోడ రిపు కోటుల కూల్చెదనంచు బీరముల్
పలికి రణస్థలిం గల యపార బలంబును గాంచి మంత్రి భీ
తిలి యరిసేన తగ్గుడు వధింతు పదంపడి యంచు పల్కుటల్
జలధి తరంగముల్ తఱుగ స్నానము చేయుదునన్న చందమౌ.

నిండు సభలో రాజుతో శత్రు సైన్యాన్ని తప్పక నాశనం చేయనచ్చునని బీరములు పలికి చివరికి యుద్ధ భూమిలో అపారమైన శత్రు సైన్యాన్ని చూచి భయపడి శత్రుబలం తగ్గిన తరువాత అందరిని వధింపగలను అని పలకడం సముద్రంలో అలలు తగ్గిన తర్వాత స్నానం చేయాలి అనుకోవడం వంటిదే.

యధా మాతృకం. మూలంలో శత్రు సైన్యబలం గురించి కొంత వివరణాత్మకంగ ఉన్నది.

### 319. ఎళియ పగైవరై ఇరక్క మిన్ఱి అడుదల్ ఇళివే

కాత్తాట్టుకి ఆఱ్ఱారై క్క ణ్డాల్ ఎదిరురైయార్
పొర్తాట్టాదారై ప్పురియాడు మీదూర్తల్
పొత్తదే చిల్లార్ పడై యాణ్మై నావితన్ వాళ్
సేప్పి లైక్కు కూఱ్ఱార్తు విడల్.

శత్రువు బలవంతుడైతే సమానంగ మాటలతో సైతం ఎదిరించ లేరు. బలహీనుడుగ వుంటే ఏ మాత్రం దయలేకుండ యుద్ధానికి తలపెడతారు. వెంద్రుకలను కూడ సరిగ్గా కత్తిరించలేని మంగలి వాని కత్తితో చెమకూరను నరకడం వంటిదే అవుతుంది.

## బలహీనుడైన శత్రువును దయలేక పట్టుకొనుట సులభమే

కం. బిక్కి బలము గల పగఱకు
నక్కుచు బలహీనుపైకి నడచుట చూడన్
మొక్కగు మంగలి కత్తిం
గ్రక్కున గొని చామకూర నఱకుట గాదె.

ఏమాత్రం బలం లేని శత్రువు పైకి యుద్ధానికి వెళ్ళడం మొక్కపోయిన మంగలి కత్తితో చామకూర నరకడం వంటిదే. యధామాతృకం. అనువాదం మూలంకంటె సంక్షిప్తం.

## 320. ఆట్టాదార్ పగైవర్ కైయిల్ అగప్పడుదల్

ఇఱ్ఱై అడైత్తు వైత్తేమాన్ తిరుప్పినుమ్
అఱ్ఱై అగప్పడు వార్ ఆట్టాదార్ - అఱ్ఱై
ఇరుళ్ పుక్కి రుప్పినుమ్ మె య్యే వెరూఉంబుళ్
ఇరులిని రున్దుమ్ వెళి.

కోట తలుపులు బాగ బిగింపబడి మంచి రక్షణ గలిగి వున్నప్పటికి శత్రువులకు భయపడి లోన దాగుకునే వ్యక్తి అతనిలో వున్న బెదురు కారణంగ చాల సులభంగ శత్రువులకు వశమై పోతాడు. పక్షులు తమ్ము తాము రక్షించుకోవడానికి చీకటిలో దాగుకొని రాత్రివేళ వచ్చినా పగటిపూట అనుకొని లోపలే వుంటాయి కదా!

## బలహీనుడు శత్రువులచే చిక్కుట

చ. సుగమును భద్రమున్ గలుగు చోట వసించెడు ఘూక సంతతుల్
పగళువ యందకాక మఱువన్ బొగడొంది తపించునట్లులో
పృగు వన దుర్గ మందు సుభటావళి కొల్వగ భద్ర యుక్తుడై
నెగడియు భీరువైన ధరణీ పతి శత్రులకంజి డయ్యడే.

మంచి రక్షణ సౌఖ్యం గలిగిన చోటిలో వసించినా కాకుల సమూహాలు రాత్రిపూట కూడ భయపడి పరితపిస్తుంటాయి. దట్టమైన వనంలో కోట నిర్మించుకొని మంచి సైన్యరక్షణ కలిగినప్పటికిని భయస్థుడగు రాజు శత్రువులకు భయపడి లొంగి పోతుంటాడు కదా!

యథా మాతృకం. మూలంలో పక్షులు అని వుండగా తెలుగులో కాకుల సమూహమని నియతంగ చెప్పబడింది. తమిళంలోవున్న భావ స్పష్టత తెలుగులో లేదనే చెప్పవలసి వున్నది.

## 321. ఆడంబరం కాట్టి అరసనిడమ్ సోరుణ్ణల్

ఉరుత్తెళు ఇూట్పినుళ్ ఒణ్ణార్ తొలైయ
చ్చెరుక్కినాల్ సెయ్ కల్లార్ సెయ్వారే పోల
త్తిరుక్కినాల్ తమ్మిత్తైవన్ కూళ్ఉణ్ ఒవరే
కరుక్కినాల్ కూత్తై కొళ్వార్.

బలపరాక్రమాలతో శత్రువులను జయించలేని పిరికివాడు తానుకూడా యుద్ధం చేయగలడని ప్రతాపాలు పలుకుతాడు. శారీరకం సౌష్టవం లేని వ్యక్తి ఆడంబరంగ వేషాలు వేసికొని లేని అందాన్ని తెచ్చిపెట్టుకొని తిరగడం వంటిదే ఇది.

### ఆడంబరాన్ని ప్రదర్శించి రాజభుక్తిని అనుభవించుట

తే. గీ. ధరణీ నాథుని కడ చేరి తన్ను తాను
పొగడుకొని తిండి తిను మంత్రి పుంగవుండు
ప్రజల నేమార్చి యాడంబరములు సూపి
దోచుకొనుచుండు తెంపరి దొంగకాడె

రాజు నాశ్రయించి తన్నుతాను పొగడుకొంటు రాజు పెట్టే భోజనాన్ని తింటూ తిరిగే మంత్రిని నమ్మకూడదు. అతడు ప్రజల నేమార్చి ఆడంబరాలు పలుకుతు రాజు సొమ్మును సాహసించి దోచుకొనే దొంగ వంటివాడే అవుతాడు.

యథా మాతృకం.

## 322. మున్నోర్ పెరుమైయై చ్చొల్లి వయి ఊావళర్తల్

అమర్విలంగి అట్ట అటీ యవుమ్ పట్టార్
ఎమర్మెలై ఇన్నారాళ్ యార్ కుర్వైత్తుమ్ ఎన్ను
తమర్మత్తైయాల్ కూళుణ్ణు సేఉల్ అదువే
మగన్ మత్తైయ తాయ్ వాళు మాఱు.

యుద్ధంలో వెనుకంజ వేసి పారిపోయివచ్చిన పిరికివాడు, రాజాశ్రయాన్ని పొంది తన తండ్రి తాతలు గొప్పవీరులని చెప్పుతు భుక్తిని కోరడం చాల నీచమైనది. భర్తచే ఈసడింపబడిన భార్య కొడుకును చూపిస్తు అతని ఆశ్రయంలో బ్రతకడం వంటిదే అవుతుంది.

## పూర్వీకుల పేరుచెప్పి జీవన భృతి గడుపుట

మ. ఘనులౌనా పితలున్ పితామహులు సంగ్రామంబనన్ శూరులై
మనరే సెప్పిన నేడు విందురని సంభాషించి రాజాశ్రయం
బున జీవించు నొకండు నీచుడు కడున్ మోదంబుతో నెట్లుపు
త్రుని యాధారముబూనుడున్ గులట నాధున్ జేరి జీవింపదే.

తన తండ్రి తాతలు చాలా గొప్పవారని చెప్పుతు రాజాశ్రయాన్ని చేరి జీవించే వాడు మిక్కిలి నీచుడు. ఒకానొక కులట కుమారుని ఆధారంగా చూపించి నాధుని చేరి జీవిస్తుంది కదా!

అర్థాంతర న్యాసంగా చెప్పిన వాక్యం తమిళంలో ఔచిత్యంగా వున్నది. తెలుగులో కులట అనే పద ప్రయోగం ఔచిత్యం భంగకరం. మరికొన్ని ఇతర భావాలకు ఆధారమౌతున్నది. తక్కినది యధామాతృకం.

## 323. పేదై తఱాకణన్ ఆగాన్

ఉఱుగణ్ పలవుమ్ ఉణరామై కన్దాల్
తఱుగణ్ మై యాగాదామ్ పేదై- తఱుగణ్
పాఱిప్పట్ట వాఱల్లాల్ పూణాదెన్తైణ్ణి
అఱివచ్చుమ్ ఆట్ట పెరిదు.

తమకు వచ్చే కీడులకు కారణాలను తెలిసికోకుండ మూర్ఖంగ వుండడమే జీవిత లక్ష్యమనుకునే వాళ్లకు గత్యంతరమే లేదు. జయం అనేది కేవలం మానవ ప్రయత్నం చేత వచ్చేది కాదు. విధి కూడ దానికి తోడ్పడాలి. పురుష ప్రయత్నం మాత్రమే విశ్వసించేవానికి మనస్సులో ఎప్పుడు భీతి ఆవహించే వుంటుంది.

## బేల హృదయం పనికిరాదు

మత్తకోకిల. చుట్టు ముట్టిన మోహరంబున జొచ్చి నేర్పున శత్రులన్
గొట్టిచంపగ లేక కీర్తిని గోరి పూర్వ కృతంబుచే

నెట్టి కీర్తియుఁ గల్గ బోదని యేడ్పు మూర్ఖుడు చూడగా
వట్టి చేతుల మూఁర వేసెడి వ్యర్థుడే కద మిత్రమా!

యుద్ధ సమయంలో శత్రువులు చుట్టుముట్టినపుడు ధైర్యసాహసాలతో పోరు సలుపలేక కీర్తిని మాత్రం ఆశించి అది లభింపక పోవడంతో అంతా పూర్వకర్మ అని సమాధాన పడుతూ బాధపడే వ్యక్తి మూర్ఖుడే. నట్టి చేతులతో మూర వేయడం వంటిదే యిది.

భావంలో విభేదమున్నది. మూలంలో విధి విశ్వసనీయం అని ఉండగ అనువాదంలో మానవ ప్రయత్నమే ప్రధానమని చెప్పబడింది. ఇది ఒక స్వతంత్రానువాదం.

## 324. వలియు పగైవరిల్లాదార్ పడై వీరరై వేణ్డార్

తన్నినిన్ వలియార్నై తాను డైయ నల్లాదాన్
ఎన్నకుఱ్ఱైయున్ ఇళైయురాల్? మున్నుమ్
పులియిఱ్ పెరుందిఱల వాయినుమ్ పూనై
ఎలియిల్ వళి పెఱాపాల్.

పులి కంటె పరాక్రమవంతుడైనప్పటికి ఇంట్లో ఎలుకలు లేకపోతే పిల్లికి పనేలేదు. అది పాలుకూడా త్రాగదు. ఆవిధంగానే శత్రువుల సందడిలేని రాజాశ్రయంలో వీరపురుషులకే పని వుండదు. వారివలన రాజుకే లాభం లేదు.

### బలిష్ఠుడైన ప్రతి పక్షుడు లేనివారికి సైన్యబలమవసరం లేదు

చ. బలయుతుడైన రాజు తన బాహుబలంబుకన్న మిన్నయై
వెలయు విరోధి లేనియెడ వీరుం జీఱడు గాన నట్టి భూ
తలపతి నాశ్రయించినను తథ్యము కార్యము వ్యర్థమౌ గదా
యెలుకలు లేని పిల్లి వసియించునె దానికి పాలు చిక్కునే?

తన కంటె మించిన శత్రువు లేనప్పుడు వీర పురుషుల నెవ్వరిని ఆరాజు ఆహ్వానింపడు . కాబట్టి అటువంటి రాజును ఆశ్రయించడం వీరులకు వ్యర్థమే. ఎలుకలు లేని చోట పిల్లి నివసించదు. దానికి పాలుకూడ చిక్కవు.

యథా మాతృకం.

## 325. వలియిలార్ తమ్ పడైయ్యై ప్పోలి య సెయ్దల్ నన్ఱు

కొడైయుమ్ ఒళుక్కముమ్ కోళుళ్ళుణర్ వుమ్
ఉడైయరెన ప్పట్టాళు గిప్పాగైవర్
ఉడైయ మేట్ సెల్‌గిఱ్కుమ్ ఊట్టమ్ ఇలాదార్
పడైయిన్ పడైత్తగ్గామై నన్ఱు.

వదాన్య గుణం రాజదండంలోని నీతి సైన్య బలగం మొదలైన రాజలక్షణాలు ఒక రాజునకున్నప్పటికిని శత్రురాజుల జయించడానికి తగిన శక్తిసామర్థ్యాలు లేనప్పుడు తన సైన్యబలగమును చక్కగ కూర్చుకొని దాని అందాన్ని తిలకించడమే మేలు. ఎదుటి వాని బలమును తెలిసికొనక ఎదిరించి నాశనం అవడం తెలివి తక్కువ పని.

### బల సామర్థ్యము లేని రాజు తనకున్న సైన్యబలాన్ని రక్షించుకొనుటయే శ్రేయోదాయకం.

మత్తకోకిల. ప్రక్క రాజు బలాఢ్యుడంచును ప్రజ్ఞకేర్పడినంతనే
ప్రక్క లించె దనంచు పూనగరాదు పోరికి కావునన్
మిక్కుటంబుగ సేన గూర్పగ మేకొనన్ వలె చిక్కియున్
బిక్కరించుట కంటె పర్విడి వెక్కిరించుట మేల్గదా.

తన ప్రక్కనుండే రాజు మంచి బలం గలిగిన వాడు అని తెలిసికొన్న వెంటనే అతనిని ఎదిరించి నాశనం చేయగలను అని తలచి పోరుకు సిద్ధంకాకూడదు. మంచి సైన్యాబలాన్ని సమకూర్చుకోవాలి. ఆవిధంగా కాకుండ అతనికి చిక్కిపోయి బిక్కరించడం కంటె వెనక్కుతిరిగి అతని బలాన్ని పరిహాసం చేయవచ్చు కదా!

యధా మాతృకం. మూలంలో భావానికి విస్తృత వ్యాఖ్యానం వున్నది. తెలుగులో ఇది పరిహరింపబడింది.

## 326. మగణ్ మఱుత్తు మొళిదల్

ఇరుగయల్ ఉణ్ కణ్ ఇళైయ వళై వేన్దన్
తిరుకెన్నాట్ట న్నై యరు నేరార్; సెరువత్తైందు
పాళి త్తోళ్ వడ్డిత్తార్ కాణ్బామ్ ఇని దల్లాల్
వాళై క్కాయ్ ఉప్పు త్తైత్తలిల్.

చక్కని విశాలమైన నేత్రాలతో సొగసుగ నున్న వనితను రాజుకోరినప్పుడు ఆమె మనోభీష్టానికి మారుగ ఆమె అన్నదమ్ములు రాజున కివ్వడానికి సమ్మతింపరు. కాబోయే ఫలితాన్ని కూడ వాళ్ళు ఆలోచింపరు. చివరకు పోరుకు కూడ సిద్ధపడుతారు. అరటికాయ తియ్యదనాన్ని కలిగి వుంటుంది కాని ఉప్పుగ ఉండదు కదా!

## కుమారుడు తిరస్కరించి ఎదురించుట

ఉ. చక్కెర బొమ్మ పోలు నొక సాధ్విని కన్గొని రాజు మూర్ఖుడై
ప్రక్కకు దార్పు మంచు నొక బానిసనంపిన దల్లి దండ్రులున్
దక్కినవారు కాల్విరుగ దన్నరె సాధ్వి మనంబు మారునే
చక్కెర కేళి చేదగునె క్షారము పొందునె తీపి వీడునె?

అందాల రాశి అయిన ఒక సాధ్విమ తల్లిని చూచి రాజు మూర్ఖత్వంతో ఒక బానిసను పిలిచి ఆమెను తనకు కూర్చు మని వారింటికి పంపనట్లయితే ఆమె తల్లిదండ్రులు తక్కినవారు ఆబానిస కాలు విరగగొట్టి బుద్ధి చెప్పిపంపిస్తారు. సాధ్వి మనసు ఏనాటికి మారదు. చక్కెరకేళి అరటిపండు తియ్యగ ఉంటుంది కాని ఏనాడు చేదు గాను కారం గాను ఉండదు కదా!

యధా మాతృకం. తమిళంలో కంటె తెలుగులో భావ స్పష్టత వున్నది. తెలుగులో సాధ్వి యొక్క సహజగుణం ఏనాటికి మార్పు చెందదు అనేది సమన్వయసిద్ధంగా వున్నది.

## V

## ఇవ్వాళ్కై

## 327. పాదు.

నాణిన్ని. ఆగాదు పెణ్మై నయమిగు
ఊణిన్ని. ఆగాతుయర్ వాళ్కై పేణుంగాల్
కైత్తిన్ని. ఆగాకరు మంగళ్ కారికైయామ్
విత్తిన్నిచ్చుం బిరద మిల్.

అందమైన వనితా విను! స్త్రీకి సిగ్గుఅనే గుణం లేకపోతే స్త్రీత్వమే లేదు. అభిరుచి లేకపోతే జీవితానికర్థమే లేదు. ముడి పదార్థాలు లేకుండ ఏ పని సాధ్యం కాదు. విత్తనము లేకుండ పంట పండదు.

# V - 1. గార్హస్థ్యము.

## సమానము

తే. గీ. ధనము లేకున్నచో నెట్టి పనియు కాదు
వివిధ మృష్టాన్నములు లేక విందు కాదు
విత్తనములు లేక పంటయన్ పేరు లేదు
తరుణికిల సిగ్గులేక స్త్రీత్వంబు లేదు.

ధనము లేకుండ ఏపని చేయలేము. రకరకాలు పిండివంటలు లేకుండ విందు భోజనం జరుగదు. విత్తనాలు వెదజల్లితేనే పంటలు పండుతాయి. స్త్రీకి 'సిగ్గు' అనే లక్షణం లేకపోతే స్త్రీత్వమే లేదు.

మూలభావంలో మార్పు లేదు. కారణ కార్యాలను చెప్పడంలో రెండింటికి భేదమున్నది. రెండు భావాలలో సామ్యమున్నది.

## 328. పెట్ట అళవాల్ ఉవక్క

ఉరిదనిట్ట మ్మోడుళ్ళన్దమై కణ్ణు
పిరివిన్ని ప్పోట్టప్పడు వార్- తిరివిన్ని
త్తామ్ పెట్టదనాల్ ఉవవార్. పెరిదకళిన్
పాంబు కాణ్ పారుమ్ ఉడైత్తు.

సుహృద్భావంతో స్నేహంగ మెలిగే మిత్రుని నుండి అనేక లాభాలు పొందిన తరువాత కూడ' ఇంకా కావాలి' అనే దురాశతో మిత్రుని బాధించడం హానిని కలిగిస్తుంది. బావిని లోతుకు త్రవ్వినప్పుడు నీటి అడుగున నుండి పాములు బుసలు కొడుతూ వస్తాయి కదా!

## కావలసినంతనే పొందవలెను

ఉ. పావన మైత్రి చేత బహుభంగుల మిత్రుడు తోడ్పడన్ దురా
శావివశుండు తృప్తిగన జాలక యింకను గోరినన్ సుహృ
ద్భావము మానదే మదికి దాపము గల్గదె యెట్టి వానికేన్
బావిని త్రవ్వ భూతముగుభాలున దోచిన రీతి మిత్రమా!

పవిత్రమైన స్నేహభావంతో స్నేహితుడు సహాయపడినప్పుడు తనివిచెందలేక దురాశకు లోనై మరిమరి కోరినట్లయితే స్నేహితుని కున్న సుహృద్భావం లోపించి పోయి బాధ గలుగుతుంది కదా! బావిని త్రవ్వగభూతం వచ్చినట్లు హానిని కలిగిస్తుంది.

యథామాతృకం. అర్థాంతర న్యాసంలో తెలుగులో జాతీయత యథాతథంగ ప్రయోగింపబడడం చేత స్వతంత్ర రచన వలె ఉన్నది.

## 329. పుఱత్తాఱ్ పొలివు అల్

అగత్తాలఴివు పెరిదాయ్ కణ్ణుమ్
పుఱత్తాఱ్ పొలివుఅల్ వేణ్డుమ్ ఎనైత్తుమ్
పడుక్కై ఇలరాయ కణ్ణుమ్, ఉడుత్తారై
ఉణ్డి వినవు వారిల్.

హాయిగ నిద్రించడానికొక, నివాసస్థానం లేక పోయినప్పటికిని, మంచి వస్త్రాలను ధరించి వస్తున్న వ్యక్తిని చూచి "ఆకలి తీరేటట్లు భోజనం చేస్తున్నారా"? అని ఎవ్వరు అడగరు. అతని వేషం అటువంటిది. ఇంట్లో ఎంత దారిద్ర్యం ఉన్నా పైకి దానిని కప్పిపుచ్చేవాడు గొప్పవాడు.

## పై వేషంతో విషయాన్ని ప్రదర్శించుట

క. సిరి లేకున్నను వస్త్రా
భరణంబులు లేక యింట బాధలు పడినన్
గురుగుణము కలిగి యాడం
బరాని పూజ్యాని యనగ బ్రదుకగ వలయు

ధనం వస్త్రాభరణాదులు లేకుండ ఇంట్లో అనేక బాధలను అనుభవిస్తున్నా మంచి గుణంతో ఆడంబరంగా పై మెఱుగులతో ప్రవర్తిస్తే లోకం అతనిని పూజిస్తుంది. ఎవరి దయకు పాత్రులు కాకుండ బ్రతకడమే మంచిది.

యథామాతృకం. మూలంలో భావవిస్తృతి వున్నది. తెలుగున ప్రధాన విషయం మాత్రం చెప్పబడింది.

## 330. నన్ మనై వియరుడైయార్.

సొల్లామై నోక్కి క్కుఱిప్పుఱియుమ్ పణ్ బిట్టమ్
ఇల్లాళే వన్ద విరుందోంబి చ్చెల్వ
త్తిడర్నీ ఏమాన్ తిరుందారే నాళుమ్
కడలుళ్ తులామ్ పణ్ణినార్.

ముఖ కవళికలను బట్టి మనస్సులోని భావాలను తెలిసికో గలిగిన భార్యను, వచ్చిన అతిథుల నందరిని చక్కగ మనసెరిగి ఆదరించగలిగే గుణం కలిగిన ఆమెను పొంది సంసారాన్ని నడిపే వ్యక్తి చాల అదృష్టవంతుడు. సముద్రంలో ఏతం త్రొక్కితే ఆనీరు ఏనాటికి స్రుక్కిపోదు. ఆవిధంగా దానగుణం వలన సంపదలేనాటికి తరిగిపోవు కదా!

### మంచి భార్యను పొందినవాడు అదృష్టవంతుడు

తే. గీ. కలిమి లేములు సమముగా తలచి కంటి
సన్న చేత నెయిలు తీర్చు సతి బడసిన
పురుషుడాపద లెఱుగడంబుధిని నేత
మెత్తువాడు కొఱంత లే యెఱుగనట్లు.

ధన దారిద్ర్యాలను రెండింటిని సమానంగ చూస్తూ సూక్ష్మబుద్ధితో ఇంటిని చక్కదిద్దుకునే భార్యను పొందిన పురుషున కేనాటికి ఆపదలు రావు. సముద్రంలో ఏతం త్రొక్కేవాడికే నాడును కొరత వుండదు కదా!

మూలంలో దానగుణం అతిథి సత్కారం వీటినిగురించి చెప్పబడింది. అనువాదంలో ఇవి పరిహరింపబడినాయి. తమిళంలో అన్వయ క్రమం సమగ్రంగ వున్నది.

## 331. నెఱిమేల్ మక్కళై నిఱ్పచ్చెయ్దల్

ఎన్నెఱి యానుమ్ ఇఱైవన్దన్ మక్కళై
చ్చెన్నెఱిమేల్ నిఱ్పచ్చెయల్వేణ్డుమ్. అన్నెఱి
మాన్ చేర్న్ద నోక్కినాయ్! అంగ వణంకాగుమ్
తాన్ సెయ్ద పావై తనక్కు

తండ్రి తనయునిని నీతినియమాలతో పెంచి సత్ప్రవర్తకునిగ తీర్చి దిద్దినట్లయితే అతడు సంఘంలో కీర్తి ప్రతిష్టలను పొందగలుగుతాడు. అప్పుడు తండ్రి చేతనే కొనియాడబడుతాడు. ఒక శిల్పి తానే మలచిన శిల్పానికి దైవత్వాన్ని ఆపాదించినట్లయితే తానే ఆ శిల్పానిని పూజిస్తాడు కదా!

## నీతి యందు ప్రజలను నిల్పుట

తే. గీ. తండ్రి తనయుల శీల తత్పరుల జేసి
ప్రజల పొగడంగ కీర్తిని బడయ వలయు
దేవతా విగ్రహము శిల్పి తీర్చిదిద్ది
ప్రజలు వినుతింప కీర్తిని బడయునట్లు.

తండ్రి కుమారులను మంచి శీలవంతులుగ తీర్చిదిద్ది ప్రజలు పొగడేటట్లు కీర్తిని పొందాలి. ఒక దేవతామూర్తిని శిల్పి ప్రజలుపొగడేటట్లు తీర్చిదిద్దికీర్తిని పొందుతున్నాడు కదా!

మూలంలోని సమగ్ర సావయవ సమన్వయం తెలుగులో కుదరడం లేదు.

తండ్రి కుమారుల సత్ప్రవర్తకులుగ తీర్చిదిద్దడం చేత కుమారులు భవిష్యత్తులో మంచిపేరుప్రతిష్టలను సంపాదించుకుంటారు. అప్పుడు పెంచిన తండ్రి కూడ కుమారులను గౌరవిస్తాడు. ఎలాగంటే ఒకశిల్పి శిలను శిల్పంగా తీర్చిదిద్దిన తరువాత దానికి దైవత్వం ఆపాదింపబడుతుంది. అప్పుడు ఆశిల్పికూడ దానిని పూజిస్తాడు. అనేభావం సమగ్రంగ తెలుగులో అన్వయింపబడలేదు. ఇక్కడ కీర్తిని పొందేది తండ్రి అని అలాగే శిల్పాన్ని తీర్చిన శిల్పి అని అన్వయించినట్లుగ వున్నది.

అనువాదంలో మార్పు ఉన్నది.

## 332. తాయర్కు సిలిపిలై ళ గలిడమ్ కణ్ణోట్టమ్.

ఒక్కుమ్ వ్గైయాన్ ఉడన్ పొరుమే సూదిన్‌కణ్
పక్కుత్తొరువన్ ఒరువన్ పాడ్ పట్టిరుక్కుమ్
మిక్కు సిలప్పిన రాయినుమ్ తాయర్కు
మక్కళుళ్ పక్కుమో వేలు.

ఇద్దరు జూదగాళ్ళు ఆడుతున్నప్పుడు చూచేవాడు వారిద్దరిలో ఒక పక్షం చేరి ఆదరిస్తుంటాడు. ఇది లోకం తీరు. బిడ్డలు పెక్కుమంది వున్నప్పటికి కన్నతల్లికి ఒకబిడ్డమీద ప్రేమాదరాలెక్కువ.

## తల్లికి బిడ్డలలో కొందరిపైన మక్కువ ఎక్కువ

ఆ.వె. జూద మాడు వారి చూచు వాడొక్కని
పక్షమును వహించి పల్కునట్లు
బిడ్డలెందరున్న ప్రియ మొక్క సుతునిపై
తల్లి కెక్కువ గను తనరు గాదె.

జూదమాడేవాళ్ళను చూచేటప్పుడు వాళ్ళలో ఒకరి పక్షంలో ఉత్సాహాన్ని తెలుపుతుంటారు,కొందరు. బిడ్డలెందరున్నప్పటికి ఒక్కసుతునిపై తల్లికి ఎక్కువ మక్కువ వుండడం సహజం.

### లేదా

తే.గీ. ఎల్ల సుతులను సమముగ నెంచు తల్లి
యైన నొక్కనే మిక్కిలి యాదరించు
జూదమాడెడు వారిని చూచునట్టి
యతడొకనికేకదా సలహాలనొసగు.

సుతులనందరిని సమానంగా చూచినప్పటికి తల్లి ఒకనినే మిక్కిలి ఆదరిస్తుంది. జూదమాడేవాళ్ళను చూచేవాడు ఒకనికే కదా సలహాలనిస్తాడు.

రెండు పద్యాలలోని భావాలు యథామాతృకాలు. రెండవ దానికంటె మొదటి పద్యంలో భావం స్పష్టంగ సూటిగ నున్నది.

## 333. బాణఱ్కు తలై మగళ్ వాయిన్ మఱుత్తదు

తొడిత్తోళ్ మడవార్ పురుయందన్ అగమ్
మడుత్తవర్ మార్పిల్ మగిళ్ నన్ మడుప్ప
నెఱియల్ల సొల్లసై పాణ! అఱితుయిల్
ఆర్కుమ్ ఎళు ప్పల్ అరిదు.

భుజాలవరకు వ్రేలాడే కుండలాలు ధరించిన స్త్రీల కౌగిళ్లలో మై మరచి యున్న నాయకుని ప్రవర్తన సమ్మతమైంది కాదు. రాయబారానికి వెళ్తున్న బాణుడా! అవియన్నీ నాకు చెప్పవద్దు. కల్లనిద్రపోయే వ్యక్తిని లేపడం అనేది జరుగదు కదా!

### బాణునకు నాయిక తన అసమ్మతిని తెలుపుట

తే. గీ. మగని మర్మ మెఱింగిన మగువతోడ
కొండెములు సెప్పి మగనిపై క్రోధమూను
నట్లు చేసెడి పండితులవని లేరు
కల్లనిద్రను మేల్కొల్ప కల్గునెవడు.

నాయకుని రహస్య క్రీడలను పసిగట్టి అతని గురించి నాయికతో కొండెములు చెప్పి ఆమెకు కోపం వచ్చేటట్టు చేసే పండితులు లోకంలో లేరు. కల్లనిద్రను మేల్కొలపడం సాధ్యం కాని పని.

మూలభావానికి మెఱుగులు దిద్దిన రచన ఇది. భావస్పష్టత సారళ్యం వున్న అనువాదం ఇది.

## 334. మగళిరైచ్చార ఒళుగామై

విళు మిళై నల్లార్ వెరుళ్ పిణై పోల్ నోక్కుమ్
కెళు మియనాణై మట్టైక్కుమ్. తోళనైయుళ్
మాలైయుళ్ మాలై నుయక్కుఉత్తాళ్. అప్పాదాల్
చాల్ పినై చ్చాల్పుఅక్కు మాఱు.

చక్కని ఆభరణాలు ధరించిన స్త్రీ తీక్ష్ణమగుచూపులు నిశిత బాణాలను ధరించిన వీరపురుషుని కూడ లొంగ చేస్తుంటాయి. యమునా నదీ తీరంలోని గోపికలు తమ చూపుంతో గోపాలుని వశపరచుకొన్నారుకదా!

ఒక ఘనత కంటె మించిన ఘనత లోకంలో వుండడం సహజమే కదా!

### మహిళల సదాచారం

ఉ. వ్రీడయ భూషలై వెలయు వీరుని కంటెను చూపుటంపరల్.
వాడిగనాట నేయునతివల్ ఘనుతౌదురుమున్నువ్రేత పూం
బోడులు కృష్ణునిన్ యమున పొంత వశంపడచేసిరేకదా!
తాడిని దన్ను నసి తల దన్నెడు వాడొకడుండడే భువిన్.

గొప్పవీరుని కంటె సిగ్గును ఆభరణంగ కలిగి వాడిచూపులు కలిగిన స్త్రీలు గొప్పవారు. పూర్వం గొల్లపడుచులు గోపాలుని యమునా నదీ తీరంలో వశపరచుకున్నారు కదా! తాటిని తన్ను వాడి తల తన్నెడువాడొకడు తప్పక వుంటాడనేది సమంజసమే.

యథామాతృకం. తెలుగులో అర్థాంతరంగ లోకోక్తితో సమన్వయించడం వలన భావం మరికొంత స్పష్టంగ నున్నది.

## 335. పిఅర్ మణైయిల్ తమియరాయ్ ప్పుగామై

తూయ్మై మువత్తవర్ తోళర్ మణైయగత్తుమ్
తామే తమియర్ పుగల్ వేణ్డా తీమ్మైయాన్
ఊర్మ్మిగిన్ ఇల్లై కరియో ఒలిత్తుడన్
నీర్మ్మిగిన్ ఇల్లై చిఱై.

ఒకనికి దుర్మార్గుడనే పేరు వచ్చిదంటే ఆ పేరును పోగొట్టుకోవడానికి తగిన సాక్షులు దొరకరు. వేగంగా వచ్చే ప్రవాహాన్ని అడ్డుగోడలు పెట్టి ఆపలేరు.

నిందారోపణ కూడ అటువంటిదే. కాబట్టి నిర్మలమైన మనస్సుగల వ్యక్తి తన ఆప్త స్నేహితుని ఇంటికి కూడ అతడు లేని సమయంలో ఒంటరిగ వెళ్లకూడదు.

## పరుల ఇంటికి తామై ప్రవేశింపరాదు

తే. గీ. హితుని యింటికి నైన వాడింట లేని
సమయమందొంటి పాటున చనగరాదు.
నీతిమంతుడైనను గొప్ప నింద బొందు
నూరి నోరిని మూయగ నోపు నెవడు.

తనకెల్ల వేళల మంచికోరే స్నేహితుని ఇంటికి కూడ వాడింట లేని సమయంలో ఒంటరిపాటుగ వెళ్ళకూడదు. గొప్ప నీతిమంతుడైనా సరే నిందల పాలౌతాడు. ఊరి నోరునెవ్వరు మూయలేరు.

యథా తథానువాదం. విపులంగ చెప్పబడిన విషయం సంగ్రహంగ సూటిగ అనువదింపబడియున్నది.

## 336. నిఱ్జై కాలార్గై చ్చిఱ్జై కావాన్మై

నిఱ్జై యాన్ మిగుకల్లా నేరిళై యార్గై
చ్చిఱ్జైయాన్. అగప్పడుత్తల్ ఆగా- అఱ్జైయో!
వరున్ద వలిదినిన్ యాప్పినుమ్ నాయ్‌వాల్
తిరున్దుదల్ ఎన్నుమో ఇల్.

మనమెంతో కష్టపడి కుక్కతోకను తిన్నగా చేయాలని దానిని కట్టి బాధించినప్పటికి ప్రయోజనం వుండదు. స్త్రీని బంధించి కాపలాకాచినట్లైతే, ఆమెను వశపరచుకోవచ్చు అనేది మాత్రం అసంభవమే.

### నిండుదనం లేనిది చెరశాలలో బంధింపలేము

తే. గీ. స్త్రీలకు జితేంద్రియత్వమే శీలమూల
మనుచు నెఱుగని మూర్ఖురాలిని దృఢముగఁ
బట్టి బంధించి యుంచిన ఫలము గలదె
కుక్కతోక క్రోవిని (బెట్ట చక్కఁబడునె.

స్త్రీలకు సంయమన భావమే శీలానికి ఆధారమని తెలిసికోలేని ఒక మూర్ఖురాలిని పట్టి బంధించినప్పటికి ప్రయోజనం వుండదు. కుక్కతోకను ఒక కఱ్ఱకు కట్టి పెట్టినను అది తిన్నగా మారునా?

యధా మాతృకం.

## 337. వఱియారిడమ్ సెల్వర్ విరున్దు సెల్లవేణ్డా

నల్‌కూర్ద్న వర్కు నణి పెరియారాయినార్
సెల్విరుందాగి చ్చెల్వేణ్డా- ఒల్వ
తిరుందనన్ సెయ్యుమ్ వరుత్తమ్ కురువి
కుఱుంగఱుప్ప చ్చోరుం కుడర్.

పిచ్చుక తొడను లోతుగ కోసినపుడు దాని ప్రేగులు బయటికి వచ్చి వేస్తాయి. ధనవంతుడు పేదవాళ్ళ ఇంటికి అతిథిగా వెళ్ళకూడదు. పేదవాడు తన శక్తికి మించిన ఖర్చుచేసి ధనవంతునికి అతిథి మర్యాదలు చేస్తాడు. పేదవాని కది ఎంతో కష్టాన్ని కలిగిస్తుంది. ఇంత చేసినప్పటికిని ధనవంతునికి అతని స్తోమతకు తగిన ఆతిథ్యం లభించలేదని బాధపడుతాడు. ఇది లోక సహజం.

## పేదవాని ఇంటికి ధనవంతుడు అతిథిగా వెళ్ళకూడదు

తే. గీ. బీదవారింట ధనికుడు విందు కుడువ
వచ్చెనేనియు ధనికుడు మెచ్చునట్లు
విందు వెట్టుటకై బీద వెతలు పడును
పక్షి నదిమిన ప్రేవులు బయట పడవె.

ధనికుడు బీదవాని ఇంటికి విందుకు వెళ్ళితే ఆ ధనికుడు మెచ్చుకొనేటట్లు విందు భోజనం పెట్టడానికి బీదవాడెంతో కష్టపడతాడు. పక్షిని అదిమినట్లైతే లోపలున్న ప్రేవులు బయటికి వచ్చివేస్తాయి కదా!

యథా మాతృకం. మూలంలో 'పక్షి తొడను కోసినట్లయితే' అని వుంటే తెలుగులో పక్షిని అదిమినట్లయితే అని మార్చబడింది. మూలంలో కంటె అనువాదంలోని వ్యక్తీకరణ చక్కగ నున్నది. మూలంలో ధనికుడు తనకు తగిన ఆతిథ్యం లేదని బాధపడతాడు. అనేభావం ఇక్కడ వదిలిపెట్టబడింది. అనువాదం సముచితం అనవచ్చును.

## 338. ఏనైయ ఈన్దుమ్ ఇన్ సాల్ ఈయామై

ఉడుక్కై మరున్దు ఊైయుళ్ ఉణ్డియో డిన్న
కొడుత్తుక్కుట్రై తీర్త లాట్రి-విడుత్తిన్ సాల్
ఈయామై యెన్బ ఎరుమై ఎజీన్దారు వర్
కాయక్కు లోబిక్కుమ్ ఆఱు

వచ్చిన వాళ్ళకు మంచి దుస్తులు, భోజనం, వసతి, రోగానికి తగిన మందు మాకులు, ఇతర సదుపాయాలన్నింటిని ఇచ్చి వాళ్లను సాగనంపి మంచిమాటలు చెప్పకపోవడం గొప్పదోషం పోతును చంపి వంటకు సిద్ధం చేసిన తర్వాత దానిలో కలిపే మసాలావిషయంగ పిసినారితనం చూపడం వంటిదే.

## అన్నింటిని యిచ్చి ఇంపు మాటల నీయకుండుట

మ. ధన ధాన్యంబు లొసంగి బీదలకు సద్య: ప్రీతిగావించి చ
ల్లని వాక్యం బొక డాడ డేని కలదే లాభంబు గందేభమున్
గొని యా మీదట నంకుశంబు గొన సంకోచించనట్లే
యెనుమున్ చంపి మసాల కూర్చుటకు నెంతో లోభియైనట్లుగన్.

బీదవాళ్ళకు కావలసిన ధన ధాన్యాలనిచ్చి వారిని సంతోషపరచినప్పటికి చల్లని నాలుగు మాటలు పలకకుండ వుంటే చేసిన దానాలవలన లాభం లేదు. ఒకడు మదపుటేనుగును కొన్న తరువాత దానిని అదుపులో పెట్టగలిగే అంకుశాన్ని కొనడానికి సంకోచించినట్లే. అట్లే వంటకోసం ఎనుమును చంపిన పిమ్మట పిసినారితనంతో మసాల కూర్చడాన్ని గురించి ఆలోచించాడట.

యథామాతృకం. మూలంలో బీదలకిచ్చే వస్తువులు పేరు పేరున చెప్పబడింది. అనువాదంలో అన్నింటిని కలిపి ధనధాన్యాలని అన్నారు. ఇంకో విశేషం తెలుగులో మూలంలో లేని మరొక ఉపమానం చెప్పబడింది.

## 339. నడువు నిలైమై

తత్తమక్కు కొణ్డ కుటియోతవమల్ల
చెత్తుగ చాన్దు పడుక్క మనన్ ఓత్తు
చగత్తనాయ్ నిన్ఱైళుకుమ్ చాల్బు తవమే
నుగత్తు పగలాణి పోన్ఱు.

''తపస్సు'' అనేది మతాలననుసరించి వేసుకొనే పైపై విశేషాలు కావు. తన్ను ఎల్లవేళల బాధించేవాడు తన్ను మిక్కిలిగా పొగడుతు చందనము అలదే వాడు ఈ ఇరువురి యందు సమానంగ ప్రవర్తించడమే తపస్సు. కాడి కొయ్యలో మధ్య నిలిచే ముల్లులాగ రెంటను సమాన ప్రవర్తన గలిగినవాడే నిజమైన తపస్వి.

### మధ్య వర్తిత్వం

తే. గీ. మధ్య వర్తిత్వం బూను మానవుండు
కత్తికొని చంపనుంకించు ఖలుని యెడను
చందనము మేన (బూయించు సఖుని యెడను
తులనుములు వలె నీతిని నిలుప వలయు

మధ్యవర్తిగ నిలిచే వ్యక్తి కత్తితో తన్ను చంపడానికి వచ్చే దుష్టుని యందును చందనంతో శరీరంపై పూయించే సఖుని యందును సమానంగ ప్రవర్తించాలి. త్రాసులో మధ్య నిలిచే ముల్లులాగ పక్షపాతం లేకుండ ప్రవర్తించి నీతిని నిలబెట్టాలి.

మూలంలో తపస్సు అనే విషయానికి వ్యాఖ్యానం చేయబడింది. అనువాదంలో ఆ విషయం లేదు. కత్తితో చంపనుంకించే దుష్టుడు అనే వివరణాత్మక వాక్యం తమిళంలో లేదు. యథాతథానువాదం కాదు. స్వేచ్ఛానువాదం.

## 340. అడైక్కలం పొరుళై క్కొల్లాదు కొడుత్తల్

ఉళ్ళు తొరువర్ ఒరువర్కై వైత్తక్కాల్
కొళ్ళుమ్ పొళుదే కొడుక్కాదామ్- కొళ్ళార్
నిలైప్పొదు ళెన్ఱ దనై నీట్టిత్తల్ వేణ్డా
పులై ప్పొరుళ్ తంగావెలి.

పరులు ఇచ్చి పెట్టిన ద్రవ్యాన్ని శాశ్వతంగ మన దగ్గరే వుంచుకోవచ్చు అని అనుకోకూడదు. అడిగిన వెంటనే ఇచ్చివేయడమే ధర్మం. నీచంగ సంపాదించేది ఏదైన శాశ్వతంగ నిలవదు. అది ఎప్పుడో ఒకప్పుడు తన దారి చూచుకొని వెళ్ళిపోతుంది.

### ఇచ్చి పెట్టిన వస్తువును చేజిక్కించుకొనకూడదు. ఇచ్చి వేయుటయే ధర్మము

తే. గీ. వస్తు విల్లడ యుంచిన వాడడిగిన
యప్పు డిచ్చుట ధర్మంబు కప్పి పుచ్చఁ
దగదు దాన లోకాపవాదంబు కలుగు
బావిలోపల శ్వాసింప బయట పడదె.

ఒకరు ఒక వస్తువును ఇల్లడంగ పెట్టినప్పుడు వాడడిగిన వెంటనే ఇచ్చివేయడమే ధర్మం. కాదు కూడదని అంటు ఆ వ్యక్తికి ఆ వస్తువును ఇవ్వకుండా కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తే తప్పకుండ లోకాపవాదం వస్తుంది. బావిలో మునిగేవాడు లోపలే శ్వాసిస్తే పైన బుడగలు తేలి బయట పడుతుంది గదా!

మూలభావానికి సముచితమైన అనువాదమిది. తెలుగులో భావ స్పష్టతకై ఒక అర్థాంతర న్యాసం ప్రయోగింపబడింది.

## 341. తుణై యుడైమై

నట్టే ఒరువర్ త్తుణై యుడైమై పొప్పిదుక్కణ్
నణ్డేయుమ్ పొర్పాన్ కణ్ తీర్తలాన్ - విణ్డోయుం
కున్ఱకల్ నన్నాడ। కుటుంకాల్ ఇల్లైయే
ఒన్ఱు కుఱదవాద ఒన్ఱు.

ఎత్తైన పర్వత భూములకధిపతి యగువాడా! విను. ఒకడు మరొకనిని సహాయకునిగ తీసుకోవడం ఎప్పటికి మంచిదే. బ్రాహ్మణునికి తోడుగ వచ్చిన ఎండ్రకాయ అతనిని పాము నుండి కాపాడిందని మనకు తెలిసిందే కదా! (తల్లి ఆజ్ఞ మేరకు బ్రాహ్మణుడు ఆమె తనకు తోడుగ ఇచ్చిన ఎండ్రకాయను తీసికొని వెళ్ళాడని అతడేమరుపాటులో ఉన్నప్పుడు అతనిని కాటువేయడానికి వచ్చిన పామును తన కొండెంతో పట్టుకొని ఎండ్రకాయ చంపి వేసిందనేది ఒక జనశ్రుతిలోని కథ)

## తోడు మంచిది

ఉ. కన్నసుతుండు తల్లిఁగని కానకు నేగెదనంచు చెల్ప నా
యన్నొక యెండ్రితోడనుప నయ్యది మార్గమునందు బాలునిన్
బన్నగ బాధ నుండి సులభంబుగ గాచెను గాదె యారయన్
సన్నవి పుల్లయున్ మిగుల జక్కని వేళలఁదోడ్పడుం జామీ!

కొడుకు తల్లితో అడవికి వెళ్లుతున్నానని చెప్పిన వెంటనే అతనికి తోడుగ ఒక ఎండ్రకాయను ఆమె పంపించిందట. అది మార్గమధ్యంలో పాముకాటు నుండి ఆ బాలుని కాపాడింది. సన్నని పుల్లకూడ తగిన సమయానికి తోడ్పడుతుంది.

మూలంలో సూచనగ చెప్పిన కథ కిక్కడ విస్తృత వివరణమున్నది. మూలంలోలేని ఒక నిదర్శనం తెలుగులో చేర్చబడింది. అనువాదంలో భావ విస్పష్టత వున్నది.

## 342. పులాన్ మఱుత్తల్

విడలరియ తుప్పుడైయ వేఱ్ఱైక్కుయ్యైనీక్కి
ప్పడర్ వరియ నన్నె ఱిక్కుణ్ నిన్ఱార్- ఇడరుడైత్తాయ్
ప్పెట్ట విడక్కు నుగర్తల్ కడనైన్ది
క్కుట్ట డియుళాళ్ వ్ద విడల్.

వదలడానికి వీలుకాని బలిష్టమైన ఇంద్రియాలనన్నింటిని జయించిన మహానుభావుడు శరీరంలోని రోగాన్ని పోగొట్టుకోవాలని మాంసాన్ని తినడం సముద్రాన్ని దాటినవాడు పశువు పడుకునేంత చిన్న మడుగులో పడి కూరుకుపోవడమే. అవుతుంది.

## మాంసాహార నిషేధం

చ. తగిన తపంబు దానమును ధర్మమును సేయుచు లోక మాన్యుడై
పొగడత గాంచి యాత్మరుజ పోవు నటంచును మాంసమున్ భుజిం
పగ మదిగోరువాడు సులభ బుగ వార్ధిని దాటి యొక్క దూ
డ గౌరిజనీరు దాటని వెడంగని లోకులు నవ్వకుందురే.

ఒక వ్యక్తి సముచితమైన దాన ధర్మములు చేసి లోకంచేత గౌరవింపబడి పొగడ్తలు పొంది శరీరంలోని రోగం పోవాలని మాంసమును భుజించాలని కోరుకోవడం చాలా తెలివితక్కువతనం. అత్యంత సులభంగా సముద్రాన్ని దాటినవాడు ఒక్క దూడగౌరిజీ అంతటి నీళ్ళను దాటలేక పోతున్నాడు కదా! అని లోకం పరిహసించకుండవుంటుందా!

తమిళంలో కంటె తెలుగులో భావాన్వయం స్పష్టంగ నున్నది. ఔచిత్యాన్ని పాటించి సమగ్రంగ చేసిన అనువాదం ఇది.

### 343. అరుళ్ పురియాదు ఉయిర్ ప్పలి కొడుత్తల్

చెఱలిట్ కొళై పురిందు సేణు వప్పారాగి
అఱివిన్ అరుళ్ పురిందు సాల్లార్- పిఱిదిన్
ఉయిర్ చెగుత్తూన్తుయ్ త్తొళుగుద లోంబార్
తయిర్ సిద్దైత్తు మట్టొన్టడల్.

శరీర తత్వాన్ని తెలుసుకొన్నవారు పెరుగును పెరుగుగానే వుపయోగించుకోవాలి. తెలియనివారు పెరుగును అనేక రకాల వంటకాలతో చేర్చి దాని సహజత్వాన్ని మార్చి వుపయోగించుకుంటారు. ఆవిధంగానే మనసులోని మూఢత్వం వలన మత్తులోపడి, బలి యివ్వడానికి సాహసించి మర్మమైన ఆనందాన్ని పొందుతుంటారు కొందరు. అట్టివారు ఏనాటికి అందరి పట్ల దయగలిగి, మంచిప్రవర్తనతోనుండజాలరు. పరులప్రాణాలను తీసిదానివలన లభించే భోజనాన్ని తింటుంటారు. అట్టి వారి దశ మిక్కిలి నీచమైంది.

#### కరుణాకటాక్షం లేని భూతబలి ఇచ్చుట

తే. గీ. భక్తిచే దేవతా కృపఁ బడయ లేక
జంతుబలి చేసి పొందంగ సాధ్యమగునె
గట్టి పెరుగు మధింపక కాగఁ బెట్టి
వెన్నఁదీయ దలంచుట వెఱ్ఱిగాదె.

భక్తిచే దేవతల కరుణ పొందవచ్చు. ఆవిధంగా కాక జంతువులను బలి ఇచ్చి దయను పొందడం అనేది సాధ్యం కాదు. గట్టి పెరుగును చిలకకుండ కాగపెట్టి వెన్నదీయాలనుకోవడం మూర్ఖత్వం కదా!

విస్తృతంగ చెప్పినమూలంలోని విషయాన్ని సార సంగ్రహంగ లక్ష్య సమన్వయంతో తెలుగులో చెప్పబడింది. సూటిగ సూక్ష్మంగ సంక్షిప్తంగ నున్న స్వతంత్రానువాదమిది. మూలంలోని భావస్పష్టత ఇక్కడ వున్నది.

## 344. నన్మై సెయ్ద వర్కు ఉఱుది సూళ్ దల్

నన్ కొన్టఱి బవర్ నాళ్ కొడు ప్పవర్
క్కొన్నుమ్ ఉఱుదియే సూళ్గ ఎఱిదిరై
చెన్నులామ్ సేర్ప! అదు పోల నీర్ పోయుమ్
ఒన్ఱి రిణ్డామ్ వాణిగ మిల్.

సముద్ర తీర భూముల కధిపతి యగువాడా! విను. తమకు శ్రేయస్సు కలిగించేది వున్నదని తెలిసికొన్నవారు, తమకొక సోలెడు బియ్యమును ఇచ్చిన వాళ్ళకు ఎప్పుడు వాగ్దానం చేసి మాట నిలుపుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇట్టి కృతజ్ఞతా భావం సముద్ర మధ్యకు వెళ్ళి రెండింతలు లాభాన్ని సంపాదించే వ్యాపారంవంటిది కాదు. దాని కంటె మించిన వ్యాపారం ఇది.

### మంచి చేయువానికి వాగ్దానమిచ్చుట

కం. పిడికెడు బియ్యం బాకటి
కిడిన ఘనుని కృతము విస్మరింపని వాడే
జడధిని వర్తకమునని
బ్బడి లాభము పొందనట్టి ప్రాజ్ఞుండరయన్.

ఆకలి సమయంలో పిడికెడు బియ్యమిచ్చిన గొప్పవాని కార్యాన్ని మరచిపోనివాడు,సముద్రంలో వర్తకం చేసి రెండింతలు లాభాలు పొందే వివేక వంతుడు కాడు. అంతకంటే మహనీయుడు.

యధామాతృకం.

## 345. నన్మై సెయ్దవర్ కాయినుమ్ అవరైక్కాయామై

తమనెన్టిరు నాళ్ ఈత్తవ నల్లాల్
నమనెన్ను కాయినుమ్ తాన్కాయాన్ మన్నే
అవనివ నెన్నురై తెళ్ళి మట్టియారే
నమ నెయ్యై నక్కు బవర్.

దేవుని విగ్రహానికి భక్తితో కొందరు నేయిని అభిషేకిస్తారు. పిదప ఏదో ఆపద కలిగిందంటే ఆ దేవునే వాడు వీడు అంటూ నీచంగ పలుకుతు తాము అభిషేకం చేసిన నేయిని నాలుకతో నాకి తీసుకొంటారా? తీసుకోలేరు. ఆవిధంగానే చుట్టంకదా అని రెండు అళాకుల వడ్లను ఇచ్చిన వ్యక్తి అతడు వెళ్ళిపోగానే 'యముడులావచ్చి ప్రాణాలు తీస్తాడుకదా' అని కోపగించుకొన్నప్పటికిని లాభాన్ని పొందిన వ్యక్తి అతనిని కోపించుకోడు.

## మంచి చేసిన వ్యక్తి కోపించుకున్నను అతనిపై కోపమును ప్రదర్శింపకుండుట.

ఉ. కాలమెఱింగి గొప్ప యుపకారమొనర్చెడి ప్రాజ్ఞుడొక్కచో
తూలగనాడె నేనియును దూఱులొనర్చుట పాడికాదు దే
వాలయమందు భక్తుల కహర్నిశలన్ వరమిచ్చు దేవుడే
తైలము నందు మగ్నమగు దానిని నాకెదు మూఢులుందురే.

కాలాన్ని బట్టి ఒకనికి గొప్ప ఉపకారాన్ని చేసే పండితుడు తూలనాడినప్పటికిని అతనిని నిందించడం న్యాయం కాదు. భక్తుల కెల్ల వేళల వరమిచ్చే దేవాలయంలోని దేవుడు తైలధారచే మగ్నమైనప్పుడు ఆ తైలమును నాకే మూఢులెవరైనా వుంటారా?

మూలంలోని భావం రేఖా మాత్రంగ గ్రహింపబడింది. విస్తృత వివరణ అనువాదంలోలేదు. ప్రత్యంగ సమన్వయ ఉపమానంలో కనిపించడం లేదు.

## 346. ఉపకారత్తుక్కు అపకారమ్.

నాడి నమరెన్న నన్గుపుఱన్ తందారై
క్కేడు పిఱరోడు సూళ్దల్ కిళర్ మణి
నీడుకల్ వెఱ్ప! నినై ప్పినై త్తామిరుంద
కోడు కుఱైత్తు విడల్.

అనంత రత్న గర్భిత పర్వత శ్రేణులు గలవాడా! విను. తనకు తానై వచ్చి సహాయం చేసిన వ్యక్తిని సమయం కనిపెట్టి అతని విరోధితో చేయి కలిపి, పొందిన మేలును పూర్తిగ విస్మరించి కీడును తలపెట్టడం గొప్పనేరం. తాను ఎక్కిన కొమ్మ ఇదే కదా అన్న విషయాన్ని గుర్తించకుండ పైన నిలబడి క్రింది కొమ్మను నరకడం వంటిదిది.

## ఉపకారానికి అపకారం

కం. తన బంధువనుచు నుపకృతి
నొనరించిన వాని మఱచి యొండొక్కనితోఁ
జని యుపకృతి సేయునతడు
తన యెక్కిన కొమ్మ ద్రుంచు తామసుడె కదా!

తనకు బంధువు కదా యని ఉపకారం చేసినపుడు అతడన్నిటిని మరచి మరొక వ్యక్తితో చేతులు కలిపి ఇతనికే అపకృతి చేయడం తాను ఎక్కిన కొమ్మను తానే త్రుంచే మూర్ఖుడే కదా!

తమిళంలో భావం విస్తృతంగ నున్నది. అందులో సహాయం చేసిన వాని, విరోధితో చేతులు కలిపి అపకారం చేయడం అని వున్నది. తెలుగులో విరోధి అని కాకుండ వేరొకనితో అని వున్నది.

## 347. నన్మై సెయ్దవర్రై పుఱంకూఱుదల్

పణ్డిన్న రెన్రు తమరైయుమ్ తమ్మైయుమ్
కొణ్డ వగైయాల్ కుత్తై తీర నోక్కియక్కాల్
విణ్డవరో డొన్రిప్పునురైప్పిన్ అప్పాదాలవ్
ఉణ్డవిల్ తీయుడుమాఱు.

బంధు ప్రీతితో తనకు తనను చేరి ఉన్నవారికి సహాయం లభించిన తరువాత ఆ బంధువులతో కలిసి చాలకాలం గడిపి అన్ని విధాల లాభాలను పొందిన తరువాత అతనిని గురించి నీచంగా ప్రచారం చేసి కీడు తలపెట్టడం తానున్న ఇంటికి తానే నిప్పు పెట్టటం వంటిదే.

## మేలు చేసిన వారిని నిందించుట

తే. గీ. తన్నుఁ దనవారిఁ గాపాడుచున్న వాని
వీడి వారి శాత్రవునితో కూడి మేల్మి
మఱచి యెగ్గులు వల్కు దుర్మార్గుడరయఁ
దిన్న యింటికి వాసము లెన్నువాడు.

తన్ను, తన వాళ్ళను కాపాడుతున్న వ్యక్తిని వదిలిపెట్టి అతని శత్రువుతో చేరి చేసిన మేలును మరచి చెడు మాటలను పలికే దుర్మార్గుడు తిన్న యింటి వాసాలు లెక్కపెట్టేవాడే.

తెలుగు జాతీయానికి తగినట్లుగ మార్చడం సముచితంగ నున్నది. మూలంలో లేని 'శత్రువుతో కలిసి' అనేది పూర్వ పద్యంలో నుండి గ్రహింపబడినది. కాబోలు.

## 2. ఉఱ వినర్

## 348. అనుదాబమ్ ఇల్లాదవర్ ఉఱవు.

తమక్కుట్ట తేయాగ తమ్మడైన్దార్ కుట్ట
తెమక్కుట్ట తెన్తుణరా విట్టక్కాల్ ఎన్నామ్?
ఇమై త్తరువి పొన్ వరన్దుమ్ ఈర్ జున్తనాడ!
ఉమిక్కుట్టు కైవరున్ద మాఱు.

పర్వత భూములకధిపతి యగువాడా! విను. మనకు కష్ట దశలో ఆదుకోలేని చుట్టముల వలన ప్రయోజనం లేదు. ఆప్త బంధువుల బాధలను తన బాధలుగా తలచే వాడే ఉత్తముడు. ఆవిధంగా కాక కష్ట దశలో చేయి వదలిపెట్టిన బంధువుని ఆశ్రయించడం ఉముకను దంచడం వంటిదే. ఉముకను దంచడం వలన ప్రయోజనం లేదు. సరికదా! చేతుల బాధయే మిగులుతుంది.

## V - 2. బంధువులు.

## సానుభూతిలేని వారితో బంధుత్వం

మ. తనువారల్ బలు బాములం బడుచు జింతం గుందగాఁ గాంచిని
క్కముగా వారల బాధలన్ దమవిగాఁ గాంచంగలే నట్టిచు
ట్టముతోఁ గూడి మనంగఁ గోరినను కష్టం బొక్కండే శేషమౌ
నుముకం దంచిన నెండమావులకుఁ బర్వల్ వాఱ మేల్గల్గునే?

బంధువులనేక కష్టాలను, అనుభవిస్తున్న బాధలను తమ బాధలుగా తలంచుకోలేని చుట్టాలతో చేరి జీవించాలని కోరడం వలన కష్టాలే మిగులుతాయి. ఇది ఉముకను దంచడం వంటిది. ఎండమావుని చూచి నీళ్ళకై పరుగులెత్తడం వంటిది.

యథా మాతృకం. మూలంలో లేని మరొక ఉపమానం ఇక్కడ చెప్పబడింది.

## 349. ఉఉమ్మై య్యై ఉఉవిన్నర్ తీరావిడత్తు చ్చెయ్యత్తక్కాదు.

చేర్ణ్ణా రొరువరై సేర్ణ్ణొళుగప్పట్టవర్
తీర్ణ్ణారాక్కొణ్ణు తెళియినుమ్- తేర్ణ్ణవర్కు
చ్చెల్లామై కాణాక్కాల్ సెల్లుమ్ వాయ్ ఎన్నుణామ?
ఎల్లాం పొయ్ అట్టుణే వాయ్.

గొప్ప సంపద గలిగిన బంధువు పేదరికంలోని చుట్టాలను ఆదుకొని సహాయం చేయడం కంటె మించిన నీతి మరొకటి లేదు. దానిని తప్పించి అతడు పాటించే నియమాలన్ని నిష్ప్రయోజనాలే. అటువంటి ధనవంతుడైన బంధువుని ఆశ్రయించడం కంటె స్వశక్తిమీద నిలబడడమే మంచిది.

### బంధువుతో గల బంధుత్వాధికారము లేనప్పుడు చేయదగినది

ఉ. చుట్ట మొకండు భాగ్యమున శోభిలు చుండియు నీదు లేమిబోఁ
గొట్టి సుఖంబుఁ గూర్ప మది ఁగోరక యుండిన నేమి వానిపై
రట్టడి సేయ ఁబోకు ముదరంబు నునింప శ్రమంబదేల నీ
పొట్టకు పట్టెడన్నమిల పుట్టిన యప్పుడె పుట్టి యుండదే?

ఒకానొక బంధువు ధన ధాన్యాలతో సుఖిస్తున్నప్పుడు 'అయ్యో! ఈతడు నా దారిద్ర్యాన్ని తీర్చవచ్చును.కదా!' అని బాధపడుతు అతనిని నిందించరాదు. 'నీ పొట్టను నింపుకోడానికి నీకెందుకు శ్రమ. నీవు పుట్టిననాడే పట్టెడన్నం నీకు వ్రాసిపెట్టివుంటుంది కదా!'

చక్కని తెలుగు పద్యాలతో జాతీయతను తెలిపే అనువాదమిది. మూలం కంటె అనువాదంలో భావాకర్షణ వున్నది. ధనవంతుడు దారిద్ర్యంలో ఉన్న బంధువునకు సహాయం చేయాలనే ధర్మం మూలంలోని ప్రధానభావం. తెలుగులో ధనవంతుని ఆశ్రయించి లేదనిపించుకోవడం కంటె స్వశక్తిమీద ఆధారపడడం మంచిది అనే భావానికే ప్రాధాన్యమీయబడింది.

## 350. సుట్టత్తారిలక్కణమ్.

అల్లలొరు వర్కుక్క డ్డైన్ల క్కాల్ మట్టవర్కు
నల్లకిళైకళ్ ఎనప్పడుు వార్-నల్ల
విన్నై మరబిన్ మట్టుతన్నై క్కుమ్ అదువే
మన్నై మరమాయ మరున్ను.

పరులకు కష్టకాలంలో సహాయకులుగ నిలిచి తగిన విధంగా వారిని ఆదరించిన వారు పెరటిలోని మందు చెట్టువంటివారు.

## బంధు లక్షణం

తే. గీ. ఘోర దారిద్ర్య వారాశిఁ గూలి యున్న
వాని దరిఁ జేర్చి కాపాడ వలతి యైన
బంధు వొకడు లభింపఁగల్ప ద్రుమంబు
దనదు పెరటిలో మొలచు విధంబు గాదె.

దారిద్ర్యమనే గొప్ప సముద్రంలో తలమునకలు వేసే బంధువునకు తగిన సహాయం చేసి అతనిని దరిచేర్చ గలిగిన బంధువొక్కడు లభిస్తే చాలు. పెరటిలో కల్పవృక్షం పెరిగినట్లే.

యధా మాతృకం. మూలంలో 'పెరటిలో మొలచిన మందు చెట్టు' అని వుండగ తెలుగులో జాతీయనుడి కారాన్ననుసరించి పెరటిలో కల్పవృక్షం అని వున్నది.

## 351. ఉదవువోర్ ఉఅవినరే

మెయ్యా ఉఅరిఙ్ పిఅర్ పిఅర్క్కుచ్చె య్యదెన్
మై యార్ ఇరుం గూన్దల్ పైన్దొడి! ఎక్కాన్నుమ్
సెయ్యారెనినుమ్ తమర్ సెయ్యర్. పెయ్యుమామ్
పెయ్యాదెనినుమ్ మళై.

నీలకేశీ విను. అన్ని సమయాలలో బంధువులు సహాయం చేయక పోయినా ఆపద సమయంలో తప్పక ఆదుకొంటారు. ఒక కాలంలో వర్షాలు రాకపోయినా తరువాత వచ్చే ఋతువులో తప్పక వస్తుంది.

## సహాయము చేయువారే బంధువులు

తే. గీ. వర్షమెన్నటికైనను వచ్చి చెట్లు
చేమలకు నెల్ల సాయము చేయు కరణి
బంధువొక్కడు ధనికుడై ప్రబలు వాడు
బీద నెన్నటికైన సమాదరించు.

వర్షం వలన చెట్లు చేమలు బాగ పెరుగుతాయి. ఆవిధంగానే ఒక్క బంధువు ధనికుడైతే చాలు బీదవారైన బంధులను ఆదరిస్తాడు

ఇది స్వతంత్ర రచన. ఉపమానం రెండింటను ఒక్కటే. కాని అన్వయ క్రమంలో భేదం ఉన్నది.

## 352. ఉరవిన్ఱ్ పెరియామల్ పొరున్దుదల్

మున్నిన్నారాయినుమ్ మూడమ్ ఇడర్ వన్దాల్
పిన్నిన్నారాగిప్పిరియార్ ఒరుకుడి యార్
పొన్నాచ్చెయినుమ్ పుగా అర్ పునలూర్!
తున్నిన్నా రల్లార్ పిఱర్.

మంచినీటి పారుదల కలిగిన భూములకధిపతి యగువాడా! విను. ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు కారణాంతరంగా విరోధంతో విడిపోయినప్పటికి ఆపత్సమయంలో ఒకరికొకరు ఆశ్రయాన్ని కలిగించుకొంటారే కాని పూర్వవైరుధ్యాన్ని మనస్సులో ఉంచుకొని విడిపోయి ఉండరు. కాని ఇతరులావిధంగా ఉండరు. మంచి సంపదలు గలిగినపుడు ఆప్తులుగా మెలగుచు, అన్ని విధాల సహాయాన్ని పొందుతు ఆపదకాలంలో జారుకుంటారే కాని సహాయం చేయరు. వారంతటి అన్యోన్యమైన కుటుంబ వ్యక్తులు కారుకదా!

### బంధువులు విడిపోవక ఉండే విధం

తే. గీ. ఆపదలు గల్గు వేళలో నాదరించు
వాడె నిజ బంధు వితరుడు కాడుకాడు
పొలముఁ గాపాడునది మంచి వెలుగుకాని
చేని మేసిన వెలుగని చెప్పఁదగునె?

ఆపదలు కలిగినప్పుడు ఆదుకొనే వాడే నిజమైన బంధువు. బంధుత్వం ప్రకటించుకొని దుస్థితి వచ్చేటప్పుడు జారుకునేవాడు బంధువు గానేరడు. పొలాన్నికాపాడి మంచిపంటకు దోహదం చేసేది వెలుగు. చేనును నాశనం చేసే దానిని వెలుగని చెప్పగలమా?

భావ స్పష్టతకోసం నిదర్శనం తెలుగులో వాడబడి మూలంలో ప్రధానవిషయానికున్న విస్తృతి సంక్షేపింపబడింది.

## 353. ఉఱవిన్ఱ్ ఉఱైక్కుమ్ ఉఱుదియైక్కేట్టల్.

ఉళైయ ఉఱైత్తు విడినుమ్ ఉఱుది
కిళైగళ్ వాయ్ క్కేట్పదే నన్ఱే-విళైవయలుళ్
భూమి దిత్తు ప్పుట్కలామ్ పొయ్గై పునలూర
తాయ్ మిదిత్తు ఆగా ముడమ్.

పొలాలలోని మడుగు నీటిలో పువ్వుల సందుల్లో కోలాహలం చేస్తూ తిరుగుతున్న నీటి పక్షులతో కళకళలాడుతున్న భూములకధిపతియగువాడా! విను. తల్లి తొక్కికూనకు కుంటిరావడం లేదు. అవిధంగా అప్త బంధువులు మనస్సుకు బాధ కలిగించేటట్టు ప్రవర్తించినా, దానిని లక్ష్యపెట్టకూడదు. అవసరము కలిగినప్పుడు ఆ బంధువులనే ఆశ్రయించితే వాళ్ళు తప్పక ఆదుకొంటారు.

### బంధువుల నుండి అవసరాలు తీర్చుకొనుట

తే. గీ. తన మేలు కోరు బంధువు
తను దిట్టిన నోర్చుకొనుట ధర్మంబగునె
ట్టన తల్లి కోడి తనపి
ల్లనుద్రొక్కిన కుంటియగునె లంపట పడునే?

తన శ్రేయస్సుకోరే బంధువు తన్ను తిట్టినప్పటికి ఓర్చుకొనడమే ధర్మం. తల్లికోడి త్రొక్కి కోడిపిల్ల కుంటికాదు. దానికి బాధ కలుగదు.

యధా మాతృకం. తెలుగు జాతీయానికి తగినట్లుగ 'తల్లికోడి త్రొక్కి' అని మార్చబడడం సముచితంగా వున్నది.

## 354. ఉఱవిన్ఱ్ సెయ్వదై ఉట్టార్ సెయ్గ

తన్నైమ్మదిత్తు తమ రెన్ఱు కొణ్డక్కాల్
ఎన్న పడినుమ్ అవర్ సెయ్వ సెయ్వదే
ఇన్నొలి వెఱ్పు! ఇడరెన్నై? తన్నూసి
పోంవళి పోగు మిళై

నాదాలు ప్రతిధ్వనించే పర్వత భూములకధిపతియగువాడా! విను. సూది బెజ్జంలో దారం చొచ్చేటట్టుగ బంధువొకడు తన్ను గౌరవించి తమ వ్యక్తిగా

మెలగునప్పుడు ఎంతటి ఆపదలోనైనా సరే ఆ బంధువును అనుసరించడమే ధర్మం. దాని ఫలితమేమైనప్పటికిని సరే.

## బంధువు చేసిన పనులను తాము చేయుట

తే. గీ. బంధువొక్కండు తను నమ్మి పలు విధముల
గారవించిన వాని కిక్కట్టు వేళ\
గూడఁజని వాని బాధఁబోఁగొట్ట వలయు\
సూది తోడను దారంబుఁ జొచ్చునట్లు

ఒక బంధువు తన్ను నమ్మి అనేక విధాలుగా గౌరవిస్తూ మెలగినప్పుడు, ఆ బంధువునకు ఆపద గలిగినట్లయితే అతని తోడనే ఉండి ఆ బాధలను పోగొట్టడమే ధర్మం. సూదిలో దారం వలె మెలగాలి.

యథా మాతృకం. వివరణాత్మకంగ అస్పష్టంగ చెప్పిన భావానికి తెలుగులో సంక్షిప్తంగ స్పష్టంగ చెప్పబడింది.

## 355. నెడునాళ్ సేర్న్దిరుప్పైదలాల్ నేరుమ్ తున్బమ్

కరువినుట్ కొణ్డ కలం దారుమ్ తమ్మోళ్\
ఒరువళి నీడుమ్ ఉఱ్ఱైదలో తుణ్బమ్\
పొరుకడల్ తణ్ సేర్ప! పూందామరై మేల్\
తిరువోడుమ్ ఇన్నాదు తుచ్చు.

సముద్ర తీర ప్రాంతాలకధిపతియగు ఓరాజా! విను! తామర పువ్వులో నిత్యనివాసం చేసే లక్ష్మీదేవితోపాటు చిరకాలం ఉన్నట్లయితే దుఃఖమే కలుగుతుంది. ఒక తల్లి కడుపులో పుట్టి పెరిగిన తోబుట్టువులతో ఒక చోట చాలకాలం ఉన్నట్లయితే మనో వేదనలు కలుగుతాయి. బంధువులతో దూరంగా ఉన్నప్పుడే సుఖముంటుంది.

## దీర్ఘకాలం కలిసి ఉంటే దుఃఖమే కలుగుతుంది

ఉ. నెవ్వగ మాన్ప నేర్పుగల నెచ్చెలి యైనను వాణియైనఁగ్రాం\
బువ్వున నుండు శ్రీయయిన బుట్టిన దాదిగ నొక్క గిన్నెలో\
బువ్వ భుజించు వారయినఁబొంత వసించిన లోకువే కదా!\
దవ్వుల నున్న చుట్టలనె దగ్గఱ వారని లోకులెంచుటల్

మనో వ్యధను తీర్చగలిగే స్నేహితురాలైనా, ఆ సరస్వతీదేవియైనా, తామర పూవులో నివసించే లక్ష్మీదేవియైనా, పుట్టినప్పటినుండి ఒకే గిన్నెలో అన్నం తినేవాళ్ళయినా సమీపంలోనే ఉంటే లోకువైపోతారు. దూరంగా ఉన్న బంధువులనే దగ్గరి చుట్టమని లోకులు భావిస్తారు.

యథాతథానువాదం. మూలంలో సరస్వతీదేవి ప్రసక్తిలేదు. 'బంధువులను దూరంగా ఉంచితేనే విలువలు తెలుస్తాయి అని విధిగా చెప్పిన విషయం తెలుగులో 'దవ్వులనున్న బంధువులవే దగ్గర బంధువులుగ లోకం గుర్తిస్తుందని' అది లోక సహజమని చెప్పబడింది.

## 356. మట్రుత్తారోడు పూటాడలాగాదు

బారదత్తుళ్ళుమ్ పట్టైయందమ్ తాయమా
ఈరైంబదివ్ మరుమ్ పోరెదిర్‌న్ దైవరో
దేదిల రాగి ఇడై విణ్డార్. ఆదలాల్
కాదలోడాడార్ కవఱు.

నూర్గురు ధార్త రాష్ట్రులు బంధువులైన పాండవులతో పాచికలనే జూదమును ఆడి విరోధం తెచ్చి పెట్టుకొని యుద్ధంలో అందరు మరణించారు. కాబట్టి బంధువులతో ఏనాడు కూడ తెలిసి తెలిపి జూదమాడరాదు.

## చుట్టాలతో జూదం తగదు

తే. గీ. ధార్త రాష్ట్రులు నూర్వురు ధూర్తులగుచు
చుట్టములగు నేవురితోడ జూదమాడి
గొప్ప శాత్రవులై యని కూలిరి కద
బంధువులతోడ జూదంబు పాడి యగునె.

దుష్టులైన నూరుమంది కౌరవులు తమచుట్టములైన ఐదుమందితో జూదమాడి శత్రుత్వాన్ని తెచ్చి పెట్టుకొన్నారు. యుద్ధంలో అందరు చనిపోయారు. బంధువులతో జూదం ఆడడం ఏనాటికి తగదు.

# 3. అఱుశ్శైయ్దల్.

## 357. సెల్వర్ అఱుక్షైయ్దు అరుళుడయ రాగుదల్

చిఱువ్దనుగర్ద్నాళ్గుమ్ సెల్వముడయార్
అఱుశ్చై య్దరు ళుడైయ రాదల్- పిఱంగల్
అమ్మై యొడు లేయ్ కలామ్ వెఱ్బు! అదువే
సుమ్మై యోడు మె ల్వై ప్పా మాఱు.

పర్వత భూములలో వెదుళ్ళు ఒకదానితో ఒకటి ఒరసుకొను నట్లుండు గొప్ప పర్వతారణ్యాలకధిపతియగు వాడా! వినుము. మంచి సంపదతో సుఖభోగాలనుభవిస్తూ తనకున్న ధనంతో ఇతరులకు సహాయం చేసి ధర్మాన్ని సంపాదించుకొనే వ్యక్తి ద్రవ్యపుబస్తాపై మేలిమి రత్నాలనుంచుకొని ప్రయాణం చేసేవాడే అవుతాడు.

## V - 3. ధర్మ పద్ధతి

### ధనవంతుడు దానధర్మములు చేసి దైవానుగ్రహమును పొందుట.

తే. గీ. దానధర్మములను చేసి ధన్యుడైన ఘనుడు
కల దైవభక్తియు ఁగలిగి యుంట
కాంచనపుమూట మూపుపై గ్రాలుచుండ
నందు పై రత్నముల సంచియమరుట గద!

గొప్పవాడు దాన ధర్మాలు చేసి ధన్యుడౌతాడు అట్టి వ్యక్తికి దైవభక్తికూడ గలిగిందంటే ఇంకా శ్రేష్టుడౌతాడు. బంగారు మూటను మూపుపై మోయుచున్న వ్యక్తికి దానిపైన రత్నాల సంచి పెట్టినట్లే కదా!

స్వతంత్రానువాదం. భావం మూలంకంటే భిన్నంగ వున్నది. వదాన్యునికి దైవభక్తి గలగడం శ్రేష్టతమం అనే తెలుగు పద్యంలోని భావం తమిళంలో లేదు. మూలం కంటే అనువాదంలో భావౌచిత్యం వున్నది.

## 358. సెయ్దు అఱమే ఎయ్ ప్పినిల్ వైప్పామ్.

నైత్తనై వై ప్పెన్ను ణరజ్కా తామదనై
త్తూయ్త్తు వళంగి- ఇరుపాలుమ్ అత్తల్
త్తుకుప్పళి నోక్కి అఱుక్షైయ్యున్ అష్హదెన్నో
ఎయ్ ప్పినిల్ వైప్పెన్ పదు.

సంపాదించిన సంపదను దాచిపెట్టి తాము ఆపద్సమయంలో ఉపయోగించుకోవచ్చు అనుకోవడం చాల పొరబాటు. ఉన్నంతకాలం ద్రవ్యాన్ని తాము అనుభవిస్తూ అర్హత కలిగిన సరియైన వ్యక్తులకు దానం చేస్తూ రెండువిధాలుగా ఉపయోగించుకోవాలి. అట్టి ధర్మార్జనే ఆపద్సమయంలో ఉపయోగపడుతుంది.

## చేసిన ధర్మమే రక్షణనిచ్చును

చ. కుమతులు శాశ్వతంబనుచు గోతుల యందును పెట్టెలందు వి
త్తము ɩదగదాచి పెట్టి సతతంబు తపింతురు గాని సజ్జనుల్
తమ ధనమస్థిరంబనుచు ɩదాముభుజించి క్షుధార్తి దీర్చియ
ర్థములగు పాత్రలందునిచి రంజిల్లు చుందురు శాశ్వతంబుగన్.

దుర్జనులు సంపదలను శాశ్వతాలని అనుకొని గోతులలోను, పెట్టెలలోను దాచి పెట్టారు. దానిని కాపాడేదానికి సతమతమౌతూ ఉంటారు. సజ్జనులు తమ ద్రవ్యమంత అస్థిరమని తెలిసికొని తాము అనుభవిస్తు, ఆకలిగ నున్నవారికి ఇచ్చి సహాయం చేస్తూ అర్హులైన వారికి దానం చేస్తూ శాశ్వతమైన సంతోషంతో బ్రతుకుతారు.

యధా మాతృకం. మూలభావానికి సంక్షిప్తత అనువాదంలో నున్నది. తమిళంలో నీత్యుపదేశంగ చెప్పిన విషయం తెలుగులో సారాంశంగ చెప్పబడింది.

## 359. అఱుత్తాల్ మఱుమై యిన్బమ్ పెఱుదల్

మల్లఱ్ పెరుంచెల్వమ్ మాణ్డవర్ పెట్టక్కాల్
చెల్వుళియుమ్ ఏమాప్పచ్చెయ్యదామ్ మెల్లియల్
చెత్తేచిన్ తొల్కునుచుప్పినాయ్! పైంగరుంబు
మెత్తిరుందు పాగు సెయల్.

సన్నని నడుముగల ఓ వనితా! విను! మంచి సంపదల నార్జించి సకల భోగభాగ్యాలననుభవించి, సముచితంగా దానధర్మాలు చేసి సుకృతాల ఫలాన్ని పొందుతుంటారు సజ్జనులు. చెఱకులోని రసం మత్తును కలిగించని రీతిగ పాకం పెట్టి బెల్లం చేసి వుపయోగించడం వంటిదే.

## ధర్మము వలన పర సుఖాలను పొందుట

ච. పురుషుడు విత్తవంతుడయి పుట్టును పూర్వకృతంబు చేత ధీ
వరుడగు నేని యర్హులగువారికి దానము చేసి భావిసౌ
కర్యమును బొంది సుస్థిరముగా సునకీర్తి వహించునెట్లనన్
చెఱకు లభింపఁ దద్రసముఁ జేకొని బెల్లము చేయు కైవడిన్.

పూర్వజన్మ సుకృతం చేత పురుషుడు ధనవంతుడుగ జన్మిస్తాడు. మంచి బుద్ధిమంతుడైతే అర్హులైన వారికి దానధర్మాలు చేస్తాడు. ఆగామికాలంలో సకల సౌఖ్యాలను పొంది గొప్పకీర్తి మంతుడు కాగలడు. చెఱకు దొరికిన వెంటనే దాని రసాన్ని తీసి బెల్లం చేయడం వంటిదే.

యథా మాతృకం. 'చెఱకు రసం మత్తును కలిగించనట్లు పాకం పెట్టి బెల్లం చేసినట్లుగ, అనే మూలంలోని విషయం 'సకల భోగభాగ్యాలు మత్తును కలిగించని రీతిగ దానధర్మాలు చేసి' అని సావయవ సమన్వయం కనిపిస్తున్నది. అట్టి విస్తృత వివరణ తెలుగులో లేదు.

### 360. అఱమ్ ఇమ్మై మ్మప్పుగళ్ళుమ్ మఱుమైయిన్ బముమ్ తురుమ్

ఈనులగత్తాయిన్ ఇసైపెఱాఉమ్; అప్పాదిఱం
తేనులగత్తాయిన్ ఇని దదూాఉమ్; తానొరువన్
నాళ్వాయుమ్ నల్ల అఱ్ఱైయ్యా్ఱ్ కిరణ్ణులకుమ్
వేళ్ళాయ కవట్టై నెఱి.

సద్ధర్మ ప్రవర్తకునికి ఈలోకంలో యశస్సు లభిస్తుంది. పరలోక గతుడైనప్పుడు అక్కడ కూడ ధర్మమతనికి సంతోషాన్ని గలిగిస్తుంది. ధర్మాన్ని ఆచరించేవ్యక్తికి బాటసారికి త్రోవలో దొరికే విందు భోజనం వలె రెండు లోకాలలోని సుఖసౌఖ్యాలు లభిస్తాయి.

## ధర్మము ఇహపర సౌఖ్యాలనిస్తుంది

తే. గీ. ఇహమునందున బడయును బహుళ యశము
పరము నందును బడయు సుస్థిర సుఖంబు
నొప్పుల యవస్థఁ బోకార్చు నసఘుడొక్క
కోలచే రెండు బిట్టల కూల్చినట్లు.

ఆప్తబంధువుల ఆపదలను పోగొట్టే ధర్మాత్ముడు ఇహలోకంలో కీర్తిని, పరలోకంలో శాశ్వత సుఖాన్ని పొందగలడు. ఇది ఒక కోలతో రెండు పిట్టలను కూల్చడం వంటిది.

మూలంలో ధర్మ ప్రవర్తకుని లక్షణం చెప్పలేదు. తెలుగులో నిర్వచనమున్నది. అక్కడలేని నిదర్శనం వలన భావ సమన్వయం స్పష్టంగ నున్నది.

## 361. ఇలుక్కు మున్నే అలుక్షైయ్య

మాయ్వదన్ మున్నే వ్గైప్పట్ట నల్ విన్నైయ్యై
ఆయ్వ్విత్తి సెయ్ పాదార్ పిన్నై వళిని నైందు
నోయ్ కాణ్ పొళుదిన్ అలుక్షైయ్యార్ కాణామై
నాయ్ కాణిన్ కల్ కాణావాఱు.

బ్రతికినంత కాలంలోనే తనకు తోచిన దానధర్మాలు సత్కార్యాలు చేయాలి. మరణమాసన్నమైనప్పుడు ధర్మం చేయాలని అనుకొని దానికి తగిన పాత్రులను వెదకినప్పుడు వారు లభింపకపోవచ్చు.' కుక్కను కొట్టాలన్నప్పుడు రాయి దొరకలేదు. రాయి దొరికినప్పుడు కుక్క కనపడలేదు'. అనే సామెత వంటిదే అవుతుంది.

### మరణించే లోపల దానం చేయాలి

ఉ. ధనము గడించి యావెనుక దానము సేయుదునంచు నెంచగా
జనదు ధనంబు చేరుడు నిజంబుగ దానగుణంబు వోవున
య్యనఘుడు దాన మీయ హృదయంబున నెంచ ధనంబు వోవుగు
క్కను గన కల్ల చిక్కదట కల్ల (గనుంగొన కుక్క చిక్కునే.

'ధనార్జన చేసిన తరువాత దానం చేయవచ్చు' అని అనుకోకూడదు. ధనం చేరిన కొలది దానం చేయాలనే మంచిగుణం నశించిపోతుంది. ఒక వేళ అపుణ్యాత్ముడు దాన చేయాలనుకొన్నప్పుడు ధనం లేకపోవచ్చును. ఇది ఏవిధంగా ఉన్నదంటే కుక్క కనిపించినప్పుడు దానిని కొట్టడానికి కల్లకనిపించదు, కల్లదొరికినప్పుడు కుక్క కనిపించదు.

వివరణాత్మకమైన స్వతంత్రానువాదమిది. దానగుణానికి ధనానికి ఉన్న అంతరం చక్కగ వివరింపబడింది. ఇది లోకంలో కనిపించే యధార్థం. మూలంలో బ్రతికినంతలోనే మంచిని చేయాలి అని ఉపదేశాత్మకంగ వున్న విషయానువాదం తెలుగులో

## 362. ఉడైయానై అఱఙ్ఞైయ్యత్తూణ్ణుదల్.

తక్కమిల్ సెయ్గైప్పొరుళ్ పెట్టాల్ అప్పొరుళ్
తొక్కవ్గై యుమ్ ముదలుమ్ అదువానాల్
మిక్కవ్గై యాల్ అఱఙ్ఞైయ్ కెన వెగుడల్
అకారమ్ పాల్ సెరుక్కుమ్ అఱు.

ధర్మమార్గంలో ధనాన్ని ఆర్జించి కూడబెట్టుచు సమయానికి దానాలు చేసే గొప్పవానిచెంత, ఆర్యులు కొందరు చేరి అతని దానగుణాన్ని మరికొంత ప్రోత్సాహ పరచినట్లయితే పాలలో చక్కెరపడినట్లే అవుతుంది కదా!

### సంపదగల వానిని దానం చేయ ప్రోత్సహించుట

తే. గీ. దానమే మూలమగు సంపదలకుననుచు
తెలిసి దానంబు సేయ యత్నించు ఘనుని
చెంత పురికొల్ప నొక్కండు చేరుటరయఁ
బాలలో చక్కెర పడిన భంగి తనరు.

సంపదలన్నింటికి మూలాధారం దానగుణమే. ఈ విషయాన్ని గుర్తించిన గొప్పవాడు దానం చేయడానికి ప్రయత్నిస్తుంటాడు. అట్టి వ్యక్తిని పురికొల్ప నొక్కడు సమీపించినట్లయితే పాలలో చక్కెర పడినట్లే యుంటుంది.

యథా మాతృకం.

## 363. నల్లోర్ మట్టవరై అఱనెఱి ప్పడుత్తల్

ఉలప్పిలు లగత్తు ఉదియ్యై నోక్కి
క్కులై త్తడక్కి నల్లఱమ్ కొళ్ళార్కొళుత్తల్
మలైత్తళ తుణ్ణా క్కుళ్ వియ్యై తాయార్
అలైత్తు ప్పాల్ పెయ్యు విడల్.

ధర్మ న్యాయాలను నీట గలిపి అధర్మ పరులుగ సంచరించే వాళ్ళను బుద్ధిమంతులు ఆర్యులు పిలిచి సద్ధర్మమార్గంలో ప్రవర్తించేటట్లు చేయాలి. అదే వారి కర్తవ్యం. మంకు పట్టుతో పాలు త్రాగకుండా ఏడ్చేబిడ్డను సముదాయించి తల్లి పాలు త్రాగిస్తుంది కదా!

## సజ్జనులు తదితరులను ధర్మ ప్రవర్తకులుగ చేయుట

తే. గీ. ధర్మ మార్గం బెఱుంగకధర్మ వృత్తి
నడచువాని వివేకి సన్మార్గమునకు
లాగి కాపాడు శిశువగ్ని కేగ ( జూచి
తల్లి తిగిచి పొలిచ్చి యోదార్చునట్లు.

ఒకడు ధర్మమార్గాన్ని తెలిసికోలేక అధర్మముగ ప్రవర్తిస్తున్నప్పుడు వివేకజ్ఞానం గలిగిన వాడతనిని మంచి మార్గంలోకి లాగి కాపాడాలి. ఒక బిడ్డనిప్పువైపుకు వెళ్లడాన్ని చూచి తల్లి బిడ్డను లాగి పొలిచ్చి ఓదార్చుతుంది కదా!

మూలంలోని నిదర్శనానికి తెలుగున మరికొంత మెఱుగులు దిద్దబడి సముచిత సమన్వయంగ నున్నది. 'అధర్మం నిప్పు వంటిది'. అనేది ఇందులో కన్పిస్తున్న క్రొత్తదనం' మూలంలో ఈ విషయం లేదు.

## 364. పొరుళై అఱుత్తు ళ్ళైయిల్ చెల్లిడుదల్

అఱఞ్జెయ్యు వఱ్కామ్ అఱవుళి నోక్కి
త్తి అన్దైరిన్దు సెయ్దక్కాల్ సెల్వుళ నన్తామ్
పుఅఞ్జెయ్య చ్చెల్వమ్ పెరుగుమ్ అఅఞ్జెయ్య
అల్లవై నీంగి విడుమ్.

ధనాన్ని ఆర్జించాలంటే దానాలు చేయాలి. దారిద్ర్యం లేకుండ ధనం సమకూడుతుంది. ధర్మాచరణం వలన పూర్వజన్మ పాపాలు పరిహరింప బడుతాయి. దాన ధర్మాల వలన మనిషి పరలోక సుఖాలను పొందగలడు.

## ద్రవ్యాన్ని ధర్మ మార్గములో వినియోగించుట

ఉ. తాను గడించు నర్థమును తంత్రముగ నిధులందు దాచినన్
తాను సుఖించు (దస్కరులు తార్కొనరర్థము వృద్ధియౌ* సదా
దీనత( గుందు నాప్తుల నుదీర్ణ మనంబున గాచునట్టి యా
దాన మఘంబడంచి సుకృతంబును మోక్షమునిచ్చు మిత్రమా!

తాను సంపాదించిన ద్రవ్యాన్ని ఎంతో ఆలోచనతో గొప్పనిధులలో దాచి సమయానికి ఆ సంపదవలన సుఖపడవచ్చును. దొంగలు దొంగిలిస్తారనే భయం ఉండదు. నిధులలో దాచడం వలన అది రోజురోజుకు వడ్డీలతో పెరుగుతుంది.

దారిద్ర్యంలో బాధపడుతున్న ఆప్తులకు దానంచేసి వాళ్ళను రక్షింపవచ్చు. దానగుణం పాపాలను నశింపజేసి సత్కార్యాలను చేయించి మోక్షాన్ని గలిగిస్తుంది.

పద్యంలో రెండు మూడు పాదాలకు ఒక పాఠాంతరమున్నది.

* నుగా

నీనయ మార్గమున్ తెలిసి నిర్ధన వంతులగాచునట్టియా

'ఈ మంచి మార్గాన్ని గుర్తించి ధనంలేని వారిని కాపాడి' అని భావం. ఈ పాఠం కంటే పూర్వ పాఠం సారస్యంగ వున్నది. నిర్ధనులు కూడ ఆప్తులన్నప్పుడే దానం చేయగలం. మూలంలోని భావానికిది ఒక సుదీర్ఘ వ్యాఖ్య. విస్తృతి వలన భావ స్పష్టత వున్నది.

## 365. అట్టున్ తుణైయుమ్ అఱక్షైయ్దల్

తోట్టమ్ అరిదాయ మక్కట్పేఱప్పినాల్
అట్టున్ తుణైయుమ్ అఱక్షైయ్గ మాట్టిన్తి
అఱ్టుమ్ పిణి మువ్పరుం గూట్టడని యైన్దు
తుఙ్జ వరుమే తుయక్కు

మానవ జన్మ మిక్కిలి అరుదైనది. కాబట్టే తోడివాళ్ళకు దేహంలో శక్తిసామర్థ్యాలున్నప్పుడే దాన ధర్మాలు చేయాలి. ముసలితనం రోగం వచ్చినప్పుడు మనస్సుకూడ బలహీనత పొందుతుంది. దానగుణాన్ని గురించిన చింతయే ఉండదు.

## శరీరమున ప్రోత్సాహమున్నప్పుడే ధర్మం చేయాలి

తే. గీ. జరయు రోగంబు మృతయు బీకరముగా గ
శరము వలె వచ్చు చుండుట నరుడెఱింగి
ధర్మమాచరించుట నీతి త్వరితము గను
గోడ యున్నపై చిత్రముల్ కూర్చునట్లు.

శరీరానికి జరారోగాలు చివరికి మరణం అనేవి అనివార్యాలు. ఇవి ఒకదాని తరువాత ఒకటి శరవేగంతో వచ్చి భీతిని గలిగించేటట్లు చుట్టుముట్టుకొంటాయి. ఈ విషయాన్ని తెలిసికొన్న మానవుడు త్వరితంగ నీతిని ధర్మాన్ని ఆచరించాలి. గోడ ఉన్నప్పుడే కదా చిత్రాలు వేయగలం.

మూలంలో కంటె అనువాదంలో భావ స్వాతంత్ర్యమున్నది. చక్కని నిదర్శనంతో భావం అన్వయించబడింది. మూలం కంటే అనువాదం రమ్యతరం.

## 366. ఇడై తవిర్త లిన్ఱి అఱశ్శెయ్దల్

పట్ట వ్వై యాల్ పలరుమ్ వరున్దామల్
కట్టుడై త్తాక్క కరుదియ నల్లఱమ్
ముట్టుడైత్తాక్కి ఇడై తవిర్న్దువీళ్ దలిన్
నట్టు ఊనాదలే నన్ఱు

ధర్మాన్ని ఆచరించేవాడు సక్రమంగ ఎన్ని విఘ్నాలు వచ్చినప్పటికి, వాటిని లెక్కచేయకుండ నిర్వహించాలి. పైరును పెంచేవారు దానిని సమగ్రంగ రక్షించుకోకుండ నాశనం చేయడం కంటె పెంచకుండ ఉండడమే మంచిది.

### ఎడము లేకుండ ధర్మమును నిర్వర్తించవలెను

తే. గీ. ఉత్తముడు ధర్మమును జేయ నుద్యమించి
మధ్య విడువక తీర్చు సమగ్రముగను
కపిలె తోలించి కృషి సేయు కర్షకుండు
పైరు నెట్లైన తివిరి కాపాడునట్లు.

ఉత్తముడు ధర్మాన్ని నిరంతరంగ ఆచరిస్తాడు. ఏ కారణం చేత మధ్యలో దానిని వదిలిపెట్టడు. కపిలె తో నీళ్ళు చేది పైరును కాపాడే రైతు పైరు నెట్లయిన రక్షించుకొంటాడు కదా!

అనువాదంలో నించుక స్వతంత్ర రచన వున్నది. కృషీవలుడు ఉత్తముడు ఇద్దరికి అభేదం.కర్షకుడు కష్టపడి పైరును రక్షించుకొంటాడు. ఉత్తముడు నిరాటంకంగా ధర్మాన్ని రక్షిస్తాడు. సావయవంగ చెప్పిన ''దీపకము'' ఇది. మూలంలో వ్యతిరేకార్థంగ చెప్పబడిన విషయం ఇక్కడ పరిహరింపబడడం మాత్రమే కాక తద్భిన్నంగా నియతార్థంతో సముచితంగా సమన్వయింపబడింది.

## 367. సిలనాళా యినుమ్ సెఱన్ద వలిగళిల్ అరశ్శెయ్దల్

పలనాళుమ్ ఆట్రా రెనినుమ్ అఱత్తై
చ్చిలనాళ్ సెఱన్ద వట్రాల్ సెయ్గ-కలై తాంగి
నైవదు పోలుమ్ నుసుప్పినాయ్! నల్లఱమ్
సెయ్వదు సెయ్యాదు కేళ్.

నెన్నడుము గల వనితా! విను. మంచి అప్పులకంటె కూడ ధర్మము నిన్ను సమయము వచ్చినప్పుడు ఆదుకొని రక్షిస్తుంది. కాబట్టి ధర్మమును ఎప్పుడో ఒకప్పుడైన జీవితకాలంలో తప్పక ఆచరించాలి.

## కొంతకాలమున కైనను మంచి మార్గాన ధర్మాన్ని ఆచరించాలి

తే. గీ. ఒక్కనాడు జీవించిన నుత్తమంపు
ధర్మమును చేసి బ్రదుకుట తగును జగతి
తగిన ధర్మంబు కాపాడు పగిది బంధు
జనులు కాపాడదను సూక్తి వినవె మిత్ర.

కొన్నిరోజులు జీవించినప్పటికి సరే ధర్మమును చేయడమే ఉత్తమమైనది. ధర్మం కాపాడేటట్లు బంధు జనులు కూడ నిన్ను కాపాడరనే సూక్తిని వినలేదా!

యథా మాతృకం.

## 368. పొరుళై క్కరత్తలై విడ అఱక్ష్ణెయ్దల్ నన్ఱు

నోక్కి యిరున్దార్ ఇమైక్కుమ్ అళవిన్ గణ్
నోక్క ప్పడినుమ్ ఉణంగలైప్పుట్ కవరుమ్
పోట్టిప్పు అన్నద్ద కప్పట్ట ఓణ్ పొరుట్కుమ్
కాప్పారిఱ్ పార్పార్ మిగుమ్.

ఎంతో కష్టంతో ఎండబెట్టిన వరుగులను ఒక క్షణం కనురెప్పతిప్పేటంతలో వాటిని పక్షులు హరించుకుపోతాయి. సంపదను జాగ్రత్తగ కాపాడే వ్యక్తి కొంచెం ఏమరుపాటుగ నున్నట్లైతే ఎవరో ఒకరు ఆ సంపదను అపహరించుకుంటారు.

## ద్రవ్యమును వ్యయించుట కంటె దానము చేయుటయే మేలైనది

ఉ. కాచుచునుండ ధాన్యమును గాంచెడి పక్షులు వేనవేలు సం
కోచము వీడి గుంపులుగ కూడి హరించెడి రీతి నర్థమున్
గాచుచు నుండరాదు పలు కాకుల పాలగు గాన లేమి (జే
చాచిన యాశ్రితావళి కొసంగుట యుక్తము కాదె మిత్రమా!

ధాన్యాన్ని ఎంతో జాగ్రత్తగ కాపాడుతున్నప్పటికి ఒక్క క్షణం ఏమరుపాటుగ ఉంటే చాలు వేనకువేలు పక్షులు వాటిని ఎత్తుకొని పోతాయి. అందుకే ద్రవ్యమును జాగ్రత్తగ కాపాడినప్పటికిని పలువురు కాకులవలె అపహరిస్తారు. దారిద్ర్యం బాధచే చేతులు చాచిన వారికి దానం చేయడమే యుక్త ధర్మం.

మూలం కంటే భావ విస్తృతి వున్నది. దాన విశేషం చెప్పబడింది. అక్కడ వరుగులు అని వుండగ ఇక్కడ ధాన్యము అని ఉన్నది.

## 369. పొరుళై ప్పోట్రాదు తక్క వళియిల్ అఱఞ్జెయ్దల్

ఇట్రియమ్మై యా ఇరుముదు మక్కళై
ప్పాట్రినమ్మై కణ్డుమ్ పొరుళ్ పొరుళాక్కొళ్ళవో
ఒన్డుమ్ వగైయాన్ అఱఞ్జెయ్గ ఊర్దురుళిన్
కున్డ్రు వళి యడుప్పదిల్.

మన జననానికి కారకులైన తల్లిదండ్రులు మనలను వదిలి శాశ్వతంగ కన్ను మూయుచున్నప్పుడు కూడ ''ఈప్రపంచంలో ఏది శాశ్వతంకాదు.'' అనే సత్యాన్ని గ్రహించలేని అవివేకులుంటారా? కాబట్టి ఆర్జించిన ద్రవ్యాన్ని దానధర్మాలు చేస్తూ కాలం గడపడమే బుద్ధిమంతుని పని. కొండమీద నుంచి దొరిలిపడుతున్న బండరాళ్ళను ఎవరైన ఆపగలరా? మృత్యువు కూడ అటువంటిదే

### ద్రవ్యమును లెక్కచేయకుండ మంచిమార్గంలో ధర్మము చేయవలెను

చ. దొరకొను నర్థ మెవ్వరికి తోడ్పడ నేరదు తల్లిదండ్రులన్
మరణపు వేళ నడ్డుపడి మార్కొని మిత్తి ని మాన్పనేరద
స్థిరమగు నట్టి యర్థమును దీనులకిచ్చి తరించుటొప్పదే
దొరలుచు జాఱు కొండలను దోయుటఁబట్టిన నిల్వ నేర్చునే.

సంపద వలన అన్నింటిని సాధింపలేము. ఎవరికి అది తోడ్పడదు. తల్లిదండ్రులకు మరణ మాసన్నమైనప్పుడు ద్రవ్యాన్ని అడ్డుపెట్టివాళ్లను మృత్యువు బారినుండి కాపాడలేము. కాబట్టి అశాశ్వత మైన సంపదను బీదల కిచ్చి తరించడమే కర్తవ్యం. దొరలుచు పడుతున్న కొండరాళ్ళను రెండు చేతులతో పట్టి ఆపగలమా?

భావంలో కొంత స్వాతంత్ర్యాన్ని పాటించి మార్పు చేయబడిన అనువాదం. ద్రవ్యం వలన మరణాన్ని దాటలేము అనే ఒక అమూల్య యథార్థం ఇక్కడ చెప్పబడింది. ఇది అమూలకం. అదేవిధంగా దొరులుతున్న గండశిలలను దోయిట పట్టడం అనేది సమగ్రమైన అర్థాంతర న్యాసం. మూలంలో 'దోయిట' అనేది లేదు. ఈ రెండు విషయాలలో మూలం కన్న అనువాదంలోని భావం చక్కగ నున్నది.

## 370. అరుళొడు పడాద అఱమ్

అట్పాగ నోక్కి అఱత్తిఱ్ కరుళుడైమై
ముట్ట అఱిన్దార్ ముదలఱిన్దార్. తెట్ట
ముదల్ విట్ట హ్యతొళి న్దార్ ఓమ్బావొళుక్కం
ముయల్ విట్టు క్కాకై తినల్.

దానశీలునికి మూలాధారమైనది పరుల యందు మనం ప్రదర్శించే ప్రేమ, దయ అనేవి. సజ్జనుడు ఈ విషయాలను గుర్తించుకొని సంస్కారవంతుడుగ ప్రవర్తిస్తాడు. ఆ విధంగా కాకుండ సంరక్షణలేని దానశీలాన్ని ఎవ్వరు అంగీకరించరు. చేతులలో వున్న కుందేటిని జాఱ విడిచి కాకి మాంసాన్ని ఎవ్వరు కోరుకొనరు కదా!

### దయా రహితమైన దానం.

ఉ. గాటపు (బ్రేమయొక్కటె నిగారపు ధర్మపురాచ బాటయున్
మాట నెఱింగి చేయుదురు మాన్యులు ప్రేమ విహీన ధర్మమె
చ్చోటను చెల్లదంచును విశుద్ధ గుణుల్ నిరసింతు రెప్డుకుం
దేటిని వీడి కాకమును దిన్న ఖలుంగని మెత్తురే జనుల్.

గొప్పవారు, గాఢమైన ప్రేమతో కూడినదే ధర్మానికి రాచబాట అవుతుందనే విషయాన్ని తెలిసికొని తత్ప్రకారంగ ఆచరిస్తారు. గుణవంతులు ఎవ్వరు కూడ ప్రేమలేని ధర్మాన్ని అంగీకరించరు. కుందేటిని వదిలిపెట్టి కాకి మాంసాన్ని తినే నీచుని లోకం మెచ్చుకోదు కదా!

ప్రధాన విషయాంశం తెలుగులో గ్రహించబడినప్పటికిని మూలంలో వున్న సమగ్ర స్పష్టత ఇందు కనిపించడం లేదు.

## 371. అఱనెఱియిలుమ్ తవనెఱియిలుమ్ పడి ట్టొలుక్కమ్

ఇమ్మైమ్మై త్తవముమ్ అఱముమ్ ఎన్నవి సణ్డుమ్
తమ్మైమ్మై యుడైయార్ అవట్రైచ్చెల మొళుగల్
ఇమ్మైమ్మై ప్పుళి యేయు మత్తి మఱుమ్మై యుమ్
తమ్మైమ్మై త్తామ్ ఆర్క్కం కయిఱు

ధర్మాన్ని, తపస్సును సక్రమంగ ఆచరించాలి. ఆవిధంగా కాకుండ అవినీతితో వాటిని కొనసాగించే వ్యక్తి లోకంలో నిందింపబడుతాడు. పరలోకంలో నరకం ప్రాప్తిస్తుంది. అక్రమంగ వీటిని ఆచరించేవాడు తన్ను తాను బంధించుకోవడానికి త్రాటిని తెచ్చుకోవడమే అవుతుంది.

## ధర్మము తపస్సు నీతిమార్గమును తప్పరాదు

తే. గీ. ధర్మ మిహమున దోడ్పడు తపము తోడ
పడును పరమున నీ రెంటి విడుచువాడు
రెంటిని చెడ్డరేవడై రిత్తవోవు
కోల విడిచిన కూర్మంబు వోలె మిత్ర.

ఇహలోకానికి ధర్మం పరలోకానికి తపస్సు తోడ్పడుతాయి. ఈ రెండింటిని విడిచిపెట్టినవాడు రెంటికి చెడ్డ రేవడై అప్రయోజకుడౌతాడు. కోలను విడిచి పెట్టిన కూర్మం వంటివాడే.

మూలంలో ఉన్న భావ స్పష్టత తెలుగులో లేదు. జాతీయ ప్రయోగం వలన భావ స్పష్టత లోపించింది- 'కోల విడిచిన కూర్మంబు వోలె' అనుటలోని సమన్వయం అసమగ్రం.

## 4- ఈగై

## 372. సిఱియపొరుళ్ కొడుత్తు పెరియపేఱు పెఱుదల్

చిఱియ పొరుళ్ కొడుత్తు చ్చెయ్ద విన్నై యాల్
పెరియ పొరుళ్ కరుదు వారే- విరిపూ
విరా అయ్ పున్నలూర! వేణ్డెయిరై యిట్టు
వరా అ అల్ వాంగు బవర్.

నీటి ప్రవాహంలో రంగురంగుల పూలరేకులన్నీ గుంపులుగ తేలుతూ కంటికింపుగ ఉన్న స్థలాలకధిపతి యగువాడా! విను. పరలోకంలో అనల్పసుఖాలను అనుభవించడానికి మనిషి ఈ లోకంలో స్వల్ప దానాలు చేస్తుంటాడు. పెద్ద చేపను పట్టడానికి చిన్న చేపలను ఎరగ పెట్టడం వంటిదే.

## V - 4. ఈవి

### చిన్న వస్తువులనిచ్చి గొప్ప వానిని గ్రహించుట

తే. గీ. కొంత వెదజల్లి మిగులఁగైకొనును రైతు
దాత బీదలకొక్కింత ప్రీతి నిచ్చి
భావి నెక్కుడు సుఖములు బడయు బెస్త
యెఱ్ఱఁజూపించి బేడిస నీడ్చునట్లు

రైతు విత్తనాలల్లో కొంత వెదజల్లి తక్కినవి దాచుకొంటాడు. దానం చేసేవాడు బీదలకు కొంత ద్రవ్యాన్ని ఇచ్చి భవిష్యత్తులో సుఖాన్ని పొందుతుంటాడు. బెస్తవాడు ఎరను జూపించి పెద్ద చేపల్ని లాగడం వంటిదే.

మూలంలో లేని మరొక ఉపమానం ఇందులో చెప్పబడింది. భావం స్పష్టంగ వ్యక్తీకరింపబడివున్నది.

### 373. పుఱియ వర్కిదల్.

కరప్పుడయార్ వైత్త కడైయుమ్ ఉదవా;
తురప్పుడై మన్నర్ క్కేతుప్పురవ తల్లాల్
నిరప్పిడుంబై మిక్కార్కు దవ ఓన్ ఱీదల్
కరత్తిడై ప్పెయ్ద పెయల్.

సంపాదించిన ధనాన్ని నిక్షిప్తంగ దాచినట్లైతే అది అతని అంత్య క్రియలకు కూడ ఉపయోగపడదు. ఎవరో ఒకరు ద్రవ్యాన్ని వెదకి తీసినపుడు అది రాజుకు సొంత మగును. కావున ఉన్నంత కాలంలో దీనులకు సహాయంచేసినట్లయితే ఎడారిలో వర్షంలాగ సంతోషాన్ని కలిగిస్తుంది.

### అర్హులైన వారికి దానమిచ్చుట.

తే. గీ. కూర్చిన ధనంబు చేరును కువలి యేశు
తుదకుఁదన యంత్యమున గూడ తోడుపడదు.
గాన దీనుల రక్షింప గడగ వలయు
వాడిన పయిరు బైబడు వాన పగిది.

చేర్చిపెట్టుకున్న ధనం చివరకు ప్రభువునకు చేరుతుంది. తన అంత్యక్రియలకు కూడ ఉపయోగపడదు. కాబట్టి దీనులకు సహాయం చేసినట్లయితే ఎండిన పైరుపైబడిన వానవలె ఉపయోగకరంగా ఉంటుంది.

మూలంలో కంటె ఇంచుక మార్పుతో చెప్పిన అర్థాంతర న్యాసం సముచితంగ ఉన్నది. భావ స్పష్టతకిది మరికొంత సహాయకారి.

## 374. పాత్తిర మఱిన్ను కొడుత్తల్

పల్లాణ్ణు మీణ్డేప్పళి దాయ్ క్కిడన్దదు
వల్లాన్ తెరిన్ను వళంగుకాల్-వల్లే
వుళనెడిదు కొణ్ణతఱా అతఱుమో
కుళనెడిదు కొణ్ణదునీర్

నీళ్ళు ఇంకని తటాకంలో నుంచి కొంచెం నీటిని తీసుకొంటే తటాకంలో నీళ్ళు తగ్గిపోవు. తరతరాలుగ చేర్చిపెట్టిన సంపదలో నుంచి ఒక వదాన్యుడు అర్హులైన దీనులకు కొంత దానం చేయడం చేత ఆ ఆస్తి కరిగిపోదుకదా!

### పాత్ర నెఱిగి దానం చేయుట

ఉ. దండిగ (జేర్చినట్టి ధన దాన్యములా(శిత కోటికిచ్చినన్
గొండొక యేని వెర్తి సమకూడదు మేలిమికల్గు నెట్లనన్
నిండు తటాకతోయమవనింగల వాడిన చేల మీదికిన్
మెండుగ ( బాఱ ( జేసిన నమేయ ఫలంబు లభించునట్లుగన్

నిండుగ చేర్చి పెట్టిన ధన ధాన్యాలను తమ్ము ఆ(శయించిన వారికి కొంత యిచ్చినంత మా(తం చేత తమ ఆస్తికి తరుగురాదు. నీటితో నిండుగ నున్న తటాకంలోని నీటిని వాడిన పైరుల వైపు (తిప్పడం చేత సమృద్ధిగ పంట లభిస్తుంది కదా!

అర్థాంతర న్యాసాన్ని అన్వయించడంలో తెలుగులో చిరు మార్పు ఉన్నది. ఇది ఔచిత్య స్ఫోరకం. భావ సమన్వయం.

## 375. కుఱిప్పు ఱిన్ను కొడుత్తల్

నినై త్త తిదువెత్త నీర్మై యై నోక్కి
మనత్తత ఱిన్దివార్ మాణ్డార్-పునత్త
కుడి శై యి రట్టుమ్ కుళిర్ వరైనాడ!
కడిశైయిల్ కల్లిడు వారిల్

చల్లని నీటి ప్రవాహాలున్న తీర ప్రాంతాల కధిపతి యగువాడా! విను. బిచ్చగాని చిప్పలో రాయిని వేసే మూర్ఖు లెవ్వరూ ఉండరు. గొప్పవారు తమ్ము ఆశ్రయించిన వారి మనోగత భావాలను గుర్తించి వారి మనోభీష్టానికి తగిన రీతిగ దాన ధర్మాలు చేస్తుంటారు.

## సంకేతమును తెలిసికొని దానమిచ్చుట.

తే. గీ. ఇంగిత జ్ఞానమున నర్థి హృదయ మెఱిగి
కోరికలు తీర్చు చుండును గొప్పవాడు
పేద యాకలితో నిల్చి వేడ వాని
పాత్రలో ఱాలు ఱువ్వును పాపగుణుడు.

తన్ను ఆశ్రయించే వ్యక్తి కోరికను తెలిసికొని దానికి తగినట్లు ఆతని కోరికలను తీరుస్తుంటాడు గొప్పవాడు. పేదవాడు ఆకలితో అడిగినప్పుడు అతని చిప్పలో రాయిని రువ్వేవాడు పాపాత్ముడే కదా!

తెలుగులో సమన్వయం సమగ్రంగ విశదీకరింపబడింది. కాబట్టి మూలం కంటె స్పష్టంగా భావ వ్యక్తీకరణ వున్నది.

## 376. పిఅర్ తున్బమ్ నీక్క వల్లవర్

కూఉయ్కొడుప్ప తొట్టిల్లె నిముమ్ సార్ప్పిర్క
త్తూ ఉయ్ప యిన్తారే తున్బన్ తుడైక్కిఱ్పార్
వాయ్పుత్తాన్ వాడియకణ్ణుమ్ పెరుంకుదిరై
యాప్పుళ్వేఱాగి విడుమ్.

ఎంతో కష్టపడి పనిచేసిన గుర్రం చివరి దశలో కూడ యజమానికి ఎదో ఒక పని దాని శక్తి కొలది చేస్తుంది. తాను లేమిలో బాధ పడినప్పటికి వదాన్యుడైనవాడు ఆశ్రయించిన వారికి సహాయపడుతుంటాడు.

## పరుల కష్టములను నివర్తి చేయు ధార్మికుడు.

చ. సకల ధనంబు బీదల కొసంగుడు లేమిని గుందు దాతయిం
టికి నొక పేదరాగ ( గరుణించి యభీష్టముదీర్ప ( జూచు వా
ర్థకమున బక్క చిక్కిన తురంగము స్వారికి వాడుకైన నో
టికి ఖలినంబు వేయుడు వడిన్ బరువెత్త* నుపక్రమింపదే.

తన దగ్గరున్న సంపదనంత పేదవారలకిచ్చి వేసి లేమిచే బాధపడుతున్న ఒక దాత యింటికి పేదవాడు వచ్చి యాచించినప్పుడు దాత అతని గుణాన్ని మార్చుకొనడు. అతని దగ్గర ఉన్న దానితో వచ్చిన వానికి ఇచ్చి వాని కోరికను తీర్చ ప్రయత్నిస్తాడు. స్వారీకి వాడుకైన గుర్రం ముసలితనంతో బక్క చిక్కినప్పటికి దానికి మేత సరిగా పెట్టి పోషించినట్లయితే పరుగెత్తడానికి సిద్ధపడుతుంది కదా!

* గడంగుకైవడిన్ అనేది పాఠాంతరం.

యథా మాతృకం.

## 377. ఏళై గలుక్కు కొడుత్తు ఏళైయా వదిల్లై

అడుత్తోన్ని. రన్దార్ క్కొట్టీ. న్దా రైక్కొణ్డార్
పడుత్తేళై. యామెన్రు పోగిన్రుమ్ పోగ
అడుత్తేఅల్.ఐంబాలాయ్! యావర్క్కే యాన్రుమ్
కొడుత్తేళై. యాయినార్ ఇల్!

ఓ అలికులవేణీ! ఈ విషయాన్ని శ్రద్ధగావిను. యాచకుడొకడేదో వస్తువును కోరి దాతను యాచించి, ఆ వస్తువును పొందిన తరువాత ఆదాత చాల బీదవాడని ప్రచారం చేస్తూ తిరగడం వలన దాతకు ఎట్టి నష్టము రాదు. ఒకరికొక వస్తువును దానం చేయడం వలన దాత ఎప్పటికి దరిద్రుడు కాడు కదా!

### బీదవాడికి దానం చేసే దాని వలన
### దాత ఎప్పటికి బీదవాడు కాడు.

తే.గీ. అర్థి దాతన్గని పేదయని హసింప
సరకు గొనక వదాన్యుడు శక్తి కొలది
యర్థుల కొసంగి వారల యార్తి దీర్చు
వాన చినుకుల నరికట్టు *వాడు గలడె.

* వశమె భువిని పాఠాంతరం.

అర్థించే వాడొక దాతను చూచి వీడు చాల పేదవాడు అని పరిహాసం చేసినప్పుడు కూడ దాన్ని లెక్కపెట్టకుండ దాత తన శక్తి కొలది యాచకుల కిస్తూ వారి బాధలను తీర్చగలడు. వాన చినుకులను నిలపడం ఎవరికి సాధ్యం కాదు కదా!

వాడు గలడె అను పాఠం గ్రహింపబడింది.

ఇంచుక మార్పుతో ఉన్న అనువాదమిది.

మూలంలో దానం తీసుకొన్నవాడే పరిహాసం చేసినప్పుడు అని ఉన్నది. ఆభావం ఇక్కడ పరిహసింపబడింది. తద్భిన్నంగా యాచకుడొకడు అని మాత్రం చెప్పబడింది. వదాన్యుని దాన గుణాన్ని ఎవ్వరు ఆపలేరు అని చెప్పడానికి తెలుగులో చక్కని ఉపమానం వున్నది. తమిళం కంటె తెలుగులో భావ స్పష్టత సమగ్రం.

## 378. కొడుక్క కొడుక్క చ్చెల్వమ్ పెరుగుం.

ఇరప్ప వర్క్కియక్కుఱైపడు మెన్ఱెణ్ణే
క్కరప్పర ర్కణ్ణఱియార్ కొల్లో? - పరప్పి
ట్టుఱైత్తోణి నిన్ఱులామ్ తూంగు నీర్ చ్చేర్ప
ఇఱైత్తోఱుమ్ ఊఱుంగిణఱు.

ఎన్నో ఓడలు రేవులకు వచ్చే సముద్రతీర భూములకధిపతి! విను. ఒక వస్తువును ఇంకొకనికి దానం చేసినంత మాత్రం చేత, దాతకు ఏనాటికి దరిద్రం సంభవింపదు. బావిలోని నీటిని చేదిన కొలది ఊట ఊరుతూనే ఉంటుంది కదా!

### ఇచ్చిన కొలది సంపద పెరుగును.

కం. యాచకుల కొసంగుట చే
దాచిన అర్థంబు కొంత తఱుగునని మదిన్
యోచించు వాడెఱుంగ డొ
పాచని యెడ నూతి నీరు పాడగుననుచున్.

తాను దాచిన ధనాన్ని యాచకుల కివ్వడం చేత తరిగిపోతుందేమో అని ఆలోచించే వ్యక్తికి నూతి నీటిని తోడకుండ ఉంటే ఆనీరు పాడైపోతుందనేది తెలియదా?

యధా మాతృకం.

తెలుగున 'పాచని యెడ' అనేది విశేష ప్రయోగం.

ప్రాసస్థానం. తమిళంలో 'పాయచ్చుల్' అంటే 'నీటి మడిత్రిప్పుట' అని అర్థం ఉన్నది.

## 379. కొడై యళవుకొడుప్పోరుడైయ చీర్మైయిన్ అళవే

ఇరవలర్ తమ్ వరిసైయెన్బార్ మడవార్
కరవలరాయ్‌క్కైక్క వణ్మై పూణ్డ-పురవలర్
చీర్ వరైయ వాగుమామ్ సెయ్‌గ్గై చిఱన్దైనెత్తుమ్
నీర్ వరైయ వానీర్ మలర్.

దానమనేది యాచకుడు గ్రహించే ద్రవ్యాన్ని బట్టి ఉండదు. వదాన్యుని దాన శీలతను బట్టియే వుంటుంది . నీటిని బట్టి కదా అందులోని పువ్వులు వికసిస్తాయి.

### దానమును బట్టి వదాన్యుని గుణముండును.

తే. గీ. ఈవి (గని యర్థి అర్హత యెఱుగరాదు.
దాన దాత గుణము యోగ్యతయును తెలియు
దాత గుణము కొలది యీవి తనరుచుండు
నీరు కొలది తామర యను నీతి వినమె.

ఇచ్చిన ద్రవ్యాన్ని బట్టి యాచకుని యోగ్యతను తెలుసుకోలేము. దాత గుణం తెలిసికోవచ్చు. దాత గుణాన్ని అనుసరించే దానముంటుంది. 'నీటి కొలది తామర' అనేది ప్రకృతి సహజం కదా!

యధామాతృకం. మూలంలో దాత గుణాన్ని ఆశ్రయించే దానముంటుంది అనే విషయం తర్కసమ్మతంగా చెప్పబడింది.

## 380. సేరన్ కుట్టు వన్కుడై యకొడై

తొడుత్త పెరుంపులవన్ సోఱ్ కుఱై తీర
అడుత్తా ఎన్రాట్కు వాళియరో ఎన్రాన్
తొడుత్తిన్న రెన్నలో వేణ్డా, కొడుప్పవర్
తామఱి వార్ తఙ్జీరళవు.

కుట్టాన్ అనే చేర రాజును గురించి గౌతముడనే మహాకవి స్తుతి గీతాలాపనాలపించాడట. అందులో తనకు తన వాళ్లందరికి స్వర్గసుఖాలను గలిగించాలని వేడుకొన్నాడు. రాజు ఆవిషయాన్ని గుర్తించి స్వర్గప్రాప్తిని కలిగించే మహా యాగాన్ని చేసి అతని అభీష్టాన్ని సిద్ధింపజేశాడు. దానమనేది యాచకుని లేమిని తెలియజేయడం కంటె దాత ఉత్కృష్ట గుణాన్ని తెలుపుతుంది కదా!

## చేర రాజు కుట్టాన్ దాన శీలత.

 మ. సుమతుల్ మెచ్చెడి చేరరాజు గుణమున్ స్తోత్రంబు గావించి గా
తము దర్ధాంగిని గూడి స్వర్గమును బొందన్ గోరను ప్రాంగి చే
రమహీశుండు దశా ధ్వరంబులను నిర్వర్తించి చేర్పింపడే
తమ కర్తవ్యము ( దామెఱుంగుదురు గా పెద్ద లెల్లప్పుడున్.

బుద్ధిమంతులందరు మెచ్చుకొనే రీతిగ మంచిగుణ గణాలు గల చేర రాజును గౌతముడనే కవి ఎంతగానో ప్రస్తుతించాడు. తన అర్ధాంగితో కూడ స్వర్గప్రాప్తి తనకు గలిగించాలని రాజును అర్థించాడట. రాజు కూడ పది యాగాలు చేసి అతని కోరికను నెరవేర్చాడట. మహనీయులెల్లప్పుడు వారి కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుంటారు కదా!

యధా మాతృకం. మూలంలో గౌతముడు తన వారితో కూడ అని ఉండగ తెలుగులో అర్ధాంగితో అని మార్చబడింది. చేర రాజు కథా విశేషం తెలుగులో చెప్పబడలేదు.

## 381. పారి మగళుడైయ కొడై

మారియొన్ఱిన్ఱి వరన్డిరుంద కాలత్తుమ్
పారి మడమగళ్ పాణ్మగఱ్కు - నీరులైయుళ్
పొన్తిఅన్దు కొణ్డు పుగావాగ నల్తినాళ్
ఒన్ఱా మున్ఱిలో ఇల్.

తగిన సమయానికి వర్షం లేకపోవడం వలన కలిగిన కాటకంతో దేశమంతా బాధపడుతున్న కాలంలో పారి మహారాజు కూతురు ఆకలితో వచ్చిన బాణునకు అన్నపు ఎసరులో బంగారు గింజలు వేసి వడ్డించింది కదా! కష్టాలు లేని జీవితం ఉండదు.

### పారి మహారాజు కూతురు దానగుణం

ఉ. పంటలు లేని కాలమున బారి నృపాల తనూజ జేరియా
కొంటిని బువ్వ ( బెట్టుమని కోరిన బీదను గాంచి సాధ్వివా
ల్గంటి ప్రభావశక్తి (గనకంబును వండి యిడంగ లేదెయిం
టింటను మట్టి పొయ్యియని యెల్లరు పల్కుట న్యాయమే కదా!

పంటలు పండని కాలంలో బీదవాళ్ళు ఆకలికి అలమటించినప్పుడు పారిమహారాజు కూతురు తన మహిమతో బంగారును వండి అన్నంగ వడ్డించింది కదా! ఇంటింటికి మట్టి పొయ్యే అనేది ఈనాటి మాట కాదు. ఎవరి కష్టాలు వారికి తప్పవు.

యథా మాతృకం. మూలంలో పారి కుమార్తె మహిమచే బంగారాన్ని అన్నంగా వండిందనే విషయం లేదు. అందులో బాణుడు ఆకలితో వచ్చినప్పుడని ఉన్నది. ఇక్కడ పేదవాళ్ళు అని ఉన్నది. మూలంలో లేని జాతీయత సమన్వయింపబడింది. భావ స్పష్టత వ్యక్తీకరింపబడింది.

## 382. వళ్ళన్మై

ఎట్టార్‌కట్ కెల్లామ్ ఇసై నిఱ్పత్తాముడైయ
మట్టార్ కొడుత్తిరుప్ప వళ్ళన్మై- మట్టాసై
మణ్ణగట్టిక్కోళ్ గిఱ్కుమ్ ఆట్టలార్ క్కెన్నరితామ్
పెణ్ పెఱ్ఱాన్ అఱ్ఱాన్ ఇళ్ళవు.

పేరుప్రసిద్ధిని పొందే రీతిగ తన ద్రవ్యాన్ని ఇతరులకు దానం చేయడమే వదాన్యుని లక్షణం. దానినే దాన గుణమని పేర్కొంటారు. శత్రురాజ్యాలను జయించి తన రాజ్యంలో కలుపుకొనే వీర పురుషునకు ఏది సాధ్యం కాదు? ఒక యువతిని తన కూతురు గానో భార్య గానో గ్రహించినప్పుడు వారి కోసం ద్రవ్యాన్ని వ్యయించడానికి వెనుకంజ వేయడు.

### దానగుణం

చ. కలధనమెల్ల బీదలను గావగనిచ్చి వదాన్యుడౌనుని
శ్చల మతి నిల్చి యుద్ధమున శాత్రవులన్ బరిమార్చివీరుడౌ
గలిమిగలట్టి సుందరిని గైకొని భూపుడదృష్టవంతుడౌ
నిలనివి మూడె రాజులకు నింపెసలారు యశంబు కూర్చెడిన్.

తన సంపదలను దానం చేసినవాడు దాత అనిపించుకొంటాడు. యుద్ధంలో శత్రు సంహారం చేసినప్పుడు వాడు మహావీరుడు. సంపదలు గల ఒక సుందరిని గ్రహించినప్పుడు ఆరాజు అదృష్టవంతుడు. రాజుకు ఈ మూడు గుణాలే యశస్సును గలిగిస్తాయి.

స్వతంత్రానువాదం. మూలంలోని విషయానికిది సార సంగ్రహ రచన. విస్పష్టం చేయడం కొరకు ప్రధాన భావానికి మెరుగులు దిద్ది ఔచితీ స్ఫోరకం గావించిన రచనయిది-

## 383. ఇసై నోక్కి ఈదలిన్ పయన్

పయనోక్కా దాట్టవుమ్ పాత్తఱివాన్ఱిన్ఱి
ఇసై నోక్కి ఈగిన్ఱా ర్గై-వయమావ్పోల్
ఆలిత్తు ప్పాయుమ్ అలైకడట్టణ్ సేర్ప!
కూలి క్కు చ్చెయ్ తుణ్ణమ్ ఆఱు.

గుఱ్ఱపు పరుగులు లాగ ఎత్తైన తరంగాలు గలిగి చల్లని సముద్ర తీర ప్రాంతాల కధిపతి యగువాడా! మూర్ఖుడు రాబోయే ఫలితాలను గురించి ఆలోచించకుండా పేరు ప్రతిష్ఠల కోసం విరాళాలు ఇస్తూ దానం చేస్తుంటాడు. ఇటువంటి దానం వలన ప్రయోజనం లేదు. కూలి కోసం పనులు చేయడం వంటిదే ఇది. కూలి దొరుకుతుంది కాబట్టి ఏ పనైనా సాహసించి చేయగలడు కదా! పేరుకోసం ఎవరికైన దేన్నయినా దానం చేయగలడు. ఇది మూర్ఖ లక్షణం.

### పేరు కోసం చేసే దాన ఫలం.

ఉ. బాలిశుడీవి చేత మఱుబామున గల్గు సుఖంబెఱుంగ గాఁ
జాలడు గావి దానమున సన్నుతి సేయును లోకమంచును
ద్వేలముగ నపాత్రులకు విత్తము వ్యర్థము సేయు వాడ హో
కూలికి బెల్లముం దినగ ఁ గోరెడి కూళయ కాదె యారయన్.

దానం చేయడం చేత మరుజన్మలో సుఖం లభిస్తుందనే విషయాన్ని మూర్ఖుడు తెలిసికోలేడు. కాని దానం వలన లోకంలో గొప్ప పొగడ్తలను పొందవచ్చని, అపాత్ర దానం చేస్తుంటాడు. దీనివలన సంపద వ్యర్థమౌతుంది. కూలికి బెల్లం తినే మూర్ఖుని వంటివాడే వీడు.

మూలం కంటె సవిస్తరంగ, సమన్వయ పూర్వకంగ, సముచితంగ చేసిన అనువాదమిది. మూలంలో అపాత్రదానం చేసి విత్తాన్ని వ్యర్థం చేస్తాడనే భావం లేదు. అలాగే అర్థాంతర న్యాసంలో కూడ 'కూలికి బెల్లం తినాలని' అనేది మూలంలో లేదు. ఇది జాతీయ ప్రయోగం.

## 384. ఒరువని డత్తిల్ పలర్ ఒన్రి రత్తల్ ఆగాదు.

మఱా అ దవనుమ్ పలరొన్రి రన్దాల్
పెఱా అ అన్ పేదుటుదల్ ఎణ్ణి ప్పొఱా అన్
కరన్దుళ్ళు తూ ఉమ్ మక్రైక్కుమ్. అదన్బాల్
ఇరందు ట్ కుప్పన్మైయో తీదు.

పలువురు చేరి ఒకే వస్తువునకై దాతను యాచించినప్పుడు దాత ఒకరికావస్తువును దానంచేయడం వలన పలువురికి బాధ గలుగుతుందని తెలిసికొని ఆవస్తువును దాచిపెట్టి తన దగ్గర లేదని తెలియజేస్తాడు. యాచకులనేకులు ఒక వదాన్యుని చుట్టుముట్టడం మంచిది కాదు.

### ఒక వ్యక్తిని పలువురు ఆశ్రయింపరాదు.

కం. లేదన కిచ్చు వదాన్యుని
మీద పడి యనేకులడుగ మేకొని రేనిన్
లేదనడె యొకరికిచ్చిన
వేదన మఱొకనికిఁ గలిగి వ్యధ యగు ననుచున్.

ఒకానొక దాత యాచించిన వారికెవ్వరికి లేదనకుండా దానం చేస్తుంటాడు. కాని ఆ ఒక్క దాతనే పలువురు ఒకే సమయంలో యాచించినప్పుడు అతడు మాత్రం ఏం చేయగలడు. లేదు అని చెప్పి ఒకరి కిచ్చినప్పుడు మరొకనికి బాధ గలిగి తన దానమంతా వ్యర్థమౌతుందని తెలిసికొని తప్పించుకొంటాడు.

మూలంలోని భావం సంక్షేపింపబడింది. ఒకే వస్తువును పలువురు యాచించినప్పుడు అనేది తెలుగులోలేదు. దాత వస్తువును దాచిపెట్టి లేదంటాడు. అనే తమిళంలోని భావం కూడ ఇందు పరిహరింపబడింది. దాత గుణోన్నతిని తెలుపడంలో అనువాద రచన సముచితంగాఉన్నది.

## 385. తమ్ విరుప్పత్తై తీర్క్కాదవరై అడై దల్ ఆగాదు.

తోట్టమ్ పెరియ నసైయి నార్ అన్నసై
ఆట్టాదవరై అడై న్దాళుగల్- ఆట్టుళ్
కయల్ పురై ఉణ్కణ్ కనంగుళాయ్ అష్టాదాల్
ఉయవునెయ్ యుట్ కుళిక్కుమ్ ఆఱు.

కాటుక అలదిన విశాల నేత్రాలు మంజుల స్వరం కలిగిన ఓయువతీ! ఉన్నతమైన కోరికలు కలిగినవాడు వాటిని తీర్చలేని వానిని ఆశ్రయించడంలో ప్రయోజనం లేదు. బండి ఇరుసుకు పెట్టే కందెనలో స్నానం చేయడం వంటిదే.

## తమ కోరికలు తీర్చలేని వారిని ఆశ్రయింపరాదు.

క. డెందమునం గల కోరిక
లం దీర్పని ధనికు ( జేరి లంపట పడగా
నెందు కొడలి శుభ్రతకై
కందెనలో మునుగు మూర్ఖుకైవడి మిత్రా!

మనస్సులోని కోరికలను తీర్చలేని ఒక ధనికుని ఆశ్రయించి బాధలను అనుభవించడమెందుకు? అతడు శరీర శుభ్రత కోసం కందెనలో మునిగే మూర్ఖుని వంటివాడే.

యధా తథానువాదం. తమిళంలో ''అత్యధికమైన కోరికతో వాటిని తీర్చలేని వ్యక్తిని ఆశ్రయించడం'' అని వున్నది. తెలుగులో మనస్సులో కోరికను తీర్చలేని ధనికుని అని మార్చబడింది.

## 386. సెలవాగామల్ మిగుది యాగవుళ్ళ సెల్వమ్.

కాప్పిగ న్నోడిక్కాళి పెరుజ్జెల్వత్తై
క్కోప్పెరియాన్ కొళ్ళుక్కొడు త్తీరా తెన్ సెయ్వార్
నీత్త పెరియార్కో యాయినుమ్ మిక్కావై
మేవిల్ పరికారమ్ ఇల్.

తనకు కావలసిన దానికంటె అత్యధికమైన ధనాన్ని సంపాదించినప్పుడు, రాజ్యాధికారి ఒక నాటికి అన్నింటిని వశపరచుకొంటాడు. ఇక చేసేది లేక బ్రతుకుతెరువును మాత్రం చూచుకొని సర్వాన్ని ఇచ్చివేస్తాడు. తానుభవించ కుండ బీదవార్కికి దానం చేయకుండ దాచిన ఆస్తికి ఇంతే గతి.

## ఖర్చు చేయక మిగిల్చిన ద్రవ్యం.

మ. ధరణీశుండు దురాత్ముడై ప్రజల బాధల్ పెట్టి సర్వస్వమున్.
హరియింపంగ దలంచుచో నితరులాయార్తిన్ నివారింతురే
గురుడే క్రూరత ఛాత్ర బృందము పయిన్ గోపించినన్ తల్లియే
గరళం బిచ్చి సుతాళి (జంప దలంపన్ గాపాడు వారుందురే.

ప్రజారక్షణ చేయవలసిన ప్రభువు దుర్మార్గుడై ప్రజలను బాధిస్తు వారినుండి సర్వస్వాన్ని దోచుకున్నప్పుడు వారి బాధలను తీర్చే వారెవరు? గురువే శిష్యులపై క్రూరంగకోపించుకుంటే శిష్యుల గతి ఏమౌతుంది. కన్న తల్లే బిడ్డలకు విషమిచ్చినప్పుడు వాళ్ళ నెవరు కాపాడగలరు?

సర్వ స్వతంత్రమైన రచనయిది. మూలంలోని భావానికి అనువాదానికి పొత్తు లేదు. ద్రవ్యార్జన అత్యధికమైనప్పుడు అది రాజుల హస్తగతమౌతుందనే మూలభావం తెలుగులో ఏమాత్రం గ్రహింపబడినట్లు లేదు. రాజులు సర్వస్వాన్ని అపహరిస్తే ప్రజారక్షణ ఏమౌతుంది అనేదే తెలుగులోని భావం. మూలాతిరక్తమైన రచన యిది.

## V

## వీట్టు నెఱి

### 387. తమ్ మన త్తైత్తమ్ వయప్పడుత్తల్

ఎణ్ణక్కుఱైపడా చ్చెల్వముమ్ ఇఱ్పిఱప్పుమ్
మన్నరుడ్డైయ ఉడ్డైమైయుమ్ - మన్నరాల్
ఇన్నరెనల్ వేణ్డా ఇమ్మైమ్కుఱమ్ ఉమైక్కుఱమ్
తమ్మైమ యుడ్డైమై తలై.

కొరత లేని ధన సంపద, సత్కుల సంజాతం, రాజ, రాజోద్యుగుల నుండి గౌరవం, రాజు తన్ను గుర్తింప గలిగే కీర్తి ఇవన్నీ ఒక వ్యక్తి ఆర్జించిన గుణాలని చెప్పలేము. ప్రధానంగా వీటన్నింటికంటె వ్యక్తికి కావలసింది. ఇంద్రియ నిగ్రహం. ఇదొక్కటే ప్రకృష్టమైన గుణం.

## V - 5. గృహస్థ ధర్మము

### తమ మనస్సును తను అధీనంలో ఉంచుకొనుట.

చ. సొగసుగు భార్య, సత్ప్రభవచో గరిమంబు నృపాలు మెప్పు మెం
డుగ ధన మాభి జాత్యము, కడున్ సమకూడిన లాభ మున్నెలో
న గల విరోధ షట్కమును నాశము సేయక యుండె నేని యిం
ట గెలిచి రచ్చగెలుచుటను నానుడి నెంచి చరించుటొప్పగున్

అందమైన భార్య, సభలో ప్రసంగింప కలిగిన వాక్కు, రాజు యొక్క ప్రశంసలు, నిండైన సంపద మంచి ఆభిజాత్యం, ఇన్నీ సమకూడినప్పటికీ మనస్సులో చెలరేగే అరిషడ్వర్గాలను నాశనం చేయలేక పోతే లాభం లేదు. ఇంట గెలిచి రచ్చ గెలువు అనే మాటల అంతరార్థాన్ని గ్రహించాలి కదా!

మూలంలోని ప్రధాన భావం గ్రహించబడినప్పటికీ అక్కడక్కడ చిరుమార్పులు చేయబడినాయి. అందమైన భార్య, సభలో ప్రసంగించే వాక్కు ఈ రెండు విషయాలు మూలంలో లేవు. తమిళంలో ఇంద్రియ నిగ్రహం అని ఉన్నది. తెలుగులో కామక్రోధాదుల నాశనం చేయాలని మార్పు చేయబడింది. సాభిప్రాయమైన నానుడి తెలుగులో మాత్రమే వున్నది.

## 388. మఱుమైక్కాన్ వైగలైక్కాలత్తాలే సెయ్గ

అడంగి అగప్పుడ ఐమ్బులైక్కాత్తు
త్తాడంగియ మూన్ఱినాల్ మాణ్డిణ్ డుడంపోళియ
చ్చెల్లుమ్ వాయ్ క్కేమమ్ చిఱుకాలై చ్చెయ్యాదారే
కొల్లిమేల్ కొట్టు వైత్తార్

మనస్సున చెలరేగే ఆశలను అణచి ఇంద్రియ నిగ్రహం గలిగి, అది విజృంభించనట్లుగ వాటిని అదుపులో నుంచుకొని త్రికరణ శుద్ధిగ సన్యాసమును గ్రహించి, శరీరము అశాశ్వతమైన దను సత్యమును తెలిసికొని పరలోకానికి హితవైన సత్కర్మలు చేయని వాడు అగ్నిపై విత్తనాలు చల్లే మూర్ఖుడే!

### పరలోకహితమైన కార్యాలను సకాలంలో చేయాలి.

చ. తృణముగ నెంచి సంపదల దేహమనిత్యముగా దలంచిదా
రుణముల నింద్రి యావళుల క్రూరతడంచి మనశ్శరీర వా
గ్మణులను సాన బెట్టి గరిమంబున భక్తి గలాడె భావికై
కణజము కొండ పై నిడి సుఖంపడు కాపునెంచి చూడగన్

సంపదలన్ని తృణ ప్రాయం, దేహం అనిత్యం అని తెలిసికొని, ఇంద్రియాల క్రూరచేష్టల నణగ ద్రొక్కి, మనస్సు, శరీరం, వాక్కు అనే మణులను చక్కగ అభ్యాసం చేత సాన బెట్టి భక్తి గరిష్టతను గలిగిన వ్యక్తి ఉత్తముడు. రాబోయే కాలానికై కొండపై గరిసెలో ధాన్యాలను దాచిపెట్టే కాపువంటివాడు.

ఇది కూడ ఒక స్వతంత్ర రచన. మూలంలో గుణ శ్రేష్ఠత లేని వాడు మూర్ఖుడు అని చెప్పబడింది. ఇక్కడ వ్యతిరేకార్థ వాక్యానికి బదులు గుణశ్రేష్ఠత కలిగిన వాడు ఉత్తముడు: అని వున్నది. భావాలకు తగిన రీతిగ ఉపమానాలు గ్రహింపబడింది. తెలుగులో ఈ కారణం చేత భిన్న ఉపమానం ఉన్నది.

## 389. ఇల్లఅమ్ నడత్తిప్పిన్. తుఅవఅమ్ మేఱ్కొళ్గ

నట్టారై యాక్కిప్పగై తణిత్తువై యెయిట్టు
పుట్టార్ తుడియిడైయార్ పుట్టార్న్ - తొట్టి
త్తొడంగినా రిల్లత్త తన్ పిన్ తుఅవా
ఉడంబినాన్ ఎన్న పయన్

మిత్రులను ఆదరించి శత్రువులను అణగద్రొక్కి దంత క్షతాలతో పట్టు వస్త్రాలతో కాంతలను మోహించి, ప్రపంచంతో కలిసి బ్రతుకు సాగిస్తూ అన్ని కష్ట, సుఖాలను అనుభవించి పిదప సన్యాసం గ్రహించాలి. అనుభూతులేవి లేకుండ యౌవన కాలంలోనే సన్యాసం తీసుకొన్నట్లయితే శరీరాన్ని పొందడంలో గల ప్రయోజన మేమి?

### గృహ స్థాశ్రమానంతరమే సన్యాసం గ్రహించాలి

తే.గీ. ఆశ్రితుల బ్రోచి పగతుర నణగద్రొక్కి
సాధ్వియగు భార్యతోడ సంసార జడధి
మునిగి యా మీద సన్యాసమునకుఁ బూను
వాడె కూర్చుండి పడుకొన్నవాడు జగతి.

ఆశ్రయించిన వారిని కాపాడి, పగవారిని అణగ ద్రొక్కి, సుగుణవతియగు భార్యతో సంసార సాగర మీది ఆ తర్వాత సన్యాసం గ్రహించాలి. అతడే కూర్చున్న తరువాత పండుకొన్న వాడవుతాడు.

సారసంగ్రహం తేటగ సులభమైన శైలిలో మూలంలోని భావం చెప్పబడింది. మొదటి దశ అనంతరమే రెండవ దశ. అందుకోవాలి కదా అనడానికి 'కూర్చున్న తర్వాత పండుకోవాలి' అని చెప్పడం భావ స్పష్టతను తెలుపుతున్నది. ఇది అమూలకం. అనువాదంలోని భావం రమ్యతరం.

## 390. ఇల్లఅమేన్నుమ్ తుఅవఅమేన్నుమ్ తళ్ళు వాదవర్

ఇల్ వాళ్కై యాన్నుమ్ ఇలదాన్నుమ్ మేఱ్కాళ్ళార్
నల్ వాళ్కై పోగ నడువు నిన్ఱెల్లామ్
బరుతలై పాచ్చెన్ఱు తుణి యాదవరే
ఇరు తలైయుమ్ కొక్కళి త్తార్

ఒక వ్యక్తి గృహస్థాశ్రమాన్ని కాని, సన్యాసాశ్రమాన్ని కాని ఏదో ఒక దాన్ని గ్రహించి జీవించాలి. దేనిని తీసికొనకుండ ఏ నియమానికి లొంగని వాని జీవితం వ్యర్థం. కావడిలో ఇరువైపుల నున్న బరువును దించేసి ఒట్టి దండాన్ని భుజంపై వేసుకోవడం వలన ప్రయోజనమేమి?

### గృహస్థాశ్రమానిని లేదా సన్యాసాశ్రమానిని గ్రహించనివారు.

తే. గీ. అవని గార్హస్థ్యమైన సన్యాసమైన
నరుడు గైకొని ధర్మంబు నడుపవలయు
గానిచో కావడికి నిరుగడల బరువు
వదలి వట్టి కఱ్ఱను మోయువాడుగాడె.

మానవుడు లోకంలో గృహస్థుగాగాని, సన్యాసిగా గాని బ్రతకాలి. రెండింటిని కాదంటే కావడిలో రెండు వైపుల నున్న బరువును దించేసి వట్టి కఱ్ఱను మోయడమే కదా!

యథామాతృకం

## 391. సెల్వముదలియన నిలైయామై

వళమైయుమ్ దేసుమ్ వలియుమ్ వళప్పుమ్
ఇళమైయుమ్ ఇఱ్పిఱప్పుమ్ ఎల్లామ- ఉళవాయ్
మదిత్తఞ్జిమాఱు మప్పదినైమ్మ యాల్ కూట్టం
కుదిత్తుయ్యన్నఱి వారో ఇల్

సంపద వలన గలిగే దానగుణం. కీర్తి, బాహుబలం, తేజస్సు, మంచి వంశ ప్రతిష్ఠ, యౌవనం మొదలైన గుణములున్నప్పటికి వీటన్నింటికి భయపడి మృత్యువు వెనుకంజ వేయడం లేదు. దాని హస్తంలో నుండి తప్పించుకొన్నవారు లేరు.

## సంపద మొదలైనవి అనిత్యాలు.

౨౮. ధనమును తేజము వంశం
బును బాహు బలంబునందమును యౌవనముం
గని కాలుడు వెఱచునె భూ
పుని కరి యని మెకము ఱేడు పొందునె భయమున్

ధనం, తేజస్సు, మంచి వంశం, బాహు బలం, అందం, యౌవనం వీటిని చూచి యముడు భయపడి పారిపోవునా? రాజు గారి ఏనుగు కదా! యని సింహం భయపడుతుందా?

మూల విధేయక రచన. మూలంలో లేని ఒక చక్కని నిదర్శనం తెలుగులో సూచింపబడింది.

## 392. ఆసైయ్యై తవిర్తల్

కొణ్డొళుగు మున్ట్టకుదవాప్పసిత్తోట్టమ్
పణ్డొళుగి వన్ద వళమైత్తం - గుణ్డదు
కుంబి యిలున్ దిచ్చెన్ ట్టైదలాల్ తన్నాసై
అంబాయిళ్ పుక్కు విడుమ్

పూర్వ జన్మ సుకృత కారణంగా వచ్చిన ధన సంపత్తిని తగిన రీతిగ అంటే అతిథి సత్కార్యాలకు, దైవ కార్యాలకు పితృ దేవతా కృత్యాలకు వెచ్చించే సమయంలో తృష్ణ అనేది అతని మనస్సులో దూరకుండ చూచుకోవాలి. అది నిశితమైన బాణం వలె లోపల చొచ్చుకుపోయిందంటే అతనిని 'కుంబి' నరకంలో పడవేస్తుంది.

### ఆశను అడ్డగించుట

ఉ. క్రూర శరంబు వోలె మదిఁగూరిన తృష్ణను గెల్వలేక సం
సారమునందుఁబూర్వ భవ సంచిత విత్తము స్వార్థవాంఛని.
డారవ్యయం బొనర్చి నిరయంబునఁ గూలును దుర్జనుండు స
త్పూరుషుత్తమ క్రియలఁబొల్పుగఁ జేసి యశంబు గాంచెడున్.

క్రూర శరంవలె 'తృష్ణ' మనస్సులో ప్రవేశించినప్పుడు దుర్జనుడు పూర్వ జన్మ సుకృతం వలన వచ్చిన ధన సంపత్తిని సంసార సుఖానికి వెచ్చించి స్వార్థ

చింతనతో నశించిపోగలడు. సజ్జనుడు ఆ తృష్ణలోన ప్రవేశించడానికి తావివ్వక సత్కార్యాలను చేసి కీర్తిని పొందగలడు.

సవిస్తరమైన భావం అనువాదంలో గ్రహింపబడలేదు. ప్రధానాంశాన్ని మాత్రం తీసుకొని స్వేచ్ఛానువాదం చేయబడింది.

## 393. తుఅవామ్ల్ ఇల్లిరున్దు వాళ్‌దల్

సెల్వత్తుణై యున్దమ్ వాళ్ నాట్టుణై యున్దామ్
తెళ్ళి ఉణరార్, సిఱిదినాల్ సెమ్మాన్దు
పళ్ళి ప్పాల్ వాళ్ఞార్ పదిమగిళ్న్దు వాళ్వారే
ముళ్ళిత్తేన్ ఉణ్ణామలర్

తామార్జించిన ధన సంపత్తితో బ్రతికినంత కాలం ఐహిక సుఖాలకు వెచ్చించి నిజమైన జీవిత సత్యాలను వెదుకరు. భార్య పిల్లలు వీరితోటిదే లోకమని స్వల్ప సంతోషాలకై తపిస్తుంటారు. చివరి దశలో కూడ సన్యాసులై నియమాలను పాటించరు. ముండ్ల కంపలో తేనె గ్రోలడానికి ప్రయత్నించిన మూర్ఖులు వీరు.

### ఐహిక సుఖంలో జీవించువారు

శా. విద్యావంతుడు యౌవనంబును ఝరీ వేగంబుగా సంపదల్
విద్యుత్తంత్రులుగా నెఱింగి గుణియై విజ్ఞాన మార్జింపలే
కాద్యంతములు లేని దుర్విషయ లోకాత్ముడుంగా మారినన్
సద్యోజాత ఘృతంబు బోసి యిలపై సాగంగఁదా చేయునే

వివేక జ్ఞానం గలిగినవారు యౌవన కాలం సెలయేరు వంటిదని, సంపద విద్యుత్తంత్రుల వంటివని తెలిసికొని గుణవంతుడుగ విజ్ఞానాన్ని ఆర్జించుకోవాలి. కాని దానికి భిన్నంగా ఆద్యంతాలు లేని ఐహిక సుఖ భోగాల లోపడి, మారి పోయాడంటే సహజంగా దొరికిన నేయిని నేలపై పారబోసి దాన్ని నాలుకతో నాక జూచే వాడే అవుతాడు.

సహజ స్వతంత్ర రచన. ప్రధాన భావం మాత్రం గ్రహింపబడి కవి తన ప్రతిభా శక్తితో కావించిన చక్కని రచన యిది. ఇది అనువాదమనడం కంటె సర్వస్వతంత్రమైన కవిత్వమని చెప్పవచ్చు. నిదర్శనంలో కూడ మూలానికి భిన్నమైన నిదర్శనం వున్నది.

## 394. ఇవ్వాళ్క్కైయిల్ అళివుజూమల్ తూఅత్తల్

వన్నెళ్జైనార్పిన్ వళి నినైన్దు సెల్గవై
ఎన్నెఞ్జా! ఇన్ని ళిఁవై యాయినాఁయ్ - సెన్నెఞ్జె
ఇల్ చుట్టి నీయుమ్ ఇని దురైత్తు సావాదే
పల్‌కట్టప్పెణ్డిర్ మగార్.

ఓ మనసా! ఆత్మజ్ఞానం కలిగిన మహాత్ములు చూపిన దారిలో నిన్ను నడిపించుకో. అప్పుడే శాశ్వతమైన పదవిని పొంద గలవు. ఆ విధంగా గాక వైవాహిక బంధనంలో చిక్కుకొని తియ్యగ మాట్లాడుతు నీ జీవితాన్ని వ్యర్థం చేసుకోవద్దు. ఆలు బిడ్డలు సన్మార్గానికి ఆటంకాల్ని కలిగిస్తారు. అట్టి జీవితాన్ని వదిలిపెట్టు.

### నాశనము లేని జీవితమును గ్రహించుట

ఉ. కాలము చెల్లిపోయెను సుఖింబిక కల్ల గృహంబునందుదు
శ్శీలుర మార్గమందుఁజని జీవిత మెల్లను వమ్మొనర్పగా
నేలకో యాలుబిడ్డలపయిన్ మమకారము మానుటొప్పదే
ఆలగు కాలికట్టు మఱి యాత్మజ బృందము వాతి కట్టగున్

కాలం గడిచిపోయింది. ఇంట్లో సుఖమనేది లేదు. దుష్టుల మార్గంలో చరించి జీవితాన్ని వ్యర్థము చేసికోవడమెందుకు? ఆలు బిడ్డలపై మమకారాన్ని వదిలిపెట్టవచ్చు కదా! భార్య కాలికట్టులాగ గొప్ప బంధనం.. ఏకార్యం స్వతంత్రించి చేయలేము. ఇక పిల్లలోవాతికట్టు. ఏవిషయాల్ని బహిరంగంగా మన ఇష్టాన్ని అనుసరించి పలుకలేము.

చక్కని స్వతంత్రానువాదం. మూలంలో నియమంగ విధించి చెప్పిన విషయానికి సహేతుకమైన వివరణ తెలుగులో ఉన్నది. చక్కని తెలుగు జాతీయాల ప్రయోగం వలన భావ స్పష్టత మాత్రమే కాక అనువాదకర్త ఒక సహజకవి అన్నవిషయం ద్యోతక మౌతున్నది.

## 395. ఎల్లాప్పట్టుక్కాలుమ్ నీంగిత్తేగా బిమానమ్ నీంగామై

చిఱన్దతమ్ చుట్టముమ్ సెయ్ పొరుళుమ్ నీక్కి
తుఱన్దార్ తొడర్పాడెవన్ కొల్? - కఱంగరువి
ఏనల్ వాయ్ వీళుమ్ మలైనాడ! అహ్దాదెన్నో
యానై పోయ్ వాల్ పోగా వాఱు.

జలపాతములున్న నీటి ప్రదేశాలకధిపతియగువాడా! విను. బంధు మిత్ర ఆప్త బృందాలను సకల ధన ద్రవ్యాలను వదిలిపెట్టి సన్యసించిన వ్యక్తి ప్రాపంచిక బంధాలనుండి విముక్తి కాలేక పోవడానికి కారణమేమిటి? ఇది ఎలా ఉన్నదంటే ఏనుగుదూరి దాని తోక దూరనట్లుగ వున్నది.

## సకల బంధములు వీడి దేహాభిమానము వదలకుండుట

తే. గీ. సర్వసంగంబు విడనాడి సన్యసించి
తుదకు దేహాభిమానంబు వదలడేని
వారణము దూర్చి బిలమున వాలము చొఱ
నేరదని యెడు మూర్ఖుని నియతి తనరు.

తనకున్న సర్వసాంగత్యాలను వదలి సన్యాసము పొందిన వ్యక్తి దేహాభిమానాన్ని వదిలిపెట్టక పోవడమనేది ఏనుగు ఒక బిలంలో దూరి దానితోకమాత్రం దూరడం లేదని చెప్పే మూర్ఖత్వం వంటిదే.

యధా మాతృకం. సూటిగ స్పష్టంగ చెప్పిన సహజమైన అనువాదమిది.

## 396. తీవినై కళి వదఱ్కు నల్వినై పోదామై

ఎనైప్పల్ పిఱప్పినుమ్ ఈణ్డిత్తామ్ కొణ్డ
వినైప్పయన్ మెయ్యుఱుదల్ అఞ్జి- ఎనైత్తుమ్
కళిప్పుళి ఆట్టామై కాణ్డుమ్. అదువే
కుళిప్పుళి ఆట్టా కుళిక్కు

పూర్వజన్మలో చేసిన కర్మఫలాన్ని మరుజన్మలో అనుభవిస్తున్నప్పుడు, ఆకర్మ బలం తెలిసివస్తుంది. ఈ విషయాన్ని గుర్తించి ఈ జన్మలో సత్కార్మలు చేయడానికి ప్రయత్నించాలి. కాని ప్రారబ్ధ కర్మఫలాన్ని తప్పించుకోలేరు. ఒక గుంటను త్రవ్వి ఆ మట్టితోనే దాన్ని పూడ్చడానికి వీలుకాదు కదా!

## దుష్కార్మఫలితమును పోకార్చుట సత్కార్మలు చాలవు

మ. ఘనుడౌ సద్గురు ఁజేరి సంచితములన్ గర్మంబులం గాల్చి యొ
య్యన ప్రారబ్ధపు ఁగర్మమెల్ల ననుభావ్యంబంచు ధీరత్వమున్
గొని యా గామ్యపు ఁగర్మలందు మనమున్ ఞుణ్ణంబుగాని ల్పవే
దనలం జెందక తృప్తి గాంచు నరుడే ధన్యాత్ముడౌ నిద్ధరన్.

సజ్జనుడు గొప్ప గురువును నాశ్రయించి సంచితకర్మలనిన్నింటిని ద్గ్ధం చేసి, ప్రారబ్ద కర్మల ననుభవించక తప్పదని ధైర్యంతో వాటిని ఎదుర్కొంటాడు. మనస్సును ఆగామి కర్మలయందు నిశ్చలంగ నుంచి ఏ ఆవేదనలు లేక తృప్తిని పొందగలడు. ఇట్టివాడే ఈ లోకంలో ధన్యుడు.

సూత్ర ప్రాయంగ చెప్పిన విషయానికి ఈ అనువాదం ఒక విస్తృత వ్యాఖ్యానం. కర్మ త్రయం పేర్కొనబడింది. మూలంలో చెప్పిన ఉపమానమిక్కడ పరిహరింపబడింది.

## 397. వినైయుట్టాల్ పిఱప్పుఱుదల్.

తిరియుమ్ ఇడిఞ్జిలుమ్ నెయ్యుమ్ చార్ వాగ
ఎరియుమ్ సుడరే రనై త్తాయ్- తెరియుంగాల్
చార్వఱ ఓడిప్పిఱప్పఱుక్కుమ్ అఫ్దే పోల్
నీరఱ నీర్చ్చార్ వఱుమ్.

మడుగులో నీరు ఇంకి పోవడంతో అందులో నివసించే జలచరాలన్ని నాశనం కాకపోవు. దీపం చక్కగా వెలగడానికి ప్రమిద, వత్తులు, నేయి, వెలిగించే సాధనం ఇవన్నీ కావాలి. ఇందులో ఏ ఒక్కటి లేకపోయిన దీపం వెలగదు. ఈ విధంగానే జీవితంలో అన్ని పాశబంధాలు తెగిపోయినట్లయితే ఆ జీవికి మరుజన్మ అనేది వుండదు కదా!

### దుఃఖములు నశించినచో మరుజన్మయుండదు

ఉ. చేసెడు పాపమల్పమని చిత్తమునందలపోసి చేసినన్
చేసిన దానికన్నను విశేషముగా సుకృతంబు చేయుడున్
దోసము తీరునెట్లనిన (దుచ్చ ధనంబును వడ్డి కప్పుగా
తీసెడి వేళ నల్పమది తీరెడు వేళకునెక్కువౌ గదా!

తాను చేసే పాపకృత్యాలు చాల స్వల్పమైనదని తలచి, దానికి ప్రతిహారంగ సత్కార్యాలుచేసి పాపదోషాన్ని పోగొట్టుకోవచ్చును. అప్పు తీసేధనం కొంచమే అయినా దానిని వడ్డితో తీర్చేటప్పుడు ఎక్కువే కదా!

స్వతంత్ర భావాలతో చేసిన అనువాదమిది. నిదర్శనం మూలంలో లేదు. అన్వయంలో సమగ్రత కనిపించడం లేదు. మూలంలోని ఏ అంశం కూడ ఇక్కడ గ్రహించినట్లు లేదు. కాబట్టే మరొకపద్యం వ్రాయబడింది.

తే. గీ. వత్తియును నెయిలేక దీపంబు లేదు.
జలములింకిన మడువున జలచరములు
కనబడని యట్టు కర్మముల్ కాలిపోవ
జన్మమేలేదు ప్రాణికి జగము నందు.

దీపం వెలగడానికి వత్తి నెయి తప్పక కావాలి. అవిలేకపోతే దీపం వెలగదు. మడుగులో జలం ఇంకిపోతే అందులో నున్న జలచరాలు మళ్ళీ కనిపించవు. ఆవిధంగానే జీవికి కర్మనాశనం జరిగినట్లైయితే మరుజన్మ వుండదు కదా! మూలమునకు కొంత దగ్గరగ నున్న అనువాదమిది. ఇందులో కూడ మూలంలో వున్నంత సమగ్ర సమన్వయం తగ్గిందనే చెప్పాలి. మొదటి పద్యం కంటె రెండవది గ్రహింపవచ్చును.

## 398. యా దొరు నెఱియిలుమ్ పయిలామై

ఓద నీర్ వేలి ఉలగత్తార్ అన్నెఱి
కాదలర్ ఎన్బ తఱిన్దలాల్ - పాదొన్ఱుమ్
కానగ నాడ! పయిలార్ పయిన్ఱదు
వానగ మాగి విడుమ్.

ఒక వ్యక్తి అనుసరించే నీతినియమాలు లోకమంతా ఏకగ్రీవంగ అంగీకరించేటట్లుగ వుండాలి. తభిన్నంగా వుంటే దానివలన ఫలితం లేదు. అతని సిద్ధాంతాలు ఇహలోకానికే కాదు, పరలోకానికి కూడ వుపయోగపడేటట్లుగ వుండాలి.

### అనుకొనిన సిద్ధాంతాలను ఆచరింపరాదు

చ. పలువురు మెచ్చుకార్యముల బాగుగ సజ్జనుల భ్యసింతుర
ల్పులు కడు నీచపుంబనుల ( బోడిమి మీఱగ నేర్చు కొందరా
వల విడువంగ రాదు గద వాడుక యైన గుణంబు కోడి దా
శిల పయినైన ( జిమ్మి తన చెంతకు బిల్చె దె శాబకంబులన్
గలుగునె పుట్టు బుద్ధి విడ(గాటికి బోయెడు దాక నుండదే.

మంచివారు పదిమంది మెచ్చుకొనే రీతిగ మంచికార్యాలు చేయడానికి పూనుకొంటారు. నీచులు చెడు పనులు అభ్యసిస్తారు. ఒక పరి అలవడిన పనిని విడిచిపెట్టడం దుస్సాధ్యం. కోడి రాయిపై కూర్చొని దానిపిల్లలను దరికి చేర్చుకొంటుంది కదా! పుట్టుకతో వచ్చిన బుద్ధులు కాటి వరకు వుంటుందనేది సత్యమే కదా!

ఇది కూడ ఒక స్వతంత్ర రచన. మూలానికి భిన్నమైన భావాలు వాటికి తగిన రీతిగ అర్థ స్ఫోరకంగ నిదర్శనాలు చేర్చబడింది. భావ స్పష్టతకై వృత్తంలో ఐదవ పాదం వున్నది.

## 399. సమయ క్కొళ్లై గలిల్ నల్లవై గళైమేఱ్కొళ్గ

పరప్ప వాకొళ్లై మేల్ పల్లాఱుమ్ ఓడార్
నిరంబియకాట్చి నినైన్దఱిన్దు కొళ్గ
వరంబిల్ పెరుమై తరుమే పిరంబూరి
ఎన్నుమ్ పదక్కోళ్ వరుమ్.

అనేక మతాలలో వున్న భిన్న సిద్ధాంతాలను తోచిన రీతిగ అనుసరించకుండ అన్నింటిలోను సమానంగ చెప్పిన మౌలిక సూక్తిని గ్రహించి లోకంలో ప్రచారం చేసేవాడే ఉత్తముడు 'పిరంబూర్' అనే వడ్ల గింజ ఒక్కదాన్ని చల్లితే అది పదింతలుగ మొలకలెత్తుతాయి కదా!

### మత సిద్ధాంతములతో మంచిని మాత్రమే గ్రహింపవలెను

ఉ. క్రొత్త మతంబులు ప్పుటిల గూలును ప్రాతవివానిలోనన
త్యుత్తమ పద్ధతుల్ గొని యనుత్తమ కోటికి బోధసేయు న
య్యుత్తము కీర్తి వ్యాప్తి గొను నుత్తమ బీజము మంచి నేలపై
విత్తిన నొక్కడే పదిగ వేలుగ నుర్విని వృద్ధి బొందదే.

క్రొత్తగ మతాలు వచ్చినప్పుడు ప్రాతమతాలు నశించి పోవడం సహజం. కాన ఉత్తముడు ఆ రెంటిలోను నున్న ఉత్తమ పద్ధతులను సేకరించి సాధువులకు బోధిస్తాడు. అట్టి వానికే చిరస్థాయిగ కీర్తి లభిస్తుంది. ఒక మంచి విత్తనాన్ని చల్లితే అది పదింతలుగ వేల సంఖ్యలో అంకురించి వృద్ధి పొందుతుంది కదా!

యధా మాతృకం. మూలానికి ఇది ఒక విస్తృత వివరణం. అందులో వరిగింజ పేరు చెప్పబడింది. తమిళపదం పరిహరించి ఔచిత్య పాటింపబడింది.

మ. గొన బౌద్రావిడ భాషయందు గల సూక్తుల్ మున్నరై ఏడు వ్రా
సెను జైనోత్తముడద్భుతంబుగను వాసింగాంచెనా సామెతల్
తనివారం బఱియించు ద్రావిడుల నుత్సాహంబునన్ జూచినే
ముని రత్నాఖ్యుడ తెల్పితిన్ జనులు నామోదంబు తో మెచ్చగాన్

## உலகத் தமிழாராய்ச்சி நிறுவனம், சென்னை – 600 113

## அண்மை வெளியீடுகள்

| | |
|---|---|
| இந்திய விடுதலைக்குப்பின் தமிழிலக்கியச் செல்நெறிகள் | 55.00 |
| பெ.நா.அப்புசுவாமியின் அறிவியல் கட்டுரைகள் தொகுதி - 2 | 80.00 |
| தாய்நாட்டிலும் மேலை நாடுகளிலும் தமிழியல் ஆய்வு | 75.00 |
| ஜப்பானியக் காதல் பாடல்கள் | 75.00 |
| குறுந்தொகை - ஒரு நுண்ணாய்வு | 80.00 |
| பயிலரங்கக் கவிதைகள் | 18.00 |
| நாடகமும் நாடகக் கம்பெனி அனுபவங்களும் | 60.00 |
| இராமாணயம் - தோற்பாவை நிழற்கூத்து | 125.00 |
| அரசினர் கீழ்த்திசைச் சுவடிகள் நூலகத் தமிழ்ச் சுவடிகள் விளக்க அட்டவணை தொகுதி - 4 | 110.00 |
| அரசினர் கீழ்த்திசைச் சுவடிகள் நூலகத் தமிழ்ச் சுவடிகள் விளக்க அட்டவணை தொகுதி - 3 | 110.00 |
| அரசினர் கீழ்த்திசைச் சுவடிகள் நூலகத் தமிழ்ச் சுவடிகள் விளக்க அட்டவணை தொகுதி - 2 | 110.00 |
| எட்டையபுரப் பள்ளு | 60.00 |
| திருக்குறள் பூரணலிங்கம்பிள்ளை ஆங்கில மொழிபெயர்ப்பு | 100.00 |
| தொல்காப்பியப் பாவியல் கோட்பாடுகள் | 40.00 |
| ON TRANSLATION TIRUKKURAL | 50.00 |
| ஐங்குறுநூறு மூலமும் உரையும் | 85.00 |
| தனிநாயகம் அடிகளாரின் சொற்பொழிவுகள் | 40.00 |
| சொற்பிறப்பு - ஒப்பியல் தமிழ் அகாரதி | 200.00 |
| THIRUVACHAGAM | 175.00 |
| இருபதாம் நூற்றாண்டுத் தமிழ் நாடகங்கள் | 75.00 |
| பொருள் புதிது | 35.00 |
| தமிழர் கொடிகள் | 30.00 |
| தமிழர் சமூகவியல் | 35.00 |
| THE NARRINAI FOUR HUNDRED | 175.00 |
| தமிழில் ஆவணங்கள் | 75.00 |
| தமிழ் மேடை நாடக வரலாறு | 55.00 |
| பரதநாட்டிய சாஸ்திரம் | 150.00 |
| தமிழ் கற்பித்தலில் உன்னதம் | 20.00 |
| மேலை நோக்கில் தமிழ்க்கவிதை | 100.00 |
| SOUND CORRESPONDENCES BETWEEN TAMIL & JAPANESE | 35.00 |
| அயலகத் தமிழ்க்கலை, இலக்கியம், சமகாலச் செல்நெறிகள் | 125.00 |
| TAMIL LITERATURE AND INDIAN PHILOSOPHY | 200.00 |
| சதகத்திரட்டு தொகுதி -1 | 80.00 |
| தொல்காப்பிய இலக்கண மொழியியல் கோட்பாடுகள் | 70.00 |
| சங்கத் தமிழ் உறவுமுறைச் சொற்கள் | 45.00 |
| கிறித்தவத் தமிழ் நடையியல் நோக்கு | 20.00 |
| அறிவானந்த அடிகள் இயற்றிய சிறுத் தொண்டர் நாடகம் | 75.00 |

**Pub. No. 424** **பழமொழி நானூறு** **70.00**